


THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
ESTABLISHED 1984
₹20
7.9.2018
డబ్బులెవరికీ
ఊరికే రావు
కొత్త సీరియల్ ప్రారంభం


GRT
JEWELLERS
Since 1964
వైభవోపేతమైన సంప్రదాయాలు,
మెరిసే వెండిలో చిత్రీకరించబడ్డాయి.
స్వచ్ఛతకి, పవిత్రతకి మరియు సౌందర్యానికి వెండి.
ఆధునిక మరియు విస్తృత కలెక్షన్‌లతో మీ జీవితానికి వెండి మెరుపుని తీసుకురండి.
GUNTUR
BRODIPET
Ph: 0863-221 1515
TIRUPATHI
PRAKASAM ROAD
Ph: 0877-228 1515
VISAKHAPATNAM
SAMPATH VINAYAGA TEMPLE ROAD
Ph: 0891-253 1515
GAJUWAKA
Ph: 0891-257 1515
HYDERABAD
CHANDA NAGAR
Ph: 040-4020 1515
KUKATPALLY
Ph: 040-4025 1515
Tamil Nadu | Puducherry | Karnataka
Dubai | Singapore
Shop online at: www.oriana.com | mail@grtjewels.com


Himalaya
SINCE 1930
FOR MOMS
ప్రెగ్నెన్సీ సమయంలో
తలెత్తే దద్దుర్లను
నివారించుకోండి
తల్లులు కాబోతున్నవారికి, బాలింతలకు చర్మంపై దద్దుర్లు అనేవి చాలా సహజమైన సమస్య. ప్రెగ్నెన్సీ సమయంలో హార్మోన్ల మార్పు కారణంగా చర్మం సాగి శిశువుకు తగిన స్థలాన్ని అందిస్తుంది. ఈ సమయంలో మీ పొట్టపై చర్మం మీద దురదతో కూడిన దద్దుర్లు ఏర్పడవచ్చు.
చికాకు పుట్టిస్తున్న మీ చర్మాన్ని ప్రకృతి సుగుణాలతో శాంతింపజేయండి.
మీ చర్మానికి Himalaya వారి యషదా భస్మం, అలోవెరా, విటమిన్ E, మంజిష్టతో కూడిన FOR MOMS Anti-Rash Cream ప్రేమానుభూతిని అందజేయండి. ఏళ్ల పాటు చేసిన శాస్త్రీయ పరిశోధన, ఆయుర్వేదపు విశ్వసనీయతతో కూడిన ఈ క్రీమ్ ప్రెగ్నెన్సీ సమయంలో ఉపయోగించేందుకు పూర్తిగా సురక్షితం.
Himalaya
FOR MOMS
anti-rash cream
Sabse pehle maa
aur maa ke liye sabse pehle Himalaya
దురద నుంచి ఉపశమనం పొందండి, మూలికల సుగుణాలతో దద్దుర్లను ప్రభావవంతంగా తగ్గించుకోండి.
Available online at www.himalayastore.com

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
సపరివార పత్రిక
FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM



పాఠక దేవుళ్ళకు నమస్కారం
ఎడిటర్
వేమూరి బలరామ్

ESTABLISHED 1984 | సంపుటి 35 | 7.9.2018 | సంచిక 10
అనిల్ బిల్డింగ్స్. సూర్యారావుపేట. పోస్ట్ బాక్స్ 339. విజయవాడ 520 002

ముఖచిత్రం: అదితీరావ్ హైదరీ

Perseverance brings prosperity, idleness poverty

భూలోకమే స్వర్గం

ఓసారి గురుశిష్యులు పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నారు. హఠాత్తుగా శిష్యుడు ఓ ప్రశ్న వేశాడు. "గురుదేవా! కొందరు భూలోకంలోనే నరకం అనుభవిస్తున్నారు అని అంటూ వుంటారు. అదెట్లా సాధ్యం. దయతో వివరించండి"

గురువు కొద్ది సమయం శిష్యునికి జ్ఞానచక్షువులు ప్రసాదించాడు. లోకాన్ని పరిశీలించి చూడమన్నాడు. శిష్యునికి ధనమదంతో విర్రవీగుతున్న ఓ ధనవంతుడు కనిపించాడు. కానీ అతనితో ఆప్యాయంగా మాట్లాడేవారే కరువయ్యారు.

కుటుంబసభ్యులు కూడా ఆయనను లెక్కచేయడంలేదు. తెలియని ఒంటరితనం అనుభవిస్తున్నాడు. తర్వాత ఆవేశపరుడైన ఓ యువకుడు కనిపించాడు. అతని క్రోధస్వభావంవల్ల అతనికి స్నేహితులే కరువయ్యారు.

తరువాత పరమలోభి అయిన వ్యక్తి కనిపించాడు. అతడు తన లోభత్వంవల్ల అయినవాళ్ళు, పరాయివాళ్ళకు అందరికీ విరోధి అయ్యాడు.

పై ముగ్గురు కూడా తమకు తెలియకుండానే భూలోకంలోనే, బతికివుండగానే నరకం అనుభవిస్తున్నారు. కాని పాపం వారికా విషయం తెలియడం లేదు. తప్పునుమాత్రం ఇతరులపై రుద్ది మరికొంత వేదన చెందుతున్నారు. వారిని చూసి శిష్యుడు జాలిపడ్డాడు.

గురువు శిష్యునికి మామూలు దృష్టినిచ్చాడు. శిష్యుని మనసులో అనేక ఆలోచనలు మెదిలాయి. మానవుడు తనకు తానుగా, తనకోసమే బతకరాదని తెలుసుకున్నాడు. 'పరోపకారం చేస్తూ, పరులకోసం జీవించడంలోనే ఆనందం వుందని గ్రహించాడు. 'లోభత్వం' మనిషిని పతనానికి తీసుకువెళ్తుందని గ్రహించాడు.

-యుగశక్తి గాయత్రి

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076
విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM
Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad
Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433

అల్ ఇన్ వన్ ప్రోడక్ట్ - అనూస్ L&W ఫేస్ మాస్క్



దక్షిణ భారతదేశంలో స్త్రీ పురుషుల సౌందర్య చిరునామా అంటే అనూస్ సంస్థ అని చెప్పవచ్చు. అందులో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. అనూస్ సంస్థను అనూస్ సిస్టర్స్ (అనూరాధ, అన్నపూర్ణ, అనుపమ, అనిరుధ) 1982 వ సంవత్సరంలో ఆరంభించి, నేటి వరకు తమ స్వంత పర్యవేక్షణలో సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహిస్తున్నారు. దాదాపుగా మూడున్నర దశాబ్దాలుగా సౌందర్యరంగంలో అనూస్ సంస్థ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగిన తన సేవల్ని నిరంతరాయంగా అందిస్తోంది. అనూస్ క్లినిక్‌లో స్త్రీ పురుషులిరువురికీ వేర్వేరు విభాగాల్లో క్లినికల్ మరియు సెలూన్ సేవలు అందిస్తారు. అనూస్ ఇంటర్నేషనల్ బ్యూటీ స్కూల్ ద్వారా బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ ఇస్తారు. ఈ స్కూల్ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (JNTU) నుంచి గుర్తింపు పొందింది. ఈ స్కూల్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు దేశ విదేశాల్లో ప్లేస్‌మెంట్ సౌకర్యం కూడ ఉంది. అంతేకాదు, ప్రకృతిలో దొరికే వన మూలికలతో తయారు చేయబడ్డ సౌందర్య ఉత్పత్తుల్ని (Herbal Beauty Products) అనూస్ సంస్థ అందిస్తోంది. అనూస్ హెర్బల్ ప్రోడక్ట్స్ ప్రకృతి సహజ సిద్ధమైనవి. వీటి తయారీలో ఎటువంటి కెమికల్స్, ప్రిజర్వేటివ్స్ లేవు. ఇటీవలే అనూస్ సంస్థ తమ సరికొత్త ఉత్పత్తి అనూస్ L&W (Lightening & Whitening) ఫేస్‌మాస్క్‌ని మార్కెట్‌లోనికి విడుదల చేసింది.

అనూస్ L&W ఫేస్ మాస్క్ గురించి అనూస్ సిస్టర్స్ మాటల్లో... "అనూస్ L&W ఫేస్ మాస్క్"ని స్క్రబ్‌గాను, ప్యాక్‌గాను కూడ ఉపయోగించవచ్చు. ఇది తరచుగా బ్యూటీ పార్లర్‌కు వెళ్ళే కొరత తీరుస్తుంది, పూర్తిగా ప్రకృతి సహజ సిద్ధమైన వనమూలికలతో తయారు చేసినది. దీనిని ముందుగా మేము రెగ్యులర్‌గా వాడి, మార్కెట్‌లోకి విడుదల చేయడం జరిగింది. ఇది ఆల్ ఇన్ వన్ ప్రోడక్ట్. ఇది pH బ్యాలెన్స్‌ను సరిచేసి చర్మాన్ని ఆయా కాలానికి తగినట్లుగా ఉంచుతుంది. దీనిని స్త్రీలు, పురుషులు, చిన్నపిల్లలు కూడ నిరభ్యంతరంగా వాడవచ్చు.



L&W మాస్క్‌ను బ్యూటీ పార్లర్‌లో ప్రతి సర్వీస్‌కి వాడవచ్చు.

* ★ పిగ్మెంటేషన్ తగ్గిస్తుంది.
* ★ ముడతలను తగ్గిస్తుంది.
* ★ సన్ ట్యాన్‌ను తొలగిస్తుంది.
* ★ డెడ్ సెల్స్‌ను రిమూవ్ చేస్తుంది.
* ★ స్కిన్‌లో ఫెర్‌నెస్ పెరుగుతుంది.
* ★ అండర్ ఆర్మ్ డార్క్‌నెస్ తగ్గిస్తుంది.
* ★ అండర్ ఐ డార్క్ సర్కిల్స్ తగ్గిస్తుంది.
* ★ చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది.
* ★ పింపుల్స్, వాటివల్ల వచ్చిన మచ్చలను తగ్గిస్తుంది.

* ★ ఏ స్కిన్ కలవారయినా (ఆయిలీ, డ్రై మరియు నార్మల్) వాడవచ్చు.
* ★ రోజ్ వాటర్‌లో కలిపి పెట్టవచ్చు.
* ★ రెగ్యులర్‌గా వాడవచ్చు.
* ★ నీటిలో కలిపి పెట్టవచ్చు.
* ★ స్క్రబ్‌లా వాడవచ్చు.
* ★ ప్యాక్‌లా వాడవచ్చు.
* ★ బాడీ మాస్క్‌లా వాడవచ్చు.
* ★ కావాల్సిన రిజల్ట్స్ కోసం రెగ్యులర్‌గా వాడండి.

అనూస్ ఇతర ప్రోడక్ట్స్:

* ★ అనూస్ బ్లాక్ ఎక్స్‌పర్ట్
* ★ హెర్బల్ హెన్నా
* ★ హెర్బల్ హెయిర్ కేర్
* ★ ట్రైకో షాంపూ
* ★ అనూస్ ఫెయిర్ అండ్ ఫ్రెష్
* ★ అనూస్ గ్లో ఫేస్ వాష్
* ★ అనూస్ రోజ్ మిస్ట్

Black Xpert URL : https://www.youtube.com/watch?v=JIuUHIbfGxk&t=16s

Henna URL : https://www.youtube.com/watch?v=A0uyzQHlukg&t=3s

మా సేవలకై మీ ప్రశ్నలను ఈ నంబరుపై 99596 16106 సంప్రదించండి - అనూస్ సిస్టర్స్

అనూస్ వీడియోస్‌కై మీ వాట్సప్ నంబరును ఈ 91000 34054 కు షేర్ చేయండి, ఆన్‌లైన్‌లో కొనాలంటే www.anoos.com

అనూస్ హెర్బల్ ప్రోడక్ట్స్ మీ దగ్గరలోని సూపర్ మార్కెట్స్‌లోగాని, షాపులోగాని పొందాలంటే, పదే పదే అడిగి ఒత్తిడి పెంచండి.

ANOO'S
SALON & CLINIC Since 1982
TELANGANA | ANDHRAPRADESH
KARNATAKA | USA

Watch Anoo's Programme
Every Saturday in STAR MAA at 7.30 AM
Every Saturday in HMTV at 1.30 PM.
Every Saturday in V6 at 3.30 PM

Services & International Beauty School Courses: 99596 16106
Product Enquiries: 9100034054



అత్యధిక సర్క్యులేషన్‌గల ఏకైక తెలుగు వారపత్రిక

సాక్షి

24.8.2018

'సత్యాన్వేషణ' శీర్షిక మాకెంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. తెలియని విషయాలు తెలుసుకుంటున్నాం.

'అమ్మా మా ఇంటికి రావద్దు' కథ అద్భుతంగా ఉంది. 'ఉచ్చు' సీరియల్ ఆసక్తికరంగా ఉంటోంది.

'నిన్నుకోరి', 'అసలు రహస్యం' కథలు మా మనసుని హత్తుకున్నాయి.

ఎ.వి.సోమయాజులు కాకినాడ

'చదువులో మర్మం' సంపాదకీయం ద్వారా గురూపదేశ వాక్యములను బాగా శ్రవణమొనర్చి, మనస్సును నిగ్రహించి, మోక్ష సామ్రాజ్యాన్ని సాధించడమేనన్న స్పృహ కలిగింది.

'ఒకచిన్నమాట'ననుసరించి, ఎవరేమి చెప్పినా... ఏ కోణంలో చూసినా 'బ్యాలెట్ పేపర్' పద్ధతిని కొనసాగించడం, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అన్ని విధాలా శ్రేయస్కరం.

ఎస్.ఎస్.చంద్రబోస్ విశాఖపట్నం

కొత్త సీరియల్ 'ఉచ్చు' ఉత్కంఠ భరితంగా ఉంటుంది.

'పౌరసత్వ సమస్యలు' వ్యాసం అర్థవంతంగా ఉంది. 'అవయవదానం' అన్నింటిల్లో అత్యుత్తమ మహాదానం అని అవగతం చేసుకున్నాం.

'ఈ శీర్షిక మీదే'లోని జోకులు బాగుంటున్నాయి.

ఎస్.ప్రసాద్ చెన్నై

భార్యలు హెల్మెట్‌లాంటివాళ్ళు. తాబేలుకు డిప్పలా, రోబోకు చిప్‌లా పురుషులను రక్షించే కవచం వారు, అని ముక్తాయించిన హాస్యకథ 'కవచం' భార్యాభర్తలమధ్య సంబంధాన్ని కొత్త కోణంలో చూపెట్టింది.

'మనిషిలో మనిషి', 'పరదేశి ప్రేమకథ', 'నానితో నిత్య', 'ఉచ్చు' సీరియల్స్ అన్నీ బాగున్నాయి.

పి.వరివయ్య హైదరాబాద్

'చదువులో మర్మం' గురించి సంపాదకీయంలో స్వామి హంసానంద చక్కగా వివరించారు.

'పౌరసత్వ సమస్యలు' గురించి విశ్లేషించడం బాగుంది. 'చందమామ రావే' కథలు బాగున్నాయి.

'మనిషిలో మనిషి', 'పరదేశి ప్రేమకథ', 'నానితో నిత్య', 'ఉచ్చు' సీరియల్స్ ఉల్లాసం కలిగిస్తున్నాయి.

పి.చంద్రక్ మారిపవాగర్

వచ్చేవారం స్పెషల్
లంచ్ బాక్స్

'చదువులో మర్మం'ద్వారా విద్యకు సంబంధించిన లోతైన అంశాలు స్వామి హంసానంద తనదైన శైలిలో దైవరూపాలతో పోల్చి చక్కగా తెలియజేశారు.

'నిన్నుకోరి' కథ మా ఇంటిల్లిపాదినీ అలరింపజేసింది. 'సత్యాన్వేషణ' శీర్షికలో దైవసంబంధిత అంశాలన్నీ భక్తి పారవశ్యంతో చదివింపజేశాయి.

'చందమామ రావే కథ'లో బంగారు పాప కథనం చాలా బాగుంది.

'వాట్సాప్' శీర్షిక హాస్యభరితమైన అంశాలతోపాటు విజ్ఞానదాయకంగా కూడా ఉంటుంది.

బి.ఎ.ఎస్.ప్రసాద్ చాగల్లు

ఇది మంచి సమయం



30.8.2018 నుండి 5.9.2018 వరకు శ్రీ విలంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, శ్రావణమాసం, కృష్ణపక్షం.

30.8.2018 గురువారం
తిథి: బహుళ చవితి రా.10.10 వరకు
నక్షత్రం: రేవతి రా. 8.01 వరకు
వర్జ్యం: ఉ.7.24 నుండి 9.05 వరకు
దుర్ముహూర్తం: ప. 10.00-10.51 వరకు. మ. 3.08-3.59 వరకు
రాహుకాలం: మ. 1.45-3.20 వరకు
మంచి సమయం: సా. 7.10 నుండి 8.40 వరకు
సూర్యోదయం: 5.50కి
సూర్యాస్తమయం: 6.16కి

31.8.2018 శుక్రవారం
తిథి: పంచమి రా. 10.12 వరకు
నక్షత్రం: అశ్విని రా. 8.46 వరకు
వర్జ్యం: సా.4.38 నుండి 6.17 వరకు
దుర్ముహూర్తం: ప.8.19 నుండి 9.10 వరకు. మ. 12.35-1.36 వరకు
రాహుకాలం: ప. 10.33 నుండి 12.09 వరకు
మంచి సమయం: ప.9.15-11.05 వరకు
సూర్యోదయం: 5.50కి
సూర్యాస్తమయం: 6.16కి

1.9.2018 శనివారం
తిథి: షష్ఠి రా. 9.45 వరకు
నక్షత్రం: భరణి రా. 9.02 వరకు
వర్జ్యం: ఉ.6.27 నుండి 8.04 వరకు
దుర్ముహూర్తం: ఉ. 5.50-7.29 వరకు
రాహుకాలం: ప. 8.58-10.30 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 5.50కి
సూర్యాస్తమయం: 6.15కి

2.9.2018 ఆదివారం
తిథి: సప్తమి రా. 8.47 వరకు
నక్షత్రం: కృత్తిక రా. 8.49 వరకు
వర్జ్యం: ప. 8.56 నుండి 10.31 వరకు
దుర్ముహూర్తం: సా.4.36-5.26 వరకు
రాహుకాలం: సా. 4.41 నుండి 6.13 వరకు
మంచి సమయం: రా.9.00-10.30 వరకు
సూర్యోదయం: 5.51కి
సూర్యాస్తమయం: 6.15కి
శ్రీకృష్ణాష్టమి

3.9.2018 సోమవారం
తిథి: అష్టమి సా. 7.20 వరకు
నక్షత్రం: రోహిణి రా. 8.05 వరకు
వర్జ్యం: మ. 12.20 నుండి 1.53 వరకు. రా. 1.24 నుండి 2.55 వరకు
దుర్ముహూర్తం : మ. 12.27 నుండి 1.17 వరకు. మ. 2.55-3.45 వరకు
రాహుకాలం: ఉ. 7.25-8.58 వరకు
మంచి సమయం: ప. 8.00-8.50 వరకు
సూర్యోదయం: 5.51కి
సూర్యాస్తమయం: 6.14కి

4.9.2018 మంగళవారం
తిథి: నవమి సా. 5.24 వరకు
నక్షత్రం: మృగశిర సా. 6.53 వరకు
వర్జ్యం : రా. 2.43-4.12 వరకు
దుర్ముహూర్తం: ప. 8.19-9.08 వరకు రా. 10.52-11.41 వరకు
రాహుకాలం: మ. 3.00-4.58 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 5.51కి
సూర్యాస్తమయం: 6.13కి

5.9.2018 బుధవారం
తిథి : దశమి మ. 3.01 వరకు
నక్షత్రం: ఆర్ద్ర సా. 5.14 వరకు
వర్జ్యం: తె. 4.14-5.42 వరకు
దుర్ముహూర్తం: ప. 11.37-12.26 వరకు
రాహుకాలం: మ. 12.02-1.32 వరకు
మంచి సమయం: ఉ. 7.55-9.25 వరకు
సూర్యోదయం: 5.51కి
సూర్యాస్తమయం: 6.12కి
ఉపాధ్యాయ దినోత్సవం

*అంతా సవ్యంగానే వుంటుంది మీకు.

ఒక చిన్నమాట



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

ఇటీవల మన హృదయాలలో గాఢంగా హత్తుకుపోయిన చిత్రం అటల్ బిహారీ వాజ్‌పేయి మరణం. ప్రతికోణంలోనూ ప్రతి వ్యక్తి ప్రశంసలూ అందుకున్న మహానుభావుడు అటల్.

పద్దెనిమిదేళ్ళ వయస్సులోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నవయువకుడు అటల్ 1957లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. పదిసార్లు లోక్‌సభ సభ్యునిగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యునిగా 47 సంవత్సరాలు పార్లమెంటేరియన్‌గా ఉన్నారు.

1996లో తొలిసారి 13 రోజులు ప్రధానిగా,1998లో 13 నెలలు ప్రధానిగా బాధ్యత నిర్వహించారు. ఆ సమయంలోనే అణుపరీక్షలు నిర్వహించి ప్రపంచ అగ్రరాజ్యాల స్థాయికి భారత్‌ను చేర్చారు.

1999లో కార్గిల్ యుద్ధంలోనూ ఈయన పాలనలో విజయం వరించింది.

1999లో జరిగిన ఎన్నికల్లో గెలుపొంది ఐదేళ్ళ పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు.

అన్నేళ్ళ కాంగ్రెసేతర ప్రధానిగా ఉండి రికార్డు స్థాపించారు. అన్ని పార్టీలను కలుపుకుని, శాంతి సామరస్యాలతో, నొప్పింపక, తానొవ్వక తనదైన రాజధర్మం పాటించి సుపరిపాలనను అందించారు. అందుకే ఆయన జన్మదినాన్ని సుపరిపాలన దినంగా జరుపుకుంటారు.

ప్రజలకు సన్నిహితంగా ఉంటూ, ప్రజల ప్రేమాభిమానాలు చూరగొన్న ప్రధానిగా జవహర్‌లాల్‌నెహ్రూ ఎప్పుడూ ప్రథమ స్థానంలో ఉంటారు. ఎక్కువ ప్రచారాలు లేకుండానే తన సహజప్రవృత్తితో, తన విలక్షణమైన కార్యాలతో ప్రజల హృదయాలలో చోటు చేసుకున్న ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి.

ప్రజాస్వామ్యంలో పరస్పరం గౌరవించుకుంటూ తమ అభిప్రాయాలను, విమర్శలను ముక్కుసూటిగా చెప్పగలిగిన స్వర్ణయుగంలో యువనేత వాజ్‌పేయి జవహర్‌లాల్ నెహ్రూను విన్‌స్టన్ చర్చిల్‌తో, ఛాంబర్‌లేన్‌తో పోల్చినా నెహ్రూ వాజ్‌పేయిని "మీరూ ఒక రోజు ప్రధానమంత్రి అవుతారు" అని అన్నారు. ఎన్నో ఏళ్ళ తర్వాత అదే నిజమయింది.

అదే విధంగా అటల్ బిహారీ వాజ్‌పేయితో ముఖాముఖీ కలుసుకుని వారి కవితలగురించి ప్రస్తావించటం నాకు అమూల్యమైన విషయం. ఆయనది రాజకీయాలలో పరాకాష్ఠ. గొప్ప మానవతావాది. మంచిమనిషిఅనటంలో, ఎ గుడ్ హ్యూమన్ బీయింగ్ అనటంలో తేడా ఉంది.

అటల్ బిహారీ వాజ్‌పేయి సాహిత్యాభిలాషిగా, కవిగా ప్రజలకు సుపరిచితులే. 1995లో, ఆ తర్వాత 1997లో వెలువడిన ఆయన యాభై ఒక్క కవితల సంకలనం గొప్ప ప్రాచుర్యాన్ని పొందింది.

వీటిలో కొన్ని కవితలు లతామంగేష్కర్ స్వయంగా పాడారు. ఢిల్లీలో రాధా, రాజారెడ్డి బృందం నృత్య రూపంలో ప్రదర్శించింది. కవితలలో తత్త్వవేత్తకూడా మనకు పరిచయమవుతాడు.

పృథ్వి ఎన్నో లక్షల సంవత్సరాలది



జీవితగాథ అనంతమైనది
కాని తనువుకు తన పరిమితి ఉంది.
ఒకవేళ నూరు శిశిరాల వాణి అయినా
చివరి తలుపు చప్పుడుకు
తలుపు తెరవటానికిది చాలు.

వేదపాఠాన్ని కవి ఈ విధంగా చెపుతాడు.

వేదాలన్నిటిలో, శ్లోకాలన్నిటిలో
శ్లోకాలలోని పంక్తులన్నిటిలో,
పంక్తులలోని పదాలన్నిటిలో
పదాలలోని ప్రతి అక్షరంలో
ప్రజ్వరిల్లుతున్నది దివ్యజ్ఞానజ్యోతి

తన అరవైఒకటవ జన్మదిన సందర్భంగా రాసిన కవిత ఇతర జ్ఞానులను, కవులను, తత్త్వవేత్తలను ఆందోళనపరిచిన జన్మ-మృత్యువులు, సృష్టి రహస్యాలు ఈ కవిని కూడా ఆలోచింపజేస్తాయని తెలియజెపుతుంది.

మరో మైలురాయిని దాటటమయింది
ఎన్ని రాళ్ళు మిగిలాయో ఎవరికి తెలుసు?
చివరి రాయిని ఎవరు గుర్తిస్తారు?
సూర్యుడు అక్షయం, ధాత్రి అఖండం
అందుకే వయసు పెరిగినా ఒక పండుగే.

ఏదో సత్యాన్ని వెతకాలనే తపన, నిరంతరాన్వేషణ, అంతర్మథనం ఈ కవిలో మనకు కన్పిస్తాయి. 'యక్ష ప్రశ్న' అనే కవితలో అన్నీ ప్రశ్నలే.

నిన్న ఉన్నవి
నేడు లేవు
నేడు ఉన్నవి
రేపు ఉండవు
....
సత్యమేమిటి?
ఉండటమా, ఉండకపోవటమా?
....
ప్రతి నవీన నచికేతుడూ
ఈ ప్రశ్నను అడుగుతూనే ఉన్నాడు.

మానవ నైజం తెలిసిన కవి మానవుని గురించి ఎంతగానో ఆలోచిస్తాడు.

ఈ పృథ్విపై
మానవుడొకడే
విచిత్ర ప్రాణి
గుంపులో ఒంటరితనం-
ఒంటరితనంలో సమూహభావం.

ఈ కవి ఆశావాది.ఎంత అంధకారంలోనైనా ఒక కాంతికిరణం ప్రసరింపకపోదని ఆయన నమ్మకం.

తెగిన నక్షత్రాలనుండి
వెలువడుతుంది వసంతరాగం
రాతిగుండెనుండి
చిగురిస్తుందో మొక్క.


కవి అటల్ బిహారీ శాంతికాముకుడు.

మేము యుద్ధం జరగనివ్వం
విశ్వశాంతి సాధకులం
మేము యుద్ధం జరగనివ్వం

ఈయన కవితలన్నీ ఛందోబద్ధంగా పాడుకోటానికి వీలుగా ఉంటాయి. భాషమధురంగా, భావాత్మకంగా ఉంటుంది. మూలం చదివితే గొప్ప కవితానుభూతిని పొందుతారు. చివరకు ప్లేటో ఆదర్శ రాజ్యానికి, అందులో పాలకునికి మనం నిస్సందేహంగా మరో విషయం చేర్చవచ్చు.

పాలకుడు దార్శనికుడే కాదు, కవి కూడా. అయితే పాలన సువర్ణానికి సువాసన చేర్చినట్లుంటుంది. దానినే సుపరిపాలన అని అంటారు.

ప్రజా ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు





రాజ్యసభ అధ్యక్షుడిగా 'ట్రెండ్ సెట్టర్'

నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పని

నిర్ణయాలలో వేగం

సర్వవర్గాల ఆమోదం

పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగటం అరుదుగా మారుతోంది. అర్థవంతమైన చర్చలు జరగాల్సిన చోట అనవసరపు వాదోపవాదాలు జరుగుతున్నాయి.

ఇటీవలి వర్షాకాలపు సమావేశాలు అలాగే నడుస్తాయనుకున్నారు. ప్రజలు అనుకున్నట్టే లోక్‌సభ అవాంతరాలతో ముందుకు వెళ్ళింది.

కాని రాజ్యసభ అందుకు భిన్నంగా ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అందరినీ మెప్పించిన రీతిలో, ప్రజలు ఆశ్చర్యపోయేవిధంగా సభ జరిగింది.

మధ్యలో కొత్తగా ఎన్నికైన కొద్దిమంది సభ్యులు తప్పితే దాదాపుగా గతసంవత్సరంలో ఎవరు సభ్యులుగా వున్నారో వారే సభ్యులు.

పార్టీ బలాబలాలలో కొంతమార్పు వచ్చినా, పార్టీల మధ్య విభేదాలు ఒకలాంటివే. అయినా సభ అదుపులోవుంది. రాజ్యసభ హుందాతనం పెరిగింది. అందుకు కారణం ఒకే ఒక వ్యక్తి. ఆయనే రాజ్యసభకు అధ్యక్షుడైన వెంకయ్యనాయుడు.

కీలకమైన స్థానంలో వున్న వ్యక్తి నిబద్ధతతో వ్యవహరిస్తే పరిస్థితులు ఎంతగా మారిపోతాయో చెప్పటానికి ఉదాహరణ ఇటీవలేముగిసిన రాజ్యసభ సమావేశాలు. ఆ సమావేశాలకు అధ్యక్షుడిగా వెంకయ్యనాయుడు పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకుని,

తన భుజస్కంధాలపై మోపిన భారాన్ని ఎంతో వినమ్రతతో, చాకచక్యంతో నడిపిన తీరు ప్రత్యర్థులను సైతం ఎంతగానో మెప్పించింది.

ఒక దశలో రాజ్యసభ అధ్యక్షుడు తమకు తగినంత సమయం ఇవ్వటంలేదని, నిష్పక్షపాతంగా వ్యవహరించటంలేదని కొందరు ప్రతిపక్ష సభ్యులు భావించి, దానికి సంబంధించిన ఒక ఫిర్యాదును తయారుచేసి దానిమీద సంతకాల సేకరణ కూడా మొదలుపెట్టారు. అది ఒక అసాధారణ చర్య.

ఏ వ్యక్తిమీద ఫిర్యాదు చేయబోతున్నారో ఆయనకే ఆ ఫిర్యాదు ప్రతిని ఇవ్వటానికి సభ్యులు సిద్ధమవుతున్నారన్న వార్తలు వచ్చాయి.

కాని చివరికి ఆ ఫిర్యాదు తయారుచేసినబృందమే దానిని బుట్టదాఖలు చేసుకుంది. అసలు అటువంటి ఆలోచనే తాము చేయలేదని ప్రకటించారు.

వెంకయ్యనాయుడు వంటి రాజ్యసభ అధ్యక్షుడిమీద తాము అటువంటి పని ఎందుకు చేస్తామని ఎదురు ప్రశ్న వేశారు మీడియాలో. అదంతా తాము చేసింది తప్పని తెలుసుకుని కప్పిపుచ్చుకునేందుకు చేసినదే. అజాతశత్రువువంటి వెంకయ్యనాయుడికి వ్యతిరేకంగా తాము అటువంటి యత్నం అనవసరంగా చేశారని రాజకీయపెద్దలు మందలించివుంటారేమో!

వాస్తవంలో వెంకయ్యనాయుడి రాజ్యసభ ఉపాధ్యక్షుడి పాత్రను ప్రశ్నించేందుకు వీలులేదు. ఒక బాధ్యత తీసుకున్న తర్వాత తాను నిర్వహించబోతున్న పాత్ర గురించి సమగ్రంగా అధ్యయనం చెయ్యటం వెంకయ్యనాయుడికి అలవాటు.


అది పార్టీ అధ్యక్షపదవి అయినా, మంత్రివర్గ బాధ్యత అయినా, ప్రస్తుత ఉపరాష్ట్రపతి పదవి అయినా. తనకున్న హక్కులు, బాధ్యతలు రెండూ తెలుసుకోకుండా తొందరపడి మాట్లాడటం కాని, ఉత్తర్వులు ఇవ్వటంకాని ఆయన నైజం కాదు.

వెంకయ్యనాయుడితో పరిచయం వున్నవారందరికీ ఈ విషయం తెలుసు. తాను నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. ఇతరులలో అదే క్రమశిక్షణను ఆయన ఆశిస్తారు. అందుకే దేనికైనా నియమనిబంధనలకు లోబడేవుండాలని సభ్యులను హెచ్చరించారు.

ప్రజాస్వామ్యం మీద సంపూర్ణ నమ్మకం కలిగిన నేత వెంకయ్యనాయుడు. అందుకే తాను సభ్యుడిగా వున్నప్పుడు రాజ్యసభలో ఎన్నడూ నిబంధనలను అతిక్రమించి ప్రవర్తించలేదు.

సభకు ఆటంకం కలిగించటమనే సంస్కృతికి ఆయన పూర్తిగావ్యతిరేకి.సభ్యుడిగా వుండటం అనేది ఒక పోటీలో ఆటగాడిగా వుండటం. ఆటగాళ్ళు ఎప్పుడైనా ఒకసారి భావోద్రేకాలను అదుపుచేసుకోలేక నోరుపారేసుకోవడం లేదా చేతిలోని ఆటవస్తువు విసిరికొట్టటం చేస్తుంటారు.

కాని ఎంపైర్ పాత్ర ఆటగాళ్ళకన్నా భిన్నమైనది. అసలుసిసలు మధ్యవర్తిగానే నిలబడాలి. ఎటువంటి



పరిస్థితిలోకూడా ఆవేశానికి లోనుకాకూడదు.ఇప్పుడు వెంకయ్యనాయుడు నిర్వహిస్తున్న రాజ్యసభ అధ్యక్ష పదవి కూడా ఎంపైరింగ్ లాంటిది.

ఎటువైపునుండి ఎంతగా ఒత్తిడి వచ్చినా దానిని తట్టుకుని నిలబడి సరైన నిర్ణయం ప్రకటించాల్సి వుంటుంది. అందుకే ఎంపైరింగ్ చాలా కష్టం. అత్యుత్తమ ఎంపైర్ అనిపించుకోవడం మరింత కష్టం.

కాని రాజ్యసభ అధ్యక్షపదవి చేపట్టిన సంవత్సర కాలంలోనే వెంకయ్యనాయుడు ఉత్తమ సభాధ్యక్షుడు అనిపించుకోగలిగారు.

వెంకయ్యనాయుడుని ఉపాధ్యక్షపదవికి ఎంపిక చేసినతీరు, ఆయనఅయిష్టంగానే ఆ పదవిని స్వీకరించినవైనం గమనించినవారు ఆయన మనసుపెట్టి పనిచేయడేమో అనుకున్నారు.ఆషామాషీగా ఆ బాధ్యతలు నిర్వహిస్తాడేమో అని భావించారు.

కాని అందుకు భిన్నంగా తానేమిటో తన సత్తా ఏమిటో మాటలతోకాక చేతలతో చేసిచూపించి సభాధ్యక్షుడంటే ఎలా వుండాలో ముందుతరాలవారికి స్ఫూర్తిగా చూపించాడు వెంకయ్యనాయుడు.

ఉపాధ్యక్షుడు పదవిలోకి వచ్చి వెంకయ్యనాయుడు ఒక సంవత్సరం పూర్తయింది. ఐదేళ్ళ పదవీకాలంలో ఒక సంవత్సరకాలం పూర్తి చెయ్యటం ఒక గొప్పవిశేషంకాదు. ఐతే దేశఉపాధ్యక్షుడికి రాజ్యాంగం మరో విశిష్ట బాధ్యత అప్పగించింది. అది రాజ్యసభ అధ్యక్షపదవి. ఆ పదవిలో కూడా ఒక సంవత్సరకాలం పూర్తిచేసుకున్నాడు.

గతంలో ఎందరో ఉపాధ్యక్షులు రాజ్యసభ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. కాబట్టి అదీ గొప్పవిశేషం కాదనవచ్చు. కానీ ఎందరు ఆ పదవిలో కూర్చున్నా, బాధ్యతలు నిర్వహించినా, వారెవరూ నిర్వహించని రీతిలో ఆ పదవులను నిర్వహించటమే వెంకయ్యనాయుడి గొప్పతనం.

వెంకయ్యనాయుడు ప్రజలమనిషి. ఆయనకు ప్రజలతో సమయం గడపడం చాలా ఇష్టమైన విషయం. అటువంటి వ్యక్తిని తీసుకువెళ్ళి ప్రజలతో సంబంధం కలిగివుండటానికి వీలులేని ఒక పదవిలో కూర్చోపెడుతున్నారు అనే అభిప్రాయం ప్రజలలో కలిగింది సంవత్సరం క్రితం. కేంద్రమంత్రిగా తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్న వేళ హఠాత్తుగా వెంకయ్యనాయుడి పేరును ఉపరాష్ట్రపతిగా ప్రతిపాదించింది.

ఆ పదవి రేసులో తాను లేనని అంతకుముందు పలుమార్లు వెంకయ్యనాయుడు స్వయంగా ప్రకటించారు. 'నాకు ఉపరాష్ట్రపతి పదవి వద్దు నన్ను ఉషాపతిగానే ఉండనివ్వండి' అంటూ తన మనసు ప్రత్యక్ష రాజకీయాలమీదే వుందని పరోక్షంగా సూచించారు కూడా. అయినా పార్టీపెద్దలు ఒక నిర్ణయం తీసుకున్నారు. రాజ్యసభను నడపటంలో వున్న ఇబ్బందులను అధిగమించి సజావుగా సభను నడపగలిగిన వ్యక్తికోసం బిజెపి అన్వేషించింది.

ఆ రోజున రాజ్యసభలోఅధికారపార్టీకి మెజారిటీ లేదు. మెజారిటీ కలిగివున్న కాంగ్రెస్‌ప్రభుత్వ ప్రతిపాదితబిల్లులకు ఆమోదం లభించనివ్వటం లేదు.

అటువంటి వాతావరణంలో రాజ్యసభలో వున్న వ్యతిరేకతను అధిగమించి,నలుగురికి నచ్చచెప్పి రాజ్యసభలో ప్రభుత్వ ప్రతిపాదిత అంశాలకు ఆమోదముద్ర వేయించగలిగిన, సర్వుల ఆమోదం పొందిన వ్యక్తి కావాలన్నది బిజెపి అగ్రనాయకుల ఆలోచన.

అందుకు బిజెపిలో వెంకయ్యనాయుడిని మించిన వ్యక్తి మరొకరు కనిపించలేదు. అది చాలా సహజం కూడా. నలుగురితో స్నేహంగా ఉంటూ, అందరి అభిప్రాయాలను ఓపికగా వింటూ, అవసరమైన చోట రాజీమార్గాన్ని ప్రతిపాదిస్తూ పార్టీని, మంత్రిత్వ శాఖలను, పార్లమెంటరీ కమిటీలను నడిపిన అనుభవశాలి వెంకయ్యనాయుడు.

వెంకయ్యనాయుడు పార్టీ ఆదేశానికి బద్ధుడు. ఆయన జీవితం బిజెపితో ముడిపడింది. ఒకే పార్టీలో పుట్టి కడదాకా అదే పార్టీలో రాజకీయం కొనసాగించిన నాయకులలో ఆయన ఒకరు.

అధికారం అందుబాటులో లేని పార్టీని వదిలేసి అధికారపక్షంలో చేరిపోవటానికి ఏమాత్రం సిగ్గుపడని కాలంలో అధికారంకన్నా పార్టీ సిద్ధాంతమే మిన్న, దానికే కట్టుబడి జీవితం గడుపుతానన్న నియమబద్ధ రాజకీయవేత్త వెంకయ్యనాయుడు.

అందుకే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన క్షణంలో వెంకయ్యనాయుడు కన్నీరు అలా కారింది. బాల్యం నుండి పెరిగిన సంస్థను వదిలి, రేపటినుండి ఆ పార్టీకి చెందనివాడిగా బ్రతకాలన్న ఆలోచన వెంకయ్యనాయుడిని ఇబ్బందిపెట్టింది.

అయినా ఆయన పార్టీ నిర్ణయాన్ని అంగీకరించాడు. అది ఆయన క్రమశిక్షణ, కట్టుబాటు. తాను ఎదగటానికి కారణమైన పార్టీ ఏమిచెపితే అది చెయ్యడం వెంకయ్యనాయుడు తొలినుండీ చేస్తున్నదే. ఏ బాధ్యత అప్పగించినా ఆ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించాడు.

స్వార్థచింతన లేకుండా సేవలు అందించాడు. అదీ వెంకయ్యనాయుడి ప్రత్యేకత. అదే నిబద్ధత కొత్తబాధ్యతలో తొలిరోజునుండే ప్రదర్శించటం మొదలుపెట్టారు. భారతదేశపు పదమూడవ ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ పదవిలోకి అడుగుపెట్టగానే ఆయనపార్టీ, పాతవాసనలు మరచిపోయాడు.

గతంలో తాను చేపట్టిన ప్రతిపనిలో ఏవిధంగా నూతనత్వం, ప్రజా ప్రయోజనానికి ప్రాధాన్యతని ఇచ్చారో అదే పద్ధతిలో రాజ్యసభ ఉపాధ్యక్షపదవీ బాధ్యతలోనూ కొత్త ట్రెండ్‌ని ప్రవేశపెట్టారు.

రాజ్యసభ అంటే పెద్దల సభ. విద్యావంతులు, వివిధ రంగాలలో నిష్ణాతుల కోసం ఏర్పరిచిన సభ. గడచినకొద్దీ దశాబ్దాలలో రాజ్యసభ విలువ కొంత మేరకు తగ్గిన మాట నిజం. నాణ్యమైన ప్రతినిధులకు అందులో చోటు తగ్గుతున్నది.

అటువంటి సభకు పూర్వపు హుందాతనం,గౌరవం తిరిగి తీసుకురావటమే లక్ష్యంగా రాజ్యసభ అధ్యక్ష పదవిలో కూర్చున్నాడు వెంకయ్యనాయుడు.

వెంకయ్యనాయుడు అంటే నవ్యత. వెంకయ్యనాయుడు అంటే నిబద్ధత. బూజుపట్టిన విధానాలంటే ఆయనకు నచ్చదు. అర్థంలేని ఆర్భాటాలకు ఆమడ దూరం. తానేదో ఒక గొప్పపదవిలో వున్నానని అహం వుండదు. మిగిలినవారంతా తనను నెత్తిన పెట్టు

కోవాలన్న ఆలోచనఆయనలో ఎన్నడూ కనిపించదు. నిబంధనలు ఎలా వున్నాయి! వాటిని సరిగా అనుసరిస్తు న్నామా! లేదా!! ఒకవేళ సరిగా లేకుంటే వాటిని తక్షణం సవరించాలి.

అందరికీ గౌరవమర్యాదలు అందే రీతిలో సభ సాగాలి. గతంలో వున్నటు వంటి సభకాదు ఇది. వెంకయ్య నాయుడి అధ్యక్షతన నడుస్తున్నసభ అంటే ఒక ప్రత్యేకత వుండితీరాలి.

చూడగానే సభమీద వెంకయ్య ముద్ర వుండితీరాలి. అది పేరుకోసం, అహంకారంతో చేసే ఆలోచనకాదు. సరైనపద్ధతిలో ప్రతిదీముందుకు సాగి తీరాలన్నది వెంకయ్యనాయుడి పట్టుదల.

మనం ఏం చేసినా దేశానికి, దేశప్రజలకు మేలు కలిగేలా వుండాలనేది వెంకయ్య నాయుడు పలు మార్లు చెప్పిన విషయం.

ఇదివరలో మంత్రివర్గంలో అనేక ఇతర ఇబ్బం దుల మధ్యనే ఆయన తన నవీన ఒరవడిని తెచ్చిన వాడు. అటువంటిది ఇప్పుడు సర్వస్వతంత్రత కలి గిన రాజ్యసభ అధ్యక్షపదవిలో వున్నప్పుడు మరోలా ఎలా ఆలోచించగలరు!

ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఉపాధ్యక్షుడిగా వెంకయ్యనాయుడు చేసిన పనులు, తీసుకున్న నిర్ణ యాలు అన్నీ ఆయన సర్వసాధారణంగా చేసే ప్రజా కోణం నుండి చూసి తీసుకున్నవే.

మనం బ్రిటీష్ వారినుండి పార్లమెంటరీ, న్యాయ వ్యవస్థలను అనుసరించాం. జడ్జీలుగా బ్రిటీష్‌వారు కూర్చున్న సమయంలోఆయన్ని 'మై లార్డ్' అని సంబోధించాలన్నది నిబంధన. స్వతంత్రం వచ్చినా చాలాకాలం అదే పదం సాగింది.

లా చదువుకున్న వెంకయ్యనాయుడు లాయర్‌గా ప్రాక్టీస్ చెయ్యకపోయినా ఆ పిలుపు పద్ధతి బాగాలేదని అర్థంచేసుకున్నాడు.

అందుకే తన పరిధిలోవున్న బ్రిటీష్ పడికట్టుపదా లకు స్వస్తి ప్రకటించాడు.

సభాధ్యక్షుడికి సభ్యులు 'ఐ బెగ్ యు' అనాల్సిన అవసరం లేదని, ఆ పదాన్ని వాడి స్వతంత్రభారత పార్లమెంట్ సభ్యులుగా 'నేను ఒక విషయం సమ ర్పించేందుకు సిద్ధమవుతున్నా'అనిచెప్పటం మొదలు పెట్టమని కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.

దేశంలో ఎన్నో భాషలున్నాయి. ఎవరి మాతృభాష వారికి గొప్ప.తమ భాషను గౌరవించుకుంటూ ఇతర భాషలను అంగీకరించాలన్నది వెంకయ్యనాయుడు చాలాకాలం క్రితం నుండి చెపుతున్న అంశం.

ఆయనకు తెలుగుభాషమీద ఉన్న అభిమానం ఎటువంటిదో కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన బిజెపి సభ్యుడు జి.వి.ఎల్.నరసింహారావు ప్రమాణస్వీకా రోత్సవ సందర్భంలో బయటపడింది.



భార్య ఉషతో వెంకయ్యనాయుడు

జి.వి.ఎల్. తెలుగులో ప్రమాణ స్వీకారం చేస్తుంటే మిగిలిన సభ్యులు 'అది ఏ భాష' అని ప్రశ్నిస్తుంటే అందరికన్నా ముందుగా స్పందించి 'అది తెలుగు భాష' అని చెప్పినవాడు సభాధ్యక్షుడు వెంకయ్య నాయుడు. ఎవరి భాషలో వారు రాజ్యసభలో మాట్లా డేందుకు ఆయన సౌకర్యం కల్పించారు.

ఇప్పుడు మరో ఐదు భాషలవారు వెంకయ్య నాయుడిపట్ల గౌరవం పెంచుకున్నారు.

సభలో చర్చలకు ప్రాధాన్యత వుండాలి. తమ అభిప్రాయాలను చర్చలో ప్రకటించేందుకు పూర్తి స్వాతంత్ర్యం సభ్యులకు ఉంటుంది.

"వారి స్వాతంత్ర్యాన్ని నేనుపరిరక్షిస్తాను. ఆ భావ వ్యక్తీకరణ స్వాతంత్ర్యాన్ని సంపూర్ణంగా వినియో గించుకోండి. ఇతరులకు ఆ స్వాతం త్ర్యం వుంటుం దని గుర్తించి గౌరవించండి... వారు చెప్పేది వినండి. వారిప్రసంగాలకు అడ్డుతగలకండి"అంటూ ముందు గానే స్పష్టం చేశాడు వెంకయ్యనాయుడు.

ప్రజాస్వామ్యంలో తమ అభిప్రాయం మాటలతో చెప్పవచ్చు. సభలో తమకు నచ్చని విషయంపై 'వాకౌట్' చెయ్యవచ్చు. కాని చట్టసభలను స్తంభింప చేసే హక్కులేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కలిసికట్టుగా కాపాడుకోవాలి.'డిబేట్, డిస్కస్, డిసైడ్, డోంట్ డిస్టర్బ్' అని తన సహజధోరణిలో సభ్యులకు హితబోధచేసి ఒప్పించారు. అందుకే వర్షాకాలసమా వేశాలు ఎంతో పద్ధతిగా జరిగాయి.

వెంకయ్యనాయుడి నడకలో, మాటలోనే కాదు నిర్ణయంలోనూ వేగం ఎక్కువే. నాన్చుడుధోరణి ఆయనకు నచ్చదు. తమదగ్గరికి వచ్చిన విషయం 'పెండింగ్'లో పెట్టడం అంటే ప్రజల ప్రయోజనాలకు అడ్డుపడటమేనన్నది వెంకయ్యనాయుడి మాట. అందుకే రాజ్యసభలో నిర్ణయాలు మునుపెన్నడూ జరగనంత వేగంగా జరిగాయి.

భారత ప్రధాన న్యాయమూర్తిపై అభిశంసన తీర్మానం తీసుకురావటం అనేది ఒక అసాధారణచర్య. భారతదేశ చరిత్రలో అదే మొదటిసారేమో.

అటువంటి తీర్మానం తన ముందుకువచ్చినపుడు నిర్ణయం తీసు కోవటానికి ఆయన చేసిన సంప్రదిం పులు, కేటాయించిన సమయం, చివరిగా నిర్ణయం ప్రకటించిన తీరును ప్రారంభంలో ప్రశ్నించిన రాజకీయ ప్రత్యర్థులు కూడా ఆ తర్వాత అభినం దించక తప్పలేదు.

రాజ్యసభ ఉపాధ్యక్షుడి పదవి ఖాళీ అయినప్పుడుకూడా దాని భర్తీకి వెంకయ్యనాయుడు వెనువెంటనే చర్యలు చేపట్టారు.

అధికార పార్టీకి బలంలేదు కాబట్టి, వారి అభ్యర్థినే గెలిపించుకునేందుకు, తగిన మెజారిటీ వచ్చేవరకు ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక జరగదని మీడియాలో ఊహాగానాలు వచ్చాయి.

కాని రాజకీయ ప్రయోజనాలను పరిరక్షించటం 'ఎంపైర్' బాధ్యతకాదని నిష్పక్షపాతంగా ఎన్నిక నిర్వహించటం 'ఎంపైర్' మార్గమని భావించి వీలై నంత తక్కువసమయంలో ఎన్నిక జరిపించిన ఘనత వెంకయ్యనాయుడిది.

సభానిర్వహణ విషయంలో కూడా వెంకయ్య నాయుడు కొత్త ఆలోచనలుచేశారు. ఇప్పుడు సభ్యులు దేశంలో ఏ ప్రాంతంలో బసచేస్తున్నా అక్కడి నుండి 'ఈ నోటీస్'లు పంపవచ్చు.

సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో వున్నప్పుడు దానిని తప్పనిసరిగా మెరుగైన రీతిలో వాడుకోవాల న్నది వెంకయ్యనాయుడి ఉద్దేశ్యం.

రాజ్యసభలోని ముగ్గురు సభ్యులమీద పార్టీ ఫిరా యింపు ఫిర్యాదులు వచ్చాయి. వారిని అనర్హులుగా ప్రకటించమని పార్టీలు నోటీసులు ఇచ్చారు. ఇటు వంటి అనర్హతా నోటీసులు అనేకం తెలుగు రాష్ట్ర లతో సహా చాలాచోట్ల వచ్చాయి.

కాని ఆ యా రాష్ట్రాల స్పీకర్లు అనర్హతా అంశం మీద నిర్ణయం తీసుకోకుండా వాయిదావేస్తున్నారు. అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వచ్చినా ఆ స్పీకర్లు స్పందించటంలేదు. అటువంటి స్పీకర్లు రాజ్యసభ అధ్యక్షుడు వెంకయ్య నాయుడి నుండి నేర్చుకోవాల్సినది నిబద్ధత.

తనకు ఫిర్యాదు అందిన మూడు నెలలకాలంలో అనర్హత అంశంపై తన తీర్పు ప్రకటించి నిష్పక్షపాతా నికి నిలువుటద్దంలా నిలబడ్డాడు.

ఉపరాష్ట్రపతి అంటే ఢిల్లీకి పరిమితంకాదని దేశం లోని అన్నిరాష్ట్రాల ప్రజలతో మెరుగైన సంబంధాల కోసం పర్యటించారు. అన్ని విశ్వవిద్యాలయాలను సందర్శిస్తున్నారు. విద్యార్థులతో మమేకమై వారికి పలుఅంశాలలో మార్గదర్శనం చేస్తున్నారు.

అందుకే వెంకయ్యనాయుడు 'పీపుల్స్ వైస్ ప్రెసి డెంట్' అని జేజేలు అందుకుంటున్నారు.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు


GEMSTONE JEWELRY FESTIVAL
16 సెప్టెంబర్ 2018 వరకు
PRECIA
GEM JEWELLERY
మలబార్ గోల్డ్ & డైమండ్స్
జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్లో భాగంగా
సరికొత్త జెమ్‌స్టోన్ మరియు అన్‌కట్
వజ్రాభరణాల శ్రేణిని ప్రదర్శిస్తుంది.
ఎంపిక చేసిన విలువైన రాళ్ళు మరియు
అన్‌కట్ వజ్రాలను అందంగా పొదిగి,
ఆకర్షణీయమైన డిజైన్లతో రూపొందిన
ఆభరణాలను ధరించి అన్ని సందర్భాలలో
ప్రత్యేక ఆకర్షణగా నిలిచిపోండి.
హైదరాబాద్ [సోమాజిగూడ సర్కిల్ | కె.పి.హెచ్.బి. కాలని | దిల్‌సుఖ్‌నగర్ | ఎ.ఎస్. రావ్ నగర్
మెహిదిపట్నం | చందానగర్ | హిమాయత్‌నగర్ | కొండాపూర్] విశాఖపట్నం | తిరుపతి | కర్నూలు
విజయవాడ | కాకినాడ | రాజమండ్రి | గుంటూరు | భీమవరం | కడప | నెల్లూరు | అనంతపురం | వరంగల్
225 షోరూమ్‌లు 9 దేశాలలో BUY ONLINE AT: malabargoldanddiamonds.com
మలబార్ గోల్డ్ & డైమండ్స్

శ్రావణంలో లక్ష్మీకటాక్షం



'సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే శరణ్యేత్ర్యంబకే గౌరీనారాయణీనమోస్తుతే'

సర్వ శుభములు కళ్యాణములు మంగళములు సౌభాగ్యము కొరకు త్రిమూర్త్యాత్మకమైన స్వరూపిణి గౌరీదేవి. భారతీయ సంస్కృతీ సంప్రదాయములలో శ్రావణ మాసమునకు అత్యంత ప్రాధాన్యత కల్గియున్నది.

కొత్తగా పెండ్లి అయిన వధువులు సౌభాగ్యసిద్ధికోసం ఈ మాసంలోనే అమ్మలగన్న అమ్మ పెన్నుధులిచ్చెడి కల్పవల్లిఅయిన మంగళగౌరీ, వరలక్ష్మి వ్రతములను ఆచరించుట అనాదిగా వస్తున్న సంప్రదాయం.

అనంతకోటి బ్రహ్మాండనాయిక తల్లి జగజ్జననియైన గౌరీమాత వివిధ రూపాలుగా అనేక నామాలతో కొనియాడబడుతున్నది. శ్రావణ మంగళవారంనాడు గౌరీపూజ చేసినవారికి సౌభాగ్యం కలుగుతుంది.



స్త్రీలపాలిట పెన్నిధి

మాంగల్యబలమేగాక, వివాహయోగాన్నికూడా శ్రీ గౌరీమాతను పూజించినవారికి తప్పక ప్రసాదిస్తుంది. లక్ష్మీకటాక్ష సిద్ధి కోసం శ్రావణమాసంలో వరలక్ష్మీవ్రతం ఆచరిస్తారు. సకల వాంఛితార్థములు నెరవేరడమే కాక అదృష్ట సహకారిణి లక్ష్మీదేవి అనుగ్రహం పొందటం జరుగుతుంది.

"సిద్ధలక్ష్మీర్మోక్షలక్ష్మీర్జయలక్ష్మీస్సరస్వతీ
శ్రీలక్ష్మీర్వరలక్ష్మీశ్చప్రసన్నా మమ సర్వదా" అని అందరికీ తెలిసిన శ్లోకమే. ఐనా వీనిలో శుద్ధలక్ష్మియే గజలక్ష్మి, విజయ వరలక్ష్ములే జయలక్ష్మి, ధనధాన్య సంతాన లక్ష్ములే శ్రీలక్ష్మి, విద్యాలక్ష్మియే సరస్వతి శ్రీమహాలక్ష్మియే వరలక్ష్మిగా పరిగణింపబడుతున్నది. ఈ రహస్యమునెరిగి ఎవరయితే అష్టలక్ష్మీ పూజాదికములొనరింతురో ఆ యా లక్ష్మి ప్రసన్నతచే వాంఛితార్థములు పొందుతారని శాస్త్రవచనం.

శ్రావణమాసములో పూర్ణిమ ముందు వచ్చు శుక్రవారంనాడు వరలక్ష్మి వ్రతంచేస్తారు. లక్ష్మి అనుగ్రహ ప్రాప్తికోసం భోగభాగ్యములను అనుభవించుటకు ఈ వ్రతం స్త్రీలపాలిట పెన్నిధి.

ఆదిలక్ష్మియే వరలక్ష్మి. ఈమె భృగునందిని. అనంతరమున క్షీరసాగర కన్యకయైనది. లక్ష్మీదేవి ప్రథమ కళగా వాసికెక్కిన ఈ దేవేరిని తలచినంతమాత్రముననే భక్తులను అనుగ్రహించి సుఖసంపదలను ప్రసాదిస్తున్నది. వరలక్ష్మి వ్రతమునకు తొమ్మిది రకముల పిండివంటలను చేయుదురు.

"యా దేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ" అని సప్తశతి. భూతకోటి అంతటిలోనూ లక్ష్మి ఉంటేనే చైతన్యం. గొప్పదైన ప్రతివస్తువులోనూ మన ఋషులు దర్శించారు. దేవీభాగవతంలో అమ్మవారి ఐదు శక్తుల గురించి చెప్తూ లక్ష్మీదేవిని గురించి...



శ్రీ సూక్తంలో

లక్ష్మి సర్వసంపదా స్వరూపం. సకల సంపత్తులకు అధిష్ఠానదేవత. ఇంద్రియనిగ్రహం, శాంతం, సౌశీల్యం వంటి సద్గుణాలకు ఆధారమైన సర్వమంగళ. లోభం, మోహం, కామం, రోషం, మదం, అహంకారం వంటి గుణాలేమీలేని తల్లి భగవంతుని ప్రాణసమానురాలు. వైకుంఠంలో మహాలక్ష్మిగా విష్ణుసేవాపరాయణురాలు.

పతిభక్తికి ప్రతీక, శ్రీ అనేది లక్ష్మీదేవికి అసాధారణమైన పేరు.

లక్ష్మీదేవి అర్చనలో ఉచ్చరించే పరమపవిత్ర మంత్రాలు శ్రీసూక్తం. ఇవి అధర్వణ వేదంలో మంత్రాలు. ఋగ్వేదంలో దర్శనమిస్తాయి.

ప్రతిదినం భక్తిశ్రద్ధలతో... త్రిలోక పూజిత, భవమయిస్థిరా, విష్ణువల్లభ, సుస్థిర, కృష్ణ, ఈశ్వరి, కమలా, హరిప్రియ,పద్మాలయా,రమ,పద్మధారిణీ.. అని మంత్రాలు పఠిస్తూ అగ్నిలో ఆజ్యం చేర్చి హారతులిస్తే లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది.

దీపం వెలిగించడంవల్ల లక్ష్మీదేవి అనుగ్రహం కల్గుతుంది. దీపం వెలిగే చోట శ్రీ మహాలక్ష్మి నివసిస్తుంది. దైవిక శక్తులు ఇంటిని కాపాడుతాయి. అఖండ దీపం వెలుగు ఐశ్వర్యానికి నెలవు.

ఈ జగత్తు మొత్తం ఆ సూర్యుడు ఎలా కాపాడుతాడో అలా అఖండదీపం ఇంటినికాపాడుతుంది. ఆర్థికంగా సమస్యలున్నప్పుడు అఖండదీపం వెలిగించడం ద్వారా అద్భుత ఫలితం పొందుతారు.

లక్ష్మి అష్టోత్తరంలో 'సురభ్యైనమః' అనే నామాన్ని చదువుతాము. సురభి అంటే దివ్యధేనువు. 'గోవు', 'గోమాత' అని అర్థం.

ఈ తల్లి నుండి గోశక్తి సముద్భవమయ్యింది. పాలు, పాలసంబంధ వస్తువులు గోమయాదులు యజ్ఞద్రవ్యాలుగా పోషకాలుగా మనల్ని ఆదుకుంటున్నాయి. గోమాత ప్రసాదించే వరాలివి.

కాబట్టి గోవుల్లో లక్ష్మీదేవిని దర్శించి పూజించడం మన ఆచారం. సత్యం, శౌచం, సత్ప్రవర్తన, సంపద, ప్రతిభ, శీలం ఉన్నచోట శ్రీమహాలక్ష్మి కొలువై ఉంటుందని దేవతా శక్తులు వరిస్తాయి.

ధనధాన్యాలు దేహారోగ్యం, ఐశ్వర్యం భోగభాగ్యాలు శ్రీమహాలక్ష్మి కడగంటిచూపులేనని మానవ గణాలు కీర్తిస్తున్నాయి.



వరలక్ష్మీ వ్రతకథ

వరలక్ష్మీవ్రతం స్త్రీలకు సర్వ సౌభాగ్యములు కలుగ చేయునట్టిదనినైమిశారణ్యము నందు సూతపౌరాణికుడు శౌనకుడు మహర్షులను చూచి చెప్పినట్లు కథలున్నాయి. మగధదేశమునకు చెందిన కుండిన అనుపట్టణమున చారుమతి అను బ్రాహ్మణస్త్రీ కలదు.

ఆమె ఉత్తమ ఇల్లాలు. ఈ మహా పతివ్రతకు స్వప్నములో వరలక్ష్మీదేవి సాక్షాత్కరించింది.

శ్రావణ శుక్లపూర్ణిమకు ముందుగా వచ్చెడి శుక్రవారం నాడు ఉదయాన్నే మేల్కొని స్నానంచేసి చిత్ర వస్త్రములు కట్టుకుని తన గృహమును గోమయముచే అలికి, మండపం ఏర్పరచి అందు ఆసనం వేసి కొత్తబియ్యంపోసి మర్రిచిగుళ్ళు మొదలగు పంచపల్లవములచే కలశం ఏర్పరచి అందు లక్ష్మీదేవిని ఆవాహనం చేసింది.

"పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే

నారాయణ ప్రియేదేవి సుప్రీతా భవ సర్వదా"

అనే శ్లోకంతో ధ్యానావాహనాది షోడశోపచార పూజలు చేసి తొమ్మిది విధముల సూత్రములుగల తోరమును దక్షిణ హస్తమునగట్టుకొని మహాలక్ష్మీదేవికి నానా విధములైన భక్ష్యభోజ్యములను నివేదనముచేసి ప్రదక్షిణము చేసింది. ప్రదక్షిణము చేయుచుండగానే స్త్రీల కాళ్ళయందు ఘల్లుఘల్లుమను శబ్దము కలిగెనట.

వారు తమతమ కాళ్ళను చూచుకొనగా గజ్జెలు మొదలగు ఆభరణములు కలిగియుండెను.

చారుమతి మొదలగు స్త్రీలందరూ ఓహో!

వరలక్ష్మీదేవి కటాక్షము వలన ఇవి కలిగినవని పరమానందము చెందిరి.

తమ కల్పోక్తము ప్రకారముగా పూజ చేసి బ్రాహ్మణోత్తములను గంధపుష్పాదులచే పూజించారు. వరలక్ష్మి ప్రభావముచే సకలకార్యములు సిద్ధించాయి.

"నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యమూర్తయే,
వరేణ్యే త్రిజగద్వంద్యే విష్ణు వక్షస్థలాలయే"

జగజ్జనని కటాక్షములు గలిగిన జనులు ధన్యులుగాను విద్వాంసులుగాను సకల సంపన్నులయ్యెదరు. శ్రావణ శుక్రవారం, శ్రావణ మంగళవారం ఉదయం, సాయంత్రం భక్తిశ్రద్ధలతో ఎవరైతే ప్రార్థిస్తారో వారి ఇంట మహాలక్ష్మీదేవి కొలువై ఉంటుంది.





అష్టలక్ష్ముల ఆరాధన

అష్టలక్ష్ములను ఏ విధంగా ఆరాధిస్తే మంచిదో శాస్త్రాల్లో తెలిపారు.

1. ఆదిలక్ష్మీదేవిని తెల్లటి రంగు రవికల గుడ్డ, తెల్లని పూలు.
2. ధాన్యలక్ష్మీదేవిని నీలివర్ణం రవికల గుడ్డవుంచి పచ్చని పూవులు.
3. ధైర్యలక్ష్మీదేవిని ఎరుపురంగు రవికల గుడ్డ, ఎర్రని పూలు.
4. గజలక్ష్మీదేవిని నీలివర్ణం రవికల గుడ్డ, నీలి రంగు పూవులు.
5. సంతానలక్ష్మీదేవిని పచ్చని రవికల గుడ్డ, పచ్చని పూవులు.
6. విజయలక్ష్మీదేవిని ఎరుపురంగు రవిక గుడ్డ, ఎర్రని పూవులు.
7. విద్యాలక్ష్మీదేవిని తెల్లటి రవికల గుడ్డ, తెల్లని పూవులతో.
8. ధనలక్ష్మీదేవిని నీలిరంగు రవికలగుడ్డ వుంచి, నీలిరంగు పూవులు.

వరమహాలక్ష్మి దేవి కరుణాకటాక్షాలను పొందేందుకై ఆ తల్లి చెప్పిన విషయాలున్నాయి.



శ్రావణ శుక్రవారం

శుక్రవారం పొద్దు నిదురపోవద్దు. తెల్లటి అంచుచీర, మల్లెపూలు, చామంతి పూవులు ధరించి నొసట కుంకుమదిద్దుకుని నిర్మలమనస్సుతో నన్నుధ్యానించే స్త్రీలను నేను అనుగ్రహిస్తాను.

శ్రావణ శుక్రవారం సువాసినులను ఆదరించే ఇంట అనుగ్రహాన్ని ప్రసాదిస్తాను. ప్రతిదానికీ అబద్ధాలు ఆడే వారింట, శోకిస్తూ గడపమీద కూర్చుని తలదువ్వుకొనే వారిఇంట నేనుఉండను అని వరలక్ష్మీదేవి చెప్పిన మాటలు ప్రతి ఒక్కరూ దృష్టిలో పెట్టుకోవాలి.

లక్ష్మీదేవి అన్నీ ప్రసాదిస్తుంది.

"పుత్రపౌత్ర ధనం ధాన్యం హస్త్యశ్వాజావిగోరథమ్

ప్రజానాం భవసి మాతా ఆయుష్మంతం కరోతు మామ్"

సహజంగా లక్ష్మీదేవి ధనాన్నిస్తుందని లోకంలో ఉన్నమాట.

కానీ లక్ష్మీదేవి పుత్రుల్ని మనవల్నీ, ధనాన్ని, ధాన్యాన్నీ, వాహన సౌకర్యాన్నీ, అన్నిటికీ మించి ఆయుష్యాన్ని ఇస్తుందని శ్రీ సూక్తం చెప్తుంది.

వరలక్ష్మివ్రతంనాడు ఏమని తల్లిని అడగాలి. "యాసా పద్మాసనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షీ

గంభీరావర్తనాభి స్తనభరనమితా శుభ్ర వస్త్రోత్తరీయా

లక్ష్మీర్దివ్యైర్గజేంద్రైర్మణిగణఖచితైః స్నాపితా హేమకుంభైః

నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే సర్వమాంగల్యయుక్తా"

రెండువైపులా కూడా బంగారు చెంబులను తొండాలతో ఇరికించుకుని నీకు శుభస్నానాన్ని చేయిస్తున్న ఏనుగులుగల తల్లీ!

సకల ఆభరణాలతో ఐశ్వర్యంతో నువ్వు మా ఇంట చిరకాలం ఉండు తల్లీ"

ఇలాంటి చిత్రాన్ని ధనం ఉంచుకునే బీరువాలో ఉంచుకోవాలి. ఈ స్తోత్రం రోజూ పఠించాలి.

ఐశ్వర్యాభివృద్ధిరస్తు.

డా॥ మాచిరాజు వేణుగోపాల్

మదనా సుందర నా దొరా!

"శీలం, పవిత్రత అన్నీ పెద్ద ట్రాష్! జీవితంలో ఎదగడానికి ఏంచేసినా తప్పుకాదనుకునేవాళ్ళలో నేను ప్రథముణ్ణి" అన్నాడు మదన్. జీవితంలో ఎదగడమంటే ఆఫీసులో ప్రమోషన్. ఏంచేసినా అంటే మామూలు విషయం కాదు. భార్యని ఒక రాత్రికి బాస్‌కి అప్పగించడం.

మదన్ నా భర్త. అతడి నోట ఈ మాట వినడం నాకు చాలా ఆశ్చర్యంగా అనిపించింది. ఎందుకంటే మొదటి రాత్రి అతడు నాతో అన్నమాటలు ఇప్పటికీ బాగా గుర్తున్నాయి.

ఒంటిని చుట్టిన తెల్లచీర, జడ పొడుగునా గుబాళిస్తున్న మల్లెపూలు, చేతిలో పాల గ్లాసు. మనసునిండా మధురోహలు. వీటన్నింటి బరువునూ మొయ్యలేక తడబడుతున్న కాలి అడుగులు.

మంచంమీద కూర్చున్న మదన్ నెమ్మదిగా లేచి నన్ను సమీపించాడు. అప్పుడు నెమ్మదిగా, "నీతో కొంచెం మాట్లాడాలి" అన్నాడు.

అదోలా అనిపించింది. అది మాటల సమయమా? ఐనా ఆడపిల్లను, అందులోనూ భార్యనుకదా "ఊ" అన్నాను. "మన సంప్రదాయం గొప్పది. అందుకే మనదేశంలో పెళ్ళి నూరేళ్ళ పంటగా కొనసాగుతోంది" అంటూ ముందు సంప్రదాయం గురించి చిన్న ఉపన్యాసమిచ్చాడు. తర్వాత శీలం, పవిత్రతల ప్రాధాన్యం గురించి ఓ ఐదునిముషాలు మాట్లాడాడు.

"కానీ ఇప్పుడు రోజులు మారాయి. ఆడపిల్లలు పెద్ద చదువులు చదువుతున్నారు. ఉద్యోగాలు చేస్తున్నారు. వాహనాలు నడపడం దగ్గర్నుంచి అన్నింటా అబ్బాయిలతో సమానంగా ఉంటున్నారు. పెళ్ళిళ్ళు ఆలస్యంగా చేసుకుంటున్నారు.

"నన్ను నమ్మి నిజాయితీగా నీ పూర్వానుభవాలు చెప్పు. ఆ తర్వాత మనమిద్దరం ఒకరినొకరు క్షమించేసుకుని, గతాన్ని పూర్తిగా మర్చిపోయి, కొత్త జీవితాన్ని ప్రారంభిద్దాం" అన్నాడతడు. అప్రయత్నంగా చెవులు తడుముకున్నాను. పువ్వులు చెవిలో మాత్రం లేవు. ఇంతకీ అతని ఉద్దేశం ఏమైఉంటుంది

బాబి

అందువల్ల శీలం, పవిత్రతల విషయంలో మన అవగాహన మారాలి. పెళ్ళికి ముందు ఎవరితోనైనా తొందరపడితే అది తప్పుకాదు సరికొత్త సమాజం అనుకోవాలి. ఎటొచ్చీ పెళ్ళయిన తర్వాత మాత్రం ఒకరికి ఒకరు అంతే" అన్నాడు.

అప్పటికి నాకు ఇరవైమూడేళ్ళు. ఉద్యోగం చేస్తున్నాను. అన్నయినా, నాన్నయినా కాలేజీలో క్లాస్‌మేటయినా, ఆఫీసులో సహోద్యోగి ఐనా, ఆడవాళ్ళ ప్రసక్తి వస్తే చాలు అబ్బాయిల ఆలోచనలన్నీ ఒకేలా ఉంటాయని గ్రహించేటంత పరిణతి ఉంది.

అందుకే, ఊ అనెయ్యకుండా, "మన సంప్రదాయం గొప్పది. తొందరపడే సందర్భం వచ్చినప్పుడు, తొందరపడకుండా ఆపగల శక్తి దానికుంది" అని జాగ్రత్తపడ్డాను.

మదన్ నవ్వాడు. "కొందరు గొప్పవాళ్ళని గౌరవిస్తారు. కొందరు గొప్పవాళ్ళకి భయపడతారు. మన సంప్రదాయం గొప్పదనమేమిటంటే దాన్ని గౌరవించే వాళ్ళకంటే భయపడేవాళ్ళే ఎక్కువ.

అందుకే తొందరపడ్డవాళ్ళు బయటపడరు. ఎవరిదాకానో ఎందుకూ, నా విషయమే తీసుకో! పెళ్ళికి ముందు నాకు ఇద్దరమ్మాయిలతో సంబంధముందన్న విషయం మా ఇంట్లో వాళ్ళకి కూడా తెలియదు. మొదటిసారిగా నీకే చెప్పాను" అన్నాడు.

చాలా గర్వంగా చెప్పాడు. ఈ మాటే చెబితే తల్లి తిడుతుంది. తండ్రి తిడతాడు. సమాజం కూడా తిడుతుంది. ఆ విషయం అతడికి తెలుసు.

ఆడపిల్లని. అందులోనూ భార్యని! విని ఊరుకోవడం మినహా ఏం చెయ్యగలను? అదీ అతడి ధైర్యం. "నేను మిమ్మల్నేమీ అడగలేదు. ఇవన్నీ నాకు


అక్కకు శుభాకాంక్షలు

అక్క ప్రియాంకచోప్రాకు నిశ్చితార్థం జరగడంతో చెల్లెలు పరిణీతిచోప్రా భావోద్రేకంతో తమ నడుమ గల బాంధవ్యం గురించి సామాజిక మాధ్యమంలో పోస్ట్‌చేసింది. కాబోయే బావగారికి అక్క గురించిన జాగ్రత్తలు చెప్పుకొచ్చింది.

చిన్నప్పుడు అక్కతో కలిసి ఆడుకున్న షరో ముచ్చట్లను వివరిస్తూ, ప్రియాంకకు నిక్‌జోనస్ పర్‌ఫెక్ట్ అంటూ వ్యాఖ్యానించింది.

"అక్క నిన్ను పిచ్చిపిచ్చిగా ప్రేమిస్తుంది, తనను బాగా ప్రేమించు. తనకెప్పుడూ రక్షణగా వుండు. అక్క సున్నితమనస్కురాలు. మీ ఇద్దరి జీవితం సంతోషంగా సాగాలి" అంటూ పోస్ట్ చేసింది.





ఎందుకు చెబుతున్నట్లు?" అన్నాను విసుగు బయట పడకుండా దాచుకుంటూ.

"మనం కొత్తదంపతులం. మనమధ్య అరమరిక లుండకూడదు. నా గురించిన నిజాలు నీకు నిజాయితీగా చెప్పాను. తప్పు చేసినవాడికి ఎదుటివాళ్ళని తప్పుపట్టే అర్హత ఉండదు కాబట్టి నీలో ఏ సంకోచానికీ తావుండకూడదని నా ఉద్దేశ్యం.

నీమీద నాకున్న నమ్మకం కూడా ఒక కారణమనుకో! నేను నిన్ను నమ్మినట్లే నువ్వు నన్ను నమ్మి, నాకులాగే నిస్సంకోచంగా, నిజాయితీగా నీ పూర్వానుభవాలు చెప్పు. ఆ తర్వాత మనమిద్దరం ఒకరినొకరు క్షమించేసుకుని, గతాన్ని పూర్తిగా మర్చిపోయి, కొత్త జీవితాన్ని ప్రారంభిద్దాం" అన్నాడతడు.


అప్రయత్నంగా చెవులు తడుముకున్నాను. పువ్వులు జడలో ఉన్నాయి. మంచంమీదున్నాయి. చెవిలో మాత్రం లేవు.

అతడి ఉద్దేశ్యం అర్థమయింది. నామీద అతడికి నమ్మకం లేదు. నా గురించి నా నోటనే చెప్పించాలని అతడి తాపత్రయం. ఐతే పూర్వానుభవాలుంటే కనుక అవి చెప్పడానికి ఇది సమయం కాదని తెలియని మూర్ఖురాల్ని కాను.

అందుకని, "ఇల్లు, చదువు, ఉద్యోగం వీటికి మించిన పూర్వానుభవాలేం నాకు గుర్తురావడంలేదు. వాటిని పంచుకునేందుకు ఇది సమయం కాదనిపిస్తోంది" అన్నాను ఓరకంట అతణ్ణి చూస్తూ.

అతడి ముఖంలో సంతోషపు వెలుగులు. "నేనడిగినదేమిటో నీకు తెలుసు. గుర్తుచేసుకునేందుకు ప్రయత్నించు" నొక్కించాడతడు.

మనకు కావలసింది మనశ్శాంతి. కాని మనస్సు మీద అదుపు సంపాదిస్తేనే అది సాధ్యమవుతుంది.



నేనూ నా పాయింటు నొక్కి చెబుతానన్న ఆశ ఆ గొంతులో ఉంది. తొలిరేయి. మా సాన్నిహిత్యానికింకా చిరాకుపడేంటంత చనువు లేదు.

అందుకని నన్ను నేను అదుపు చేసుకుంటూ, "మీ పూర్వానుభవాలకి దారితీసిన సంఘటనల్ని వివరించండి. వాటిలోంచి నాకేమయినా గుర్తొస్తాయేమో ప్రయత్నిస్తాను" అన్నాను.

అతడు సంకోచించలేదు. కొంచెం హుషారుగానే చెప్పాడు. అనుకోకుండా లభించిన ఏకాంతంలో ఒకమ్మాయి అతణ్ణి బాగా రెచ్చగొట్టింది. అది ప్రేమనుకుని లొంగిపోయాడు. ఆ తర్వాత ఆమె ప్రవర్తనని బట్టి అది తాత్కాలిక వాంఛ అని అర్థమైంది.

మరోసారి అనుకోకుండా లభించిన ఏకాంతంలో తనే ఓ అమ్మాయిని రెచ్చగొట్టాడు. ఆమె లొంగిపోయింది కానీ తర్వాత ఏడ్చింది. ఆ తర్వాత అతడు ఎవరి జోలికీ వెళ్ళలేదు.

వినడానికి కల్పిత కథలాగానే ఉన్నా, నమ్మినట్లు ముఖంపెట్టాను. ఆలోచిస్తున్నట్లు నటిస్తూ "ఇప్పుడర్థమైంది కారణం! నాకే అబ్బాయితోనూ అనుకోకుండా ఏకాంతం లభించలేదు. అందుకేనేమో మీరడుగుతున్న అనుభవాలు లేవు" అన్నాను.

అతడిముఖంలో వెలుగు. అతడిపద్ధతిలోనే నేనూ పూర్వానుభవాలు చెప్పివుంటే ఆ వెలుగుస్థానంలో చీకటి ఉండేదని అర్థమయ్యేలా ఉన్నదా వెలుగు.

మదన్‌ది చిత్రమైన వ్యక్తిత్వం. పురుషోత్తముడనిపించుకోవాలని కోరిక. కానీ నిండా పురుషాహంకారముంది. ఆడవాళ్ళంటే చిన్నచూపు ఉంది. అందువల్ల సంస్కారానికీ, సంసారానికీమధ్య అతడి మనసు నలిగిపోతూ ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే మరీ సగటు పురుషుడు.

నా పోషణ తన బాధ్యతంటూ నన్ను ఉద్యోగం మానిపించాడు. జీతం మొత్తం నా చేతిలోనే పోస్తాడు. కానీ తనకి చెప్పకుండా స్వతంత్రించి ఒక్క రూపాయి ఖర్చు చేసినా అసంతృప్తి ప్రకటిస్తాడు.

పరాయి మగాళ్ళతో మాట్లాడితే అసహనం చూపిస్తాడు. నన్ను బాగా చూసుకుంటాడు గానీ, నా బాగోగులు నాకంటే తనకే బాగా తెలుసని నమ్ముతాడు. కలిసి సినిమాలకి, పార్కులకి వెళతాం. పార్టీలకి మాత్రం తనొక్కడే వెళతాడు.

రాముడు సీతని చూసుకున్నంత బాగా చూసుకుంటున్నానని అతడనుకుంటాడు. లేని రావణాసురుల్ని ఊహించుకుని, తనే లక్ష్మణుడై, నా ముందు



ఓ గీత గీశాడని నాకనిపిస్తుంది.

అలాంటి మదన్ ఈరోజు తనే స్వయంగా నన్నో రావణాసురుడి దగ్గరకు పంపించాలని అనుకుంటు న్నాడు. తను స్వయంగా ఎదగలేక, నా ద్వారా ఎదగా లనుకుంటున్నాడు. ఏమనుకోవాలి అనేకాదు, ఏమ నాలి అన్నది కూడా సందిగ్ధమే!

ఎటొచ్చీ మదన్ నాకు ఔను, కాదనే అవకాశ మివ్వలేదు. తన నిర్ణయాన్ని "నా నిర్ణయం శాసనం" అనే శివగామి లెవల్లో చెప్పేశాడు.

ఎప్పుడైనా ఓసారి అనుకునో అనుకోకుండానో పరాయి మగాడితో గడిపినంత మాత్రాన పాపాత్ము రాలినైపోతాననే భావన లేదు.

ఐతే పెళ్ళయ్యాక నా భర్తకి పూర్తిగా కట్టుబడ్డాను. పరపురుషుడెవ్వరూ నా ఆలోచనల్లోకి కూడా రారని నమ్మకంగా చెప్పగలను.

ఆ మేరకు నేను సగటు భారతనారినే! కానీ ఇప్పుడు నన్ను నా భర్తే...

ఒప్పుకుంటే నా మనసుకి నరకం. ఒప్పకుంటే నా సంసారం నరకం. రెండు నరకాల్లో ఏ నరకానికి సిద్ధపడాలి? మదన్ ఆఫీసుకి వెళ్ళాడు. ఈపాటికి తన బాస్‌కి నేనొప్పుకున్నట్లు చెప్పి ఉంటాడు. తర్వాత అతడికి ప్రమోషన్ వస్తుంది. కానీ నాతో ఎప్పటిలా ఉండగలడా? ఉండగలిగితే అలాంటి మగాడితో నేను ఎప్పటిలా కాపురం చెయ్యగలనా?

అసలింతకీ నేను ఒప్పుకోగలనా? ఈ ఆలోచనల మధ్య ఓ చిన్న ఆశ! మదన్ కానీ నన్ను పరీక్షించడానికి ఇలా అడగలేదు కదా! ఐతే పరిస్థితి తెలిసిన నాలోని నా ఆశ ఎంత బలహీనంగా ఉందంటే మనసు పాడై, రోజంతా అన్యమనస్కంగా ఉన్నాను.

మధ్యాహ్నం రెండింటికి కాబోలు నాకు ఫోనొచ్చింది. "మాట్లాడేది అర్చనేనా? నేను సుందర్. నీ భర్తమదన్‌బాస్‌ని. అతను అంతా చెప్పాడు. ఒప్పుకున్నందుకు చాలాచాలా థ్యాంక్స్" అన్నాడతడు.

సిగ్గుతో, అవమానంతో ఒళ్ళంతా చచ్చిపోయింది. అంటే మదన్ ఈ విషయమై సీరియస్‌గానే ఉన్నాడన్నమాట! మళ్ళీ సుందరే అన్నాడు,

"నేను థ్యాంక్స్ చెప్పాను. యు ఆర్ వెల్‌కమ్ అంటావనుకున్నాను" అన్నాడు. ఆ మాట వినగానే థ్యాంక్స్ చెప్పినవాళ్ళకి, యు ఆర్ వెల్‌కమ్ అనడమే బూతు అన్న భావం కలిగింది. అపరిచిత వివాహితని నువ్వు అంటున్నాడు. వెల్‌కమ్ చెప్పమంటున్నాడు.

సుందర్ దగ్గర నా విలువ అప్పుడే పడిపోయింది. పతనంలో ఆడవాళ్ళకి వేగమెక్కువ చేస్తుందీ పురుషాధిక్య సమాజం.



మా ప్రత్యర్థులు రాష్ట్రం ఎటుపోతున్నదనే దానిమీదకన్నా కరుణానిధి కుటుంబంలో ఏం జరుగుతుందనే దానిమీద దృష్టిపెట్టారు.

-ఎమ్.కె.స్టాలిన్, డి.ఎమ్.కె. నేత

"నీ మౌనాన్నిబట్టి తెలుస్తోంది. నువ్వు నన్నింకా గుర్తుపట్టలేదుకదూ, అరూ!" అన్నాడు సుందర్.

"సుందర్, నువ్వా?" అన్నాను అప్రయత్నంగా.

"హమ్మయ్య! ఇప్పటికి గుర్తుపట్టావ్!" అన్నాడు సుందర్.

కాలేజీలో మూడేళ్ళు సీనియర్ నాకు సుందర్. ప్రేమించానంటూ చుట్టూ తిరిగాడు.

ఒకసారి సుందర్ నన్ను వాళ్ళింటికి పిలిచాడు. అప్పుడు ఇంట్లో అతడొక్కడే ఉన్నాడు. వయసు,ప్రేమ ఆ మైకంలో మేము మోహావేశానికి గురయ్యాం.

ఆడపిల్లనుండే సంకోచంతో నేను కాస్త తటపటాయించాను. "మనసులు కలిశాయి. మన పెళ్ళెప్పుడో జరిగిపోయింది.

పెళ్ళి చేసుకుంటే అది సమాజం కోసం మాత్రమే! ఆ పెళ్ళి చేసుకోవాలంటే, జీవితంలో స్థిరపడేదాకా ఆగాల్సుంటుంది" వివరించాడు సుందర్.

అప్పుడు ఆ మోహావేశంలో కూడా వాస్తవం స్ఫురించింది నాకు. "కానీ మనకి కులాలు కలవ్వు, మా వాళ్ళకి కులాల పట్టింపుంది. వాళ్ళని కాదనే ధైర్యం నాకు లేదు" అతడికి చెప్పేశాను.

"ఆ ధైర్యం రావాలంటే, ఇప్పుడు మన ప్రేమ మరికాస్త ముందుకెళ్ళాలి" అన్నాడు సుందర్.

అతడు ప్రోత్సహిస్తున్నాడు. అందుకు ఏవో కారణాలు చెబుతున్నాడు. అవికుంటిసాకులనితెలుసు. నేనతడికి దగ్గరయ్యాను. ఆ తర్వాత కూడా అదే వంకతో అతడికి మళ్ళీ మళ్ళీ దగ్గరయ్యాను.

సుందర్‌మోసగాడు కాదు. చదువు పూర్తవకుండానే అన్నాడు ఒకరోజున "నువ్వు దగ్గరలేకుండా ఉండలేను.ఇలా రహస్యంగా ఎన్నాళ్ళు? చదువు దారి చదువుదే. పెళ్ళి చేసేసుకుందాం" అన్నాడు మనస్ఫూర్తిగానే. మా సంబంధం గురించి చెప్పకుండా, అతడి ప్రపోజల్ గురించి ఇంట్లో చెప్పాను.

పెద్దలు మండిపడ్డారు. చస్తానని కూడా బెదిరించారు. నాకు సుందర్ అంటే ఇష్టమే. కానీ పెద్దల్ని కాదనే ధైర్యంమాత్రం ఆ ప్రేమ ఇవ్వలేదు.

అతడు నా కాళ్ళావేళ్ళా పడ్డాడు. ఒకసారి ఏడ్చాడు కూడా! ఐనాససేమిరా అన్నాను. చదువైపోగానే కావాలని నాకు దూరంగా వెళ్ళిపోయాడు సుందర్.

నేను చదువై ఉద్యోగంలో ఉండగా మా పెద్దలు మదన్‌తో నా పెళ్ళి నిశ్చయించారు.

నేనిప్పుడు మదన్‌ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. అతడి లోపాల్ని కూడా ఇష్టంగానే సహిస్తున్నాను. సుందర్‌ని మర్చిపోయాను. ఎంతలా అంటే అతడి గొంతు ఫోన్‌లో విని కూడా గుర్తుపట్టలేనంత!

"గుర్తు పట్టాను. కానీ నేను గుర్తుపట్టకపోయినా, నువ్వు గుర్తు చెయ్యకపోయినా బాగుండేదేమో అనిపిస్తోంది.అప్పటి ఆ సుందర్ ఎంతటి ఉన్నతుడు?"

"స్వార్థం కోసం తన భార్యని బాస్‌కి అప్పగించాలనుకునే వాడికంటే, ఆ సుందర్ ఇప్పటికీ ఉన్నతుడే!" అన్నాడు సుందర్ తక్కువ.

"ఓహో, మదన్‌ని తక్కువ చెయ్యాలనే ఉద్దేశ్యం

తోనే నువ్వలా అడిగావన్నమాట!" అన్నాను కాస్త అక్కసుగా. "కాదు. నీ ఉనికి తెలుసుకుని నిన్ను వెతుక్కుంటూ ఈ ఆఫీసుకి వచ్చింది మదన్ కోసం కాదు. నీలో అపరాధభావం లేకుండా చెయ్యాలని!" అన్నాడు సుందర్. అదెలాగో కూడా చెప్పాడు.

సుందర్‌కీ నాకూ ఇదివరకే సంబంధముంది. హత్య ఒకటి చేసినా రెండు చేసినా శిక్ష ఒకటే అన్నట్లు, ఇప్పుడు సుందర్ వద్దకు వెళ్ళడం ద్వారా నా శీలం కొత్తగా ఏమీ చెడిపోదు. మదన్ బాస్ సుందర్ కావడం వల్ల ఇప్పుడు జరగబోయేదానికి నేను అపరాధభావానికి గురికానవసరం లేదు.

జీవితంలో ఎదగడమే ముఖ్యం అంటూ నన్ను బాస్‌కి అప్పగించాలనుకునే భర్త. మొదటి సారికానప్పుడు, మరోసారి తనకి దగ్గర కావడం తప్పుకాదనే మాజీప్రియుడు...

ఈ మగాళ్ళంతా అవకాశవాదులు. తమ ఆశలకు అనుగుణంగా సవరణలకు గురిచేసే సంప్రదాయంతో మగువలకు సంకెళ్ళు వేస్తారు.

"మగవాళ్ళ ప్రేమలో స్వార్థమో, క్షణికావేశమో ఉండొచ్చు. కాని ఆడవాళ్ళ ప్రేమ అలా కాదు.

అది సాహచర్యంనుంచి పుడుతుంది. అలా పెద్దల మీద పుట్టిన ప్రేమతో వాళ్ళు చెప్పిన మనిషిని పెళ్ళి చేసుకున్నాను. భర్తమీద పుట్టిన ప్రేమతో ఇప్పుడు అపరాధభావానికి గురౌతున్నాను. దాన్ని తొలగించడం నీ వల్లకాదు. ఇది నిజం" అన్నాను.

"నువ్వన్నది నిజమే! సాహచర్యంలో పుట్టినప్రేమతో నీ పెద్దలు నీ ప్రేమని కాదన్నారు. నీ భర్త నిన్నే నాకు అప్పగిస్తున్నాడు.

కానీ అందరు మగాళ్ళూ అలా ఉండరు. నేను నిన్ను కోరిందే నీలో అపరాధభయాన్ని తొలగించడానికి! అదెలాగో తెలుసుకోవాలంటే నిర్ణీత సమయానికి నీ భర్తతో వచ్చి నన్ను కలుసుకో. నన్నుకాదు, నా ప్రేమనునమ్ము. నీకుమేలే జరుగుతుందని నాదీహామీ" అన్నాడు సుందర్.

అర్థమైంది. నాకు పెళ్ళయినా సుందర్ నన్నింకా ప్రేమిస్తున్నాడని నేననుకోవాలి. ప్రేమంటే అతడి ఉద్దేశ్యం కూడా నాకు అర్థమైంది.

అప్పట్లో అతడింట్లో మా ఇరువురి మోహావేశమే ఆ ప్రేమ! ఆ ప్రేమని మళ్ళీ ఋజువు చేస్తాడు.

నేను మాట్లాడలేదు. మదన్ ఏం చెబితే అది చెయ్యాలనుకున్నాను. మదన్ ఏం చెయ్యాలో చెప్పేది సుందర్ అని తెలిసి కూడా... రామకృష్ణా బీచ్ దగ్గర సుందర్ మాకోసం ఎదురుచూస్తున్నాడు. మదన్ నన్ను పరిచయం చెయ్యగానే, ఒకసారి నన్ను ఎగాదిగా చూసి

"అరే, నువ్వు అర్చన కదూ!" అన్నాడు మొదటి సారి నన్నుచూసినట్లు. మదన్ తెల్లబోయాడు. "అర్చన మీకుముందే తెలుసా?" అన్నాడు.

నాకు అనుమానం వచ్చింది. మదన్‌కి మా సంబంధం గురించి చెప్పేస్తాడా? అప్పుడు మదన్ నన్నువదిలేస్తే తను నన్ను పెళ్ళి చేసుకుంటాడా? అదేనా తన ప్రేమను నిరూపించుకోవడమంటే?

"తను తెలియకపోవడమేమిటి? కాలేజీలో నాకు మూడేళ్ళు జూనియర్. స్టన్నింగ్ బ్యూటీ అనేవాళ్ళం. కానీ అబ్బాయిలు ఆమెని పలకరించడానిక్కూడా భయపడిపోయేవారు.

అర్చన అంటే నిప్పు అనుకునే వాళ్ళం. ఆ నిప్పు సెగకి ఒకసారి నా చెంపకూడా కాలింది"

ఆగి చెంప తడుముకున్నాడు సుందర్.

తెల్లబోయి వింటున్నాను.

"వాటీజ్ దిస్, మదన్! నేనాఫీసులో చేరి ఆరునెలలయింది. ఇప్పటికి మూడు పార్టీలయ్యాయి. ఒక్కసారి మీ ఆవిడ్ని ఆఫీసుకి తీసుకొచ్చి ఉంటే ఇప్పుడిలాంటి ఎంబరాసింగ్ సిట్యుయేషన్ తప్పేది కదా!" అని మదన్‌ని స్నేహపూర్వకంగా మందలించి,

నావైపుతిరిగి రెండు చేతులూ జోడించి నమస్కరించి, "అమ్మా! నేను పెద్ద తప్పు చేశాను. నన్ను మన్నించు" అన్నాడు.

అర్థమైంది. మదన్ మనసులో మున్ముందు కూడా నామీద ఎలాంటి అనుమానాలూ రాకుండా ఏర్పాటు చేశాడు సుందర్.

ఆ అబద్ధం నన్ను వేధిస్తున్న అపరాధభావాన్ని తొలగించిందా! నాపట్ల మదన్ వ్యవహారశైలి మారిందా! అన్నది ఇక్కడ అప్రస్తుతం. సుందర్ తన ప్రేమని నిరూపించుకున్న తీరుమాత్రం అపూర్వం.



టీచర్స్ డే

గురుపూజ ఉత్సవం మనదేశంలో సాంప్రదాయంగా ఎన్నో వేలసంవత్సరాలనుండి వస్తున్నదే. గురువు అనే పదానికి సత్సమానమైన పదం మరే ఇతర, ముఖ్యంగా పాశ్చాత్య భాషలలో కనిపించదు. గురువు అనేది ఒక గొప్ప స్థానం. అది అందరికీ అందేది కాదు.

అందుకే 'గురుబ్రహ్మ, గురు విష్ణు' అంటూ గురుదేవునికి అత్యంత ఉన్నత స్థానం ఇచ్చింది మన సంస్కృతి. ఇప్పుడు గురుకులాలు లేవు. వాటి స్థానంలో విద్యాలయాలు వచ్చాయి.గురువులు లేరు. వారి స్థానంలో ఉపాధ్యాయులు వచ్చారు.

అందుకే గురుపూజ ఉత్సవంతోపాటుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రత్యేకంగా జరుపుకోవటం మొదలైంది. ఇది 1962 తర్వాత మొదలైనటువంటిది మనదేశంలో. ఐతే ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయదినోత్సవం జరుపుకునే పద్ధతి వుంది.

స్థానికంగా తగిన తేదీని అక్కడి ప్రభుత్వాలు, పెద్దలు కలిసి నిర్ణయించుకుంటారు. మన దేశం **సెప్టెంబర్ 5ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నది.సెప్టెంబర్ 5 డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు.**

ఉపాధ్యాయుడిగా జీవితం ప్రారంభించి తన అసాధారణ ప్రతిభతో ఉన్నత స్థానాలకు ఎదుగుతూ చివరికి భారత రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన వ్యక్తి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్.

తన సుదీర్ఘ జీవితంలో రాధాకృష్ణన్ ఎన్నో పదవులు నిర్వహించారు. ప్రిన్సిపాల్‌గా, విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్స్‌లర్‌గా,ఆపైన సోవియట్ యూనియన్‌కి రాయబారిగా, భారత ఉపరాష్ట్రపతిగా పదేళ్ళు, రాష్ట్రపతిగా ఐదేళ్ళు పనిచేశారు. అవన్నీ ఎంతో ఉన్నతమైన పదవులు.

అయితే సర్వేపల్లి రాధాకృష్ణన్ తనకు తృప్తిని ఇచ్చిన పదవిమాత్రం ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అని చెప్పేవారు. ఉపాధ్యాయవృత్తి చాలా గొప్పదన్నది ఆయన భావన.అది భావనే కాదు వాస్తవం కూడా.

ఒకే సమయంలో వందలాదిమందికి స్నేహితుడిగా, మార్గదర్శిగా నిలవగలిగిన శక్తి ఉపాధ్యాయుడికి మాత్రమే వుంటుంది. ఉపాధ్యాయుడు ఒక తత్వవేత్త వంటివాడు. మంచి చెడును ముందుగానే గమనించగలిగిన నేర్పు ఆయన సొంతం.

తన దగ్గర చదువుకునే పిల్లలలో ఎవరిది ఎటువంటి టాలెంటో,వారిని ఎలా ప్రోత్సహించాలో, ఎలా తీర్చిదిద్దాలో ఒక్క ఉపాధ్యాయుడికి మాత్రమే తెలిసే విషయం.ఎంతో ముందుగా వారిలోని ప్రత్యేకతను పసిగట్టి, అది మంచి అయినా, చెడు అయినా తల్లిదండ్రులకు చెప్పి చక్కదిద్దటం చేస్తాడు టీచర్.

ఉపాధ్యాయుడు పిల్లలను చెయ్యిపట్టుకుని నడిపించగలిగిన పెద్ద.అర్థంకానిది పక్కనకూర్చుని చెప్ప గలిగిన స్నేహితుడు. మానసికంగా గందరగోళంలో వున్నప్పుడు సరైనమార్గం చూపగలిగిన హితుడు. జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగిన ప్రతిఒక్కరు తప్పకుండా తలచుకునేది తమ జీవితాలను చక్కదిద్దిన టీచర్‌నే. జీవితకాలం ప్రభావం చూపగలిగిన శక్తి టీచర్‌కి మాత్రమే వుంటుంది.

పిల్లల అంతరంగంలోకి తొంగిచూడగలిగిన శక్తి కేవలం టీచర్‌కి మాత్రమే వుంటుంది.

తల్లిదండ్రులు కూడా గుర్తించలేని విషయాలను పిల్లలపరంగా పసిగట్టగలిగిన నేర్పు టీచర్‌ది.

టీచర్ అంటే భయం. టీచర్‌అంటే గౌరవం. టీచర్ అంటేప్రేమ. తాను ఏ స్థానంలోవున్నా తనకు పాఠాలు చెప్పిన టీచర్‌ని చూడగానే తానున్న స్థానంలోనుండి దిగి వచ్చి నమస్కారం పెడతారు ఎవరైనా!

ఒక టీచర్‌లో ఎన్ని మంచిగుణాలు వుంటాయని చెపుతామో,వుండాలని ఆశిస్తామో అవన్నీ వున్న టీచర్ డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఆయన దగ్గర చదువుకున్నామని చెప్పుకునేందుకు గర్వపడతారు చాలామంది. పిల్లల అవసరాలనుగుర్తించి,వారికి ఎటువంటి సహాయంఅందించాలో దానిని ప్రత్యక్షంగానో,పరోక్షంగానో అందించినవ్యక్తి డా॥సర్వేపల్లి.

పిల్లలు తిరిగి తనకేదో చేస్తారనో, తనను పల్లకీలో మోస్తారనో ఆయన ఎన్నడూ అనుకోలేదు. నిజానికి ఏ టీచర్‌కూడా స్వార్థంకోసం పాఠంచెప్పడు. తనలోని విజ్ఞానం పంచటానికే క్లాసుకి వెళతాడు. ఆయన చేస్తున్నది ఇతర ఉద్యోగాలవంటిదే అనవచ్చు. జీతంతీసుకుని పాఠం చెపుతున్నాడు.

ఇక ప్రత్యేకం ఏమిటని ప్రశ్నించవచ్చు. టీచర్ ప్రత్యేకతఏమిటో విద్యార్థులకుమాత్రమే తెలుసు. నిష్పక్షపాతంగా ఒక టీచర్ గురించి చెప్పుకుంటారు విద్యార్థులు.తమకు నచ్చిన టీచర్‌తో ఎంతసమయం గడిపినా విద్యార్థులకు సంతోషమే.

సరిగ్గా అలాంటి సంతోషంతో నిండినవిద్యార్థులే ఒకరోజు తమకు బాగా ఇష్టమైన టీచర్ డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ దగ్గరకు చేరి "మేము మీ పుట్టినరోజును ఘనంగా జరపాలనుకుంటున్నాము. దయచేసి అనుమతి ఇవ్వండి" అని కోరారు.

అప్పుడు రాధాకృష్ణన్ "నా పుట్టినరోజు జరపటంలో ఏముంది...దీనిని ఒక ఉపాధ్యాయుడి దినోత్సవంగా జరుపుకుంటానంటే, మొత్తం టీచర్స్ అందరినీ గౌరవించే విధంగా జరుపుకుంటానంటే అనుమతి ఇస్తానన్నారు.

అలా తనొక్కడికోసం కాక మొత్తం టీచర్స్ అందరికీ గౌరవం తెచ్చిపెట్టిన మహానుభావుడు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్.

ప్రపంచవ్యాప్తంగా టీచర్స్‌డే జరపటం ఆలస్యంగా మొదలైంది. 1994 నుండి యునెస్కో అక్టోబర్ 5ను ప్రపంచ టీచర్స్ డేగా జరుపుతోంది. ప్రపంచం విజ్ఞాన ప్రపంచంగా రూపుదిద్దుకుంటున్న వేళ, అటువంటి విజ్ఞాన ప్రపంచ నిర్మాణంలో కీలకపాత్ర పోషించేది టీచర్సే.

కాబట్టి వారికోసం ఒక దినోత్సవం అవసరమన్న ఆలోచనతో టీచర్స్‌డే వచ్చింది.

వ్యక్తులను తీర్చదిద్దగలిగిన, మనసులను మార్చగలిగిన, కొత్త లోకంలోకి నడిపించగలిగిన టీచర్స్‌ని గుర్తించి, గౌరవించటం ద్వారా ప్రభుత్వాలు జాతి నిర్మాణంలో టీచర్స్ పోషిస్తున్న పాత్రను గుర్తిస్తున్నారు.

సమాజంకూడా టీచర్స్‌ని గుర్తించి గౌరవించాలి. అంతటి గౌరవం అందుకునేందుకు తాము అర్హులమని టీచర్స్ తమ బోధనతో, వ్యక్తిత్వంతో నిరూపించుకోవాల్సిన బాధ్యత వుంది.

సత్యాన్వేషణ

శ్రీకృష్ణాష్టమి (తేది: 2.9.2018)



శ్రీకృష్ణ ప్రార్థన

**కృష్ణాయ వాసుదేవాయ దేవకీనందనాయచ।
నందగోపకుమారాయ ద్వారకావాసినే నమః॥**

వసుదేవపుత్రుడు, దేవకికి ఆనందాన్ని
కల్గించేవాడు, నందగోకులంలో బాల్యాన్ని
గడిపినవాడు, ద్వారకావాసీ అయిన
శ్రీ కృష్ణునికి నమస్కారము. □

ఆయనే గురువు

(తేది: 5.9.2018)

చదువుచెప్పేవాళ్ళలో రెండుతీరుల వారుంటారని కాళిదాస మహాకవి తన మాళవికాగ్నిమిత్రమనే నాటకంలో చెప్పాడు. కొందరు తక్కువమాత్రమే చదువుకుని ఉంటారు.

ఐతే వాళ్ళు వివరించే తీరూ, చెప్పే విధానమూ శ్రోతల్ని బాగా ఆకట్టుకుంటూ ఉంటుంది.

మరి కొందరు చాలా గొప్పగా చదువుకుని ఉంటారు. అయితే వాళ్ళు గాని చెప్పడం మొదలెడితే అసలు వినబుద్ధే వెయ్యదు.

ఈ తీరు ఇద్దరిలో ఎవరు గొప్ప? అని కాళిదాసే ప్రశ్నించుకుని, తానే సమాధానం చెప్పాడు- ఎవరు బాగా చదువుకుని ప్రమాణబద్ధంగానూ, అందరికీ అర్థమయ్యే విధంగానూ చెప్పగలుగుతారో వాళ్ళే నిజమైన బోధకులు- అని.

కాబట్టి జనాన్ని ఆకట్టుకునే విధంగా ప్రవచనం ఏదున్నా దానిలో ఎంత ప్రమాణం ఉంది? అనేది గమనించి దాన్ని ఆచరించడమో, నమ్మడమో, కాదో చేయాలన్నమాట!

ఉప-తన దగ్గరికి రప్పించుకుని, అధ్యాయః- చదువుని చెప్పేవాడు (సమీపమేత్య అధ్యాపయతి) అని ఉపాధ్యాయుడనే మాటకి అర్థం.

అంతమాత్రమే చేసి-అంటే- చెప్పవలసిన పాఠాన్ని సకాలంలో పూర్తి చేసేసి బాధ్యతని ముగించుకునేవాళ్ళు ఎందరినో మనం చూస్తాం.

అది గొప్పదనం కాదు. శిష్యునికి అనుమానం రేకెత్తేలా చేసి అతను ఆలోచనతో ప్రశ్నిస్తే సమాధానాన్ని చెప్పి చదువు మీద శ్రద్ధని పుట్టించేలా చేయగలవాడు నిజమైన ఉపాధ్యాయుడు. ఆయనే గు-రు-వు.

అజ్ఞానాన్ని (అనుమానాన్ని) తొలగించేవాడు (పూర్తిగా పోగొట్టేవాడు) అని అర్థం గురవనే మాటకి. □

అష్టమినాడు

(తేది : 2.9.2018)

కృష్ణుడు శ్రావణమాసంలో,బహుళ పక్షంలో, అష్టమినాడు జన్మించాడని మనకి తెలుసు.

అష్టమినాడే ఎందుకు జన్మించాలి? మొత్తం తిథులు 30 అయితే శుక్ల పక్షానికి 15, కృష్ణపక్షానికి 15 తిథులూ ఉంటాయి.

ఆ పదిహేను తిథుల్లోకూడా ఇటు ఏడు, అటు ఏడు తిథులుంటే ఆ రెంటికీ మధ్య తిథి ఎనిమిదివది అంటే అష్టమీ తిథి అవుతుంది.

దీని లో అర్థం- 'నువ్వు విజయాన్నీ, కీర్తినీ, సంపదనీ... ఇలా వేటినైనా సాధించదలిస్తే ధర్మమార్గంలో సాధిస్తావా? అధర్మమార్గాన్ని ఆశ్రయించదలిచావా? ఆలోచించుకో!

నేను ఈ రెండుమార్గాలకీ మధ్యలో న్యాయమూర్తిలా ఉండి ఇటు పుణ్యాన్నియ్యడమో, పాపానికి శిక్షని విధించడమో చేస్తాను సుమా!'- అనేది.

ఈ అష్టమి తిథినాడు పుట్టడంలో ఇంత రహస్యం ఉంది. □

శ్రీకృష్ణ బలరాములు

నల్లనిరంగులో కృష్ణుడూ బంగారపు ఛాయ శరీరంతో బలరాముడూ ఉంటారనేది పురాణం మనకి చెప్పే అంశం. నిజానికి ఈ ఇద్దరూ ఏదో వ్యక్తులుగా పుట్టారని అనుకోకూడదు. శ్రీకృష్ణుని నల్లనితనం వర్షించే మేఘాలకి సంకేతం. బలరాముని బంగారపు శరీరచ్ఛాయ భూమికి సంకేతం.

ఈ మేఘం, ఆ భూమీ అనేవి క్రమంగా వర్షిస్తే, పంటని అందిస్తే లోకం అంతా సుఖంగా ఉండగలుగుతుంది. అందుకే బలరామ కృష్ణుల్లో కృష్ణుడు ఆకాశపు రంగులో ఉండే నెమిలిపింఛాన్నీ, బలరాముడు నాగలినీ ధరించి కన్పిస్తారు. □

కృష్ణాష్టమి-కృష్ణజయంతి

కృష్ణుడు పుట్టింది అష్టమినాడు. కారాగారంలో ఉన్న కాపలాదారులు అందరూ నిద్రిస్తూండగా కృష్ణుడు నందగోకులానికి వెళ్ళాక అక్కడి స్త్రీ శిశువుని తెచ్చాక కంసుడూ, మిగిలిన అందరూ చూసింది నవమినాడు.

కాబట్టి కృష్ణాష్టమి- ఆ తిథి దాటాక నవమి కృష్ణజయంతీ అవుతాయి. □

బాల్యంలో...

పిల్లచేష్టలతో ఉండే కాలాన్నిబాల్యం అంటారు.ఏది తమ బుద్ధికితడితే,మనసుకి ఇష్టమనిపిస్తే దానికి దాపరికం లేకుండా చేసేసే కాలమన్నమాట.


ఉదాహరణకి తెల్లనిగోడమీద ఏ రంగునైనా ఎలా వేసి ఆ రంగు గోడగా దాన్ని మార్చేయవచ్చో దానిమీద మరో రంగుని వేసినా ఎలా తెల్లనిదానిమీద వేసినంత చక్కగా ఉండదో, అలా స్పష్టంగా, ఆ బాల్యంలో తల్లిదండ్రులు ఏ లక్షణాలని వాళ్ళ బుద్ధికి పట్టేలా నేర్పిస్తే ఆ తీరు ప్రవర్తనగలవాళ్ళవుతారు బాల్యంలో ఉన్న బాలురు.

కృష్ణుని బాల్యంలో యశోదానందులు అనేక విషయాలని నేర్పారు బలరామునితో సహా.

నమ్మిన సత్యం కొరకు స్థిరంగా
నిలవగలిగినవారికే మనశ్శాంతి లభిస్తుంది.

అందాల ఆభరణాలు

బాలీవుడ్‌చిత్రసీమ దేశంలో అత్యధికస్థాయిలో కోట్లాదిరూపాయల వ్యాపారం సాగించే పరిశ్రమ. అది ఏడాదికేడాది లక్షలకోట్ల రూపాయలకు పెరుగుతూ పడగలెత్తుతున్నది. అలాంటి పరిశ్రమలో ఆభరణాలది ప్రత్యేకస్థానం.



దీపికా పడుకొనె



సుమోనా



టిబిజ్ జ్యూయలర్స్



నారాయణ్ జ్యూయలర్స్



ఐశ్వర్యారాయ్



ఐప్రా జెమ్స్ అండ్ జ్యూయలర్స్



రిలయన్స్ జ్యూయెల్స్



బిర్దిచాంద్ ఘన్‌శ్యామ్‌దాస్ జ్యూయలర్స్



తాన్యా రస్తోగి, లాలా జుగల్ కిషోర్ జ్యూయలర్స్



బిర్దిచాంద్ ఘన్‌శ్యామ్‌దాస్ జ్యూయలర్స్



సుమోనా

Courtesy : WEDDING AFFAIR

అభిమానులు కన్నులారా చూస్తూ ముచ్చటపడే నగలు. వాటిస్ఫూర్తిగా తామూ తయారుచేయించుకోగలవి. కొన్ని చిత్రాల్లో, కొందరు తారలు ధరించిన నగలైతే విశేష ప్రాచుర్యాన్ని పొందాయి కూడా.

దీపికా పడుకొనె

'పద్మావత్' :

ఏ సినిమా చేసినా అభిమానుల మదిలో సందడి చేస్తూ పతాక శీర్షికల్లోకి చేరుతుంటుంది. ఎడతెగని, కఠోరమైన వర్కవుట్ల కార్యక్రమాలైనా, అసాధారణ రెడ్ కార్పెట్ రూపం అయినా, రిలేషన్‌షిప్ రూమర్లు అయినా, నటనా కౌశలం అయినా- ఏదో ఒక విషయంలో ఎప్పుడూ వార్తల్లో వుంటుంది దీపిక.

సామాజిక మాధ్యమాల్లో ఈ బాలీవుడ్ క్వీన్ శాశ్వతంగా సరికొత్త వార్తల్లో షికారు చేస్తుంటుంది. సంజయ్‌లీలా భన్సాలీ 'పద్మావత్'లో దీపిక రాణి 'పద్మావతి' పాత్రలో దగద్ధగాయమానంగా మెరిసిపోయింది. రాణిగా పాత్రకు నూటికి నూరుపాళ్ళు న్యాయం చేయడమే కాదు, భారీ ఆభరణాలు ధరించి ప్రేక్షకులని అబ్బురంగా ఆకర్షించింది.

రాచరికధారణకు అనువైన ఆభరణాలు ధరించింది. వివాహంచేసుకోబోయే అనేకమంది వధువులు దీపికా ధరించిన ఆభరణాల తయారీకోసం స్వర్ణకారుల్ని అడిగిన సందర్భాలు కోకొల్లలు. జ్యూయలరీ భాగస్వామి తనిష్క్ వీటివెనుక ఉన్నది.

ఈ ఆభరణాలను అత్యుత్తమ నైపుణ్యంగల రెండువందలమంది స్వర్ణకారులు అరొందల రోజులు శ్రమించి తయారుచేశారు.

రాజ్‌పుతానా కాలం నాటిఆభరణాల నమూనాలు పరిశీలించి మరీ తీర్చిదిద్దారు. రకరకాల ఆభరణాలు ధరించి దీపికా పడుకొనె, కళ్ళను మిరుమిట్లుగొలిపించింది.

రాణిహారాలు, చోకర్లు, ఝుంకీలు, గాజులు, ముక్కెరలు, మాంగ్ టిక్కాలు, హాట్ పూల్స్, గొంతునుంచి ఛాతీవరకు పరుచుకునే భారీ నెక్లెస్ సెట్‌లు సినిమా అంతా జిగేల్‌మన్నాయి.

సినిమాలో దీపికపాత్ర ఎంత ప్రత్యేకతను, ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నదో, ఆమె ధరించిన నగలూ అంతే ప్రాచుర్యం గడించాయి. ఆమె రూపానికి గౌరవం, ఆకర్షణ సమపాళ్ళలో దక్కాయి. చాలామంది ఆభరణాలను, వాటి స్టైల్‌ను మనస్సులో ముద్రించుకునేందుకు మరోమారు సినిమాచూశారంటే అస్సలు అతిశయోక్తి కానే కాదు. వధువులు ప్రధానఆకర్షణ- కాబట్టి వారి వస్త్రధారణ, ఆభరణాలు భారీగావుండాలి, వుంటాయి.

'పద్మావత్'లో దీపిక రూపాన్ని వందలాది ఫోటోలు చిత్రించుకుని ఎంచక్కా, నవవధువులు వాటిని మోడలింగ్‌గా తీసుకోవచ్చన్నమాట.

ఐశ్వర్యారాయ్


'జోధా అక్బర్':

'జోధా అక్బర్'సినిమా, అందులో మాజీ విశ్వసుందరి ఐశ్వర్యారాయ్ ధరించిన ఆభరణాలు వధువులకు కాలంతో నిమిత్తంలేని స్ఫూర్తి.


ఐశ్వర్యారాయ్ ధరించిన ఆభరణాలు ఎవర్‌గ్రీన్ ఫ్యాషన్‌గా నిలిచాయి. జ్యూయలరీ బ్రాండ్ తనిష్క్ డిజైన్ చేసిన ఈ ఆభరణాల సముదాయం విస్తృత పరిశోధనను మేళవించినది. 16వ శతాబ్దినాటి రాజ్‌పుట్, మొఘలాయి సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని సరైన బ్యాలెన్స్ చేస్తూ, డిజైన్‌చేశారు.



డిలానొ లగ్జరీస్ జ్యూయల్స్



జైపూర్ జ్యూయల్స్



అనుష్క శర్మ



జైపూర్ జ్యూయల్స్




తాన్యా రస్తోగి,లాలా జుగల్ కిషోర్ జ్యూయలర్స్




కలష ఫైన్ జ్యూయల్స్



అన్మోల్ జ్యూయలర్స్



తాన్యా రస్తోగి, లాలా జుగల్ కిషోర్ జ్యూయలర్స్



డిల్లానొ లగ్జరీస్ జూయల్స్



అన్మోల్ జ్యూయలర్స్

సినిమాలో అద్దాలు పొదిగిన బొటనవేలి ఉంగరాలు ప్రధాన, ప్రత్యేక ఆకర్షణ అయ్యాయి. అంటే, మహిళలు ఈ ఉంగరాల అద్దాలతో కావాల్సినప్పుడల్లా మోమును అద్దంలో చూసుకోవచ్చన్నమాట.

రాజ్‌పుట్, మొఘలాయీల ఆభరణాల్లో ప్రత్యేక వ్యత్యాసం ఏమిటంటే, రాజ్‌పుట్‌లతో పోల్చితే, మొఘలాయీలు తమ ఆభరణాల్లో ఎక్కువగా ముత్యాలు పొదుగుతారు. ఈ సినిమాలో రాజస్థాన్‌లో ఎక్కువగా వుండే కుందన్, మీనకారీ ఇటలీ పనితనాలు కనపడతాయి.

అక్బర్‌పాత్ర పోషించిన హృతిక్ రోషన్ సైతం పచ్చల ఆభరణాలు ఎక్కువగా ధరించాడు.

ఎందుకంటే పచ్చలు అధికారానికి, అథారిటీకి చిహ్నం.

భారతీయ చరిత్రను ప్రతిబింబించే ఈ భారీ ఆభరణాలడిజైన్‌ను పెళ్ళి రోజుకోసం కొంత చిన్నవిగా, సింపుల్‌గా తయారు చేయించుకోవచ్చు. ఈ ప్రత్యేకత జీవితాంతం నిలిచిపోయేవుంటుంది మరి.



జైపూర్ జ్యూయల్స్

అనిత డొంగ్రె, జెట్ జెమ్స్

అనుష్కశర్మ

'ఏ దిల్ హై ముష్కిల్':

'ఏ దిల్‌హై ముష్కిల్'లో అనుష్కశర్మ అందాల వధువుగా చెరగని ముద్రలు వేసింది.

భారతీయ వధువుగా భారీసెట్ పోల్కి నెక్లెస్, స్టేట్‌మెంట్ ఇయర్‌రింగ్స్, గాజులు, ముక్కెరలతో కళ్ళు చెదరనిమాదిరి సిద్ధమయింది.

పాకిస్తానీ-స్టైల్ ఝూమర్‌ను శిరోజాలకు ఓవైపుగా ధరించి రూపానికి ఫినిషింగ్ టచ్ ఇచ్చింది.

రాళ్ళు పొదిగిన రమణీయమైన కంఠాభరణం తిరుగులేని అందాన్ని చేకూర్చింది.

వేలాడే ఇయర్ రింగ్స్ దుస్తులకు తగ్గట్లు జిగేల్ మన్నాయి. ఆమె ధరించిన లెహంగా డిజైనర్ మనీష్ మల్హోత్రా కాగా, దాని బరువు 17 కిలోలు.

ఆభరణాల బరువు ఇరవైకిలోలు.అనుష్క అసలు సిసలు ముస్లిమ్ వధువుగా సాక్షాత్కరించింది.


సోనమ్‌కపూర్

'ప్రేమ్ రతన్ ధన్ పాయో':

బాలీవుడ్ ఫ్యాషన్ ఐకాన్ సోనమ్‌కపూర్. ఈ మధ్యే పెళ్ళిచేసుకున్నది.

'ప్రేమ్ రతన్ ధన్ పాయో'లో యువరాణి పాత్రలో తన తల్లి ఆభరణాల కలెక్షన్ నుంచి ధరించింది. ఎక్కువ విభిన్నమైన రకాలు ధరించలేదు కాని, భారీ లేయర్డ్ ఆభరణాలు ధరించి, బోల్డన్ని నగలు వేసుకున్న భావాన్ని ఇచ్చింది.

సినిమాను రాజస్థాన్‌లో తీయగా, సోనమ్,



లాటెక్




షైన్ గుజ్రాన్‌వాలా జ్యూయలర్స్



డిల్లానొ లగ్జరీస్ జ్యూయల్స్



సోనమ్‌కపూర్



డిల్లానొ లగ్జరీస్ జ్యూయల్స్



ప్రాష్టి ఫైన్ జ్యూయలరీ

సల్మాన్‌ఖాన్, నీల్ నితిన్ ముఖేష్‌లఆభరణాలను పిఎన్‌జి జ్యూయలర్స్‌వారు డిజైన్ చేశారు.

రాచరికం ప్రధాన థీమ్‌గా తీసిన ఈ చిత్రంలో అలనాటి రాజులు, రాణులు ధరించే విధమైన ఆభరణాలను పిఎన్‌జి రూపొందించింది.

చాలాభాగం బంగారంతోనే తయారుచేశారు. కుందన్, జదావ్ ఆభరణాలను సినిమాలో విస్తృతంగా వాడారు. వీటిలో వజ్రాలను పొదిగారు.

పాత్రలు, సన్నివేశాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఆభరణాన్నీ డిజైన్ చేశారు. అంటే సందర్భానికి, పాత్రకు అనుగుణమైన ఆభరణాలు కనిపిస్తాయన్నమాట. వీటినుంచిస్ఫూర్తితో నచ్చినవిఎంచుకోవచ్చు.

ఎ.మానస

వారఫలం

ఆగష్టు 30 నుండి సెప్టెంబర్ 5, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064

మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. మీకు వారారంభంలో కొన్ని టెన్షన్లు ఉన్నా ఆదివారంనుండి విశేష ఫలితాలను ఇచ్చే బుధాదిత్యయోగం బుద్ధి క్షేత్రంలో సంభవించుటచేత ఎక్కువ శుభ ఫలితాలు పొందగలరు. వృత్తి, ఉద్యోగాలలో దీర్ఘకాలిక ప్రయోజనాలు ఇచ్చే విధమైన లాభాలు కొన్ని సిద్ధిస్తాయి.కొందరు తప్పనిసరిగా తీర్థయాత్రలు చేస్తారు. ప్రయాణ సౌఖ్యాలు, యత్నీకృత కార్యలాభాలు ఉత్సాహం ఇస్తాయి. ఈ రాశివారికి శుక్ర, శని, బుధవారాలు అనువైనవి.

వృషభం

కృత్తిక 2,3,4పా, రోహిణి,మృగశిర 1,2 పా. వీరికి సానుకూల స్థితులుంటాయి. అష్టమ శని ఉన్నా ప్రయత్నకార్యాలను, అనుకూలింపచేసుకోగలరు. విశేషించి జీవనోపాధులకై చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కుటుంబంలో విందులను నిర్వహించగల్గుతారు. ఖర్చులు కొంత ఎక్కువ మొత్తంలో ఉన్నా ప్రయోజనాలు పొందుతారు. విదేశీ సంబంధ ప్రయాణ సన్నాహాలు-ఉద్యోగయత్నాలు అనుకూలించ చేసుకోగలరు. ఈ రాశివారికి గురు, ఆది, సోమవారాలు అనువైనవి.

మిథునం

మృగశిర 3, 4పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.గ్రహాలు శుభ సంచారాలు పెరుగుతున్నా అష్టమమున కుజ-కేతువుల స్థితిచే అన్నిటా సంయమనములు చూపుతూ దూకుడు స్వభావమును తగ్గించుకోవాలి. మీ జీవనోపాధి మార్గాలలో స్థిరీకరణలకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి.వివాహ, సంతానార్థులకు ఈ వారంలో తీపి వార్తలుంటాయి. ఋణదాతలచే ఇబ్బందులున్నవారు చేతిమార్పులకు యత్నించుకోతగిన సమయం.గురు,శుక్ర, శని, బుధవారాలు అనువైనవి.

కర్కాటకం

పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష. వారారంభంకన్నా ఆదివారంనుండి కొన్ని ప్రయోజనాలు సిద్ధిస్తాయి. మీరు ఒదుగుతున్న కొద్దీ ఇతరుల ప్రాబల్యం పెరుగుతున్నా మీ పంథాను వదిలిపెట్టకండి. నూతన పరిచయాలు స్నేహరూపంగా మారగలవు. ఆర్థికంగా గతంకన్నా కొన్ని అదనపు ప్రయోజనాలను పొందుతారు. బంధుమిత్రులతో ఉత్సాహాలను సిద్ధింపచేసుకోగలరు. చెల్లింపులను ప్రాధాన్యత ననుసరించి పూర్తిచేసుకోండి. శుక్ర, శని, ఆది, సోమవారాలు అనువైనవి.

సింహం

మఖ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని 1వ పా. మనసోద్దిష్టతలను పూర్తిచేసుకోగలరు. మీ సలహాలచే ఇతరులకు ప్రయోజనాలు ఏర్పడతాయి. మనోభీతికి దూరంగా ఉంటూ మీ కర్తవ్యాలను పూర్తిచేసుకోండి. అనుకూల సమయం. విమర్శనాత్మకంగా వ్యవహరించుకోవాలి. ఆదాయాలు మీరూహించుకున్నట్లుగా ఉంటాయి. నూతన, వ్యాపార వ్యవహారాల తలంపులు అనుకూలం. అనారోగ్య భావనలకు సమయ దుర్వినియోగాలు చేయకండి. ఆది, సోమ, బుధవారాలు అనువైనవి.

కన్య

ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా. స్వల్ప అనారోగ్యాలున్నా స్థిరచిత్తములతో సాగుతారు. మీ ప్రయత్నాలకు అదనపు పెట్టుబడులు జోడించాలి. సంతానమునకు కొన్ని ప్రణాళికలను అమలుచేయగలరు.క్రయ-విక్రయాలకు దూరంగాఉంటూ అవసరాలలో అనుభవజ్ఞుల సలహాలకు ప్రాధాన్యతనీయండి.కాంట్రాక్టులు,నూతన కాంట్రాక్టుకు బిడ్స్‌వేయునప్పుడు పునర్విమర్శలతో సాగాలి. అవివాహితులకు శుభాలుంటాయి. శుక్ర, శనివారాలందు అన్నిటా మెలకువలు అవసరం.

తుల

చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3పా. కుజ-కేతువుల సంచారం ప్రతికూలం. ప్రయత్నకార్యాలలో విజయాలుంటాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలందు కొన్నిమంచి అవకాశాలు ఏర్పడతాయి. ఖర్చులకు తగిన ప్రయోజనాలు ఉంటాయి. సేవకాజనంచేతను, యంత్ర వాహనాలచేతను కొన్ని ఆటంకాలను ఎదుర్కొనవలసి రావచ్చును. జీవనోపాధులకుచేయు యత్నాలు అనుకూలిస్తాయి. మృష్టాన్నప్రాప్తి, సత్కాల క్షేపాలు,శారీరక సౌఖ్యాలు సిద్ధిస్తాయి.గురు, శుక్ర, శనివారాలు అనువైనవి.

వృశ్చికం

విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. వృత్తి, వ్యాపారాలందు లక్ష్య సాధనదిశగా సాగుతారు. కొన్ని ఒత్తిడులను ఎదుర్కోవలసి వచ్చినా క్రమంగా అనుకూలతలు పొందగలరు. బంధుమిత్రులచే కొన్ని ఖర్చులు ఎక్కువగా ఉండగలవు. ఇతరులకు సహకరించబోయి ఇరకాటమునపడు సూచనలున్నాయి-మెలకువలు అవసరం. గృహ, వాహనాల కొనుగోలుకు యత్నాలు చేయగలరు. అధికారిక కార్యక్రమాలలో గుర్తింపులను ఏర్పరచుకోగలరు. చేపట్టుకున్న ప్రయాణాలు ప్రయోజనాలను ఇస్తాయి. ఈ రాశివారికి శుక్ర, శని, ఆది, సోమవారాలు అనువైనవి.

ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. ఈ వారంలో కొన్నిట చిన్నతరహా ప్రతికూలములను చూపినా అనుకున్న పనులను పూర్తిచేసుకోగలరు.కుటుంబమున సంయమనాలు పాటించండి. అహంభావాలకుపోయి ఆర్థిక నష్టాలను, అగౌరవమును పొందు సూచనలున్నాయి. మెలకువలు పాటించడం అవసరం.గతంలో రావలసినవి కొన్ని ఈ వారంలో మీకు ఏర్పడతాయి. ఒప్పందాలు చేసుకోవలసి వస్తే నోటి మాటకు ప్రాధాన్యత నీయండి. సుబ్రహ్మణ్య, శివారాధనలను తప్పనిసరి చేయండి. ఈ రాశివారికి ఆది, సోమ, బుధవారాలు అనువైనవి.

మకరం

ఉత్తరాషాఢ 2,3,4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. ఈ రాశివారికి ఆంతరంగిక వ్యక్తిని స్వార్థంగా వ్యవహరించుకుని దూరం చేసుకునే సూచనలున్నాయి. విసుగు, విరామం కోరుటవంటివాటికి దూరంగా ఉంటూ సాగాలి. కుటుంబవ్యక్తుల తోడ్పాటుచే కొన్ని పనులను పూర్తిచేసుకోగలుగుతారు. అధికారులతోను, పెద్దలతోను సంయమనములతో సాగాలి. ప్రయాణాలందు ఒకింత జాగ్రత్తలు పాటించుకోండి. ఈ రాశివారికి గురు, శుక్ర, బుధవారాలు అనువైనవి.

కుంభం

ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. ఆరోగ్య విషయాలకు అధికమైన జాగ్రత్తలు ఇస్తూ ప్రయత్నాలను చేపట్టుకోవాలి. తలపెట్టుకున్న ప్రయాణాలకు తెలియని ఆటంకాలు ఉండే సూచనలున్నాయి. కొన్ని ఊహించని ఖర్చులు వంటివి ఉండగలవు. అవివాహితులు, నిరుద్యోగులకు శుభాలుండగలవు. కోర్టువంటి వ్యవహారాలను తలపెట్టకుండుట మేలు. ముఖ్యమైన విషయాలలో ఇతరులను కలుపుకుని వ్యవహరించుకొనుటచే శీఘ్రవిజయాలు పొందగలరు. నవగ్రహారాధనలు తప్పనిసరిచేయండి.శుక్ర, శని, ఆదివారాలు అనువైనవి.

మీనం

పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. మీమీ వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో నైపుణ్యతను ప్రదర్శించగలరు. విలాసమైన ఖర్చులు కొన్ని ఉంటాయి. పని ఒత్తిడులు ఏర్పడకుండా మెలకువలు పాటించండి. క్రయ- విక్రయాలను పూర్తిచేసుకోగల్గుతారు. గౌరవాదులకు తాపత్రయపడకండి. అధికారిక కార్యక్రమాలలో పాల్గొనే అవకాశాలు ఏర్పడతాయి. ఈ రాశివారు ముఖ్యమైన పనులు చేపట్టుటకు గురు, ఆది, సోమవారాలు ఎంతో అనువైనవి.

జ్ఞానం శిఖరాగ్రాన్ని చేరితే మౌనం సహజంగా దానికదిగా సిద్ధిస్తుంది.

కొత్త సీరియల్ ప్రారంభం

అది ఖరీదైన ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌లో రెస్టారెంట్. సువిశాలమైన ప్రాంగణంలో వుంది. ఆర్డినరీ పర్సన్స్ అందులో అడుగుపెట్టలేరు. అలాంటి రెస్టారెంట్‌లో ఒక జంట లంచ్ తీసుకుంటున్నారు. కబుర్లు చెప్పుకుంటూ తాపీగా భోంచేస్తున్నారు. అప్పుడు సమయం రెస్టారెంట్ వాల్‌క్లాక్ రెండుముప్పై నిమిషాలు చూపిస్తోంది.

డబ్బులెవరికీ ఊరికే రావు



అతడి వయసు ముప్పైఐదులోపే. ఆరడుగుల హైటు, కండలు తిరిగిన దండలు, పసిమిఛాయ, మనిషి స్ఫురద్రూపి అని చెప్పలేం. కాని అతడి ముఖవర్చస్సు చూస్తే ఎవరైనా అతడో పెద్ద బిజినెస్ టైకూన్ అని ఇట్టే చెప్పేస్తారు.

అతని ఠీవి, దర్పం అలాంటివి. అతని ఎదురుగా కూర్చున్న యువతికి పాతికేళ్ళు మించవు. తాకితే కందిపోయేంత సుకుమారంగా పసుపు వన్నె మేని ఛాయ. తీర్చిదిద్దినట్టున్న అవయవ సంపద. ఆడవాళ్ళకే అసూయ పుట్టించేంత లావణ్యం.

ఖచ్చితంగా చెప్పాలంటే అందానికి గీటురాయి. సొగసులకు కొలమానం. మహా... మహా సౌందర్యవతి. "బ్లడీ రెయిన్. ఇవాళ్ళకి వదిలేట్టు లేదు..." లంచ్ చేస్తూనే అతను విసుక్కున్నాడు.

ఆకాశం చిల్లుపడిందా అన్నట్టు ఉదయంనుంచి కుండపోతగా ఒకటే వాన. ఉరుములు, మెరుపులు లేకుండానే నాన్‌స్టాప్‌గా వర్షం పడుతూనే వుంది.

చలిగాలి జివ్వున వీస్తోంది. చెన్నై నగరం నుంచి మురికినంతా సముద్రంలోకి తీసుకువెళ్ళే కూవం నదిపొంగి ప్రవహిస్తోంది.



అతడి విసుగు చూసి నవ్విందా యువతి. ఆ నవ్వులో కూడా ఒకింత స్టయిల్. చక్కటి పలువరస... తళుక్కున మెరిసి బుగ్గలు సొట్టలుపడ్డాయి.

"డార్లింగ్! పొరపాటుగా ఏమన్నా మాట్లాడానా..? ఎందుకా నవ్వు?" ఆశ్చర్యంగా అడిగాడతను.

"నథింగ్ డియర్? జస్ట్ నవ్వొచ్చింది నవ్వాను. దట్సాల్" అంది ఆమె.

"అంతేనా!"

"యాఁ... అంతే. అయినా ఏంటి నిషాంత్ వాతావరణ శాఖవాళ్ళు నాలుగురోజులుగా హెచ్చరిస్తూనే వున్నారు.చెంగల్పట్టు జిల్లా,చెన్నై దాని పరిసర ప్రాంతాలకు భారీనుంచి అతి భారీవర్ష సూచన ఉందని వినలేదా? ఇవాళ్ళ మొదలైంది. ఇప్పుడు విసుక్కుని లాభమేముంది?" అంటూ మరోసారి నవ్వింది.

ఆమె నవ్వులో విపరీతమయిన ఆకర్షణ వుంది. దానికి ఎలాంటి మగాడయినా చిత్తుకావలసిందే. ఆమె రోజా పెదవులమీద నవ్వుల ఆకర్షణను ఆస్వాదిస్తూ తనూ నవ్వాడు నిషాంత్.

"అఫ్‌కోర్స్! యూ ఆర్ కరక్ట్ మై లేడీ. బట్. ఈ వాన మరోసారి చెన్నై కొంప ముంచుతుందేమోనినా సందేహం" అన్నాడు.

"మన కొంప మునగదు గదా. ఇక సందేహాలూ, భయాలూ దేనికి?" అందామె. లంచ్ ముగించి లేచి సింక్‌వద్ద చేతులు కడుక్కుని వచ్చింది. నిషాంత్

E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్‌మోహనరావు



కొత్త సీరియల్ ప్రారంభం

] అనే ఆ బిజినెస్ టైకూన్ కూడా వెళ్ళి చేతులు కడుక్కుని వచ్చాడు.

"ఓ.కే. పద వెళ్దాం..." అంటూ వెయిటర్ బిల్లు తెచ్చేవరకు ఆగకుండా కౌంటర్‌వైపు దారితీశాడు నిషాంత్.

అతడ్ని అనుసరించిందామె.

హాల్లో టేబుల్స్‌వద్ద మగవాళ్ళు చాలామంది లంచ్ చేస్తున్నారు. టేబుల్స్‌మధ్య వీనస్‌లా నడిచివస్తున్న ఆ యువతిమీద ఒక్కసారిగా అందరి దృష్టి పడింది. అంతే. కన్నార్పటం మర్చిపోయారు. స్టన్నింగ్ బ్యూటీకి అర్థం ఆ మోహనాంగి అన్పించింది.

నిషాంత్ కౌంటర్ ముందుకు వెళ్ళేసరికి పరుగు పరుగున వచ్చి బిల్‌ట్రే ముందుకు తెచ్చి చూపించాడు వెయిటర్.

"ఓ.కే డియర్! నేను బయట వెయిట్ చేస్తాను. మీరు బిల్లు పే చేసిరండి..." అంటూ సమాధానం కోసం ఎదురుచూడకుండా నిషాంత్‌ను దాటి వెళ్ళిపోయిందామె.

నిషాంత్ క్యాష్ కౌంటర్‌వద్ద ఆగిపోయి క్రెడిట్ కార్డు ద్వారా బిల్లు పే చేసేశాడు. వెయిటర్‌కి టిప్పు ఇచ్చాడు. పక్కన ఆమె లేకపోవటం గమనించి- "హేయ్! వేరీజ్ మై వైఫ్? ఎక్కడ నా భార్య?" అంటూ కౌంటర్‌లో వున్న వ్యక్తిని అడిగాడు నిషాంత్.

"అదేంటిసార్. బయటవెయిట్‌చేస్తానంటూ మీతో చెప్పేగదా వెళ్ళారు" అన్నాడు నవ్వుతూ అతను.

"అవునా...!" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఔన్సార్? నేనూ విన్నాను" అన్నాడు వెయిటర్.

"అవునా... సారీ మ్యాన్. నేను వినలేదు" అంటూ పెద్ద పెద్ద అంగలతో గ్లాస్‌డోర్‌వైపు కదిలాడు.

అంతలో మరో వెయిటర్ లాంగ్ రెయిన్ కోట్ తెచ్చి నిషాంత్‌కి వెనకనుంచి తొడిగాడు.

నిషాంత్ పోర్టికోలోకొచ్చి చూశాడు. తన భార్య అక్కడ కనిపించలేదు... ఇంతలోనే ఏమైంది? ఒక వేళ కారులో కూర్చుందా? గబగబా పోర్టికో చివర ఒకపక్క ఆపిన తన కారువద్దకు వెళ్ళాడు.

"సుమిత్రా... డార్లింగ్ సుమిత్రా" అంటూ డోర్ తెరిచి కార్లోకి చూశాడు. లోనెవరూ లేరు. పోర్టికోలో లేదు. కారులో లేదు. ఇంకెక్కడికెళ్ళినట్టు? బయట ఇంత వానలో ఎక్కడికి పోతుంది?

రెస్టారెంట్ వరండావెంట అవతలకి వెళ్ళి పండ్ల దుకాణం, పూలదుకాణం, టీ షాపులవద్ద వానకి తడవకుండా నిలబడిన జనందగ్గరికి వానలోనే వెళ్ళి అందర్నీ తన భార్య ఒడ్డూపొడవూ, పోలికలు చెప్పి అడిగాడు. ప్రయోజనం లేకపోయింది.

తన వాలెట్‌లో ఉన్న తన భార్య ఫోటో ఒకటితీసి చూపించాడు. ఎవరూ అతని భార్యను చూడలేదనే చెప్పారు. అంతలో ఒకవేళ తను లోపలే ఉందేమోనని సందేహం కలిగింది. అంతే... వచ్చినంత హడావుడిగాను తిరిగి మెట్లెక్కి, గ్లాస్ డోర్ తెరుచుకుని లోనకు వెళ్ళాడు నిషాంత్.

కొత్త సీరియల్ ప్రారంభం

ఇంతకుముందు తాము లంచ్ తీసుకున్న లంచ్ హాల్‌కి వెళ్ళాడు. రెస్టారెంట్ అంతా చూశాడు. ఎక్కడా సుమిత్ర జాడలేదు. నిరాశతో తిరిగివస్తూండగా అప్పుడు గమనించాడు క్యాష్ కౌంటర్‌లోని వ్యక్తి.

"ఏంటి సార్ వెతుకుతున్నారు? మీ వైఫ్‌గారు కనబడలేదా?" అడిగాడు.

"ఎస్. కార్లో లేదు... బయట లేదు... లోపల లేదు" అన్నాడు నీరసంగా నిషాంత్.

"ఓసారి ఫోన్‌చేసి చూడండి... ఇక్కడే ఎక్కడో ఉంటారు" సలహా ఇచ్చాడు కౌంటర్‌లోని వ్యక్తి.

"ఆల్రెడీ చేశాను. రింగవుతోంది ఎత్తడంలేదు. ఏదో జరిగింది. లేకపోతే ఫోన్ తీయకుండా ఉండదు" అంటూ ఫోన్ మెసేజస్ బాక్స్‌లోకి వెళ్ళి- "సుమిత్రా డార్లింగ్. వేరార్ యూ... వాట్ హ్యాపెండ్? అయామ్ వర్రీయింగ్ అబౌట్ యూ... ప్లీజ్ కంబ్యాక్" అంటూ భార్యకు మెసేజ్ పంపించాడు.

ఆలోపు నిషాంత్ రిక్వెస్ట్‌మేరకు రెస్టారెంట్‌లో ఫిమేల్ స్టాఫ్‌లో కొందరు లేడీస్ రెస్ట్‌రూమ్స్ అన్నీ చెక్ చేసివచ్చారు. అయినా ఆమె జాడలేదు. ఇంకా ఎంతసేపైనా రెస్టారెంట్‌దగ్గర వెయిల్‌చేయాలనుంది. కాని దానిమూలంగా ప్రయోజనం లేదనిపించింది.

సుమిత్ర చిన్నపిల్లేం కాదు తప్పిపోవటానికి. ప్రతి రోజూ అవసరం ఉన్నా లేకపోయినా షాపింగ్ చేయాలనే పిచ్చి సుమిత్రలో ముదిరి ఈ మధ్యనే అది ఓ సైకలాజికల్ డిజార్డర్‌గా మారిపోయింది.

షాపింగ్ అయిపోగానే ఆఫీస్‌కిగాని, ఇంటికిగాని తను ఎక్కడ వుంటే అక్కడకి తను వచ్చేస్తుంది. గతంలో కూడా చాలాసార్లు ఇలాగే జరిగింది.

అదే విషయం రెస్టారెంట్ స్టాఫ్‌కి చెప్పి, థ్యాంక్స్ చెప్పి బయటికొచ్చేశాడు నిషాంత్.

కార్లో కూర్చుని స్టార్ట్ చేశాడు. వర్షంలో వేగంగా అక్కడ్నుంచి కదిలి దూసుకుపోయింది కారు.

వద్దంటే వాన!

ఉదయం మొదలైన వాన నిలబెట్టి కురుస్తూ చెన్నై నగరాన్ని ముంచెత్తుతూనే వుంది.

పట్టపగలే చీకట్లు ముసురుకున్నాయి.

మబ్బులు మరింత నల్లగా మూసుకొస్తున్నాయేగాని చెదరిపోయే సూచనలు లేవు. అప్పటికే సాయంత్రం నాలుగు గంటలు కావస్తోంది సమయం. అది నుంగం బాక్కం హైవే నుంచి చీలి తూర్పుగా పోతున్న రోడ్డు. ఎగువన జెమిని ఫ్లైఓవర్ బ్రిడ్జికి చేరుస్తుంది.

ఆ రోడ్డులో ఎడంపక్క వుంది పెద్ద గ్యారేజ్ ఒకటి. రేకుల షెడ్డు. అక్కడ కార్లు, బైక్‌లు రిపేర్‌చేస్తారు. ఆ రోడ్డుకు ఎడమపక్కమాత్రమే ఏవో కొన్ని షాపులు, ఇళ్ళు వున్నాయి. కుడిపక్క పెద్ద మురుగుకాల్వ ప్రవహిస్తూంటుంది. ప్రస్తుతం వర్షానికి సుడులు తిరుగుతూ ప్రవహిస్తోందా కాల్వ.

వర్షం కారణంగా గ్యారేజ్ తలుపులు మూసి వున్నాయి. లోన ఒకపక్కగా అయిదారు కార్లు, కొన్ని బైకులు ఉన్నాయి. అవన్నీ రిపేర్ చేయాల్సినవి.

ఆ గ్యారేజ్ ఓనర్ కశ్యప్. ఆరడుగుల పొడవు చాకులాంటి యువకుడు. ప్రస్తుతం ఒక్కడే కరెంట్ బల్బు వెలుగులో బైక్ ఒకటి రిపేర్ చేస్తూ బిజీగా వున్నాడు. రేకుల రూఫ్‌మీద వాన చప్పుడు చెవులు దిబ్బళ్ళు వేసేలా వుంది. బయట వెహికల్ ఒకటి ఆగి వెళ్ళిపోతున్న ఇంజన్ శబ్దాన్ని కశ్యప్ చెవులు పసిగట్టాయి. తలతిప్పి షెడ్ డోర్‌వంక చూశాడు.

అతడి డౌటు నిజంచేస్తూ షెడ్డు రేకు డోర్స్‌మీద దబదబ చప్పుడైంది. చేస్తున్న పని ఆపి చేతులు తుడుచుకుంటూ వడివడిగా డోర్‌వద్దకు చేరుకున్నాడు కశ్యప్. డోర్ తెరిచాడు. ఎదురుగా వానలో రెయిన్ కోటు, హ్యాటుతో నిలబడుంది ఆమె.

చూడగానే గుర్తుపట్టాడు. తలుపు తెరిచీ తెరవగానే లోనకొచ్చేసిందామె. అదురుతున్న గుండెలతో ఒకసారి బయటికి తొంగిచూశాడు కశ్యప్. హోరున వాన. రోడ్డు నిర్మానుష్యంగా వుంది. మానవమాత్రుడు కనపడలేదు. ఒకటికి రెండుసార్లు గ్యారేజ్‌కి ఎడం వైపు, కుడివైపు, ఎదురుగా చూశాడు.

ఖచ్చితంగా ఎవరూ లేరు. ఎవరూ లేరని, చూడలేదని నమ్మకం కుదరగానే డోర్ మూసి బోల్ట్‌వేసేసి వెనుతిరిగాడు. ఎదురుగా నీళ్ళు ఓడుతున్న రెయిన్ కోటు, హ్యాటు తీసేస్తూ నవ్విందామె. "ఏంటి కంగారు పడుతున్నట్టున్నావ్?" అడిగిందామె.

"ఏం లేదు. నాతో రండి" అంటూ ఆమెనుంచి రెయిన్‌కోటు, హ్యాటు అందుకుని హ్యాంగర్‌కువేశాడు. షెడ్ లెఫ్ట్‌కార్నర్‌లోని ఆఫీస్‌రూమ్‌వైపు దారితీశాడు.

"ఒక్కడివే వున్నావ్? పనివాళ్ళేరి?" వెనకే నడుస్తూ అడిగిందామె. ఆమె చేతిలో వ్యానిటీ బ్యాగ్ వుంది.

"ఏం చెప్పను... ఒకప్పుడు పదిహేనుమంది కుర్రాళ్ళు నా చేతికింద పనిచేసేవాళ్ళు. రానురాను అప్పులు పెరిగి జీతాలుకూడా ఇవ్వలేని పరిస్థితి రావటంతో వాళ్ళంతా బయటకుపోగా ముగ్గురుమాత్రం మిగిలారు. పొద్దుటినుంచీ ఒకటే వాన కదా... రాలేదు. డ్యూటీ ఎగ్గొట్టారు. ఇక ఇవ్వాళ రారు"

విని మౌనంగా ఉండిపోయిందామె.

గ్యారేజ్‌రేకులషెడ్డేకాని ఆఫీస్ రూమ్ సువిశాలంగా పక్కా సిమెంట్‌తో కట్టిన సింగిల్ రూమ్ బిల్డింగ్. పనివాళ్ళు బట్టలు మార్చుకోవడానికి, భోజనానికి, విశ్రాంతికి వాడతారు. నాలుగు మెట్లెక్కి ఇద్దరూ లోన ప్రవేశించారు. లైటువేసి ఒక కుర్చీ దులిపి- "కూర్చోండి" అన్నాడు. ఆమె కూర్చుంది.

తను తెచ్చిన వ్యానిటీ బ్యాగ్‌లో నుంచి అయిదు రెండువేల నోట్ల కరెన్సీ కట్టలుతీసి కశ్యప్‌కి అందించింది "పదిలక్షలు... అన్నీ యూజ్డ్ నోట్స్. మన ఒప్పందం ప్రకారం ఇచ్చేశాను. ఇక పని మొదలు పెడదామా?" అని అడిగిందామె.

"ఇక్కడా... చాలా ప్రమాదం"నసిగాడు కశ్యప్.

"ఓకె. పక్కవీధిలో ఒక బిల్డింగ్ ఉంది. నా స్నేహితురాలిది. తాళాలు నావద్దే ఉన్నాయి. ఆమె ఫారిన్‌లో ఉంది. సో.. అక్కడికి షిఫ్టవుదాం"అంటూ లేచింది.

"నాకు భయంగా ఉంది. ఇందులో నాకే ప్రమాదం లేదుకదా? ఇప్పటికే తలకుమించిన అప్పులతో నానా కష్టాలు పడుతున్నాను. కొత్త కష్టాలు మీదపడితే తట్టుకోలేను" అంటూ ఇబ్బందిగా చూశాడు కశ్యప్.

"డోన్ట్‌వర్రీ!" అంటూ భుజంతట్టినవ్వింది ఆమె. "రిస్క్ చేయకుండా జీవితంలో ఎవరూ పైకి రాలేరు. డబ్బులు ఎవరికీ ఊరికే రావు. ఈ దెబ్బతో మనిద్దరి కష్టాలు తీరిపోతాయి. భయపడకు. నేను వున్నాగా" అని ధైర్యం చెప్పిందామె.

"అదికాదు... అసలీ పనికి మీరు నన్నే ఎందుకు ఎంచుకున్నారు? మీ బ్యాంకుకి బాకీపడ్డ ఖాతాదార్లు చాలామందే ఉండొచ్చు..."

"కాని వాళ్ళందరిలో నువ్వే కరక్టనిపించింది.చాలా కాలంగా నీ దగ్గరే నా ఫారెన్ కార్లు రిపేర్ చేయించుకుంటున్నాను గదా... అప్పటినుంచి నిన్ను బాగా అబ్జర్వ్ చేస్తున్నాను. నీలో నిజాయితీ ఉంది. నమ్మదగ్గవాడివి. ఇలాంటి జాయింట్ అడ్వెంచర్స్‌లో నమ్మకం,



నైతిక విలువలు పతనమైతే న్యాయవ్యవస్థ కుప్పకూలుతుంది.

-దీపక్ మిశ్రా
భారత ప్రధాన న్యాయమూర్తి



పదినెలలు ఓపిక పట్టండి... ఇందిరమ్మ రాజ్యం వస్తుంది.

-రఘువీరారెడ్డి
ఏ.పి. కాంగ్రెస్ నేత

కొత్త సీరియల్ ప్రారంభం

నిజాయితీ ఇవి రెండూ ముఖ్యం. నువ్వు మాటకు కట్టుబడే మనిషివి.

యంగ్ అండ్ డైనమిక్ పర్సనాలిటీ నీది. సొసైటీలో నీకు మంచి పేరుంది. నువ్వు నేరం చేశావంటే ఎవరూ నమ్మరు. కిడ్నాప్‌చేశావంటే అంతకంటే నమ్మరు. గయ్యాళి భార్య నీకు నరకం చూపిస్తున్నా ఓపిగ్గా భరించే సహనం నీది.

పల్లెటూరి అమ్మాయి పద్ధతిగా ఉంటుందని ఏరి కోరి అందమైన గాంధారను పెళ్ళిచేసుకున్నావ్. చెన్నై రాగానే ఆమె లగ్జరీలకు అలవాటుపడి పూర్తిగా మారిపోయింది. ఆమె కోరిందని ఇల్లు కొన్నావ్. ఫర్నీచర్ కొన్నావ్. నగలు కొనిచ్చావ్.

ఆమె కోరినవన్నీ సమకూర్చి చివరకు అప్పుల పాలయ్యావ్. దాంతో నిన్నో చేతకానివాడిగా జమ కట్టి జమాయిస్తోందామె. అయినా భార్యంటే నీకు చెప్పలేని ప్రేమ. చివరకు ఆమె చేతిలో నువ్వు పడుతున్న బాధలు చూడలేక నీ ఖర్మంటూ తిట్టి నీ తల్లిదండ్రులు గ్రామం వెళ్ళిపోయారు.

ఇటు భార్య ఈసడింపులు, అటు అప్పులు నీకు కంటిమీద కునుకు లేకుండా చేశాయి. మనశ్శాంతి లేదు. ఈ రోజు ఇంటిమీద ఈ గ్యారేజి తాకట్టు ఇతరత్రా కలిసి అప్పు మూడుకోట్లవరకు ఉంది.

అందులో రెండున్నర కోట్లు బ్యాంకుకి బాకీ పడ్డావు. తీర్చే దారి లేదు. నీ అవసరమే నిన్ను ముందుకు తోస్తుంది. దాంతో నా ప్లాన్‌కి సహకరిస్తావని, రిస్క్ చేస్తావన్న నమ్మకంతో నిన్ను కాంటాక్ట్ చేశాను. అర్థమయిందా?" అందామె.

అర్థమైందన్నట్టు తలూపాడు కశ్యప్. "నా గురించి మీరు చాలా స్టడీచేశారని అర్థమైంది. నా విషయం సరే. కాని మీరేంటి రెండుచేతులా సంపాదించే భర్త, డబ్బుకు లోటులేని లగ్జరీ జీవితం. అన్నీ ఉండికూడా ఇదంతా మీరెందుకు చేస్తున్నట్టు?" అని సందేహ నివృత్తికోసం అడిగాడు కశ్యప్.

"ఓకే అదీ చెపుతాను. నా భర్త పెద్ద బిజినెస్ మాగ్నెట్‌గానే నీకు తెలుసు. పర్సనల్ విషయాలు నీకు తెలీదు. అవునా?" అంది ఆమె.

"ఎస్. అఫ్‌కోర్స్. యూ ఆర్ కరెక్ట్. బట్...!"

"చెప్తా. నా భర్త బిగ్ బిజినెస్‌మ్యాన్. పక్షందినాలు చెన్నైలో వుంటే పక్షం దినాలు బిజినెస్ పనులమీద ఇతర దేశాల్లో తిరుగుతూంటాడు. నన్ను తీసుకెళ్ళడు. ఎందుకంటే ఆయన వీక్‌నెస్‌లు ఆయనకున్నాయి. తాగుడు, గేంబ్లింగ్, తడి ఇవి లేకుండా నిషాంత్ ఉండలేడు" అంటూ చెప్పటం ఆపింది సుమిత్ర.

వింటున్న కశ్యప్ నొసలు చిట్లించాడు.

"మీరు చెప్పినవాటిలో రెండు తెలుసు. కాని తడి... అదేంటి?" అనడిగాడు అమాయకంగా.

ఫక్కున నవ్వింది ఆమె. "తడి తెలీదా...? నువ్వేం మగాడివయ్యా బాబు. నీకెలా చెప్పాలి?"

"తడిగురించి కొంచెం ఆలోచించి చూడు అర్థమవుతుంది" అంది నవ్వుతూనే.

స్పానిష్ నేర్చేస్తోంది

సల్మాన్‌ఖాన్, కత్రినాకైఫ్‌లతో కలిసి నటిస్తున్న నోరాఫతేహి తన సపోర్టింగ్ రోల్‌ను బ్రహ్మాండంగా ఎంజాయ్ చేస్తున్నది. స్పానిష్ భాషను సరదా సరదాగా నేర్చేస్తున్నది.

సినిమాలో లాటిన్‌గా నటిస్తున్నందున ప్రాథమిక స్పానిష్ పాఠాలు నేర్చి, పాత్రకు న్యాయంచేసే పనిలో నిండా మునిగితేలుతున్నది. స్పానిష్ క్లాసుల సంగతి అడిగితే గలగల నవ్వులు జిమ్మింది.

"ఓ మంచి స్పానిష్ ఫ్రెండ్‌దగ్గర ప్రాథమిక స్పానిష్ పాఠాలు నేర్చుకుంటున్నాను. స్పానిష్ యాసతో ఇంగ్లీష్ ఎలా మాట్లాడాలో అతను నాకు నేర్పిస్తున్నాడు. అలాగే రోజువారీ వాడే స్పానిష్ పదాలను నా మాటల్లో చేర్చుతున్నాను" అని చెప్పింది.



అదో దశ-అంతే!

స్టార్ హోదా రావాలని ప్రతి ఒక్క నటీనటులు కోరుకుంటారు. అయితే ఈ విషయంమీద అమలాపాల్‌మాత్రం భిన్నాభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నది.

తనకు స్టార్ హోదాలో ఉన్నాను అనుకునే కంటే నటిగా ఎదుగుతున్నాను అన్న ఫీలింగ్ బాగా సంతృప్తిని ఇస్తుందట.

"స్టార్‌డమ్ శాశ్వతం కాదు. జీవితంలో అదో దశ మాత్రమే. సినిమాలకోసం ఎటువంటి రిస్క్ అయినా తీసుకుంటాను. నా వైవాహికబంధం బెడిసికొట్టాక నాతో నటించేందుకు కొందరు స్టార్‌హీరోలు అంగీకరించకపోవడం ఆశ్చర్యంవేసింది" అని చెప్పింది.



క్షణాల్లోనే అది ఏమిటో అర్థమై సిగ్గుపడిపోయాడు కశ్యప్. "సింపుల్‌గా అమ్మాయిల పిచ్చంటే అర్థమయ్యేది గదా" అన్నాడు కశ్యప్.

"నువ్వు ఎల్‌బోర్డువి గదా. అర్థం కాదనుకున్నాలే. విషయమేంటంటే అసలు నాలాంటి ఫిగర్‌ని ఇంట్లో ఉంచుకుని బైట ఫిగర్‌లవెనుక పోబుద్ధవుతుందా. నువ్వు చెప్పు? నేను అందంగా లేనా?" అడిగింది.

"మీకేంటి ఏంజెల్లా వున్నారు"

"కదా... కాని నా భర్త అలాకాదు. రోజూ వెరైటీ కావాలి. పిల్లనచ్చితే చాలు ఎంతైనా ఇచ్చి రప్పించుకుంటాడు. కాస్త ఫేమస్ ఫిగరైతే మరీ పిచ్చి. ఒక్క రాత్రి ఐదులక్షలన్నా వెనుదీయడు. పేకాటకి, ఫిగర్‌లకి డబ్బు మంచినీళ్ళలా ఖర్చుచేస్తాడు.

గేంబ్లింగ్ ఆడటానికి సింగపూర్ మెరీనాబేశాండ్స్, మకావ్ ఐలాండ్స్, లాస్‌వెగాస్ వెళతాడు. దానికితోడు శాడిస్ట్. అమ్మాయి బాధపడితే చూసి ఆనందించే రాక్షస రసికుడు. ఆడపిల్లల్ని సహజంగా రమించడు. గిచ్చటం, కొరకటం, సిగరెట్‌తో కాల్చటం, కొరడాలతో కొట్టడం... ఒక్కమాటలో చెప్పాలంటే రాక్షస రతి. విసిగిపోయాను కశ్యప్.

నీకు తెలీదు. నాకు స్వేచ్ఛ లేదు. షాపింగ్‌కి డబ్బిస్తాడు. ఖర్చు లెక్కచెప్పి మిగిలిన డబ్బు ఇచ్చేయాలి. నా డబ్బు, నగలు ఆస్తి అన్నీ తన గుప్పిట్లో ఉంచుకున్నాడు. ప్రేమకోసం తపించే మనసు నాది.

స్వేచ్ఛగా ఎగిరే చిలకలా బతకాలనుంది. పంజరంలో చిలకలా కాదు. చూడ్డానికి నేనెంతో గొప్పగా బతికేస్తున్నాననుకుంటారు. కాని నా ఒంటికి, మనసుకు సుఖంలేని బతుకు నాది. నాకు స్వేచ్ఛ కావాలి. అందుకే ఈ ప్లాన్‌చేశాను. యాభైకోట్లు చాలు. చెరో

చిలిపి



లాటరీ టిక్కెట్లు దేనికి?
కిళ్ళీలు కట్టడానికి.

ఆడవారికి అసాధ్యమైనది?
మగాడ్ని చూడగానే
పైట సరిచేయకుండా ఉండటం.

'ఆడది కోరుకునే వరాలు రెండే రెండు' అవి ఏవి?
అంట్లుతోమే అత్త, వంటచేసే భర్త.

కూర రుచిగా ఉండాలంటే ఏం చేయాలి?
పొరుగింటివారికి ఇవ్వాలి.

ప్రేమికులు ఎన్ని నెలల్లోపు వివాహం చేసుకుంటే మంచిది?
తొమ్మిదినెలల్లోపు.

ఇంటికొచ్చిన చుట్టాలు పోతూ పోతూ 'పోయివస్తామంటూ'రెందుకు?
మీరు మా ఇంటికి రావద్దని చెప్పలేక.

చిల్లర కొరతలేనిది ఎవరిదగ్గర?
గుళ్ళో పూజారిదగ్గర.

సినిమాలో ఏడుపు సీనువస్తే నేలలో ఉన్న ఆడవాళ్ళకీ, బాల్కనీలో ఉన్న ఆడవాళ్ళకి తేడా ఏమిటి?
నేలలోవాళ్ళు కళ్ళనీళ్ళు కొంగులతో తుడుచుకుంటే, బాల్కనీలోవాళ్ళు కర్చీఫ్‌లతో తుడుచుకుంటారు.

ప్రేమికులు మెటల్ రోడ్డయితే...?
పెద్దలు స్పీడుబ్రేకర్లు.

పెళ్ళివలన ఉపయోగమేమిటి?
భార్య పైటతో భర్త
మూతి తుడుచుకోవచ్చు కదా!

ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్ కామెంట్ ప్లీజ్?
నిరుద్యోగుల పుణ్యక్షేత్రం.

కొత్త సీరియల్ ప్రారంభం

పాతిక తీసుకుందాం. జీవితంలో సెటిలైపోతాం.దీని వల్ల ఇద్దరి జీవితాలూ ఒడ్డున పడతాయి. నా బాధ అర్థమయిందనుకుంటాను. ఇప్పుడు ఓకేనా?'' అంటూ వివరిస్తూంటే జాలిగా చూశాడు కశ్యప్ ఆమెను.

"అర్థమయింది... ఏంటో ఆ దేవుడు అన్నీ ఇచ్చి మనకేదో లోటు చేస్తుంటాడు. ఆ లోటును పూడ్చుకోవడానికి మనం ఇలా అడ్డదారిపట్టక తప్పటంలేదు. కాని దొరికామంటే.. అదే భయంగా వుంది''

"దొరకం. ఎందుకంటే భగవంతుడు మనకి తెలివితేటలు కూడా ఇచ్చాడు గదా. వాటిని ఉపయోగించుకుందాం... దొరకం... భయం దేనికి. పద... వెళ్దాం'' అంది. ఇద్దరూ రెస్టరూమ్ నుంచి కిందకి దిగి షెడ్‌లోకి వచ్చారు. తన రెయిన్ కోటు, హ్యాటు ధరించింది ఆమె.

కశ్యప్ కూడా రెయిన్ కోటు వేసుకుని షెడ్ డోర్ తెరిచాడు. తన బైక్ స్టార్ట్‌చేసి బయటికి తెచ్చి స్టాండ్ వేశాడు.

ఆమె బయటకు రాగానే షెడ్ డోర్ మూసి తాళంవేశాడు. అప్పుడు పరిసరాలను నిశితంగా గమనించాడు.

ఎడతెరిపిలేని వర్షంమూలంగా అనుకుంటా రోడ్లమీద నరమానవుడు లేడు. అంతా నిర్మానుష్యంగా వుంది.

అంత భయంలోనూ కొంత ధైర్యాన్ని ప్రోదిచేసుకున్నాడు. బైక్ స్టార్ట్ చేశాడు కశ్యప్. అతడి వెనుక కూర్చుంది ఆమె. ఎవరూ గుర్తుపట్టకుండా హ్యాట్ ముఖంమీదకు లాక్కుంది. సూదుల్లా తాకుతున్నాయి వాననీళ్ళు.

ఆమె చూపించిన రూట్‌లో జస్ట్ ఐదునిముషాల్లో మూడో వీధిలోని ఒక ఇంటికి చేరుకున్నారు. వీధి నిర్మానుష్యంగా వుంది. చుట్టుపక్కలా, రోడ్డుమీద ఒక పురుగు లేరు! ధైర్యంగా అనిపించింది కశ్యప్‌కి. నిరవధికంగా కురుస్తూనే వుంది వాన.

నిషాంత్ తన ఆఫీస్‌కు చేరుకునేసరికి అతడి పర్సనల్ అసిస్టెంట్ 'నైనా' అతడి రాకకోసం ఎదురు చూస్తోంది. హడావుడిగా తన ఛాంబర్‌లోకి వస్తూనే కోటుతీసి రివాల్వింగ్ చైర్‌వెనక తగిలించి అసహనంగా నుదురు రుద్దుకుంటూ కూర్చుండిపోయాడు.

అతనేదో చికాకులో ఉన్నాడని పి.ఎ. 'నైనా'కు అర్థమయిపోయింది. ఎప్పుడూ హుషారుగా ఉండే బాస్ ఇప్పుడిలా డల్‌గా ఉండటానికి కారణం ఏమయి ఉంటుందాని ఆలోచిస్తూ దగ్గరకు వచ్చింది.

"సార్! మీ సంతకాలకోసం ఇక్కడ చాలా ఫైల్స్ ఎదురుచూస్తున్నాయి. మరో అర్థగంటలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్‌తో మీటింగ్ వేరే వుంది. మీరు'' తన డ్యూటీ ప్రకారం గుర్తుచేసిందామె. మధ్యలో చేయెత్తి ఆపమన్నట్టు సైగచేశాడు నిషాంత్.

"ఐ నో... ఐ నో. డోన్ట్‌వర్రీ. ఇంతకూ నా వైఫ్ ఇక్కడికేమన్నా ఫోన్‌చేసిందా?''అడిగాడు.

పి.ఎ. నైనా ఆశ్చర్యపోయింది. "లేదు సార్. ఫోన్ చేయలేదు. అయినా మేడమ్‌తో లంచ్‌కి బయటికి వెళుతున్నట్టు చెప్పి వెళ్ళారుగా. ఇద్దరూ కలిసి వెళ్ళలేదా?''అంది 'నైనా'.

"యా॰ యూ ఆర్ రైట్. కలిసేవెళ్ళాం. బట్ లంచ్ తర్వాత రెస్టారెంట్‌వద్ద తను మిస్సైంది. ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయలేదు. మెసేజ్ పెడితే రిప్లయ్ ఇవ్వలేదు. ఎక్కడికి వెళ్ళిందో తెలీదు. ఐయామ్ వర్రీయింగ్ అబౌట్ హర్? ఈ బ్లడీ రెయిన్ వేరే... దయ్యం పట్టినట్టు వదలటంలేదు.


ఓకే! నా వైఫ్ ఒకవేళ ఆఫీస్ ల్యాండ్ లైన్‌కి చేస్తే నాకివ్వు. ఒక్కోసారి సెల్స్‌కి సిగ్నల్స్ ఉండవుగా. ముందు ఆ ఫైల్స్ ఇలా ఇవ్వు. సంతకాలు చేసేస్తాను... అన్నట్టు ఎగ్జిక్యూటివ్స్‌తో ఎన్ని గంటలకు మీటింగ్?'' అని అడిగాడు.

"షార్ప్‌గా ఫోర్ ఓ క్లాక్ సార్''

"ఓకే'' పిఎనైనా అందించిన ఫైల్స్‌మీద చకచకా సంతకాలు చేయటం ఆరంభించాడు నిషాంత్. బైట వర్షం హోరు అక్కడికి సన్నగా వినిపిస్తూనేవుంది.

ఇంకా ఉంది

> ప్రజాస్వామ్యం, రాజ్యాంగం రెండూ పెద్ద ముప్పులో పడ్డాయి... పరిస్థితి మెరుగు పడుతుందనే ఆశ లేదు.
>
> -అరుణ్‌శౌరి, బి.జె.పి. నేత





పర్సనల్ ఎజెండా

సౌమ్య వేణుగోపాల్

బెంగళూరు భామ సౌమ్య వేణుగోపాల్ వర్ధమాన తార. ఇప్పటిదాకా మూడు చిత్రాలు చేసి, నాలుగో సినిమా షూటింగ్‌లో వుంది. సుదీప్‌కిషన్‌తో కలిసి హారర్ చిత్రం చేస్తున్నది. ఆమె వ్యక్తిగత విశేషాలు :

► **నా చిన్నప్పుడు:** ర్యాంప్ మోడల్ కావాలని కలలు కనేదాన్ని. కాని విధి మరోలా ఉంది

► **ర్యాంప్ మోడల్ కోరికకు :** నా ఎత్తు కుదరలేదు. దాంతో ఎడ్వర్‌టైజ్‌మెంట్లకు, మోడలింగ్‌కు వెళ్ళా. తమిళంలో ప్రింట్ మోడలింగ్ ఎక్కువగా చేశాను. అలా నటనలోకి వచ్చేశా

► **ఇప్పటిదాకా అనుభవాలు :** మూడు చిత్రాల్లో నటించాను. ఇంతలో ఎన్నెన్ని వింతలో. సినిమాలోనే తొలి లీడ్ క్యారెక్టర్‌గా చెప్పుకోవాలి.

నా ప్రయాణం ఎగ్జయిటింగ్‌గా వుంది. ప్రతిరోజూ సరికొత్త అభ్యాస అనుభవమే

► **నటన కాకపోయివుంటే :** తప్పనిసరిగా సృజనాత్మక రంగాన్నే ఎంచుకునేదాన్ని- ఫ్యాషన్ కాని లేదా ఇంటీరియర్ డిజైన్ కాని

► **ఖాళీగా ఉంటే :** మిగతా సాధారణ అమ్మాయిల మాదిరే స్నేహితులతో సరదాగా గడుపుతా. సినిమాలు చాలా బాగా చూస్తాను

► **ప్రస్తుతం చేస్తున్న ప్రాజెక్టు :** తెలుగు, తమిళం ద్విభాషా హారర్ సినిమా తొలి షెడ్యూల్ పూర్తిచేశాను. ఈ రకం సినిమాలో పనిచేయడం నాకు సూపర్ ఎగ్జయిటింగ్‌గా వుంది

► **'కాటమరాయుడు'లో పని అనుభవం :** పవన్ కల్యాణ్, శృతీహాసన్ వంటివారితో కలిసి పనిచేయడం నిజంగా గౌరవం దక్కినట్లే భావిస్తున్నాను.

లీడ్‌రోల్ కాకపోయినప్పటికీ సమప్రాధాన్యంగల పాత్ర. శివబాలాజీ గాళ్‌ఫ్రెండ్‌గా నటించాను.

అటువంటి పెద్ద, మల్టీస్టారర్ సినిమాలో నటించడం నిజంగా గొప్పే కదా

► **నా ఇతర హాబీలు:** ట్రావెలింగ్, షాపింగ్, కుకింగ్ ఇష్టం. రోజూ నా వంట నేనే చేసుకుంటాను. బయట తినడాన్ని అంతగా ఇష్టపడను

► **నేను సంతోషంగా ఉండేది :** ప్రయాణాల్లో

► **చేయాలని ఎప్పుడూ అనుకుంటూ చెయ్యలేనివి:** మోటార్‌బైక్ నడపడం

► **ద్వీపకల్పంలో ఒంటరిగా ఉండాల్సివస్తే :** అపరిమిత ఇంటర్నెట్‌గల ఫోన్ వుంటే చాలు

స్నేహితుల ప్రభావం

పిల్లలు ఎదిగే క్రమంలో వారి తోటివారు, స్నేహితుల ప్రభావం చాలా వుంటుంది. ఇది అనుకూలంగా వుంటే పర్వాలేదు కాని, ప్రతికూలంగా ఉన్నప్పుడే ఇబ్బందులు అనేకం ఎదురవుతాయి.

ఇటువంటి ప్రతికూల ప్రభావాన్ని మొగ్గలోనే గుర్తించి తుంచేయాలి.

ప్రతి వయస్సులోనూ స్నేహితుల ప్రభావం ఎంతో కొంత ఉంటుంటుంది. వారి అలవాట్లు కాని, ఆలోచనలు కాని అనుకరించే ప్రయత్నాలు దాదాపు పిల్లలందరూ చేస్తారు.



ఈ క్రమంలో వారి వ్యక్తిగత పద్ధతులు కోల్పోకుండా పెద్దలు ఓ కన్నేసి వుంచాలి. నైతిక విలువలు, కుటుంబ పద్ధతుల్ని విస్మరించనీయకూడదు. ఈ విషయాలను పిల్లలకు అర్థమయ్యేలా నెమ్మదిగా వివరిస్తుండాలి.

'మట్టివాసన' ఎందుకు వస్తుంది!

భూమిమీద వానజల్లులు పడగానే 'మట్టివాసన' వస్తుంది. బాగా పీల్చేయాలన్నంత వుంటుంది.

మట్టివాసన ఇంత బాగా ఎందుకు వస్తుంది? ఇంగ్లీషులో ఈ మట్టి వాసనను 'పెట్రికో' అని పిలుస్తారు.

బాగా ఎండిన నేలలు వర్షపు జల్లులు పడగానే, తడిసి మట్టిలో వుండే బ్యాక్టీరియా 'జియోస్మిన్' అనే రసాయన సమ్మేళనాన్ని విడుదల చేస్తుంది. దీనివల్లనే తొలకరి వానల్లో మట్టి మంచి పరిమళాన్ని వెదజల్లుతుందన్న సంగతిని అనేక పరిశోధనల్లో గుర్తించారు.

ఇంకో విషయం తెలుసా, తొలి వర్షాలు పడినప్పుడు మట్టినుంచి విడుదలయ్యే జియోస్మిన్‌ను సేకరించి, ఉత్తరప్రదేశ్‌లోని 'కనౌజ్' అనే ప్రాంతంలో 'మట్టికా అత్తర్' పేరిట అత్తర్లు తయారుచేస్తుంటారు.

ఆవిరిలో వేడి ఎక్కువ

మామూలుగానే వేడినీరు తగలడంవల్లకంటే వేడి ఆవిరి తగిలినప్పుడు కాలి బొబ్బలు ఎక్కుతుంటాయి. ఎందుకిలా?

ఎందుకంటే మరిగే నీటి ఉష్ణోగ్రత 100 సెల్సియస్ డిగ్రీలు ఉంటుంది. మరిగే నీళ్ళనుంచి వచ్చేటువంటి ఆవిరి ఉష్ణోగ్రత కూడా వంద సెల్సియస్ డిగ్రీలే ఉంటుంది.

కాని, మరిగే నీటికంటే ఆవిరిలో వేడి క్యాలరీలు ఎక్కువగా వుంటాయి. ఇలా నీటి ఆవిరిలో ఎక్కువగా ఉండే క్యాలరీలను 'గుప్త ఉష్ణం', ఆంగ్లంలో 'లేటెంట్ హీట్' అని అంటారు.

ద్రవస్థితి నుంచి వాయుస్థితికి మారిన నీటి ఆవిరి వేడి మరిగేనీటి వేడికంటే పదిరెట్లుకంటే చాలా ఎక్కువగా వుంటుంది.

శబ్దాలు ఎలా వినపడతాయి?

చెవులద్వారా శబ్దాన్ని వినగలుగుతున్నాం. నిర్మాణాన్ని అనుసరించి మానవుల చెవి మూడు భాగాలుగా వుంటుంది. బాహ్యభాగం, మధ్య భాగం, అంతర్భాగం.

శబ్దాన్ని కలిగించే వస్తువు ఏదైనా కంపిస్తుంది. ఈ కంపనలు గాలిలో కలిసి ధ్వనిగా ఏర్పడి, చెవికి చేరతాయి. బాహ్య చెవి విశాలంగా వుండి ఎక్కువ ధ్వనితరంగాలను స్వీకరిస్తుంది. అవి ఓ నాళంద్వారా మధ్య చెవికి అందుతాయి. మధ్య భాగంలో కర్ణభేరి వుంటుంది.

తర్వాత 'కోక్లియా' అనే లోపలి చెవి భాగానికి చేరతాయి. శ్రవణ సంబంధిత నాడులు శబ్దాలను మెదడుకు తీసుకుని వెళ్తాయి. శబ్దాన్ని చెవులు గ్రహించడానికి వెనుక ఇంతటి ప్రక్రియ ఉందన్న సంగతిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

వాదనల ప్రభావం

పిల్లలు ఎదుగుతున్న క్రమంలో ముఖ్యంగా ప్రీటీన్స్, టీనేజీల్లో ప్రతి విషయానికీ వాదించే ధోరణికి దిగుతుంటారు. ఏవో పనుల్లోపడి చిరాకు పడే పెద్దలూ వాదనల్నికొనసాగిస్తారు. ఒక్కోసారి పిల్లల ముందే తల్లిదండ్రులూ వాదించుకుంటుంటారు.

ఇది చూసిన పిల్లలు వాదనలతో తప్పులేదన్నట్లూ కొనసాగిస్తుంటారు. ఇదంతా చాలా తప్పు. ఇంట్లోని వాదనలు పిల్లల మనోభావాలను దెబ్బతీస్తాయి. వాళ్ళు పెరుగుతున్నకొద్దీ ఒత్తిడికి గురవుతుంటారు.

ముఖ్యంగా కొంచెం సిగ్గరులుగా వుండే పిల్లల్లో ఈ ప్రభావం మరింత ఎక్కువగా వుంటుందని ఇటీవల వెలువరించిన అమెరికన్ పరిశోధకుల నివేదిక పేర్కొన్నది.

బొమ్మల పజిల్

ఈ రెండు బొమ్మల్లోని ఐదు వ్యత్యాసాలను గుర్తించండి.







బుద్ధిలేని పెద్దమ్మ

ఒక ఊళ్ళో ఒక కాపువాడు ఉండేవాడు. అతను నిత్యమూ లక్ష్మీదేవిని ఆరాధించేవాడు.

అందుచేత లక్ష్మీదేవి అతనికి అన్నివిధాలా కలిసి వచ్చేటట్టు చూస్తూండేది. ఇలావుండగా ఒకనాడు లక్ష్మీదేవి ఆమె అప్పగారైన జ్యేష్ఠాదేవి కలిసి ఈ కాపువుండే ఊరివైపు వచ్చారు. దారిలో లక్ష్మీదేవి తన అప్పకు ఒక పొలం చూపించి-

"ఈ పొలం చూశావా? అక్కా? ఎంత బాగా పెరిగి వస్తున్నదో? ఈ పొలం ఒక కాపుది. అతను మట్టి పట్టుకుంటే బంగారమవుతుంది" అన్నది. జ్యేష్ఠాదేవి కళ్ళు చికిలించి పొలంకేసి పరీక్షగాచూసి, "మరొక వారంలోగా పెద్ద వాన కురిపించి ఈ పంటయావత్తూ నాశనం చేస్తాను" అన్నది.

ఆరాత్రి లక్ష్మీదేవి కాపు ఇంటికిపోయిఅతనితో "అబ్బీ, నువ్వు బాగుపడదలిస్తే రేపు ఉదయమే ఈ ఏటి పంటంతా జట్టీకి ఇచ్చెయ్యి" అన్నది.

కాపు ఆ ప్రకారమే పంటయావత్తూ ముందుగానే ఆ ఊరు షావుకారుకుఅమ్మేసి, అతని వద్ద నుంచి సగంసొమ్ము బయానాపుచ్చుకున్నాడు.

వారం తిరక్కమునుపే అట్టహాసంగా వాన కురిసింది. అన్ని చేలూ అంతో ఇంతో దెబ్బ తిన్నాయిగాని కాపు పొలంలో పంట బొత్తిగా నేల మట్టమైపోయింది. మళ్ళీ అప్పాచెల్లెళ్ళు అటుగా వచ్చారు. "చూశావా, కాపు గతి ఏమయిందో?" అన్నది పెద్దమ్మ.

"కాపు నష్టపడలేదనుకుంటాను. ఎందుకంటే అతను ఈ పంటను ఒక షావుకారుకు జట్టీకిచ్చాడు" అన్నది లక్ష్మీదేవి.

"అలాగా? పాపం, షావుకారు నిష్కారణంగా నష్టపడిపోతాడే! అయినా చేను దెబ్బతినకుండా, పూర్తి పంట పండేట్టుగా చేస్తాను. అప్పుడు రైతు రోగం కుదురుతుంది!" అన్నది పెద్దమ్మ.

లక్ష్మీదేవి మళ్ళీ కాపువద్దకు వెళ్ళి, "అబ్బీ, షావుకారు దగ్గిరనుంచి పంటను మళ్ళీ తిరిగి కొనేసుకో" అని చెప్పింది.


కాపు ఆ ప్రకారమే షావుకారు వద్దకు వెళ్ళి, "బాబూ, తమరు చాలా నష్టపడ్డారు. చెడ్డసొమ్ము చెరిసగం. పంట నాకు వదిలెయ్యండి, మీరివ్వదేలిన బాకీ నేను వదులుకుంటాను" అన్నాడు.

షావుకారు పంట వదులుకున్నట్టు పత్రం రాసి కాపుచేతికిచ్చేశాడు.

కాపు పొలంలో పడిపోయిన మొక్కలన్నీ మళ్ళీ లేచి నిలబడ్డాయి. మామూలుకన్నా విరగకాసింది చేను. అక్కచెల్లెళ్ళు అటుగా వచ్చారు.

"చూశావా? షావుకారుకు నష్టం కలగకుండాచేను కాపాడాను!" అన్నది పెద్దమ్మ.

"ఆ పంట యావత్తూ కాపు, షావుకారు దగ్గిర



అప్పుడే కొన్నాడుగా? నష్టం మాత్రమే షావుకారిది!" అన్నది లక్ష్మీదేవి.

పెద్దమ్మ పళ్ళు పటపటా కొరికి, "దుర్మార్గుడు!నేను చేసిన యుక్తికల్లా ప్రతియుక్తి చేస్తాడుగా? కుప్పకి రెండు బస్తాలకన్నా గింజరాలితే చూడు!" అన్నది.

లక్ష్మీదేవిమూడోసారి కాపువద్దకు పోయి, "అబ్బీ, నువ్వు పంట కోసి కుప్పలు వేసేటప్పుడు సాధ్యమయినన్ని ఎక్కువ కుప్పలువేసి, వాటిని వేరువేరుకళ్ళాలలో నూర్చు. ఈ సంగతి బాగా గుర్తుంచుకో, లేకపోతే చాలా నష్టపోతావు" అన్నది.

కాపు ఆ విధంగానే తన పంటను చిన్న చిన్న కుప్పలుగావేసి,వేరువేరు కళ్ళాలలో నూర్చాడు.

ప్రతికుప్పకూ రెండేసిబస్తాల గింజలు రాలి మామూలు కన్నా మూడింతలు ధాన్యం ఇల్లు చేరింది. ఆ ధాన్యం నిలవచేయటానికి కాపు కొత్తగా కొట్లు కట్టవలసివచ్చింది.

మరికొద్దిరోజులకు అప్పచెల్లెళ్ళు కాపు ఇంటి మీదిగా పోయేటప్పుడు పెద్దమ్మ ఆగి-

"ఈ కొట్లన్నీ ఏమిటి?" అన్నది.

"నువ్వు చేసిన పనే! కుప్పకు రెండు బస్తాలు రాలాలంటివిగా? మూడువందల కుప్పలు వేసి నూర్చాడు. ధాన్యం దాచటానికి చోటు చాలక కొట్లు కట్టించుకున్నాడు" అన్నది లక్ష్మీదేవి.

ఇదంతా తన చెల్లెలే చేస్తున్నట్టు ఇప్పటికి పెద్దమ్మ తెలుసుకున్నది. "ఈసారి ఈ కాపునేం చేస్తానో చూసుకో. రేపీపాటికి సర్వనాశనం కాకపోతే అప్పుడడుగు!" అన్నది పెద్దమ్మ.

"ఏం ఏం చేస్తావేమిటి?" అని అడిగింది లక్ష్మీదేవి నవ్వుతూ.

"ఇంకా నీకు చెప్పకేం?" అన్నది పెద్దమ్మ కోపంగా. ఆ రాత్రి లక్ష్మీదేవి కాపును చూడబోయి ఒక ఉపాయం చెప్పింది.

మర్నాడు అప్పచెల్లెళ్ళు అతని ఇంటి చాయలకు వెళ్ళేసరికి కాపు ఇంటి బయట మేళతాళాలు మోగుతున్నాయి.

ఇద్దరూ మానవరూపాలు ధరించి లోపలికి వెళ్ళారు. కాపు ఏదో పూజచేయబోయే ప్రయత్నంలో ఉన్నాడు. "ఏం పూజ చేస్తున్నావు, నాయనా?" అని లక్ష్మీదేవి కాపు నడిగింది.

"జ్యేష్ఠాదేవికి పూజ చెయ్యబోతున్నాను. ఆవిడ దయవల్ల నాకు ఈ ఏడు ఎంతో కలిసి వచ్చింది" అన్నాడు కాపు.


ఇద్దరూ బయటికి వచ్చాక లక్ష్మీదేవి తన అప్పతో, "నేనేమో చేశాననుకుంటివే, అక్కా? అంతా నీ చలవేనని అతనికి ముందే తెలుసు!" అన్నది.

"అలాగుటే? అయితే చాలా యోగ్యుడన్నమాటే! నేనింకా ఏమిటో అనుకున్నా!" అన్నది అమాయకపు పెద్దమ్మ. ఈ విధంగా రైతుకు అపాయం తప్పింది.

ఎస్.ఇందిరాదేవి



కల చెదిరింది...!



యం.రమేష్‌కుమార్

వామన్రావ్ ఆలోచిస్తున్నాడు. ఈసారి ఎలాగైనా ప్రమోషన్ సాధించాలి. మేనేజర్ దగ్గర కాస్త మంచిగా వుంటే చాలు... ఆయనే ఎలాగైనా హెడ్డాఫీసుకి రికమెండ్ చేసి ప్రమోషన్ ఇప్పించగలడు. కాకపోతే మేనేజర్ ఆనందరావును ఏ విధంగా ప్రసన్నం చేసుకోవాలి? అదే అతడి ఆలోచన!

ఆ ఆఫీసులోనే వున్న కరుణాకర్ కూడా ప్రమోషన్ కోసం పోటీపడుతున్నాడు. ఇద్దరిదీ ఒకటే సీనియారిటీ వున్న ప్రమోషన్.

పోస్టుమాత్రం ఒకటే! అందువల్ల మేనేజర్ ఎవరిని రికమెండ్ చేస్తే వాళ్ళే ఆ పోస్టులోకి వెళతారు.

కరుణాకర్ గురించి పట్టించుకోకుండా వామన్రావు తన ప్రయత్నాలు తను చేస్తూనే వున్నాడు. ఆనందరావు ఆఫీస్‌లో లేట్ అవర్స్ వున్నప్పుడు తనుకూడా ఆయనకి సహాయంగా వుండిపోవడం, ఏవయినా ఫైల్స్ అర్జెంట్‌గా హెడ్డాఫీస్‌కు ఇవ్వాల్సి వచ్చినప్పుడు తనే స్వయంగా వెళ్ళి ఇచ్చిరావడంలాంటి పనులు చేస్తూ మేనేజర్ దృష్టిలో పడాలని ప్రయత్నిస్తూనేవున్నాడు. మొత్తానికి ప్రమోషన్ సంగతెలావున్నా వామన్రావ్‌కి మేనేజర్‌తో చనువు ఏర్పడింది.

ఎప్పుడంటే అప్పుడు మేనేజర్ గదిలోకి వెళ్ళగలుగుతున్నాడు. కాకపోతే ఇది చాలదనీ మేనేజర్ ఆనందరావుని ఇంకా మెప్పించి ఏదోరకంగా ప్రమోషన్ సాధించాలనీ అతడి పట్టుదల.

ఒకసారి మేనేజర్ మనవడి బర్త్ డే ఫంక్షన్‌కి స్టాఫ్ అందర్నీ పిలిచాడు. ఉత్త చేతులతో వెళ్తే ఏం బావుంటుందని ప్రతి ఒక్కరూ బాబుకి బొమ్మలు, డ్రెస్ లాంటివి కొనుక్కెళ్ళారు. అవన్నీ మేనేజర్‌కి ఇచ్చారు. ఆయన మొహమాటపడుతూనే తీసుకున్నాడు.

అది చూశాక వామన్రావ్‌కి ఓ ఐడియా వచ్చింది. తను ఇలా కాకుండా ఇంకేదైనా సందర్భం చూసుకొని ప్రత్యేకంగా మేనేజర్‌కేదన్నా గిఫ్ట్ ఇవ్వాలనుకున్నాడు. సమయంకోసం ఎదురుచూడసాగాడు.

ఎలాగైనా మేనేజర్‌కి ఓ మంచి గిఫ్ట్ ఇచ్చి ఆయన్ని ఇంప్రెస్ చెయ్యాలని ఎదురుచూశాడు.

అలాంటి ఒక సందర్భం రానేవచ్చింది. ఓరోజు ఉదయాన్నే సెల్ చూస్తుంటే ఫేస్‌బుక్ పేజీలో ఈ రోజు ఆనందరావు బర్త్‌డే అని కనబడింది. నిజానికి ఆఫీసులో మిగతా స్టాఫ్ ఎవరికీ ఇది తెలిసే అవకాశం లేదు.

ఎందుకంటే మేనేజర్‌తో వున్న పరిచయం కారణంగా ఓ సందర్భంలో తనే ఆయనకి ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపి ఆయనచేత ఓకే చేయించుకున్నాడు. మిగతా ఎవరూ ఫేస్‌బుక్‌లో ఆయన ఫ్రెండ్స్ లిస్టులో లేరు కాబట్టి ఈ నోటిఫికేషన్ మరెవరికీ రాదు.

మంచి ఛాన్స్‌దొరికిందనుకున్నాడు వామన్రావు. రకరకాలుగా ఆలోచించగా ఓసారి మేనేజర్ "నా వాచ్ పాతదైపోయిందోయ్. కొత్తది కొనాలనుకొని అశ్రద్ధ చేస్తున్నాన"నడం గుర్తొచ్చింది.

గంట లేటుగా వస్తానని మేనేజర్‌ను పర్మిషన్ అడిగి మార్కెట్‌లోకి వెళ్ళి ఓ మంచి రిస్ట్‌వాచ్ కొని గిఫ్ట్‌ప్యాక్ చేయించుకొని ఆఫీసుకి వచ్చాడు.

రాగానే ఆనందరావు క్యాబిన్‌లోకి వెళ్ళి ఆయనకి హ్యాపీ బర్త్ డే చెప్తూ ఆ గిఫ్ట్ అందించాడు. "నీకు ఎలా తెలుసు...? ఈ రోజు నా బర్త్ డే అని నేను ఎవరికీ చెప్పలేదే?" అడిగాడు ఆనందరావు.

"**ఫే**స్‌బుక్‌లో చూసి తెలుసుకొని మీ కోసం ఈ గిఫ్ట్ కొనుక్కొచ్చాను సార్. అందుకే మిమ్మల్ని ఓ గంట పర్మిషన్ అడిగాను..." గొప్పగా చెప్పాడు వామన్రావ్.

"వెరీగుడ్... కానీ నాకు బర్త్‌డే ఫంక్షన్స్ అదీ అంటే ఇష్టం వుండదు. అందుకనే ఉదయాన్నే గుడికి వెళ్ళి వచ్చేస్తాను తప్ప ప్రత్యేకంగా ఆ రోజు ఇంకేమీ పెట్టుకోను. ఎవరికీ చెప్పను కూడా. అంచేత గిఫ్ట్‌లవీ ఇచ్చి నన్ను ఇబ్బందిపెట్టకు" అన్నాడు ఆనందరావు.

"మీకోసమే ప్రత్యేకంగా తెచ్చాను సార్... మీరు కాదనకూడదు" ప్లీజింగ్‌గా అన్నాడు వామన్రావు.

"మరీ మొహమాటం పెడుతున్నావయ్యా. సరే... నాకోసమే కొన్నానంటున్నావుగాబట్టి తీసుకుంటాను. దీని కాస్ట్ ఎంతో చెప్పు ఇచ్చేస్తాను. అంతేగానీ బహుమతిగా వద్దు... ఇది ఫైనల్.. ఇంకేం మాట్లాడకు"అన్నాడు మేనేజర్.

అప్పుడే వామన్రావ్ బుర్ర పాదరసంలా పనిచేసింది."సరే సార్.మిమ్మల్ని ఇబ్బంది

పెట్టడం నాకూ ఇష్టంలేదు. యాక్చువల్‌గా దీని కాస్ట్ ఎక్కువ సార్... కానీ, ఈ వాచ్ కంపెనీ డీలర్ నా బెస్ట్‌ఫ్రెండ్. అంచేత దీన్ని నాకు వెయ్యిరూపాయలకే ఇచ్చాడు సార్" అన్నాడు.

మంచి వాచ్ తక్కువకే వచ్చినందుకు మేనేజర్ సంతోషిస్తాడనీ, ఈ రకంగానైనా ఈ సందర్భాన్ని తనకు ఫేవర్‌గా మలుచుకోవచ్చనీ అతడికి అనిపించింది. నిజానికి ఆ వాచ్ రెండువేలుపెట్టి కొన్నాడతను. మేనేజర్ వాచ్‌ని చూసి బాగా ఇంప్రెస్ అయ్యాడు.

"చాలా బాగుందయ్యా... నాకు బాగా నచ్చింది. వెయ్యిరూపాయలు అంటే చాలా చీప్. నువ్వేం చేస్తావంటే ఇలాంటిదే మరొకటి తీసుకొచ్చెయ్... మా బామ్మర్దికి ఇస్తాను. ఇదిగో డబ్బులు" రెండువేలు తీసి వామన్రావ్‌కి ఇస్తూ అన్నాడు మేనేజర్.

వామన్రావ్ గొంతులో పచ్చి వెలక్కాయ్ పడింది. మరేం అన్లేక పిచ్చినవ్వు నవ్వుతూ- "సరే సార్... దానికేం భాగ్యం... అలాగే సార్..." అన్నాడు.

డబ్బులు పోతేనేం... మేనేజర్ దగ్గర ఏదో రకంగా ఇంప్రెషన్ కొట్టెయ్యగలిగానుకదా అనుకొని సంతృప్తి పడ్డాడు వామన్రావ్. తన పోటీదారుడైన కరుణాకర్ విషయంమాత్రం అతడికి అర్థంకావట్లేదు.

అతను తనలాగా లేట్ అవర్స్ వుండడంగానీ, ఆయన దగ్గర ఇంప్రెషన్ కోసం ప్రయత్నించడంగానీ ఎప్పుడూ చేసినట్టు కనబడలేదు.

అసలు ప్రమోషను విషయంలో కరుణాకర్ ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నాడా... లేక వస్తే వస్తుంది లేకపోతే లేదు అని టేకిటీజీగా తీసుకుంటున్నాడా? అన్నది కూడా అర్థంకావడంలేదు.

ఈ లెక్కన అతడు తనతో పోటీపడేదిగానీ, ప్రమోషన్ సాధించేదిగానీ లేదని వామన్రావ్‌కి అనిపించింది. మరుసటిరోజు వామన్రావ్ సీరియస్‌గా ఆఫీస్‌లో పనిచేసుకుంటుండగా మేనేజర్‌నుంచి పిలుపొచ్చింది. వామన్రావ్ వెళ్ళి మేనేజర్‌ముందు నిలబడ్డాడు.

"ఇదుగో వామన్రావ్.. ఈ రోజు ఈ ఫైల్ వ్యవహారం ఫైనల్ చేసి అర్జెంట్‌గా హెడ్డాఫీస్‌కు పంపమని ఫోనొచ్చింది. సాయంత్రంలోపు ఎలాగైనా ఇది హెడ్డాఫీసుకు వెళ్ళాలి. అంచేత నువ్వు ఎంత లేటైనా సరే ఈరోజు దీన్ని పూర్తిచెయ్యాలి" అన్నాడు మేనేజర్.

"అదెంత పని సార్... సాయంత్రంలోపు దీని సంగతి తేల్చే బాధ్యత నాకొదిలేయండి..." అంటూ ఫైల్ పట్టుకొని బైటికొచ్చాడు వామన్రావ్. అతడికి చాలా హుషారుగా అనిపించింది. ఇలాంటి ముఖ్యమయిన పనులు తనకి అప్పగిస్తున్నాడంటే తనమీద గురి కుదిరినట్టే అనుకున్నాడు.

ఫైల్ మొత్తం చూశాడుగానీ వామన్రావ్‌కి అది అంతుపట్టలేదు. వెంటనే మూర్తి దగ్గరకు వెళ్ళాడు. "ఈఫైల్ కొంచెం అర్జెంటని సార్ చెప్పారు. ఎలాగైనా సాయంత్రానికల్లా దీన్ని పుటప్ చెయ్యాలి" అన్నాడు.

మూర్తి అవడానికి రికార్డ్ అసిస్టెంటే అయినా ఆఫీస్ వ్యవహారాల్లో మంచి స్కిల్ వున్నవాడు. ఫైల్ చూశాక "మీరు మొదలెట్టండి. నాకు వేరే వర్క్ ఉంది. ఏమైనా డౌట్స్‌వుంటే చూద్దాం" అన్నాడు మూర్తి.

'వర్క్ బాగా వచ్చని పొగరు వీడికి... అయినా వీడ్ని ఎలా మేనేజ్ చెయ్యాలో నాకు తెలుసుకదా' అనుకొని బయటికిమాత్రం నవ్వుతూ-

"అదేమిటి మూర్తిగారూ అలా అంటారు. ఏదో కొంచెం సాయం చేస్తే మీ ఋణం వుంచుకుంటానా... ఏమిటి? సాయంత్రం బ్లూమూన్ బార్‌కి వెళ్దాం..." అన్నాడు వామన్రావ్.

"మరీ మొహమాటపెడుతున్నారు సార్..." అంటూ ఫైలు తీసుకున్నాడు మూర్తి.

వామన్రావ్‌కి అతడి సంగతి తెలుసు. మందు ఇప్పిస్తానంటే ఏ పని చెయ్యడానికయినా రెడీ అయిపోతాడు మూర్తి. మొత్తానికి ఫైలు సాయంత్రంలోగా కంప్లీట్ అయింది. అదేదో తనే పూర్తిగా చేసినట్టు మేనేజర్‌దగ్గర కలరింగ్ ఇచ్చాడు వామన్రావ్.

ఆ సాయంత్రం మూర్తిని బార్‌కి తీసుకువెళ్ళక తప్పలేదు. ఇంకా ప్రమోషన్‌కోసం ఎన్ని తిప్పలు పడాలో ఏమిటో.. అనుకొని- 'పోనీలే... ప్రమోషన్ రావాలేగానీ ఈ ఖర్చులన్నీ ఓ లెక్కా, ఏమిటి...?' అనుకొని తనకుతానే జవాబు చెప్పుకున్నాడు.

ఆ తర్వాత కూడా అలాంటి సందర్భాలు రెండు మూడు ఎదురవడం... వామన్రావు మూర్తిని బ్రతిమాలుకుని ఫైల్స్‌ను పుటప్ చేసి సమయానికి మేనేజర్‌కి అందివ్వడం... ఆ తర్వాత మూర్తికి పార్టీలు ఇవ్వడం యథావిధిగా సాగాయి.

చివరికి ప్రమోషన్ ప్రకటించే టైమ్ రానేవచ్చింది. కరుణాకర్‌కి ప్రమోషన్ ఇచ్చి హెడ్డాఫీసుకు పంపిస్తున్నట్టు స్టాఫ్‌కి డిక్లేర్ చేశాడు మేనేజర్.

వామన్రావ్ గుండెల్లో బాంబులు పేలాయి. దుఃఖంతో అతడి గొంతుపూడుకుపోయింది. మేనేజర్

ఇదో అద్భుతం

మలయాళ తారే అయినప్పటికీ తెలుగునాట సక్సెస్ పరుగు అందుకున్నది అనుపమా పరమేశ్వరన్. మధ్యస్థమైన బడ్జెట్ చిత్రాల్లో ఈ అమ్మాయి ఓ రేంజ్‌లో స్టార్‌డమ్ పొందగలుగుతున్నది.

తొలి తెలుగు చిత్రం నాటికి ఆమెకు తెలుగు రాకపోయినా తన పాత్రకు స్వంతంగా డబ్బింగ్ చెప్పుకున్నది. అ...ఆలతో శ్రీకారం చుట్టేసి, వరుసగా తనే గళం విప్పేసి కబుర్లాడుతున్నది.

సినిమాల్లోకి రావడమే తన జీవితంలో అతిపెద్ద అద్భుతమన్నది ఆమె అభిప్రాయం.

"ఇప్పటికీ నాకు ఇదంతా ఓ కలలా వుంటుంది" అంటున్నది అనుపమా పరమేశ్వరన్.





అయ్యో! పాపం

చేతికందిన సినిమాను జార్చేసుకుని, ఆ సినీ విజయం చూసి మదనపడుతున్నది లావణ్య త్రిపాఠి. హిట్‌బాటలో వున్న 'గీత గోవిందం' సినిమా కోసం ముందుగా లావణ్యత్రిపాఠిని ఎంపిక చేసి, ఫోటోషూట్ కూడా చేశారట.

అయితే, ఆఖరి నిమిషంలో ఓ తమిళ సినిమా అంగీకరించి, 'గీత గోవిందం'కు గుడ్‌బై చెప్పేసింది. ఆ సినిమా విడుదలై హిట్ కొట్టేసింది. తాను చేయాల్సిన పాత్రలో నటించిన రష్మిక రయ్‌మంటూ దూసుకుపోతున్నది. ఇంతకుముందు 'తొలిప్రేమ' సినిమా విషయంలోనూ లావణ్యత్రిపాఠి ఇదే తప్పిదం చేసింది. పాపం! మళ్ళీ మిస్సయింది!

నేమీ అనలేక, అడగలేక చివరికి ఆ సాయంత్రం అతడు కరుణాకర్‌ని కలుసుకున్నాడు.

"మేనేజర్‌కి నమ్మకంగా పనులు చేసిపెట్టింది నేను. అతనికి ఆఫీసులో ఎప్పుడూ తోడుగా వున్నది నేను.అలాంటిది నీకు ప్రమోషన్ రావడమేంటి? ఇదెలా సాధ్యమయింది?

రావలసిన ప్రమోషన్ ఎలాగూ వచ్చింది. అసలు ఇలా ఎలా జరిగిందో నీకు తెలిస్తే కాస్త చెప్పి నాకు మనశ్శాంతి కలిగించు" అని అతడినే అడిగాడు.

"అచ్చం బేతాళ ప్రశ్నలా అడిగావు. కానీ దీనికి సమాధానం నా దగ్గర వుంది. ఇదేమీ కాకతాళీయంగా జరగలేదు. అంతా నేను వేసుకున్న పథకం ప్రకారమే జరిగింది. నా ప్లాను విజయవంతమైంది..." మిస్టీరియస్‌గా నవ్వుతూ అన్నాడు కరుణాకర్.

వామన్రావ్‌కి మతిపోయింది... "ప్లానా? అసలు నువ్వు ఏనాడూ మేనేజర్ క్యాబిన్‌లోకి వెళ్ళగా నేను వస్తుండే మేడమ్‌ని ఇష్టపడి ఎలాగో తంటాలుపడి ఆమెని ఇంప్రెస్ చెయ్యగలిగాడు.మేడమ్‌వాళ్ళ ఫాదర్ కూడా మన ఆనందరావు నడవడిక, వినయవిధేయతల్ని ఇష్టపడి కూతుర్నిచ్చి పెళ్ళిచేసి తను పార్ట్‌నర్‌గా వున్న కంపెనీకి అతడిని మేనేజర్‌ని చేశాడు.

ఆ రకంగా మన ఆనందరావుకి వచ్చిన సిరిసంపదలు, హోదా అన్నీ మేడమ్‌వల్ల వచ్చినవే! అందువల్ల మేడమ్ మాటంటే మేనేజర్‌కు వేదవాక్కు. అందుకే అట్నుంచి నరుక్కొచ్చాను.

ఎలా అంటే- మేనేజర్ వుండేది మేము వుంటున్న ఏరియాలోనే అని నీకు తెలుసు కదా... మేడమ్ గారు ఎక్కువగా షాపింగ్‌కు వెళ్ళే షాపింగ్‌మాల్‌లో మా ఆవిడ మేడమ్‌ని పరిచయం చేసుకునేట్టు ప్లాన్ చేశాను. ఆ రకంగా మేడమ్ అభిరుచులు, ఇష్టాలు అన్నీ తెలుసుకున్నాను.

ఆవిడకు వంట సరిగ్గా రాదు. అలాగని వంట వ్యక్తపరిచి వదిలేసింది మా ఆవిడ.

అంతేగానీ మీరు ఎలాగైనా సార్‌కి చెప్పి ప్రమోషన్ వచ్చేలా చెయ్యమని అడగలేదు. సరిగ్గా నేను అనుకున్నట్టే మేడమ్ రియాక్టైంది. మేనేజర్‌కి చెప్పి నాకే ప్రమోషన్ వచ్చేలా చేసింది. ఆర్డర్ రెడీ అయ్యేముందే మా ఆవిడకి ఫోన్‌చేసి మీ ఆయనకే ప్రమోషన్ వస్తుందని చెప్పింది. అలా నా ప్లాన్ సక్సెస్ అయ్యింది" చెప్పడం ముగించాడు కరుణాకర్.

"దీని వెనుక ఇంత కథ వుందా? ఏమైనా నా ప్లాన్ కంటే నీది పకడ్బందీ ప్లాన్ అని ఒప్పుకోక తప్పదు బ్రదర్... ఎనీవే... కంగ్రాచ్యులేషన్స్" నీరసంగా అన్నాడు వామన్రావ్.

"నిజానికి నీ ప్లానే నీకు నష్టం తెచ్చిపెట్టింది. ఒక రకంగా చెప్పాలంటే నీ గొయ్యి నువ్వే తవ్వుకున్నావు. నా ప్రమోషన్‌కు మేడమ్ రికమండేషన్‌తోపాటు నీ ప్లాన్ కూడా ఓ కారణమే!" చెప్పాడు కరుణాకర్.




మా పార్టీ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బెంగాలీ... మరి మేము బెంగాలీలకు ఎందుకు వ్యతిరేకమవుతాం.

-అమిత్ షా, బి.జె.పి. అధ్యక్షుడు

మంత్రుల ప్రమేయం లేకుండా అన్ని నిర్ణయాలూ ప్రధాని కార్యాలయమే తీసుకుంటున్నది.

-యశ్వంత్ సిన్హా, బి.జె.పి. నేత



చూడలేదు. అతడిదగ్గర నీకు ఎలాంటి మంచి ఇంప్రెషన్ లేదు. అసలు నువ్వేసిన ప్లాన్ ఏమిటి? అది ఎలా విజయవంతమయింది?" అని దుఃఖంగా అడిగాడు వామన్రావ్.

"సింపుల్... నువ్వు ఈ ఆఫీసులోనే ప్రయత్నాలు సాగించి ఏదో సాధిద్దామని అనుకున్నావు. నేను హెడ్డాఫీసులో ప్రయత్నాలు చేసుకున్నాను.. అంతే!"

"అంటే నువ్వు హెడ్డాఫీసులో ఎవర్నయినా మంచి చేసుకొని ఆ రకంగా ప్రమోషన్ సాధించావా? ఈ ఆలోచన నాకు రానేలేదే?!" అన్నాడు వామన్రావ్.

"మళ్ళీ తొక్కమీద కాలేస్తున్నావు. హెడ్డాఫీసు అంటే నువ్వనుకున్నది కాదు. మేనేజర్ ఇల్లు! అక్కడ మేడమ్‌ని అంటే మేనేజర్ భార్యని మంచి చేసుకున్నాను. ఆ విధంగా ప్రమోషన్ సాధించాను..." అని నవ్వాడు కరుణాకర్.

"నమ్మలేకపోతున్నాను... మేడమ్ చెపితే మేనేజర్ ప్రమోషన్ ఇచ్చేశారా?" మళ్ళీ ఆశ్చర్యపడ్డాడు వామన్రావ్.

"అది అర్థంకావాలంటే నీకు మేనేజర్ గురించి మొత్తం తెలిసివుండాలి. ఆయన వైభవానికంతటికీ కారణం మేడమ్. ఒక జనరల్ స్టోర్స్‌లో క్యాషియర్‌గా పనిచేసే మన ఆనందరావును అక్కడికి తరచూ మనిషిని పెట్టుకోవడం ఆవిడకు ఇష్టం వుండదు.

అందుకని మా ఆవిడ మేడమ్‌కు నచ్చే వంటకాలు వండి వాళ్ళింటికి పంపించేది. అలాగే వంటలో సలహాలు ఇచ్చేది. ఒక్కోసారి వాళ్ళ ఇంటికే వెళ్ళి కాసేపు మేడమ్‌తో స్పెండ్ చేసి వచ్చేంతగా చనువు సంపాదించింది. మేడమ్ ఎప్పుడు షాపింగ్‌కు వెళ్ళాలన్నా మా ఆవిడకు ఫోన్‌చేసి తోడుగా తీసుకెళ్ళేది.

మేడమ్‌కు అందంగా తయారవ్వాలనే ఆసక్తి ఎక్కువ. కానీ, బ్యూటీపార్లర్‌కు వెళ్ళాలంటే మొహమాటం. ఎవరైనా ఏమయినా అనుకుంటారేమో అని అనుమానం. మా ఆవిడ బ్యూటీషియన్ కోర్సు చేసి వుండటం అనేదికూడా మాకు బాగా కలిసొచ్చింది.

కావలసిన వస్తువులు తెప్పించి ఎక్కడికీ వెళ్ళకుండా ఇంట్లోనే మేడమ్ కోరినట్టుగా ఆమెకు ఐబ్రోస్ షేపింగ్, ఫేస్‌ప్యాకింగ్‌లాంటివన్నీ చేసిపెట్టేది.

కాకతాళీయంగానే ఇద్దరికీ ఫ్రెండ్‌షిప్ అయినట్టుగా జాగ్రత్తపడ్డాంకాబట్టి దీనివెనుక ఏదైనా ప్లాన్ ఉందనే అనుమానమే మేడమ్‌కి రాలేదు.

సరిగ్గా మరో వారంలో ప్రమోషన్ డిసైడ్ అవుతుందన్నటైమ్‌లో మా ఆవిడ ఈ విషయాన్ని చూచాయగా మేడమ్‌కి తెలియజేసింది. అప్పుడుకూడా మా ఆయనకి ప్రమోషన్ వస్తుందో రాదో అన్నట్టుగానే సందేహం

"అదెలా....?" ఆశ్చర్యపోవడానికి కూడా ఓపిక లేనట్టు అడిగాడు వామన్రావ్.

"ఏముంది... మేడమ్ ప్రమోషన్ నాకివ్వమని మేనేజర్‌కి చెప్పినప్పుడు ప్రమోషన్ వామన్రావ్‌కి ఇద్దామనుకున్నాను డియర్... ఆఫీసులో లేట్ అవర్స్‌లో నాతో పాటు వుంటాడు. అర్జెంట్ ఫైల్స్‌ను కాస్త ఎక్కువసేపు కూర్చునైనా పూర్తిచేస్తాడు.

సిన్సియర్ ఫెలో... అందుకే అతడికే ప్రమోషన్ ఇస్తే బాగుంటుందేమో కొంచెం ఆలోచించు"అంటూ మేడమ్‌ని కన్విన్స్ చెయ్యడానికి ప్రయత్నించాడట.

కానీ మేడమ్ అంత సిన్సియర్‌గా పనిచేసేవాడ్ని హెడ్డాఫీసుకు పంపడంకంటే మీదగ్గర వుంచుకోవడమే మంచిదికదా. మీకు హెల్ప్‌ఫుల్‌గా వుంటుంది" అని సలహా ఇచ్చింది.

దాంతో గురుడు అదీ నిజమే అనుకుని మరో మాట లేకుండా నా పేరు ప్రమోషన్‌కు సిఫార్సుచేస్తూ లెటర్ పంపించాడట! ఇదంతా మేడమ్ మా ఆవిడతో చెప్పారట. అదీ విషయం!" చెప్పాడు కరుణాకర్.

వామన్రావ్‌కు ఈ విషయం విన్నాక దుఃఖంతో నోట మాటరాలేదు. "కల చెదిరింది... కథ ముగిసింది. కన్నీరే ఇక మిగిలింది.." అనే పాట మనసులో మోగుతుండగా కుమిలిపోతూ ఇంటిదారి పట్టాడు.

భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చింది. ఆ స్వాతంత్ర్య దినోత్సవ స్వర్ణోత్సవం 1972లో కొత్త ఢిల్లీలో ఘనంగా జరుగుతోంది. ఎర్రకోటలో జరుగుతున్న ఆ ఉత్సవాలలో భాగంగా ఒకాయన తెల్లటి జుబ్బా, తెల్లటి లుంగీ వేసుకుని వచ్చి వేదికమీద కూర్చున్నాడు.

అది ఆ ఉత్సవాల సాంస్కృతిక కార్యక్రమాలలో భాగం. ఆ కూర్చున్న ఆయన చేతిలో ఒక నల్లని గొట్టంలాంటి వాయిద్యం. ఆయన చేతిలో అంత పొడవైన వాయిద్యం ఏమిటో కూర్చున్న ప్రేక్షకుల్లో చాలామందికి అర్థంకాలేదు. ఇంతలో మరో ఇద్దరు వచ్చి ఆయన పక్కన కూర్చున్నారు.

వారి చేతిలో వున్న వాయిద్యాలను అక్కడున్నవారు అర్థంచేసుకోవటానికి సమయం పట్టింది. ఉత్తరాది వారంతా ఏమిటా వాయిద్యం అని ఆలోచిస్తుంటే, శ్రోతలలో కూర్చున్న దక్షిణాదివారు మాత్రం ఆయన వాయిద్యం ఎప్పుడు పట్టుకుని కచేరి మొదలుపెడతాడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఇంతలో ఆయన ఆ వాయిద్యాన్ని నోటిలో పెట్టుకుని ప్రారంభించేసరికి ఉత్తర, దక్షిణభారత అనే

ఎవరో తెలుసా!

తేడాలు చెరిగిపోయి అందరూ చెవులు రిక్కించి వినటం మొదలుపెట్టారు. అప్పటివరకు షహనాయ్ మాత్రమే వినటానికి అలవాటుపడ్డ ఉత్తరాదివారు సన్నాయి వాయిద్యం విని 'అబ్బో ఎంతబాగుంది,ఎంత గొప్పగా వాయిస్తున్నాడు' అంటూ ఎవరు ఆ కళాకారుడంటూ ఆసక్తిగా అడగటం మొదలుపెట్టారు.

ప్రేక్షకులలో వున్న చాలామందికి ఆ వాయిద్యం గురించి తెలీకపోయినా అది 'దక్షిణాది వాయిద్యం' అని తెలుసు. అప్పటికి ఆంధ్రులకు ప్రత్యేకగుర్తింపు ఢిల్లీలో కరువు కాబట్టి ఆ కళాకారుడిని మద్రాసీగా పిలుస్తుంటే అక్కడవున్న తమిళులంతా అవును మావాడే అనిగర్వంగా ప్రకటించుకున్నారు.

కొందరుమాత్రమే ఆయన తమిళుడు ఏమిటి! మా ఆంధ్రుడు అయితే అంటూ సణగటం మొదలుపెట్టారు. అంతేకాని ధైర్యంగా నాడు అనలేకపోయారు. ఒక విధంగా అది మనకు అప్పుడు గుర్తింపులేకపోవటం అయితే మరొకటి సంగీత, వాయిద్య కళాకారులకు తెలుగునాట అంతగా ఆదరణ,గౌరవం లేకపోవటం మరో కారణం.

తెలుగుప్రాంతంలో కొంతపేరు సంపాదించుకున్నవారెవరైనా మరింతగా ముందుకు వెళ్ళాలంటే మద్రాసు చేరక తప్పేది కాదు. కళాకారులకు తమిళనాట వున్న ఆదరణ, కచేరీల అవకాశాలు అటువంటివి. మంగళంపల్లి బాలమురళీకృష్ణఅందుకు ఉదాహరణ.అలా తమ కళను ప్రదర్శించేందుకు, సంగీతంలో మెలుకువలు నేర్చుకునేందుకు ఆంధ్ర ప్రాంతం వదిలి తమిళనాడు చేరినవాడే ఆ సన్నాయి కళాకారుడు. ఆయన పుట్టింది సంగీతవాయిద్య కళాకారుల కుటుంబంలో.

తాత, తండ్రి, బాబాయిలు అంతా మంగళవాయిద్యాలు వాయించినవారే. దాదాపు మూడు వందల సంవత్సరాలుగా దేవాలయంలో మంగళవాయిద్యాలు వాయించిన చరిత్ర ఆ కళాకారుడి వంశానిది. చాలామంది వారి వంశం గురించి విని ఆశ్చర్యపోయేవారు.

ఆయన పుట్టింది విగ్రహారాధనను వ్యతిరేకించిన మతంలో. ఆయన పేరే కాదు వారి తాత, తండ్రుల పేర్లుకూడా వారు నమ్మిన మతాన్ని సూచిస్తాయి. కాని వారి విశ్వాసం దేవాలయంతోనే ముడిపడుంది. మా పూర్వీకులు దేవాలయ నీడలోనే బతికారు.

ఏ కారణంచేతనో మరో మతంలోకి మారారు- పేర్లు మారాయి కాని మా మనసు మారలేదు అనేవారు. అంతేకాదు సంగీత కళారాధకులకు కులాలు, మతాలు అడ్డుకావని, అడ్డురావని ఎంతో గర్వంగా చెప్పుకునేవాడు.

దేవాలయంలో సన్నాయి వాయించటం ఆనందంగా వుండేది ఆయనకు. ఇంటిదగ్గరే సన్నాయి నేర్చుకుని తొమ్మిదవ ఏటనే తండ్రితో కలిసి కచేరి నిర్వహించాడు.

ఆ తర్వాత సన్నాయి కళలో మరింత రాటుతేలేందుకు తమిళనాడులోని తంజావూరువెళ్ళి అక్కడి గురువుల దగ్గర కొంతకాలం శిష్యరికం చేశాడు. ఆ తర్వాత తిరిగి స్వగ్రామం వచ్చినా ఎందుకో ఆ తమిళనాట సంగీత వాతావరణమే పదేపదే గుర్తుకురాసాగింది.

అందుకే తన 40వ ఏట శాశ్వతంగా తన మకాం శ్రీరంగపట్టణానికి మార్చుకున్నాడు. శ్రీరంగపట్నానికి తెలుగువారికి చాలా దగ్గరి సంబంధముంది. తెలుగులో 'శ్రీ' అంటారు తమిళంలో 'తిరు' అంటారు. తమిళపేరుతో వున్న తిరుపతి ఆంధ్రప్రదేశ్‌లో వుంటే, తెలుగు పేరుతో వున్న శ్రీరంగం, అక్కడి దేవుడు శ్రీరంగనాథుడు. అదిగో ఆ శ్రీరంగనాథుని సేవలో తృప్తిగా జీవనం గడిపేందుకు అక్కడికి చేరారు. ఆయన సన్నాయి అందుకుని కచేరి ప్రారంభిస్తే వినేవారికి అలుపు రావాలేగాని ఆయన అలసిపోయి ఆపటం అనేది తెలియదు. తోడి, కరహరప్రియ, కళ్యాణి, కాంభోజి రాగాల కృతులను గంటల తరబడి వాయిస్తున్న ఆ సన్నాయి కళాకారుడి నైపుణ్యానికి మహామహా విద్వాంసులే ఆశ్చర్యపోయేవారు.

ఆయన వాయించే పద్ధతి తమిళ సన్నాయి విధానంలో వుండటం గమనించిన చాలామంది ఆంధ్రుడివి నీవు,నీకు ఈ పద్ధతి ఎలా అబ్బిందంటే నేను రాజారత్నం పిళ్ళైగారికి ఏకలవ్య శిష్యుడిని అందుకే ఆయన పద్ధతిని అలవరచుకున్నా అని చెప్పటంతో తమిళదేశం ఆయన్ని బాగా ఆదరించింది.

తమిళనాడులో, జాతీయస్థాయిలో ప్రతి ఏటా ఏదో ఒక అవార్డును ఆయన అందుకుంటూనే వున్నాడు. ఎక్కడ కచేరి చేస్తే అక్కడ ఒక బిరుదు ఆయనకు అందించేవారు.

'మంగళవాద్య విశారద' అని కుంభకోణ ప్రజలు సత్కరించారు.తంజావూరులో నాటి ప్రధాని ఇందిరా గాంధీ చేతులమీదుగా సన్మానం జరిగింది.

తమిళనాట ప్రముఖ నాయకులు కామరాజ్ నాడార్, ఎమ్.జి.ఆర్. వంటివారంతా ఆయన కచేరి విని సన్మానం చేసినవారే. తమిళ రాజకీయ పెద్ద కరుణానిధి తమది ఒకనాడు మంగళవాయిద్యాలు వాయించిన కుటుంబమేనని, ఆంధ్ర ప్రాంతంనుండి తమిళనాడుకు వచ్చినవారిమేనని ఒక సందర్భంలో ప్రస్తావించి, ఈ కళాకారుడు తమవంటివాడేనన్న పరోక్ష ప్రశంస అందించాడంటారు.

భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ బిరుదు ఇచ్చింది. కంచి, శృంగేరి పీఠాధిపతులు ఆ నాదస్వర స్రష్టను సత్కరించారు.

తిరుమల తిరుపతి దేవస్థాన సప్తగిరి 'సంగీత విద్వన్మణి' అని బిరుదు ఇస్తే, ఆంధ్రా యూనివర్సిటీ 'కళాప్రపూర్ణ' బిరుదు ప్రదానంచేసింది.

దేశ విదేశాలకు సన్నాయి వాయిద్యం చేర్చి, అన్ని ప్రాంతాలవారినీ ముగ్ధులను చేశాడు. అమెరికా, ఐరోపాఖండ దేశాలన్నింటిలోని ముఖ్య నగరాలలో ఆయన కచేరీలు జరిగాయి. సన్మానాలు పొందారు. తాను స్థిరపడిన శ్రీరంగపట్నంలోనే నాదస్వర సంగీత ఆశ్రమం స్థాపించి ఎందరికో నాదస్వర విద్యను అందించారు. ఇంతకీ...

1. ఆ కళాకారుడి పేరేమిటి?

2. ఆయన పుట్టి, పెరిగిన గ్రామం ఏది?

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇన్‌లాండ్ కవర్‌పై రాసి స్వాతి చిరునామాకు 8 సెప్టెంబర్ 2018 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపికచేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

24.8.2018 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు:
1. ఎ.ఎస్.రావు, 2. ఇ.సి.ఐ.ఎల్.
₹ 500/- బహుమతి పొందిన విజేత : మంజూష లహరి, 5-1-613/3, ట్రూప్ బజార్, హైదరాబాద్ 500 095.



Courtesy : MAXIMINDIA

SEX AND సైకాలజీ

సి.యం. శ్రీకాకుళం

నా వయస్సు 35 సంవత్సరాలు. కొన్ని కారణాల వల్ల ఇంకా పెళ్ళి చేసుకోలేదు. నాకు 45 సంవత్సరాల స్త్రీతో బాగా పరిచయం ఉంది. ఆమె తరచూ నన్ను సెక్స్‌కి ప్రేరేపిస్తోంది.ఆమెకు మెనోపాజ్ వచ్చేసిందట. అయినా సెక్స్ కోరికలు విపరీతంగా ఉన్నాయట. భర్త ఏమీ చేయలేకపోతున్నాడట.

నన్ను సెక్స్‌లో పాల్గొనమని, తనకు సుఖం అందించమని తెగ వేడుకుంటుంది. మెనోపాజ్ వచ్చిన స్త్రీతో సెక్స్‌లో పాల్గొంటే పెళ్ళికాని మగవాడు పనికి రాకుండాపోతాడా? రేపు ఎప్పుడైనా నేను పెళ్ళి చేసుకుంటే భార్యని సుఖపెట్టలేకుండా తయారవుతానా? సమాధానం చెప్పగలరు.

మెనోపాజ్ వచ్చిన స్త్రీతో పెళ్ళికాని యువకుడు సెక్స్‌లో పాల్గొంటే అతనిలోని మగతనం ఏమాత్రం నష్టపోదు. మెనోపాజ్ వచ్చిన స్త్రీ యోనిలో ఎటువంటి విషపదార్థాలూ ఉండవు.

వివాహబంధంలోకి దిగేముందు మనసునిండా సందేహాలే. ఇదివరలో పెళ్ళికూతురు, పెళ్ళి కొడుకు కలిసి మాట్లాడుకుని, ఒకరినొకరు అర్థం చేసుకుని పెళ్ళిపీటలకు చేరే అవకాశం వుండేదికాదు. తొలిరాత్రే వారి పరిచయాలు మొదలయ్యేది.

తొలిరాత్రి తొందర సరైన పరిచయానికి అవకాశం ఇచ్చేదికాదు. తనకు దొరికిన మొగుడు ఇంతే అనుకుని సర్దుకుపోయేవారు. కాలంతో మార్పు వచ్చింది. పెళ్ళికి ముందే మాట్లాడుకుంటున్నారు.

చూపులకే కాక మనసులకు సరిపోయిందనిపిస్తేనే ఓ.కె. అనుకుంటున్నారు. మరికొందరు ప్రేమలో ఒకటి రెండేళ్ళు గడిపినతర్వాత ఇక కలిసి బతకగలం అనుకున్నతర్వాతే దంపతులవుతున్నారు.

అయితే పెద్దలు కలిపిన దంపతులు అలాగే కలిసి కాపురం చేస్తున్నారు. మనసులు కలిశాయని అనుకున్నవారు, ప్రేమించి పెళ్ళాడామనుకునేవారు విడిపోతున్నారు. ఇది నేటి పరిస్థితి.

ఎక్కడ ఉంది తేడా! వివాహం జరిగింది ఏ పద్ధతిలో అయినా సంసారానికి 'సర్దుబాటు' పునాది. హాయిగా కలకాలం సంతోషంగా సంసారం సాగాలంటే ఇద్దరూ సర్దుబాట్లకు సిద్ధంగా ఉండాల్సిందే.

ఒకరిమే సర్దుకుపోతున్నామనిగాని, మరీ అతిగా రాజీపడుతున్నది నేనే అనిగాని అనిపిస్తే ఆ సంసారం ఎక్కువ కాలం నిలవదు. దంపతుల మధ్య బంధం ఎంతకాలం నిలుస్తుంది, ఎలా నిలబెట్టుకోవాలి అనే దానికి ఒక ఫార్ములా రూపొందించారు.

మీరు తర్వాత పెళ్ళి చేసుకున్నప్పటికీ భార్యతో చక్కగానే ఎంజాయ్ చేయగలరు. అయితే మీ విషయంలో అక్రమ లైంగిక సంబంధాలు ఇబ్బందులకి దారితీయవచ్చునేది గుర్తించాలి.

Learn to listen to your own body

టి.ఎమ్. శ్రీకాకుళం

కొందరు స్త్రీలకి సెక్స్‌లో ఎటువంటి ఇంట్రెస్ట్ ఉండదు. కేవలం భర్త ఫోర్స్‌చేస్తేనే సెక్స్‌లో పాల్గొంటారు.వాళ్ళంతటవాళ్ళు సెక్స్‌మీద ఏనాడూ ఇంట్రెస్ట్ చూపరు. కొందరు స్త్రీలల్లో సెక్స్ లేకపోవడానికి కారణం ఏమిటి? వాళ్ళల్లో ఏమన్నా కామనాడులు లేకుండా అవుతాయా? తెలియచేయండి.

అందరు స్త్రీలల్లో కామనాడులు ఉంటాయి. కాని మానసికంగా కొందరు స్త్రీలల్లో సెక్స్‌లో ఇంట్రెస్ట్ ఉండదు. వాళ్ళకి మొదటినుంచీ సెక్స్‌లో ఆసక్తి ఉండదు. మరికొందరికి సెక్స్‌మీద యావగింపు, ఆసక్తి లేకపోవడం ఉంటుంది.

సెక్స్‌మీద యావగింపు ఏర్పడటానికి, ఆసక్తి లేకపోవడానికి పెంపకం కొంత కారణంకాగా వాళ్ళ జీవితంలో ఎదురయిన సమస్యలు మరికొంత కారణం. ఇంకొందరి విషయంలో వాళ్ళకి ఏమాత్రం ఇష్టంలేని వాళ్ళని పెళ్ళిచేసుకోవడం మరొక కారణం.

ఇష్టం లేనివాళ్ళతో మనసును పంచుకోలేరు. సెక్స్‌లో ఆసక్తిగా పాల్గొనలేరు.

వీళ్ళకి సైకోథెరపీ చేస్తే మార్పు వచ్చే అవకాశం ఉంది, అప్పుడు సెక్స్‌లో ఇంట్రెస్ట్ చూపిస్తారు.



డా॥ జి. సమరం

కె.ఆర్. జంగారెడ్డిగూడెం

నాకు వరిబీజం ఉంది. ఎటువంటి నొప్పి లేదు. అది తాటికాయంత అయ్యింది. సెక్స్‌లో పాల్గొన్నప్పుడు అడ్డుగా అనిపిస్తుంది. ఆపరేషన్ లేకుండా వరిబీజం తగ్గే అవకాశం లేదా? కొందరు సూది వేసి నీరు లాగేస్తారని చెబుతున్నారు. ఇది చాలా సింపుల్ పద్ధతట. నేను అలా చేయించుకోనా? అసలు ఇంత సింపుల్ పద్ధతి ఉన్నప్పుడు ఆపరేషన్ చేయడం ఎందుకు? ఇంతకీ నేను ఏది చేయించుకోవాలి?

వరిబీజం ఉన్నప్పుడు ఆపరేషన్ ఒక్కటే సరైన పద్ధతి. సూది వేసి నీరులాగడం మోటు వైద్యం. అలా చేస్తే సెప్టిక్ అయ్యి ప్రాణం మీదకు వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పద్ధతి ఏమాత్రం ఆమోదకరమైంది కాదు. డబ్బులు కోసం డాక్టర్లు ఆపరేషన్లు చేస్తారనే మాట కరెక్టు కాదు.

ఆపరేషన్ ఒక్కటే సైంటిఫిక్ మెథడ్. ఏదైనా సైంటిఫిక్‌గా ఉండాలి. అశాస్త్రీయమైనవి అనర్థాలు కలిగిస్తాయి. మీ విషయంలో డాక్టరు దగ్గరికి వెళ్ళి వెంటనే ఆపరేషన్ చేయించుకోండి. వరిబీజాన్ని పెంచుకోవడం మంచిది కాదు.

ఎస్.కె.వి. కనిగిరి

నా పురుషాంగంమీద వెంట్రుకలు ఉన్నాయి. సెక్స్‌లో పాల్గొన్నప్పుడు రాపిడి జరిగి చర్మం కంది పోయి పురుషాంగంమీద మంట పుడుతోంది. దీనివల్ల నేను సెక్స్‌లోపాల్గొనడానికి భయపడుతున్నాను. పురుషాంగంమీద వెంట్రుకలు పూర్తిగా లేకుండా అయ్యే మార్గం ఉందా? జవాబు చెప్పగలరు.

పురుషాంగంమీద కొంతమేరవరకు, ప్యూబిక్ ఏరియాలోనూ వెంట్రుకలు ఉంటాయి. వీటిని తరచుగా షేవ్ చేసుకోవడమే సరైన పద్ధతి.

ఒకవేళ అసలు వెంట్రుకలు ఉండకూడదనుకుంటే ఎలక్ట్రాలసిస్ పద్ధతిలోగాని, లేజర్ చికిత్సద్వారాగాని శాశ్వతంగా తొలగించవచ్చు.

ఎంతోకాలంపాటు వెంట్రుకలు తొలగించుకోకపోతే అవి రుద్దుకుపోయి మంట పుట్టడం ఉంటుంది. అలా మర్మావయవాలదగ్గర వెంట్రుకలని గుబురుగా పెరగనివ్వడం ఆరోగ్యరీత్యా కూడా మంచిది కాదు. దానివల్ల ఆ ప్రాంతంలో రకరకాల చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉంది. మీరు ఎలక్ట్రాలసిస్ లేదా లేజర్ చికిత్స చేయించుకుంటారో లేదో తర్వాత విషయంగాని ముందు రెగ్యులర్‌గా అక్కడ షేవ్ చేసుకోండి. సెక్స్ హైజీన్ పాటించండి.

సి.ఎస్. తిరుపతి

థైరాయిడ్ అంటువ్యాధా? థైరాయిడ్ ఉన్న స్త్రీ వక్షోజాలు చూషించడం, వాళ్ళ అధరాలమీద చుంబించడంవల్ల థైరాయిడ్ వ్యాధి సంక్రమిస్తుందా? దయచేసి సమాధానం ఇవ్వగలరు.

థైరాయిడ్ అంటువ్యాధి కాదు. సెక్స్‌ద్వారా,ముద్దుద్వారా ఆ వ్యాధి మరొకరికి సంక్రమించదు.

సి.ఆర్. సూళ్ళూరుపేట

నా టెస్టికల్స్ రెండూ ఒకటే సైజులో లేవు. ఇదేమైనా ప్రాబ్లమా? దీనివల్ల సెక్స్ తగ్గిపోతుందా? ప్రస్తుతానికి నాకు సెక్స్ కోరికలు, అంగస్తంభనలు బాగానే ఉన్నాయి. ముందు ముందు నష్టం జరగకుండా ఉండాలంటే ఏం చేయాలి?

టెస్టికల్స్‌రెండూ ఒకటే సైజులో లేకపోయినప్పటికీ నష్టం లేదు. భవిష్యత్తులో ఎటువంటి నష్టం కలగదు. మీకు అంగస్తంభనలు చక్కగానే ఉన్నాయి కనుక ఇక సైజు గురించి ఆలోచించకండి.

ఆ బంధం కలకాలం కావాలంటే!

అందులో ఐదు ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. ఆ ప్రశ్నలకు సరైన సమాధానం దొరికితే ఇక వారిది సుఖసంసారమే. వేరు వేరు వాతావరణాలలో పెరిగిన వారు ఒకచోట చేరినపుడు ఒకరినొకరు అర్థం చేసుకునేందుకు కొంత సమయం పడుతుంది.

ఆ సమయంలో గమనించాల్సిన అంశాలు అవతలివారి స్పందన, కోపం అధికంగా ఉంటుంది కొందరిలో. మగవారి కోపం మాటలలో బయటపడితే, ఆడవారి కోపం కన్నీళ్ళలో బయటపడవచ్చు. ఏమైనా ఒకరికి కోపం ఉండి, రెండోవారికి కోపం ఇష్టం లేనప్పుడు సర్దుబాటు యత్నం అవసరం.

అది జరగకపోతే ఆ సంసారాలు యాంత్రికంగా సాగుతాయి లేదా విఫలమవుతాయి. దంపతులలో ఒకరినుండి మరొకరు ఏవో కొన్ని అంశాలను ఆశిస్తారు. భార్య ఇలా ఉండాలని భర్త, భర్త ఇలా ఉండాలని భార్య అనుకోవటంలో తప్పులేదు. కాని తన ఊహకు తగినట్టుగానే భాగస్వామి ఉండరు.

అందుకే తమ తమ ఆశలు, ఆశయాలు మనసు విప్పి చెప్పుకోవాలి. లేకుంటే ఆ సమస్యల పరిష్కారానికి పడకగది వేదికగా మారి సంసార జీవితాన్ని నాశనం చేస్తుంది. ఇద్దరికీ కలిసి కొన్ని ఇష్టాలుంటాయి. వ్యక్తిగత ఇష్టాలు ఉంటాయి. వ్యక్తిగత ఇష్టాల దగ్గర జంటకు ఇబ్బందులు తలెత్తుతుంటే ఆ అనుబంధం ఎక్కువ కాలం నిలవదు.

ఒకరికి ఇష్టమైనవిధంగా ఉండటాన్ని రెండవవారు అభ్యంతరం పెడుతున్నారంటే వారిద్దరి మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరే అవకాశముంటుంది. ఒకరినొకరు గౌరవించుకోగల్గిన దంపతుల బంధం బలంగా ఉండటమే కాదు, వారి లైంగిక జీవితం సంతృప్తికరంగా సాగుతుంది.


భార్యాభర్తలు భిన్న కుటుంబాల నుండి వస్తారు. ఇద్దరికీ వారి వారి పుట్టిళ్ళు ఉంటాయి. తన సొంత ఇంటివాళ్ళమీద ఎక్కువగా ప్రేమ ప్రదర్శిస్తున్నాడని భార్యలు ఫిర్యాదు చేస్తుంటారు. కాని తల్లిదండ్రులను ప్రేమించేవాడే భార్యను ప్రేమిస్తాడని ఆడవారు గ్రహించటం అవసరం.

అదేవిధంగా తన తల్లిదండ్రులను గౌరవంగా చూసుకునే అమ్మాయి అత్తమామలను, భర్తను గౌరవిస్తుంది. ఇటువంటి పరస్పర గౌరవం విశ్వాసాల నుండే రొమాన్స్ పుట్టుకొస్తుంది.

తమ ప్రేమ, సంబంధాలమీద రెండవ అభిప్రాయం వస్తున్నదంటే ఆ సంసార బంధంలో ఇబ్బందులు మొదలవుతాయి. ఎలాగైనా సంబంధాలను కొనసాగించాలన్న అభిప్రాయం ఇద్దరిలో ఉండాలి. ఆ విషయం గుర్తిస్తే వారి బంధం బలంగా, పడకగది వాతావరణం ఆహ్లాదంగా, సెక్స్‌లో తృప్తి, ఆనందం అధికంగా ఉంటుంది. ◆

డా॥ జి. సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com

ఉచ్చు



"ఏ మిత్రా వైశూ... ఫోన్ లిఫ్ట్ చేయలేదు? బయటున్నావా?" అవతల నుంచి ప్రేమపూరితమైన పలకరింపు వినబడగానే వైశాలి ముఖంమీద చిరునవ్వు మొలిచింది. "అవునండీ... చిన్నపనిమీద వచ్చాను. ఒక గంటలోపే ఇంటికి వెళ్ళిపోతాను... అప్పుడు మాట్లాడతాను" తాను సుహాసినిని కలవడానికి ఆగాను అని చెప్పడం ఇష్టంలేని వైశాలి విషయం దాచిపెట్టింది.

ఎందుకంటే తానిక్కడ ఉందని తెలిస్తే రెక్కలు కట్టుకుని ఆగమేఘాల మీద అక్కడ వాలిపోతాడు. అది ఆమెకి ఇష్టంలేదు.

అసలు సుహాసినికి, తనకి మధ్యన లోతైన స్నేహ బంధం ఏర్పరచుకోవాలని కూడా ఆమె వాంఛించడం లేదు. కేవలం ఆమెని పలకరించి, తనేమిటో... తన స్టేటస్ ఏమిటో ఆమెకి తెలియజెప్పి, ఆమెకన్నా తాను అధికురాలిని అని నిరూపించుకోవాలన్నదే ఆమె తాపత్రయం. ఆ తాపత్రయం భర్త సుహాసిని పట్ల ఆసక్తి కనబరచడంవలన పుట్టినదేనని ఆమె మనసుకి తెలుసు.

సత్యకుమార్‌తో మాట్లాడాక సంతకం చేయడానికి రిజిస్టర్ ముందుకి లాక్కుంటున్న వైశాలి "ఈ సార్ మీకేమవుతారు మేడమ్..."మళ్ళీ సెక్యూరిటీ ప్రశ్నించడంతో ఆగిపోయి "ఆయన మావారు... ఎందుకలా అడిగావు ఆయన నీకు తెలుసా?" అనుమానంగా అడిగింది నొసలు ముడివేసి.

ఎందుకో సెక్యూరిటీ ఒక్కసారిగా తడబడ్డాడు. "అదీ... మేడమ్..." అంటూ నీళ్ళు నమిలాడు ఏం చెప్పాలో తెలియనట్లు.

వైశాలిలో కుతూహలం పెరిగింది.

సత్యకుమార్ అతడికి ఎలా తెలుసో కనుక్కోవాలన్నతపన మొదలైంది.

"పరవాలేదు చెప్పు...సార్‌ని నువ్వెక్కడ చూశావు? ఆయన నీకెక్కడ పరిచయం" ఒత్తిడి చేసింది వైశాలి పర్సుతెరిచి అతడిచేతికి వందనోటుతీసి అందిస్తూ.

"వద్దు మేడమ్..." మొహమాటంగా అన్నాడు సెక్యూరిటీ.

జరిగిన కథ (3)

సత్యకుమార్ అనే ప్రముఖ వ్యాపారవేత్త హత్యచేయబడతాడు.అతని భార్య వైశాలికి సుహాసినిమీదఅనుమానం.వైశాలి ఫిర్యాదుమేరకు సుహాసినిని పోలీస్‌స్టేషన్‌కు రప్పిస్తాడు ఎస్.ఐ. ధనుంజయ్.

తనకీ హత్యతో ఎటువంటి సంబంధం లేదనీ, చదువుకునే రోజుల్లో వైశాలి తన క్లాస్‌మేట్ మాత్రమేనని చెబుతుంది సుహాసిని.సుహాసిని గవర్నమెంట్‌కాలేజీలోఫిజిక్స్ లెక్చరర్. ఆమె భర్త చనిపోతాడు. ఒక్కతే కూతురు. పేరు అభిజ్ఞ. ఆమె స్నేహితురాలు సుష్మ. త్వరగా సత్యకుమార్ కేసును సాల్వ్ చేయమని ఎస్.ఐ. ధనుంజయ్‌కి చెబుతాడు సి.ఐ. లోహితుడు.

తనభర్త సౌందర్యారాధకుడని ధనుంజయ్‌తో చెబుతుంది వైశాలి.తన భర్త ఒకప్పుడు సుహాసిని అందంగురించి ఎలాపొగిడిందీ ధనుంజయ్‌తోచెప్పి,ఓసారిసుహాసిని ఇంటికి వెళ్ళినప్పుడు జరిగిన సంఘటనను గుర్తుచేసుకుంటుంది. ఇక చదవండి.

"ఫరవాలేదు. ఉంచు..." మరో నోటు తీసి రెండూ కలిపి ఇచ్చింది వైశాలి బలవంతంగా.

"సార్‌ని... సార్.. తరచుగా ఇక్కడికి వస్తారు మేడమ్.." అన్నాడు సెక్యూరిటీ రహస్యం చెబుతున్నట్లుగా ముందుకి వంగి.

ఒక్కసారిగా సంభ్రమంగా చూసింది వైశాలి. సెక్యూరిటీకేసి అపనమ్మకంగా చూసి "నిజంగానా... నువ్వు చూస్తున్నది ఈసార్‌నేనా? పొరబడుతున్నావా?" అడిగింది ఆత్రంగా.

"లేదుమేడమ్... నేనుచూసింది ఈసార్‌నే... నేను ఎవరినన్నా ఒకటిరెండుసార్లుచూస్తేనే

కె.కె.భాగ్యశ్రీ



మరచిపోను. అలాంటిది ఈ మధ్యన రెగ్యులర్‌గా ఇక్కడికివస్తున్న సార్‌ని ఎలా మరచిపోగలను?

అందునా సార్ మహా అందగాడు... అచ్చు శోభన్ బాబులా ఉంటారు. అందుకే బాగా గుర్తుండి పోయారు.. అందునా ఇవాళ ఉదయమే వచ్చివెళ్ళారు" వైశాలి తన జ్ఞాపకశక్తిని శంకించడం సహించనివాడిలా చెప్పాడు సెక్యూరిటీ.

చేష్టలుడిగి నిలబడిపోయింది వైశాలి కొద్ది క్షణాల పాటు. మెదడులో ఏదో విస్ఫోటనం. కాస్త తేరుకుని "అదిసరే... సార్ ఎవరింటికి వస్తారో కాస్త చెప్ప గలవా?" మరో వందనోటు ఎరచూపించింది.

సెక్యూరిటీ ఒక్కసారి ఆలోచనలోపడినట్లుగా బుర్రగోక్కుంటూ "అది చెప్పడం కష్టం... రిజిస్టర్ చూసి చెప్తాను. రూపం అంటే గుర్తుంది కాని, రోజూ ఇక్కడికి ఎంతోమంది వచ్చివెళ్తారు. ఎవరెవరు ఏ ఇళ్ళకి వెళ్తారో... పుస్తకం చూస్తేగాని చెప్పలేను" అంటూ టేబుల్‌మీదున్న పుస్తకం అందుకున్నాడు.

సాధారణంగా అతడు ఇలాంటి వివరాలన్నీ ఎవ రికీ చెప్పడు.ఎవరూవచ్చి ఇలా అడగలేదుకూడా...

కాకపోతే వైశాలిలో ఉట్టిపడుతున్న దర్పం, ఖాతరు లేకుండా వందనోట్లు విరజిమ్ముతున్న ఆమె రాజసం అతడిని ఆమె అడిగినదానికి బదులిచ్చేం దుకు ప్రేరేపించాయి.

దానివైపు చూసిన వైశాలి తన కళ్ళను తానే నమ్మలేకపోయింది. అందులో తనకెంతో పరిచితమైన భర్తసంతకం, దానికెదురుగా అతడు ఏ ఫ్లాట్‌కి వెళ్తున్నాడో ఆ నంబర్‌వేసి ఉన్నాయి. పక్కనే 'సుహాసిని' పేరు రాసి ఉంది.

ఆమె మనసు భగ్గుమంది ఒక్కసారిగా.

భర్తకున్న స్త్రీ వ్యామోహం గురించి తెలుసుగాని, అది అక్రమసంబంధం పెట్టుకునేంత గాఢంగా ఉం టుందని ఆమె అస్సలూహించలేదు. ఆమె ఊహలు అప్పుడే సుహాసినితో భర్త ఏమన్నా అఫైర్ పెట్టుకున్నా డేమోనన్న దిశగా పరుగులు పెడుతున్నాయి.

తనకన్నా ఏ విధంగా అధికురాలు. కాని సుహాసిని ఇంటికి భర్త రాకపోకలు సాగిస్తున్నాడన్న వాస్తవం ఆమె జీర్ణించుకోలేకపోతోంది.

ఉబికివస్తున్న ఏడుపును అదుపులో పెట్టుకోలేక, అలాగని అక్కడ సెక్యూరిటీ ముందు బయటపడి తన స్థాయిని దిగజార్చుకోవడానికి కూడా సమ్మతించ లేక గభాలున చేతిలోని పెన్నుని టేబుల్‌మీద విసి రేసి డ్రైవర్‌కి కారు తెమ్మని ఫోన్ చేసింది.

"ఏంటి మేడమ్... లోపలికి వెళ్ళరా? సైన్ చేయ లేదూ!" ఆసక్తిగా చూశాడు సెక్యూరిటీ.

"లేదు... ముఖ్యమైన పని ఇంకోటి గుర్తొచ్చింది సడన్‌గా... ఈసారి వస్తా. చూడూ... నేనిక్కడికి వచ్చి వెళ్ళిన సంగతి సార్‌కి గాని, సుహాసిని మేడమ్‌కిగాని చెప్పొద్దు..." అంటూ మరో రెండు వందలు తీసి అతడికిచ్చింది వైశాలి.

సెక్యూరిటీ పొంగిపోయాడు. పొద్దున్న లేచి ఎవరి ముఖం చూశాడోకాని, అప్పనంగా ఆరువందలు

లాభం... పిల్లలు ఎప్పటినుంచో ఐనాక్స్‌లో సినిమాకి తీసుకెళ్ళమంటున్నారు. ఈ డబ్బులతో తీసుకెళ్ళాలి... అనుకుని మనసులోనే సంబరపడ్డాడు.

కార్లో కూర్చున్న వైశాలి మనసు రగులుతున్న అగ్నిగుండంలా ఉంది. ఉన్నపళాన భర్తని నాలుగూ అడిగేసి, కడిగేయాలనిపించింది.

తనకెందుకుద్రోహం తలపెట్టారని నిలదీసి దులి పేయాలనిపించింది. అంతలోనే వివేకం హెచ్చరించింది. తాను తొందరపడి అతడిని నిలదీస్తే అతడు కాదని బుకాయించేందుకు అవకాశం ఉంది. 'రంకు నేర్చినమ్మ బొంకనేర్వదా' అన్నట్లు ఏవేవో కహానీలు చెప్పి తనను మభ్యపెట్టచ్చును.

కేవలం ఈ ఒక్క ఆధారంతో తాను వారి నడుమ అఫైర్ ఉందని వాళ్ళని నిలదీయలేదు.

కేవలం ఆమె ఇంటికి వెళ్ళినంతమాత్రాన వారికి సంబంధం ఉందని ఎలా నిర్ధారించగలదు! బంధం ఎలాంటిదో అంచనా వేసేలోపే ఈ దుర్ఘటన జరిగిపోయింది. పైటచెంగు నోటికి అడ్డుపెట్టుకుంది వైశాలి దుఃఖాన్ని దిగమింగుకుంటూ-

"అయాం సారీ మేడమ్... మానుతున్న గాయాన్ని కెలికాను. బట్... తప్పదు... అది నా వృత్తి ధర్మం. అయితే మీరు ఒక సెక్యూరిటీ గార్డ్ మాటలను బేస్ చేసుకుని సత్యకుమార్ గారు సుహాసిని మేడమ్ గారి ఇంటికి తరచుగా వెళ్తున్నారని విశ్వసిస్తున్నారా? ఆ కారణంగానే సత్యకుమార్ గారు హత్య చేయబడ్డారని దానికి కారణం సుహాసిని గారేనని మీరు భావిస్తున్నారా?" అడిగాడు ధనుంజయ్ తన దర్యాప్తు కొనసాగిస్తూ. "నాది విశ్వాసంకాదు ఎస్సై గారూ... కేవలం అనుమానం మాత్రమే..." జీరవోయిన స్వరంతో పలికింది వైశాలి.

"అనుమానంతోనే... కేవలం అనుమానంతోనే సుహాసిని మేడమ్ గారికి ఈ హత్యతో సంబంధం

"ఈ డ్రస్ ఎక్కడిదే... కొత్తదానిలాగాఉంది" అద్దం ముందు నిలబడి తన సౌందర్యానికి వన్నెలు దిద్దికుంటున్న సుష్మకేసి తేరిపార చూస్తూ అడిగింది కనకం. "మొన్నామధ్యన సుహాసిని ఆంటీ ఇచ్చారమ్మా... అభిజ్ఞకి కొన్నప్పుడు నాకు కూడా తీసుకున్నారుట" నిండా జరీవర్క్ చేయబడి, ధగధగా మెరిసిపోతున్న చిలకాకుపచ్చరంగు ఫ్లోర్ టచ్ టాప్ మీద మెజంతా కలర్ చున్నీని అలవోకగా సర్దుకుంటూ చెప్పింది సుష్మ.

బైట్‌ఫిట్ టాప్‌లో బంధించిన యవ్వనసోయగాలు తుళ్ళిపడుతున్న ఆమె టీనేజ్ వయసుకి ప్రతీకల్లా ఉన్నాయి. చేపపిల్లల్లా చంచలంగా కదలాడుతున్న నీలినేత్రాలు రేపటి ఆశలను నిక్షిప్తం చేసుకున్న భాండాగారాల్లా మిలమిల మెరుస్తున్నాయి.

అంతటి అసామాన్యమైన అందం తన స్వంతమైనందుకు గర్వంతో ఎగసిపడింది సుష్మ మనసు.



ఒక కులాన్ని ఎస్సీ, ఎస్టీ లేదా ఓ.బి.సి. అనే కేటగిరిల్లో చేర్చటానికి చాలా ప్రక్రియ వుంటుంది.

-థావర్‌చంద్ గెహ్లాట్, కేంద్రమంత్రి

కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ దళితులపై మొసలికన్నీరు కారుస్తున్నాయేగాని వారు చేసిందేమీ లేదు.

-రామ్‌విలాస్ పాశ్వాన్, కేంద్రమంత్రి



కళ్ళారా చూస్తేగాని ఏ విషయాన్నీ నమ్మకూడదు. ఒక్కోసారి మన కళ్ళే మనల్ని మోసం చేయవచ్చును. తగినన్ని సాక్ష్యాలు సేకరించి, వాళ్ళని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అప్పుడు పంచాయితీ పెట్టడం అన్నివిధాల శ్రేయస్కరం.

తనకి అనుమానంకలిగిందని అప్పుడే తాను ఓపెన్ అయిపోతే వాళ్ళు జాగ్రత్తపడిపోయే ఛాన్స్ ఉంది. కాబట్టి ఆచి తూచి అడుగుముందుకేయాలి.

ఒకవేళ తాను సందేహించినదే సత్యమైతే అప్పుడాలోచించుకోవచ్చు ఏం చేయాలో! ఈలోపు తాను కాస్త సంయమనంతో వ్యవహరించాలి..., అనుకున్న వైశాలి మనసులో చెలరేగుతున్న మంటలని కన్నీటితో చల్లార్చే ప్రయత్నంచేసింది. ఇంటికొచ్చాక భర్తముఖంలోకి చూడాలన్నా అసహ్యం కలిగిందామెకి.

హృదయం రగిలిపోతున్నా బయటకు శాంతమూర్తిలా నటించడం ఆమెకి సాధ్యంకావడంలేదు. కాని తప్పదు... తాను త్వరపడితే... మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంది.

అందుకని మనసులో లేని ప్రమోదాన్ని ముఖం మీద పులుముకుని తనని లాలిస్తున్న సత్యకుమార్ సన్నిధిలో సేదతీరింది ఆ క్షణానికి.

"అది సార్ జరిగింది... నేను వారి మధ్యనున్న ఉండవచ్చునని తలపోస్తున్నారా?"

వైశాలి ఎర్రబడ్డ కన్నులతో ధనుంజయ్ వైపు చూసి "అనుమానం అగ్నికణంలాంటిది ఎస్సైగారూ... దాని శక్తి అపారం. అందమైన పచ్చని పూలతోటల్లాంటి జీవితాలని క్షణాలమీద దహించగల శక్తి దానికిఉంది. ఆర్థికంగా నేను గొప్పదాన్నయినా నా భర్త నాకేచెందాలన్న స్వార్థంలో మాత్రం నేను సగటు స్త్రీనే.

నా అనుమానం మీకు చెప్పాను. సుహాసినిని హంతకురాలిగా నేను భావించలేదు. కాని, నా భర్త తరచూ ఆమె ఇంటికి వెళ్తున్నాడన్న సంగతి తెలిసి పదిరోజులన్నా కాకముందే దారుణహత్యకి గురికావడం వలన నాకు ఆమెపై సందేహం కలిగింది.

నిజాలని నిగ్గు తేల్చవలసిన బాధ్యత మీ పోలీసులది.. నా వలన మీకు ఎటువంటి సహకారం కావాలన్నా మనస్ఫూర్తిగా అందిస్తాను" ఇక చెప్పవలసినదేమీలేనట్లుగా చేతులు జోడించింది వైశాలి అతడిని వెళ్ళిరమ్మన్నట్లుగా అర్థం వచ్చేలా.

ధనుంజయ్ తలపంకిస్తూ లేచి నిలబడి "థాంక్యూ మేడమ్...థాంక్స్‌ఫర్ యువర్ కోపరేషన్... మాకు అవసరం అనుకున్నప్పుడు మేముమిమ్మల్ని డిస్టర్బ్‌చేస్తూనే ఉంటాము" అనేసిబయటకునడిచాడు.మసకబారిన కళ్ళతో అతడివైపేచూస్తూ ఉండిపోయింది వైశాలి.

కనకం అనుమానంగా ఆమెనే చూస్తూ "చూడబోతే దీని ఖరీదు రెండువేల రూపాయలకి తక్కువ ఉండదు. ఇంత కాస్ట్‌లీ టాప్ ఉట్టి పుణ్యానికి నీకు కొనిపెట్టడానికి ఆమెకేమన్నా పిచ్చా?" అంది ఆరా తీస్తున్నట్లుగా. "అబ్బా... అమ్మా... నీకన్నీ సందేహాలే... ఆంటీకి నేనంటే ప్రాణం.అభిని, నన్ను ఒకేలా చూసుకుంటుంది. ఆ ప్రేమతోనే కొనిపెట్టింది.

దీనికిన్ని ఆరాలు, అనుమానాలూ అవసరమా! ఒక్కనిముషం ఉండు" అంటూ తన బ్యాగ్‌లోనుంచి ఓ ప్యాకెట్ బయటకు తీసింది సుష్మ.

ఏమిటా అని ఆసక్తిగా ఎదురుచూసింది కనకం. ఆ కవర్‌లోనుంచి బయటపడింది నిండా జరీ పనితనంతో మెరిసిపోతూ ఉన్న ఓ డిజైనర్ చీర. పాలపిట్ట రంగులో మెత్తని పాముకుబుసంలా, పట్టుకుంటే జారిపోతూ తళతళలాడుతున్న ఆ చీర అమాంతం కనకం మనసుని దోచేసుకుంది.

"అబ్బ! ఎంతబాగుందో! ఎవరిదే ఈ చీర"అంటూ ముచ్చటగా ఆ చీరని చేతిలోకి తీసుకుంది.

"ఎవరిదో అయితే మనింటికెందుకు తెస్తాను... నీకే..." అంటూ తల్లిచేతిలో చీరను తీసుకుని మడత విప్పి ఆమె భుజంమీదుగా వేసింది.

"అబ్బ! ఎంతబాగుందో! ఎవరిదే ఈ చీర"అంటూ

ముచ్చటగా ఆ చీరని చేతిలోకి తీసుకుంది.

"ఎవరిదో అయితే మనింటికెందుకు తెస్తాను... నీకే..." అంటూ తల్లిచేతిలో చీరను తీసుకుని మడత విప్పి ఆమె భుజంమీదుగా వేసింది.

"ఇంత ఖరీదైన చీరా! నాకా! ఎలా వచ్చింది? నువ్వు కొన్నావా? కొంటే డబ్బులెక్కడివి?" అనుమానంగా చూసింది కనకం. "సరేలే... నా దగ్గర డబ్బులే ఉంటే ఈ తిప్పలెందుకు? అయినా నీకు తెలియకుండా నాకు డబ్బులెవరిస్తారే... ఇది కూడా ఆంటీనే ఇచ్చారు.." అంది చీరతీసి తల్లిచేతుల్లో పెడుతూ.

"ఏమిటీ... సుహాసిని ఆంటీ ఇచ్చారా? ఇంత ఖరీదైన చీర నాకు ఇచ్చారంటే ఎందుకో నమ్మశక్యంగా లేదు. నీకు డ్రస్ ఇచ్చారంటే పోనీ అభిజ్ఞతో పాటు సరదాకి కొన్నారనుకోవచ్చును.

కాని, అసలు నాతో పరిచయమన్నా లేకుండా ఇంత ఖరీదైన చీర... నాకు ఇచ్చారంటే.. లేదు... నిజం చెప్పు! ఎక్కడిది..." నిలదీసింది కనకం చీర మీదనుంచి చూపు మళ్ళించుకోలేకుండానే.

క్షణంలో పదోవంతు కాలంలో దాన్ని పసిగట్టింది సుష్మ. అప్పటివరకు తల్లివేస్తున్న ప్రశ్నలకి, తీస్తున్న ఆరాలకి ఆమెలో ఏ కోశానైనా సంకోచం మిగిలిఉంటే అది కాస్తా తుడిచిపెట్టుకుపోయింది.

తల్లి ఆ చీరమీద మనసుపడిందని గ్రహించిన సుష్మ "ఏంటమ్మా? ఏదో ముద్దాయిని నిలదీసినట్లుగా ఏమిటా ఇంటరాగేషన్!

అది నిజంగా ఆంటీనే ఇచ్చారు. ఆ మధ్యన ఆంటీ పుట్టినరోజని అభిజ్ఞ తను దాచుకున్న పాకెట్ మనీతో ఆంటీకి చీరకొందామని షాపింగ్‌కి తీసుకెళ్ళింది. అభిజ్ఞకి ఈ చీర బాగా నచ్చి ఆంటీకోసం తీసింది. తీరా ఇంటికి పట్టుకెళితే ఆంటీ ఇలాంటి చీరలు కట్టుకోనని చెప్పేశారు. చీర ఎక్స్‌చేంజ్ చేద్దామని అభిజ్ఞ అనుకుంటే నేనే వద్దని వారించాను.

నీకు ఇలాంటి చీరలంటే ఇష్టమని నాకు తెలుసు కదమ్మా! అందుకే నీకోసం నేనే అడిగి తీసుకొచ్చాను. వీలున్నప్పుడు డబ్బులిచ్చేస్తాను అంటే ఆంటీ, అభిజ్ఞ కూడా వద్దని దెబ్బలాడారు. ఎప్పుడూ నిన్ను చూడకపోయినా ఆంటీ నిన్ను సిస్టర్‌లాగా భావిస్తున్నాను అని అన్నారు. నా అక్కచెల్లెలికి చీరపెట్టి డబ్బులడుగుతానా! అని చెప్పి ఈచీర నీకోసం పంపించారు.

ఈసారి నిన్ను వాళ్ళింటికి కూడా తీసుకురమ్మన్నారు. నీకు ఇంకా డౌట్‌గా ఉంటే అభికి ఫోన్ చేసి అడుగు కావలిస్తే..." అమాయకంగా చెప్పిన సుష్మని చూస్తే ఇక శంకించబుద్ధికాలేదు కనకానికి.

అదే కనుక ఆమె ఇంకా కఠినంగా వ్యవహరించి అభిజ్ఞకి ఫోన్ చేసి ఉంటే అసలు విషయం బయటపడి ఉండేది ఆ క్షణమే.

"అలాగా! ఎలాగైనా సుహాసిని గారి ఔదార్యమే వేరు. తన కూతురితో సమానంగా నిన్ను చూసుకుంటారని తెలిసినా, నన్ను కూడా స్వంత చెల్లెలిలాగా అనుకోవడమే నాకు వింతగా అనిపిస్తోంది.

నాకాయుష్షు, నాకారోగ్యం అనుకునేవాళ్ళున్న ఈరోజుల్లో ఇలాంటివాళ్ళున్నారంటే నమ్మశక్యం కాకుండా ఉంది... ఈసారి నన్ను ఆవిడదగ్గరకి తీసుకెళ్ళవే... నాకు ఆవిడని కలవాలని ఉంది..." చెప్పింది కనకం ఆ పాలపిట్ట రంగు చీర తన పసిడి దేహానికి ఎంతబాగాఅమిరిందో అద్దంలోపరీక్షించుకుంటూ.

"అలాగే..." చెప్పింది సుష్మ.

తల్లి అలా అంటుందే కాని, ఇల్లు వదిలి ఎక్కడికీ వెళ్ళదు. ఆ ఇల్లు, ఆ పరిసరాలు ఆమెకు దేవాలయంతో సమానం. భర్త ఒక ప్రైవేటాఫీసులో చిరుద్యోగి. కనకానికి సరదాలెక్కువ.

చాలీచాలని భర్తసంపాదనతో ఇలాంటిసరదాలేమీ తీరేఆస్కారంలేనందున సంసారాన్ని పొదుపుగానడుపుతూ అప్పుడప్పుడూ డబ్బులుదాచుకుని చిన్నచిన్న సరదాలు తీర్చుకుంటూ జీవితం గడుపుతోంది. కనకం భర్త శేషుకి భార్య సౌందర్యం అంటే మక్కువ. తనలాంటి బికారిని కట్టుకోవటం వలనే ఆమెకి కనీసకోరికలు కూడా తీరకుండాపోతున్నాయే అని మనసులో మథనపడతాడు.

భార్యకి విలాసవంతమైన జీవితం అందించలేకపోయినా కనీసం ఆమెను ప్రేమగా చూసుకుని, ఆమెకి కష్టం కలిగించకుండా ఉంటే చాలన్న ఉద్దేశ్యంతో ఇంట్లో ఉన్నంతసేపూ భార్య కొంగు విడిచిపెట్టకుండా తిరుగుతాడు.ఏ రాత్రీకూడా శేషు పెళ్ళాం పక్కన లేకుండా నిద్రపోలేదు. ఆమె అందాన్ని ఆస్వాదించనిదే అతడికి కంటిమీద కునుకుపట్టదు.

అనుక్షణం తనని అంటిపెట్టుకుని తిరిగే భర్తను చూసి ఒక ఆడదానిగా గర్వించినా ఎదుగుతున్న కూతురి మనసు మీద అది ఎటువంటి దుష్ప్రభావం

మరింత ఆచితూచి

ఒక్కసారే మూడు, నాలుగు సినిమాలైనా అవలీలగా చేయగల సామర్థ్యం రకుల్‌ప్రీత్‌సింగ్‌కు ఉంది. అదెలా సాధ్యం అని అడిగితే ముచ్చటగా నవ్వేస్తుంటుంది. తనకు సినిమాపట్లగల తపన, ప్రేమ అదే నంటుంది. ఇకమీదట సినిమాల ఎంపికలో మరింత ఆచితూచి అడుగులువేస్తుందట.

"ప్రస్తుతం చేతిలోగల సినిమాలను పూర్తిచేశాక కొంత విరామం తీసుకుని, మరింత నాణ్యమైన కథలు ఎంపికచేసుకుంటాను.

నాకు ఎంత బిజీగా గడిపితే అంత సంతోషంగా వుంటుంది. అప్పుడప్పుడు ఇంటికి వెళ్తూ, ఇంటి వంటలు రుచులు ఆస్వాదిస్తుంటాను. అలా బెంగ తీరిపోతుంది" అంటూ చెప్పుకొచ్చింది.





సెన్సేషన్

'ఆర్‌ఎక్స్100'తో ఏక్‌ధమ్‌న అదరగొట్టేసింది పాయల్ రాజ్‌పుత్. చిత్రపరిశ్రమలో ఒక్కసారిగా సెన్సేషన్ అయిపోయింది. నటనపై మోజుతో ఢిల్లీ నుంచి ముంబయి చేరింది.

ఆదిలో హిందీ సీరియల్స్‌లో నటించి, తర్వాత పంజాబీ సినిమాలకు షిఫ్ట్ అయింది.

"'ఆర్‌ఎక్స్ 100'కుముందు ఇక్కడ చాలా ఆఫర్లు వచ్చాయి కాని అవన్నీ అంతకుముందు నేను చేసిన పాత్రలవంటివే కావడంతో ఏదైనా కొత్తగా వుంటే బావుంటుందని ఆశపడ్డాను.అందుకే ఈ సినిమాను ఎంచుకున్నాను" అని తెలిపింది.



చూపిస్తుందో అని కనకానికి భయం. "సుష్మ పెద్ద దైంది. ఇక మీరు నాకు కాస్తదూరంగా మెసలితే మంచిది....రాత్రి పదికాకుండానే తనను అల్లుకుంటున్న భర్తని వారిస్తూ అంది కనకం ఆ రాత్రి.

"సుష్మ పెద్దదవడానికీ, మనం దూరంగా ఉండ డానికీ ఏమిటోయ్ సంబంధం?" ప్రౌఢ అందాలతో నిండా పూసిన మల్లెగుబురులా ఉన్న అర్ధాంగిని హత్తుకుంటూ అడిగాడు శేషు.

"సంబంధం ఎందుకులేదు... పెళ్ళీడుకొచ్చిన తనను పట్టించుకోవడం మానేసి అమ్మనాన్నలు ఇలా పగలు రాత్రి గదిలో తలుపులు మూసుకు కూర్చుంటే అది ఎంత అసహ్యంగా భావిస్తుంది మన లని. ఇన్నేళ్ళయినా ఆ యావ తగ్గలేదు... అని చీద రించుకోదూ!" అంది కనకం కాస్త కినుకుగా.

"ఎంతమాత్రం అనుకోదు... పైగా మన అనురాగాన్ని చూసి రేపు భర్తదగ్గర తానుకూడా ఎలా ఉండాలో నేర్చుకుంటుంది. అయినా సుష్మ పెళ్ళికి ఇప్పుడు తొందరేమొచ్చింది!

నా తల్లి చదువుల సరస్వతి. ఈ బీదవాడి ఇంట వికసించిన విద్యాకుసుమం. ఇంజనీరింగ్‌లో ఫ్రీసీటు తెచ్చుకుని, మంచిమార్కులతో పాసవుతున్న నా తల్లిని బంగారంలాంటి వరుడు కోరి వలచి పెళ్ళి చేసుకుంటాడు. ఇక నాకెందుకే దాని గురించిచింత" భార్యని విడిచిపెట్టకుండానే బదులిచ్చాడు శేషు.

"నేను మిమ్మల్ని ఇలా అన్నప్పుడల్లా ఏదో ఒకటి చెప్పి నానోరు మూయించడం మీకు అలవాటై పోయింది" కనకం కూడా భర్త కౌగిట్లో ఒదిగిపోతూ అంది మత్తుగా. వారి సాన్నిహిత్యాన్ని సుష్మ అపార్థం చేసుకోలేదు. పైగా సంతోషపడుతోంది.

కూల్ కో-స్టార్

తెలుగు, తమిళ చిత్రాల్లో ఇప్పటిదాకా నటించిన ధన్యా బాలకృష్ణ ఇప్పుడు మలయాళ పరిశ్రమలోకీ ప్రవేశించింది. నివిల్‌పాలి, నయనతారలతో కలిసి నటిస్తున్నది. వీళ్ళిద్దరితో కలిసి పనిచేయడం థ్రిల్లింగ్‌గా వుందంటున్నది.

"ఇంతకుముందు మలయాళంలో నాకు కొన్ని ఆఫర్లువచ్చాయి కాని దేనికీ సంతకాలు చెయ్యలేదు. వేచి చూసినందుకు విలువైన అవకాశం లభించింది. నయనతారతో కలిసి ఇంతకుముందు ఓ తమిళ సినిమాలోనూ నటించా. తను కూల్ కో-స్టార్" అంటూ ప్రశంసించింది.



ఉత్తరాదిపై చూపులు

సైకాలజీలో డిగ్రీచేసి, మోడలింగ్‌తో గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూనె పోరి రిద్ధికుమార్ 'లవర్'తో దక్షిణాదికి పరిచయం అయింది.

మోడలింగ్ చేస్తూ,నటనలో శిక్షణ తీసుకోవాలనుకుందట కాని, అనుకోని అవకాశంతో సినీ సెట్స్‌లోనే పాఠాలు నేర్వనారంభించానంటున్నది.

దక్షిణాదికి చేరినా రిద్ధికుమార్ చూపులన్నీ మాత్రం ఉత్తరాదివైపే ఉన్నాయి.

సినీ నేపథ్యం లేనివాళ్ళు అనేకమంది దక్షిణాదిలో నటించి, ఆపైన ఉత్తరాదికి వెళ్ళారు కదా అంటుంటుంది రిద్ధికుమార్.

తన సమీప బంధువులలో చాలామంది భార్యలని పట్టించుకోని భర్తలని, భర్తలకి విలువనివ్వని భార్యలని చూసింది ఆమె. కాని అందుకుభిన్నంగా తల్లే ప్రాణంగాభావించి ఆమెకోసం తపించే తండ్రి, భర్తే సర్వస్వం అని తలపోస్తూ అనుక్షణం అతడికి ఆనందాన్నిచ్చేందుకు పాటుపడే తల్లి... అంత అన్యోన్యమైన వారినిచూస్తే ఆమెకుకొంచెం గర్వంగా ఉంటుంది.

కనకానికి ఇల్లే ప్రపంచం. బాహ్యప్రపంచంతో ఆమెకున్న సంబంధాలు తక్కువ. కంప్యూటర్ అంటే ఏమిటో... ఇంటర్‌నెట్‌కి అర్థం ఏమిటో ఆమెకి ఇంతవరకు తెలియదు. హోదాతో సంబంధం లేకుండా ప్రతివాడి చేతిలోనూ హస్తభూషణంగా భాసిస్తున్న స్మార్ట్‌ఫోన్ ఆమెకి లేదు. ఆమెకే కాదు శేషుకి కూడా లేదు. కూతురు ముచ్చటపడితే ఆరునెలలకోసారి ఫోన్ మార్చే అలవాటున్న ఒక కొలీగ్ దగ్గర సెకండ్ హ్యాండ్ ఫోన్ ఒకటికొని ఆమెకి ఇచ్చాడు.

ఈ రోజుల్లో ఇలాంటివాళ్ళున్నారా! అని ఆశ్చర్యపోయే వాళ్ళకు కనకం ఒక నమూనాగా కనిపిస్తుంది. మోడ్రన్ టెక్నాలజీ మానవ జీవితంలో ఎంతగా ముడిపడిపోయిందో ఎరుగని ఒక అజ్ఞానానికి నిదర్శనం కనకం.

అందుకే అన్ని సిస్టమ్స్, బ్రాడ్ బ్యాండ్ ఇంటర్‌నెట్ కనెక్షన్ అన్నీ ఉన్న అభిజ్ఞ ఇంట్లో కూతురు ఉండిపోతాను అని చెప్పినప్పుడు ఏ అభ్యంతరమూ చెప్పకుండా ఆమె చదువుకి సహకరిస్తోంది.

ఇలాంటి చదువులతల్లి తమలాంటి పేదకొంపలో పుట్టడమే ఒక వరం. ఆమె చదువుకి అవసరమైన ఆధునికసౌకర్యాలను తామెటూ అమర్చిపెట్టలేరు.

కనీసం అవన్నీ ఉన్న ఒక స్నేహితురాలి ఇంటికి వెళ్తానని అన్నప్పుడు తాము అడ్డుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. అలా అడ్డుకోవడం ఆమె ప్రగతిని నిరోధించడమే అని అనుకున్న కనకం ఏనాడూ ఆమెని వారించదు. తల్లి తనమీద పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడే దిశగా సుష్మ ఆలోచనలున్నాయోలేదో... ఆ భగవంతుడికే ఎరుక.

'హమ్మయ్య! ఇవాళ్టికి గండం గడిచింది. తల్లికి అనుమానం కలగకుండా విషయాన్ని మానేజ్‌చేసింది' అనుకుంది సుష్మ నిశ్చింతగా గుండెలమీద చేతులు వేసుకుంటూ. ఆధునిక విజ్ఞానాన్ని వినాశానికి వాడుకుంటున్న తనకూతురి మేధస్సు కనకానికి తెలిసే అవకాశమే లేదు. మనసులో పురుడుపోసుకుంటున్న భయంకరమైన ఆలోచనలు తెలియని కనకం కూడా అదే నిశ్చింతతో భర్త గాఢ పరిష్వంగంలో సేదతీరుతోంది లోపల.

"ఏంటమ్మా... రెండురోజులుగా చూస్తున్నా... అదోలాఉంటున్నావు?ఒంట్లో బాగాలేదా?" నిర్లిప్తంగా ఎటోచూస్తూ కూర్చున్న తల్లిని ప్రశ్నించింది అభిజ్ఞ.

ఒక్కసారిగా ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చిన సుహాసిని "ఏం లేదురా అభీ... నే బాగానే ఉన్నాను" అంది తడబాటుని కప్పిపుచ్చుకుంటూ.

ఇంకా ఉంది

« హెల్త్ బిట్స్ »



Courtesy :READER'S DIGEST

మెదడుకు మేలు

పశువులు తినే గడ్డిని 'మేత' అంటారు. ఆ 'మేత' వంటివి పశువులకేకాదు మనుషులకూ మేలుచేస్తాయి. ముఖ్యంగా మెదడుకు మేలుచేసేవి శాకాహార పదార్థాలేనంటున్నారు. అందునా ఆకుకూరలు, గుమ్మడి వంటివి మరింత మేలుచేస్తాయి.

గుడ్డుకూడా కొంతవరకు బానే వుంటుంది. ఈ ఆకుకూరల్లో లభించే ల్యుటిన్ అనే పదార్థంవల్లనే మెదడు చాలా చురుకుగా వుంటుంది.

ఈ విషయంమీద ఇరవై ఐదునుండి నలభై ఐదేళ్ళ మధ్య వయసు వారిమీద పరిశోధన చేశారు.

వయసుతో మెదడు మందగిస్తుందనే నమ్మకం అందరికీ వుంది. ఆ విషయం దృష్టిలో పెట్టుకుని చేసిన పరిశోధన అది.

అయితే వయసు నలభై ఐదుకి చేరుతున్నా శాకాహారం. అందునా ఆకుకూరలు విరివిగా తినేవారికి, చిన్నవయసులో వున్న మాంసాహారులకన్నా మెదడు చురుకుగా వుండటాన్ని గమనించారు.

ఒక విషయం మీద దృష్టి కేంద్రీకరించే నైపుణ్యం, జ్ఞాపకశక్తి మెరుగుదలకు ల్యుటిన్ సహాయపడుతుంది. అది ఆకుకూరలలో బాగా లభిస్తుంది. ◆

వినికిడి తగ్గి

చాలామంది పెద్దలు ఏదో ఒక రకమైన ప్రమాదానికి గురవుతుంటారు. అది ఇంటిలోనా లేక వీధుల్లోనా అనేది పక్కనపెడితే ఆ ప్రమాదాలకు గురవటానికి కారణం వారిలో తగ్గిన వినికిడి అంశం. వయసుతో కొంచెం సమస్య వస్తుంది.




వీధిలోకి వెళ్ళినప్పుడు కార్లు కొట్టే హారన్ సరిగ్గా వినపడదు.ఒకవేళ పక్కవారు హెచ్చరికగా చెపుతున్నా సరిగ్గా వినిపించుకోలేరు.ఫలితంగా తమ ఇష్టం వచ్చిన రీతిలో నడుస్తూ గాయాలపాలవుతున్నారు.పైగా ఇటువంటి ప్రమాదాలకు గురవటం సరదాగా పదిమందితో కలిసివున్నప్పుడే అధికంగా వుంటున్నది.

నలుగురు కలిసి ఆటలు ఆడుతుంటే,వారు సృష్టిస్తున్న ధ్వనివల్ల పెద్దలకు ఇతర ప్రమాదకర హెచ్చరికలు వినలేని పరిస్థితి వస్తుంది. సైకిల్ బెల్ సరిగ్గా వినపడదు. ఇటువంటి వాటివల్ల ప్రమాదాలకు గురవటంకన్నా, వినికిడి మందగిస్తున్నదని అనిపించగానే చెవి పరీక్షకు వెళ్ళి అవసరమైతే మొహమాటం పక్కన పెట్టి ధ్వని బాగా వినిపించేందుకు సహకరించే మిషన్ ఏర్పాటుచేసుకోవటం మంచిది. ◆

అతిగా రుద్దకూడదు

దంతాలు అందంగా, తెల్లగా మెరుస్తూ కనపడేలా వుండాలనుకోవటం మంచిదే. అయితే అందుకోసం దంతాలను అతిగా తోమటం మంచిది కాదు.

దంతాలు వంటపాత్రలవంటివి కావు,ఎంత గట్టిగా తోమితే అంత గొప్పగా మెరవటానికి.



Courtesy :HEALTH & NUTRITION

దంతాలమీద రక్షిత పొరలుంటాయి. ఆ పొరలు తొలగిపోయాయా! ఇక దంతపోటు మొదలవుతుంది. కాబట్టి దంతాలను తోమటంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. దంతాలను మెత్తటి బ్రష్‌తో, నెమ్మదిగా తోమాలి. బలంతో రుద్దితే చిగుళ్ళు దెబ్బతింటాయి. దంతంపైనవుండే ఎనామిల్ పొర దెబ్బతింటుంది.

ఆమ్లాలు అధికంగా కలిగిన కోలాలాంటి డ్రింక్స్ తాగిన వెంటనే బ్రష్ చెయ్యవద్దు. నీటితో పుక్కిలించి ఆమ్లప్రభావం పోయిన తర్వాత బ్రష్ చేయాలి.

బ్రష్‌ని గుండ్రంగా పైకి,కిందికి కదిలిస్తూ వాడండి. దంతాల సమస్యలను తగ్గించుకోండి. ◆

హిస్ట్రక్టమీ వద్దు

ఇటీవలి కాలంలో వైద్యులు చెప్పటం ఆడవారు ఒప్పుకోవటం జరుగుతున్న ఆపరేషన్ హిస్ట్రక్టమీ. గర్భసంచీ తొలగింపుతో నష్టంలేదు, పిల్లలు పుట్టటం ఆపుకున్న తర్వాత గర్భసంచితో పని ఏముంది! అని



Courtesy : VANITHA

వైద్యులు నచ్చచెపుతున్నారు. అనారోగ్యపు బాధ భరించలేక ఆడవారు సరేనంటున్నారు.

ఎవరైనా కొందరు ఆడవారు గర్భసంచి తొలగింపును వద్దు అంటే అలా వదిలేస్తే ఆ భాగంలో క్యాన్సర్ వస్తుందని భయపెడుతుంటారు కొందరు వైద్యులు. ఐతే అందులో అంతగా నిజం లేదంటున్నాయి అధ్యయనాలు.నిజానికి గర్భసంచి తొలగింపు తర్వాతే అనారోగ్యాలు పెరుగుతున్నాయి. హిస్ట్రక్టమీ ఆపరేషన్ తర్వాత త్వరగా మరణిస్తున్నారు.

గర్భసంచీ తొలగింపు ఆపరేషన్ చేయించుకున్న వారిలో గుండెజబ్బు సమస్యలు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌వంటివి మిగిలినవారిలోకన్నా రెట్టింపుగా కనిపిస్తున్నాయి.అదే విధంగా 'పార్కిన్‌సన్ డిసీజ్' అవకాశాలు కూడా పెరిగాయి. అత్యవసరమైతే తప్పించి గర్భసంచి తొలగింపు వద్దేవద్దన్నది వారి సూచన. ◆

మీకు తెలుసా!

శాకాహారులలో గుండె జబ్బులు తక్కువ. కాయగూరలు మాత్రమే ఆహారంగా తీసుకునేవారిలో గుండె జబ్బులవల్ల మరణం 40 శాతం తక్కువ.

రక్తనాళ సమస్యలు, జబ్బులు 40 శాతం తక్కువ. హైపర్‌టెన్షన్ ముప్పై నాలుగు శాతం తక్కువ.

శరీర బరువు స్థిరంగా వుండటానికి, టైప్ 2 డయాబెటిక్ సమస్య తక్కువకు కూడా శాకాహారమే సహాయపడుతుంది.

రెండువైపులా పదునున్న కత్తి వంటిది మాట. మాటలు శక్తివంతమయినవి. అవి సరళంగా ప్రయోగిస్తే మనుషుల్ని దగ్గరచేస్తాయి. పరుషంగా వాడితే మనుషులమధ్య ఎడం పెంచుతాయి. మనసులను గాయపరుస్తాయి.

అందుకే కాలుజారినా పరవాలేదు కాని, మాట జారకూడదన్న నానుడి వచ్చింది మన ప్రాంతంలో. మాటల్లో దేన్ని ఎక్కడ ఉపయోగించాలో అక్కడ ఉపయోగించటం ఒక గొప్ప కళ. ఆ కళలో నిష్ణాతులుగా తయారుచేసేందుకు శిక్షణ ఇచ్చే సంస్థలు వున్నాయి. అయితే మాటలను సందర్భోచితంగా ప్రయోగించటం మాత్రమే సరిపోదు.

మంచి మాట

'ఆలోచన ముందు, మాట తర్వాత' అనేది మన పెద్దలుచెప్పే సూత్రం. సందర్భం గుర్తించి మాట్లాడటమనేది జీవితంలో చాలా చిన్న వయసులోనే నేర్పే యత్నం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేస్తారు. పలు సందర్భాల్లో హెచ్చరికలు చేస్తారు. కాని వాటిని గుర్తుపెట్టుకుని ఆచరించేవారు తక్కువ.

మనిషి తత్వం తన మాటే ఫైనల్ అవ్వాలనేదే. అందుకే ఠక్కున మాట్లాడతారు. అవతలివారి మాట పూర్తవకుండానే వెంటనే మాట్లాడాలనే తాపత్రయం చాలా సందర్భాల్లో కొంప ముంచుతుంటుంది.

ఎదుటివారు చెప్పడం పూర్తయితేగాని వారి అభిప్రాయం, ఆలోచన అర్థం కాదు. అలా అర్థం చేసుకోకుండానే వెంటనే జోక్యం చేసుకోవటంవల్ల వారిని అగౌరవపరచటమేకాదు, వారి అభిప్రాయానికి భిన్నమైన మాటలు మనం మాట్లాడే ప్రమాదముంటుంది. విమర్శ తీసుకోవటంలో కూడా చాలామంది ఇటువంటి తొందరపాటు చర్యలే చేస్తారు.

ఎదుటివారి నోటినుండి ఒక చిన్న భిన్నమైన అభిప్రాయం రాగానే వెంటనే మీదపడి కరిచినట్టుచేస్తారు. వారి భిన్నమైన అభిప్రాయం తమను కించపరిచేది అనిగాని, ఆ అభిప్రాయం వ్యక్తిగత విమర్శగా తీసుకున్నాగాని మాటలకు అర్థాలు మారిపోతాయి.

నిజానికి అవతలివారు వెలిబుచ్చే భిన్నమైన అభిప్రాయంవల్ల పోయేదేమీలేదు.కాని మన ఆలోచనకన్నా గొప్ప ఆలోచనలేదని, అదే అందరూ అంగీకరించాలని అనుకుంటే ఇక మాటలు తూటాలుగా వుంటాయి. అటువంటి మనస్తత్వంగలవారు వెనువెంటనే ఎదురుదాడికి దిగుతారు. అసలు నాగురించి నీకేం తెల్సు.

నా అభిప్రాయాలను ఇతరులు ఎంతగా గౌరవిస్తారో నీకేం తెలుసంటూ ఎదురు ప్రశ్నలు వేస్తారు. ఇటువంటి ప్రశ్నలకు ఎదుటివారు అదే స్థాయిలో సమాధానం చెప్పేసరికి అసలు సమస్య పక్కకుపోయి వ్యక్తిగత అంశాలమీదికి వెళతాయి. సంభాషణ కాస్తా వాదనగా, వాదన పోట్లాటగా స్థాయి పెరిగి చివరికి ఇద్దరు ముఖాలు చూసుకోలేని పరిస్థితి వస్తుంది.

చక్కగా మాట్లాడుకుందాం రండి

సందర్భాన్నిబట్టి స్పందించకపోవటం, కొన్నిరకాల మాటలను వాడకుండా ఉండటం గొప్ప కళ.

ఈ కళలో ఆరితేరకపోతే చాలామందిని నొప్పించే వాగుడుకాయగా మిగిలిపోతారు. సందర్భానికి తగిన మాటలవసరం.మాట్లాడకూడని సమయంలో మాట్లాడే మాటలు మానవ సంబంధాల్ని దెబ్బతీస్తాయి.



Courtesy : GRUHSHOBHA

ఆలోచన ముఖ్యం

ఎవరయినా ఎంతమందితో శత్రుత్వం పెట్టుకోగలరు. జీవితంలో చాలావరకు రాజీపడుతుంటాం. ఆ రాజీ అనేది పదాల దగ్గర పడాలి. మన అభిప్రాయాన్ని నిర్దిష్టంగా అవతలివారిని మరీ అంతగా నొప్పించకుండా చెప్పటం నేర్చుకోవటం అవసరం.

ఎదుటివారి మాటల్లో వాస్తవం వున్నప్పుడు వ్యక్తిగత ప్రతిష్ఠకు పోకుండా, అహం వదిలి అంగీకరిస్తూ మాట్లాడగలగటం చాలా మంచిది.

ఎలా మాట్లాడాలి

తాను చూసిన లేదా తెలుసుకున్న విషయం చెప్పాలని ఎంతో ఉత్సాహంగా వస్తారు. అలా వచ్చిన వారు చెప్పదలచుకున్నదాన్ని పూర్తిగా చెపుతుండగానే "ఓస్... ఇదేనా... నేను ఇంతకుముందే చదివాను, ఎవరో ఎప్పుడో చెప్పారు" అని చెప్పటం అంత మంచి అలవాటు కాదు.

ఎదుటివారు చెపుతున్నదాన్ని 'బాగుందే' అని అంగీకరిస్తే మాటలు బాగా ముందుకు వెళతాయి.


Courtesy : WOMAN'S ERA

వాదనలో ఎవరో ఒకరే గెలుస్తారంటారు. కాని కొన్నిరకాల సంబంధాల్లో వాదనలో ఎవరూ గెలవరు. అటువంటి సంబంధం గలవారితో మాటలు మరింత జాగ్రత్తగా వుండాలి. కొన్నిరకాల పదాలను వారిమీద ప్రయోగించనేకూడదు. ఆ క్షణంలో గెలవటమే ప్రాధాన్యతా! లేక దీర్ఘకాల సంబంధం పెంచుకోవటం ముఖ్యమా! అనేది తేల్చుకోవాలి.

ఇతరులతో విభేదిస్తున్నప్పుడు మాటల విషయంలో మరెంతో జాగ్రత్తగా వుండాలి. మనసుకు ఏదిపడితే అది వెంటనే చెప్పటం ఆ సమయంలో కూడదు. ఆలోచించి మాట్లాడాలి. ఆచితూచి విభేదించాలి. ఆలోచించకుండా వదిలే తొలి మాట చాలా పదునుగా, నేరుగా గుచ్చుకునేలా ఉంటుంది.

అలాకాక ఆలోచించి చెప్పేటప్పుడు అవతలివారు అంగీకరించే రీతిలో మాట్లాడగలుగుతారు "నువ్వు చెప్పింది నిజమే. నీ ఆలోచన మంచిదే" అని ముందుగా వారికి అనుకూలంగా మాట్లాడి-

"అయినా నువ్వు చెప్పినదానికన్నా మెరుగయిన పరిష్కార మార్గం వెతికిచూద్దాం, అది దొరక్కపోతే నువ్వు చెప్పిందే చేద్దాం"అనే మాటకు ఎంత విలువ వుంటుందో అర్థం చేసుకోగలరు.

ఎదుటివారిని మెచ్చుకోగలిగిన మానసిక శక్తి లేని వారితో స్నేహం చెయ్యరు ఎవ్వరూ! ఎదుటి వ్యక్తి చెప్పిన విషయం లేదా పేల్చిన జోక్ మీరు గతంలో విన్నదే అయివుండవచ్చు. కాని ఆ క్షణంలో బాగుందని ఒక చిరునవ్వు చిందించటంలో లేదా మిగిలిన వారితోకలిసి ఆ జోక్‌ని ఆనందించటం మంచిదా!

లేక నలుగురిలో "ఇది కూడా ఒక జోకేనా" అని ఎదుటి వారి గాలి తియ్యటం మంచిదా! అనే విషయం ఒక్కసారి ఆలోచిస్తే ఎటువంటి మాటలు ఎక్కడ, ఎప్పుడు ప్రయోగించకూడదన్నది అర్థమవుతుంది.

అదే విధంగా వయసుమళ్ళినవారిని నిర్లక్ష్యం చెయ్యటం చాలామంది చేస్తుంటారు. వారి మాటలకు అస్సలు విలువ ఇవ్వరు. ఇది తమ సాటి వయసు వారితో కూడా చేస్తారు కొందరు. భార్యాభర్తల్లో మాట్లాడితే వారి బంధం బలహీనపడుతుంది. ఇది తోడబుట్టినవారితో కూడా కూడని పద్ధతి.

భద్రతాభావం

చాలామందికి చాలా కష్టంగా అనిపించే విషయం కష్టంలో వున్నవారిని పలకరించటం. బాధను పంచుకునే మాటలు చెప్పటం చాలా కష్టం.

ఆసుపత్రిలో వున్న రోగిని చూసేందుకు వెళ్ళిన వారికి గుండెధైర్యం ఇచ్చే మాటలు చెప్పరు. లేదా చాలామంది అటువంటి రోగాలు గతంలో ఎవరికి వచ్చింది, వారికి ఎటువంటి ఇబ్బందులు వచ్చింది, చనిపోయిందివంటి మాటలు మాట్లాడతారు.

ఇంతకన్నా అన్యాయం మరొకటి ఉండదు. అదే విధంగా తనకు ఎదురైన ఇబ్బందులకు బాధతో గట్టిగా మాట్లాడుతూ, కోపంతో వస్తువులు విసిరేస్తున్న స్నేహితుడు లేదా బంధువును ఎలా పలకరించాలో కూడా తెలియదు చాలామందికి.

అటువంటి వారు కోరుకునేది భావోద్వేగ మద్దతు. అది వదిలి "నువ్వు చేసిన తప్పులవల్లనే అటువంటి పరిస్థితి వచ్చిందని", "చేతులారా చేసుకున్నావు అనుభవించు" అనే మాటలద్వారా అవతలివారిని ఎంత కష్టపెడుతున్నామో అర్థంచేసుకోరు.

కోపంలో వున్నవారిని ఆ పరిస్థితిలోనుండి బయటకు తీసుకురావటం తెలియకపోగా వారిమీద మరింత కోపం ప్రదర్శించటం అనేది చాలా పెద్ద తప్పు. ఆ సమయంలో వారి బాధను బయటకు రానివ్వాలి. ఎటువంటి అడ్డంకీ లేకుండా గుండెలో గూడుకట్టుకున్న బాధ బయటపడేలా చేయాలి.

ఆ సమయంలో మాటలు అనవసరం. ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలి. "నేనున్నా" అనే భద్రతా భావం స్పర్శతో అందించగలగాలి.

మాటకు మాటనేది సంబంధాలను దెబ్బతీస్తుంది. అవతలివారి మాటలను, వారి పరిస్థితులను అర్థం చేసుకుంటే సమస్యలు తొలగిపోతాయి. ఆత్మీయత పెరుగుతుంది. కొన్నిరకాల అంశాలను అసలు చర్చలోనికి రానివ్వకుండా చూసుకోవటం అవసరం.

కె.అర్చన

అర్హత

శ్రీమతి రాఘవ.టి

ఆకాశంలో చంద్రుడు పుత్తడి వెన్నెల కురిపిస్తూ కళకళలాడుతున్నాడు. అతన్ని తాకాలని సముద్రుడు ఎగిసిపడుతున్నాడు.

విశాఖపట్నం... మహారాణిపేటలో ఓ ఇంటి మేడ మీద బాల్కనీలో స్టాండ్ ఉయ్యాలలో వెనక్కి వాలి కళ్ళు మూసుకుని కూర్చున్న వాసంతి మనసు ఆ చల్లదనాన్ని ఆస్వాదించలేకపోతోంది. నెమ్మదిగా ఊగుతున్న ఉయ్యాల, వీస్తున్న పిల్లగాలి ఆమెకి ఎలాంటి ఉపశమనాన్నీ ఇవ్వలేకపోతున్నాయి.

మధ్యలో కళ్ళుతెరిచి పక్కనే టీపాయ్ మీద వున్న వీణకేసి దిగులుగా చూస్తోంది వాసంతి.

తెగిన తీగలతో ఆ వీణకూడా అంతే దిగులుగా వాసంతికేసి చూస్తోంది.

వాసంతి పదో ఏట ఆ వీణ ఆమెతో కరచాలనం చేసింది. పుష్కరం పాటు... ఇద్దరూ ప్రాణస్నేహితుల్లా మెలిగారు. ఎన్నో రివార్డులు, పురస్కారాలు స్వీకరించారు.మద్రాసు ఐ.ఐ.టిలో బి.టెక్‌లో సీట్ లభించినా ఆమె కళాసాధనకి ఆటంకం ఏర్పడలేదు. వీణ కూడా ఆమెతోకలిసి మద్రాసులో మకాంపెట్టింది.

చదువు పూర్తయ్యాక పెళ్ళిచూపుల్లో ఆమె వీణా వాద్య నైపుణ్యానికీ, స్వరాలతో ఆమె చేయించిన నాట్యానికీ ముగ్ధులయిన మగపెళ్ళివారు మరో మాట లేకుండా సంతోషంగా తక్షణమే పెళ్ళి కుదుర్చుకున్నారు. పెళ్ళి రిసెప్షన్‌లో పెళ్ళి కూతురి వీణ కచేరీ స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది.

భర్తవెంట అమెరికా ప్రయాణమయ్యింది వాసంతి. తన వస్తువులతోపాటే వీణని కూడా అతి జాగ్రత్తగా ప్యాక్ చేయించింది.

"కొత్త కాపురపు లగేజ్ ఎక్కువగా ఉంది. అవన్నీ తప్పనిసరి, వీణ ఒక్కటే ఎక్సెస్.

ఎయిర్‌పోర్ట్‌లో ఎక్సెస్ లగేజ్‌ని రిజెక్ట్ చేస్తారు. తర్వాత తీసుకెళ్దామ"ని వాసంతికి నచ్చచెప్పి వీణని ఆమె పుట్టింటిలోనే వదిలేయమన్నాడు రాజేష్.

మనసులో ఎంత బాధగా వున్నా...కొత్తపెళ్ళికూతురు భర్త మాటని పాటించక తప్పలేదు. అమెరికాలో రాజేష్ తనతో ఉద్యోగప్రయత్నాలు చేయిస్తుంటే.... "మీ సంపాదన బాగానే ఉంది కదా.. నేను ఉద్యోగం చెయ్యాల్సిన అవసరంలేదుమనకి.

పైగా నాకు ఉద్యోగంకంటే ఆర్ట్ మీద ఇంట్రెస్ట్ ఎక్కువ. ఇక్కడ వీణాస్కూలు పెడతాను. మన సంగీతంపట్ల ఇక్కడ వాళ్ళకీ ఇంట్రస్ట్ ఎక్కువే. పిల్లలు పుట్టాక వాళ్ళ పెంపకం కూడా నాకు తేలిక అవుతుంది" అంది వాసంతి.

"బి.టెక్ చదివింది వీణపాఠాలు చెప్పుకోవటానికా?" వెక్కిరింతగా నవ్వాడు రాజేష్. అతని వెటకారానికి తెల్లబోయింది వాసంతి. రాజేష్ ఇంకా ఇలా అన్నాడు. "ఇండియాలో ఆడ పిల్లకి వంటలతోపాటు సంగీతం నేర్పించటం, పెళ్ళిచూపుల కోసం ఓ ఆనవాయితీ. ఆ కాసేపు అదో స్పెషల్





ఆకర్షణ. అంతే! అంతకంటే ప్రత్యేకత ఏమీ లేదు. వీణ స్కూలు పెట్టుకుంటే నీకు ఖర్చులు కూడా గిట్టుబాటు అవవు. సంగీతం,సాహిత్యం అంటూ పైత్యపు ధోరణి వదిలిపెట్టి చక్కగా ఉద్యోగం చెయ్యి. మనకి కావలసినంత డాలర్ల పంట దొరుకుతుంది''

పెళ్ళికి ముందు తనని ఆకాశానికి ఎత్తేసిన రాజేష్... పెళ్ళయ్యాక బిజినెస్ మాట్లాడుతుంటే భరించలేకపోయింది వాసంతి. "డబ్బే జీవిత సర్వస్వమా?'' రోషంగా అడిగింది.

"ముమ్మాటికీ... నేను నీ సంగీతానికి మురిసిపోయి చేసుకోలేదు నిన్ను. ఇక్కడ ఇద్దరం కలిసి బోలెడు సంపాదించి ఇండియాలో... మహారాజ సౌకర్యాలతో... కోటీశ్వరులుగా బ్రతకాలి.

మన గురించి అందరూ గొప్పగా చెప్పుకోవాలి. పేకలో జోకర్‌లాంటిది ఆర్ట్. వీణ ఆలోచనలకి విడాకులిచ్చి ఉద్యోగంలో చేరు...'' అనేసి తన రూమ్‌లోకి వెళ్ళిపోయాడు రాజేష్.

చలనరహితంగా చాలాసేపు అలానే కూర్చుండిపోయింది వాసంతి.రాజేష్ శాసనాన్ని అమలు పరచక తప్పలేదు. ఇన్నాళ్ళుగా తనలో ప్రోదిచేసుకున్న మహారాణి గుణం జావగారిపోతున్నట్లు అనిపిస్తోంది. ఆ తర్వాత రెండుసార్లు... ఇండియా వచ్చినా రాజేష్ డ్రాఫ్ట్‌చేసిన బిజీషెడ్యూల్‌లో... చుట్టంచూపుగా పుట్టింటికివచ్చినా వీణనిముట్టుకోలేకపోయింది వాసంతి.

పది సంవత్సరాల తర్వాత... తమ ఇండియా విజిట్లో... అనుకోకుండా కంపెనీ తరపున కాన్ఫరెన్స్‌కి రాజేష్ చెన్నై వెళ్ళాల్సిరావటంతో, మూడురోజుల పాటు స్వేచ్ఛా విహంగంలా బతకొచ్చని పుట్టింటికి వచ్చింది వాసంతి.

ఆత్రంగా వీణ పెట్టె తెరచి వీణని బయటికితీసి, తప్పిపోయిన బిడ్డని హత్తుకున్నట్టుగా తనివితీరా తడిమి తడిమి చూసుకుంది. అక్కడ ఉన్న టవల్ పెట్టి దుమ్ము శుభ్రంగా దులిపింది.

కొద్దిగా నూనె పట్టించి వదులైన తీగలని బిగిస్తుంటే... ఫట్‌మంటూ రెండు తీగెలు తెగి వాసంతి బుగ్గకి గుచ్చుకున్నాయి. కాసేపు వీణని మీటి... సేద తీరుదామనుకుంటే ఇలా జరిగినందుకు దిగాలు పడింది వాసంతి. తీగెలు మార్పిద్దామంటే... ఆరోజు ఆదివారం.. షాపులు ఉండవు.

రాత్రి బాల్కనీలో కూర్చుని బాధపడుతున్న వాసంతి కళ్ళు మూసుకుని పడుకుంది.

"నీ మానసిక వ్యధకి నీ స్వయంకృతాపరాధమే కారణమేమో...'' ఎక్కడినుంచో ఏదో స్వరం ప్రశ్నిస్తోంది. "నా అపరాధం ఏమీ లేదు...''

"ప్రతి మనిషీ తన అంతరాత్మకి జవాబుదారీ. స్థిమితంగా ఆలోచించు నీకే జ్ఞాపకం వస్తుంది...'' తర్వాత మాటలు వినిపించటం ఆగిపోయింది.

ఉలిక్కిపడి లేచింది వాసంతి. చుట్టూ చూసింది. ఎవరూ లేరు. అంతా తన భ్రమ. 'నేను తప్పు చెయ్యటమేంటి? గాడిదగుడ్డు' అనుకుంటూ... నెమ్మదిగా లేచి వీణని పెట్టెలో పెట్టి గదిలోకి వచ్చింది...

ఎదురుగా షోకేస్‌లో వయ్యారంగా నిలబడ్డ ఒకనాటి మొమెంటోని చూడగానే... చెంప చెళ్ళుమన్నట్టు అదిరిపడింది.

శక్తి మొత్తం హరించుకుపోయినట్టు సోఫాలో కూలబడింది. మనసు గతంలోకి పరుగు తీసింది.... పాతికేళ్ళ క్రితం... శాస్త్రిగారి దగ్గర వీణ నేర్చుకోవటానికి చేరింది వాసంతి.

విద్యార్థులలో ఆయన కూతురు కస్తూరి కూడా

వుంది. 'స్పర్థయా వర్ధతే విద్యా' అన్న సూక్తిని నిజం చేశారు ఇద్దరూ. అందరిలోనూ మేటిగా నిలబడటానికి పోటీ పడేవారు. ధనవంతురాలైన వాసంతికి విద్యలో నైపుణ్యం వున్నా, గురువుగారి మీద ఉండవలసిన భక్తి మాత్రం లేదు.. జీతానికి పనిచేసే ఉద్యోగిలా ఆయనని ట్రీట్ చేసేది.

నెమ్మదిగా చిన్నచిన్న కచేరీలు చెయ్యటం మొదలయ్యింది. డిస్ట్రిక్ట్ లెవెల్ పోటీలతో పాటు, దేవుళ్ళ ఉత్సవాలలోనూ, త్యాగరాజ ఆరాధనోత్సవాల్లోనూ శాస్త్రి గారి శిష్యుల ప్రోగ్రామ్ ఉండేది.

కానీ... ఫలితం ఏంటంటే వాసంతిలోని రజో తామస గుణాలు ఆమెని పక్కకి తప్పించి... సత్వ గుణంతో పాటు చెరగని చిరునవ్వు, పనిపట్ల ఏకాగ్రత వున్న కస్తూరిని ముందు నిలబెట్టేది... బహుమతులూ, ప్రశంసలూ ఆమెకే దక్కేవి.

ఆ కోపం వాసంతి మనసులో ఈర్ష్య, అసూయ స్టేజ్ మీదికి పరిగెత్తింది.

షాల్‌కప్పి, గాజుపెట్టెలో తాపడం చేసిన చిన్ని వెండి వీణతో పాటు పదివేల రూపాయల బహుమతి వాసంతికి అందించారు నిర్వాహకులు. కస్తూరి స్టేజ్ మీదికి వచ్చి అభినందించింది. 'ఈసారి నేను గెలిచాను' అన్నట్టు గర్వంగా కస్తూరికేసి చూస్తూ ఆమెకి బహుమతి చూపించింది వాసంతి.

"ఇక్కడ మాస్టారి రాజకీయం పనిచెయ్యలేదు. నా టాలెంట్ గుర్తింపబడటంతో పాటు, బహుమతి కూడా సంపాదించిపెట్టింది. ఇకమీద కస్తూరిని చూసి తను అసూయ పడక్కర్లేదు" అనుకుంటుంటే చాలా ఆనందంగా అనిపించింది వాసంతికి.

బహుమతిని తండ్రికీ, ఫ్రెండ్స్‌కీ చూపించి మురిసిపోతున్న వాసంతికి గురువుగారితో ఆ ఆనందాన్ని పంచుకోవాలని అనిపించలేదు. నిర్వాహకుల ఆహ్వానం మీద ఆయనా స్టేజ్ మీదికి వచ్చారు.

తీసుకెళ్ళాడు విశ్వం. జీడిపప్పు ప్లేటుతో లోపలికి రాబోతూ... వాళ్ళ సంభాషణలో తన పేరు పలకటంతో ఆగింది వాసంతి. డ్రింక్ తలకెక్కినట్టుంది... నిజాలు బయటికి వస్తున్నాయి.

"న్యాయం మాట్లాడితే అసలు గెలుపు కస్తూరిదే విశ్వంగారూ... చాలా ప్రజ్ఞ చూపించింది. సంగీతంలో ఎల్కేజీ స్థాయిలో వున్న మేమే అందులో లీనం అయిపోయి, మైమరిచిపోయాం.

ఆమెకే ఎక్కువ మార్కులువచ్చాయి. బహుమతి ఆమెకే ఇవ్వాలి. కానీ మనమ్మాయి ముఖ్యం కదా... అందుకని మార్కులు తారుమారు చేశాం. వాసంతి గెలిచింది" మత్తుగా పలుకుతోంది ఓ జడ్జ్ గొంతు.

"ఇది స్టేట్ లెవెల్ పోటీ... ఇందులో ఎలాగైనా సరే మా వాసంతి గెలవాలి... ఆమె ఫోటో పేపర్లో రావాలి. నా చిట్టితల్లి కళ్ళలో ఆ విజయగర్వాన్ని నేను చూడాలి. వేరేవాళ్ళు నాకు అనుకూలంగా



"నా గాలి, నీరు, ఆహారం అన్నీ స్వాతంత్ర్యమే. అది నా జన్మహక్కు."

-శోభా డే, రచయిత్రి

"ప్రధానిపదవి మోడీదా! రాహుల్‌దా! అన్నది మాకు అనవసరం. ఆంధ్రాకు ప్రత్యేక హోదా ఇచ్చేవారికే మా మద్దతు."

-వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, వై.కా.పా. అధ్యక్షుడు



లనిపించింది... తన కూతురు కాబట్టి... గురువుగారే ఏదో మేనేజ్ చేసి కూతురికి బహుమతులు ఇప్పించుకుంటున్నాడనే దురభిప్రాయం వాసంతిలో నాటుకుపోయింది. దాంతో గురువుగారిపట్ల గౌరవం మరింత క్షీణించింది.

శాస్త్రిగారు దూషణభూషణలకి చలించని రుషి. వాసంతి ఫీలింగ్స్‌ని పట్టించుకోకుండా యధాప్రకారం విద్యాదానం చేసేవారు. ఆ సంవత్సరం రాష్ట్ర స్థాయి సంగీతపోటీలకి నాలుగు వడపోతల తర్వాత వాసంతి, కస్తూరి ఇద్దరూ సెలెక్ట్ అయ్యారు.

ఎలాగైనా ఈసారి బహుమతి కొట్టాలన్న పట్టుదలతో వున్నారు. ఇరవై మంది పార్టిసిపెంట్స్... అది చాలా ప్రతిష్ఠాత్మకమైన పోటీ కావటంతో...

వాసంతి, కస్తూరి ఇద్దరూ గురువుగారినడిగి మెళకువలు తెలుసుకుంటూ నిద్రాహారాలు మాని సాధన చేస్తున్నారు. ఫైనల్ రౌండ్‌కి శాస్త్రి గారి శిష్యురాళ్ళిద్దరూ పోటీ పడ్డారు. కిటకిటలాడుతున్న ఆడిటోరియంలో... విజయమో వీరస్వర్గమో అన్నంత పట్టుదలగా ఇద్దరూ వీణని... పలికించారు.

పోటీ ముగిసింది. ముగ్గురు జడ్జీల నిర్ణయం వెలువడింది. విజేతగా తన పేరు అనౌన్స్ చెయ్యగానే... దాంతో గాల్లో తేలిపోయింది వాసంతి.

చుట్టూ జనం ఉండటంతో తప్పనిసరై గురువుగారికి బహుమతి చూపించింది వాసంతి.

"బహుమతి మీ అమ్మాయికి కాకుండా మరో శిష్యురాలికి వచ్చింది... దీనికి మీ స్పందన?" అని ఓ రిపోర్టర్ అడిగింది.

"నా శిష్యులందరూ నా పిల్లలే. వాళ్ళ టాలెంట్‌ని బట్టి వాళ్ళకి అవార్డులు అందుతాయి. ఎవరు గెల్చినా నేను గెల్చినట్లే..." అన్నారు శాస్త్రిగారు నవ్వుతూ.

మర్నాటి సాయంత్రం వరకూ అలా గాల్లో తేలిపోతూనే వుంది వాసంతి. సాయంత్రం ఏడుగంటలు దాటుతుండగా ఇంట్లోకి వచ్చిన వ్యక్తులని చూసి ఆశ్చర్యంతో లోపలికి పరుగెత్తి తండ్రితో "డాడీ... జడ్జీలు వచ్చారు" అంది గుసగుసగా.

"జడ్జీలా? అంటూ వచ్చిన తండ్రి విశ్వం వచ్చిన వారిని చూసి, నవ్వి... "రండి రండి" అంటూ ఆహ్వానించాడు లోపలికి. "మేం ఇప్పుడు జడ్జీలుగా రాలేదు. మీ డాడీ స్నేహితులుగా వచ్చాం" అన్నారు వచ్చిన అతిథులు... వాసంతితో.

"సర్‌ప్రైజ్ ఇద్దామని... మా పిల్లకి ముందర చెప్పలేదు..." అని వాళ్ళతో అని, వాసంతితో "వీళ్ళు నా ఫ్రెండ్స్... లోపలికివెళ్ళి జీడిపప్పు పంపమని అమ్మకి చెప్పు..." అంటూ వాళ్ళని తన ప్రైవేట్ గదిలోకి

ఉండకపోవచ్చు.అందుకే... నాకున్న పలుకుబడి ఉపయోగించి మిమ్మల్ని... సంగీతంలో పెద్ద ప్రావీణ్యం లేని మిమ్మల్ని జడ్జీలుగా వేయించాను" గర్వంగా విస్కీ సిప్ చేస్తూ అంటున్నాడు విశ్వం.

"అందుకేగదా మేము మీ కోరిక తీర్చాం. ఆ మూడో జడ్జ్ కొంచెం పేచీ పెట్టాడనుకోండి... మనమ్మాయి వాదనలో ఏవో లోపాలు ఎత్తి చూపాడు. అయినా మేం వినలేదు... కొట్టిపడేశాం. మా ఇద్దరి మాటా ఒకటి కావటంతో విధిలేక ఒప్పుకున్నాడు" ఇంకా ఏవేవో మాటలు సాగుతున్నాయి.

వింటున్న వాసంతి ఆనందం కాస్తా హరించుకుపోయింది. తన గెలుపు తన ప్రతిభకి వచ్చింది కాదని... డాడీ తాలూకు పలుకుబడి తెచ్చిపెట్టింది. అని అర్థం అయ్యింది.

ఒక్క క్షణం కస్తూరిని తల్చుకుని జాలిపడింది. మళ్ళీ అంతలో జడ్జీల నిర్ణయం అది. నేనేం అడగలేదే" అనుకుంది. ఆమెలోని నిద్రలేచిన ఇగో గిల్టీ కాంప్లెక్స్‌ని జోకొట్టింది. ఆ తర్వాత చదువులోపడిపోయిన వాసంతి ఆ సంఘటనని పూర్తిగా మరచిపోయింది. పదేళ్ళతర్వాత ఇవాళ... ఆ సంఘటన మొత్తం కళ్ళముందు గిర్రున తిరిగింది.

"నిజంగా ప్రతిభ, నైపుణ్యంతో సంపాదించిన

అర్హత కాదు తన బహుమతి... అన్న నిజం తెలిశాక తప్పుని సరిదిద్దుకోకపోవటం తను చేసిన అపరాధం.. ఆ తప్పుకి శిక్ష...జీవితంలో శాశ్వతంగా వీణకి దూరమై తను ఇప్పుడు అనుభవిస్తున్న మనోవ్యధ.

ఇప్పుడు ఆ వ్యధ తగ్గించుకోవాలన్నా... మన శ్శాంతి పొందాలన్నా... ఏం చెయ్యాలి?" తెలతెల వారుతుండగా కర్తవ్యం తట్టింది.

పదకొండు గంటలవుతుండగా... షాపుకి పరుగెత్తి వీణని రిపేర్‌కి ఇచ్చి వచ్చింది. సాయంత్రం నాలుగు గంటలకి కండిషన్‌లోకి వచ్చిన వీణని అప్పగించాడు షాపువాడు. వీణతో పాటు కస్తూరి ఇంటికి బయల్దేరింది వాసంతి. అదే ఇల్లు... పెద్దగా మార్పులు లేవు. కారాగిన శబ్దానికి బయటికి వచ్చిన కస్తూరి...

"వాసంతీ... ఎన్నాళ్ళకి?" అంటూ వచ్చి అప్యాయంగా చేతులు పట్టుకుని లోపలికి తీసుకెళ్ళింది.

పక్కనేవున్న గదిలోంచి వీణావాదన వినిపిస్తోంది. "మాస్టారూ..." అంటూ అటువైపు నడిచింది వాసంతి గబగబా...ఆయన ముందు "క్షమించమ"ని అడుగుతూ తలదించుకుందామని.

"నాన్నగారు రెండేళ్ళక్రితం పోయారు" అంటూ తనూ లోపలికి వచ్చింది కస్తూరి.

షాక్ తగిలినట్లయి, నెమ్మదిగా గోడకి తగిలించి వున్న శాస్త్రిగారి ఫోటో దగ్గరికి వెళ్ళి కన్నీళ్ళతో నమస్కారం పెట్టింది వాసంతి. ప్రాక్టీస్ చేస్తున్న స్టూడెంట్స్‌ని వెళ్ళమని పంపేసింది కస్తూరి.

"పోయేముందు నాన్నగారి చివరికోరిక... ఈ విద్య తనతోనే మా ఇంట అంతరించికూడదని... శ్రద్ధగా నేర్చుకుంటామని ఎవరొచ్చినా నేర్పమని చెప్పారు. నేను స్కూల్ టీచర్‌గా ఉద్యోగం చేస్తూ, సాయంత్రాలు ఓ పదిమందికి వీణ పాఠాలు చెబ్తున్నాను. ఇంకా మన ఆంధ్రదేశంలో సంగీతం మీద మక్కువ వున్నదని తెలిసి ఆనందం కలుగుతోంది" కాఫీ కప్పు వాసంతికి అందిస్తూ అంది కస్తూరి.

కాసేపు పిచ్చాపాటీ అయ్యాక... లేచింది వాసంతి. శాస్త్రిగారి ఫోటో ముందు చేతులు జోడించి నిలబడి "మాష్టారూ... ఆనాడు... అర్హతా యోగ్యతా లేకపోయినా పలుకుబడితో అవార్డ్ తీసుకుని గెలిచాను. కాదు కాదు ఓడిపోయాను.

నిజానికి నా ప్రమేయం లేకుండా జరిగిన సంఘటన అది. కానీ ఈ క్షణంవరకూ ఆ తప్పుకి శిక్ష మానసికంగా అనుభవిస్తున్నాను.

గతాన్ని తిరిగి తేలేను. పరిహారం చెల్లించటం మినహా ఏమీ చెయ్యలేని అశక్తురాలిని. ఇప్పుడు కన్నీటితో క్షమాపణలు కోరుతున్నాను. వీలైతే నా తప్పుని క్షమించండి"చిన్నస్వరంతోఅంటూ దుఃఖాన్ని అదుముకుంటూ కళ్ళు మూసుకుంది.

"నాన్నగారి ప్రియశిష్యురాలా... ఏమిటి గురువుగారితో రహస్యంగా మాట్లాడుతున్నావ్?" నవ్వుతూ పక్కకి వచ్చింది కస్తూరి.

కస్తూరి రెండు చేతులూ పట్టుకుంది వాసంతి. "ఒక్క క్షణం" అంటూ వెళ్ళి కారులో వున్న వీణని తెచ్చి, "ఇదిగో... నా ప్రియమైన నెచ్చెలిని నీ దగ్గర వదిలివెళుతున్నాను. జాగ్రత్తగా చూసుకో" అంటూ వీణని గురువుగారి పటం ముందువున్న బల్లమీద పెట్టింది వాసంతి.

'అర్హత లేని అందలం ఎక్కినందుకు బదులుగా నాదంతోపాటు వీణనీ... మీ పాదాల దగ్గర వదిలి వెళ్తున్నాను' అనుకుంటూ మరోసారి ఆయనకీ నమస్కారం పెట్టింది.

"అదేంటి... నీతో తీసుకెళ్ళి... సాధన చేసుకో" అంది కస్తూరి... విస్తుబోతూ.

"నా దగ్గర ఉంటే... అది కూడ షోకేస్‌లో వున్న బొమ్మల్లో ఒకటవుతుంది కస్తూరి. ఇక్కడ ఉంటే... శారదాదేవి హస్తభూషణమై విరాజిల్లుతుంది. అలాగే ఈ గృహం శాశ్వత శారదాపీఠంగా నిలిచిపోవడానికి నా వంతు విరాళంగా ఓ లక్షరూపాయలు పంపిస్తాను. వద్దనకు... ప్లీజ్..."

కస్తూరి అలానే చూస్తూ ఉండిపోయింది "వస్తాను కస్తూరీ..." అంటూ బయటికి నడిచింది వాసంతి.

కారు కనుమరుగయ్యేదాకా చెయ్యి ఊపుతూనే ఉంది కస్తూరి. ఇంటికి వచ్చాక బాల్కనీలో స్టాండ్ ఉయ్యాలలో వాలి, తన గుండెల్లో గూడుకట్టుకున్న బాధంతా తీరేదాకా ఏడ్చేసింది వాసంతి.

ఆమె పశ్చాత్తాపంతో ఇప్పుడు చేసిన కార్యాన్ని మెచ్చుకుంటున్నట్లు పున్నమిచంద్రుడు మరింత చల్లని వెన్నెలని కురిపిస్తున్నాడు. ఇప్పుడు ఆమెకు మనసు ఎంతో తేలికపడ్డట్టుగా అనిపిస్తుంది.

స్వలాభంకోసం కాదు

మన దగ్గర ఏదైనా పవర్ వుంటే దాన్ని ఉపయోగిస్తూ, ఇతరుల జీవితాలు బాగుచేయాలంటున్నది బాలీవుడ్ భామ అనుష్కశర్మ. పవర్‌ను వ్యక్తిగత సంతృప్తికోసమో, గొప్పలకోసమో అనుకోవడం తనకు అస్సలు నచ్చదంటున్నది.

"మనం సంపాదించే డబ్బు, ఫేమ్, పవర్, సక్సెస్ అన్నీ మన కష్టార్జితాలే అయినప్పటికీ పవర్‌ను కేవలం స్వలాభంకోసం అనుకోకూడదు. నేను నా స్థాయిని అనుసరించి యానిమల్ షెల్టర్ ఆరంభించాను. అది నాకెంతో ఆనందాన్ని ఇస్తున్నది. దేవుడు నాకు ఇచ్చిన పొజిషన్‌ను సద్వినియోగం చేసుకోగలిగాను" అంటున్నది.





కలలో ఉన్నట్లే

సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో నటించేది ఎవరు, ఎవరంటూ సాగిన కబుర్లకు సమాధానం చిక్కి, అదృష్టం ఎవర్‌గ్రీన్ హీరోయిన్ త్రిషను వరించింది. ఇప్పటిదాకా స్టార్ హీరోలందరి సరసనా జతకట్టగలిగాను కాని, రజనీ సర్‌తో అదృష్టం దక్కనేలేదంటూ అవకాశం వచ్చినప్పుడల్లా వాపోయే త్రిషకు ఆ అదృష్టం ఎట్టకేలకు వరించింది.

"నిద్ర లేచినా కూడా కొన్నిసార్లు కలలో ఉన్నట్లే అనిపిస్తుంది.ఇప్పటి నా పరిస్థితి అదే.ఈ వార్త కలలా ఉంది" అంటూ మెరిసే కళ్ళతో చెప్పింది.

Whats App

స్వామీజీని ఒక భక్తుడు అడిగాడు. అసలు "దేవుడికి గంధం ఎందుకు రాస్తారు?" అని.

స్వామీజీ : దేవునికి సమర్పించే ప్రతి వస్తువుకు ఒక అంతర్భాగం వుంటుంది. నిజానికి దేవుడు సృష్టించినవాటిని దేవునికి సమర్పించటం మన కోసమే. చందనం సమర్పించటానికి ఒక కారణం వుంది. అది మనుషుల ప్రవర్తన ఎలా వుండాలో చెబుతుంది.

చందనం ఎక్కడ, ఎటువంటి పరిస్థితులలో వున్నా, తన సహజగుణాన్ని కోల్పోదు.

అలాగే తన మంచిగుణాల సుగంధం, చుట్టూ వున్నవారికి పంచాలి అని చెబుతుంది.

చందనం పక్కనేవుండే మామూలు కర్రకు కూడా సువాసన అబ్బుతుంది. అలాగే మంచి మనిషితో స్నేహంచేస్తే మామూలు వ్యక్తికూడా మంచివాడు కాగలడు.

ఒక సాధువు, తపస్సుచేసి కొన్ని శక్తులు సంపాదించాడు. నది అవతలవున్న మహాత్ముని ముందు వాటిని ప్రదర్శించి మెప్పు పొందాలనుకున్నాడు. ఒకరోజు నది ఒడ్డున మహాత్ములవారు కూర్చొనివున్నారు.

సాధువు ఈ ఒడ్డునుండి ఆ ఒడ్డుకు నీటిమీద నడుస్తూ వెళ్ళి,మహాత్ముని ముందు గొప్ప విజయం సాధించినవాడిలా, నమస్కరించి నిలబడ్డాడు.

మహాత్ముడు "నది దాటి రావడానికి పడవ వాడికి పావలా ఇస్తే సరిపోతుంది కదా. తపశ్శక్తిని ఖర్చుచేయటమెందుకు?" అని మందలించాడు.

సాధువు తన తప్పు తెలుసుకుని సిగ్గుతో తల వంచుకున్నాడు.ఆ సాధువులాగే, చాలామంది మనుష్యులు ఆధ్యాత్మిక మార్గంలో తమకు కలిగిన అనుభవాలను తమ శిష్యులముందు, ప్రజల ముందు ప్రకటనచేసి, గొప్పతనం చాటుకుందామనుకుంటారు. దాంతో మళ్ళీ సంసారంలో పడిపోతారు.

భగవంతుని చేరే మార్గానికి దూరం జరుగుతారు. మహిమల ప్రదర్శన ఆధ్యాత్మికమార్గానికి ఏ విధంగానూ ఉపయోగపడవు.

వేంకటాపురంలో చిన్నయ్య అనే చిరువ్యాపారి కిరాణాకొట్టు నడుపుతూ వున్నాడు. తన ఊరిలో వుండే స్వామీజీ పేదరికం, అతని హృదయాన్ని కదిలించింది. అప్పటినుండీ ప్రతిరోజూ ఓ వంద రూపాయలు, ఆశ్రమంలోని హుండీలో వేయటం మొదలుపెట్టాడు. అలా చేస్తూవుంటే, వ్యాపారం దినదినాభివృద్ధి చెందటం జరుగుతోంది.

దాంతో చిన్నయ్య ఆలోచన వేరేవిధంగా సాగింది. "ఊరిలోవున్న స్వామి పట్టణంలోవున్న పెద్ద స్వామి శిష్యుడు. శిష్యుడికి చేస్తేనే ఇంత కలిసొస్తుంటే గురువుగారికి చేస్తే ఇంకెంత వస్తుందో?"

అనుకున్నదే తడవుగా, తరచుగా పట్టణం వెళ్ళి పెద్దస్వామికి పెద్ద ఎత్తున కానుకలు ఇవ్వటం మొదలుపెట్టాడు. కాని, అలా చేసిన మొదటిరోజు నుండే వ్యాపారం దెబ్బతినటం ప్రారంభమైంది. హతాశుడైన చిన్నయ్య, తన వూరి స్వామిని దీనికి కారణం ఏమిటని అడిగాడు.

అప్పుడు స్వామీజీ ఇలా చెప్పాడు. "నువ్వు మొదట హృదయం ద్రవించి,ఎదుటిమనిషికష్టం దూరం చేయటంకోసం డబ్బును ఇచ్చావు. ఆ తరువాత లాభాపేక్షతో, మరింత డబ్బుకోసం ఆశపడి మా గురువుకు ఎన్నో కానుకలిచ్చావు. ఏదైనా ఆశిస్తే భంగపాటు తప్పదు. మనస్ఫూర్తిగా చేస్తే తృప్తి వుంటుంది. మనశ్శాంతి ఉంటుంది.

వ్యాపారపు పనుల్లో క్షణం తీరిక లేకుండా గడిపే ఓ పెద్ద మనిషి, గొప్ప స్వామీజీ తమ ఊరికి వచ్చారని తెలిసి, అతికష్టంమీద ఖాళీ చేసుకొని వెళ్ళి కలిసి ఇలా ప్రార్థించాడు.

"స్వామీ! నాకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో జ్ఞానబోధ చేయండి. ఎక్కువసేపు వినటానికి నాకు తగు సమయంలేదు" అని.

స్వామీజీ :నాయనా! రెండు వాక్యాలెందుకు? ఒక్క పదంలో చెబుతాను, వింటావా?

వ్యాపారి : చెప్పండి స్వామీ!

స్వామీజీ : నిశ్శబ్దం.

వ్యాపారి: నిశ్శబ్దంగా ఉండటం మీకు ఎలా సాధ్యం?

స్వామి : ధ్యానం చేయటం ద్వారా.

వ్యాపారి : ధ్యానం ఎలా చేయాలి?

స్వామి : నిశ్శబ్దంగా వుండటం ద్వారా.



యు బంటూ: మానవుల సంబంధ బాంధవ్యాలను అధ్యయనంచేసే శాస్త్రవేత్తలు కొందరు ఆఫ్రికా ఖండంలోని బాగా వెనుకబడిన దేశంలోని ఓ గ్రామానికి వెళ్ళారు.

అక్కడి ప్రజలకు తినటానికి సరైన ఆహారం లేదు. చాలా రోజులు ఆకలి కడుపులతోనే వారి బతుకు సాగుతోంది.

అలాంటి స్థితిలోవున్న ప్రజలెలా ప్రవర్తిస్తారో తెలుసుకోవటానికి గ్రామంలో వున్న పిల్లలను దగ్గరకు పిలిచారు.

పదిమీటర్ల దూరంలో వున్న చెట్టుకి రకరకాల ఆహార పదార్థాలు వేళ్ళాడదీశారు. పిల్లలతో చెప్పారు. "మీలో ఎవరు ముందుగా పరిగెత్తి ఆ చెట్టు దగ్గరకు చేరతారో, వారికి ఆహారమంతా ఇచ్చేస్తాం" అని పిల్లలు ఒకరిపక్కనే ఒకరు వరుసగా నిలబడ్డారు.

చెట్టువంక ఆశగా చూశారు. శాస్త్రజ్ఞులు ఆత్రుతగా ఎవరు ముందు పరుగెత్తుతారా అని చూస్తున్నారు. పిల్లల్లో కదలిక మొదలైంది. ఒకరి చేతిలో ఒకరు చేతులేసుకుని అందరూ కలిసి పరుగెత్తి ఒకే సమయంలో చెట్టును చేరారు. శాస్త్రజ్ఞులు ఈ స్థితిని ఊహించలేదు. తేరుకోవటానికి వారికి కొన్ని నిమిషాలు పట్టింది. అప్పుడు పిల్లలను "మీరెందుకు ఇలా చేశారు?" అని అడిగారు.

పిల్లలు ఏకకంఠంతో చెప్పారు "యు బంటూ" దానిఅర్థం 'ఇతరులు దుఃఖంలో వుంటే నేనెలా సంతోషంగా వుంటాను?' అని.

"మేము వున్నాము కాబట్టే నేను వున్నాను" అని.

మానవులందరికీ పనికివచ్చే గొప్ప సందేశం పంచుకుంటే దుఃఖం కరిగిపోతుంది.

సుఖం ఎన్నోరెట్లు పెరుగుతుంది.



ప్రతీ వారం శ్రీ బాపు బొమ్మ



జరిగినదంతా చెప్పాడు. అతను ఏ అడ్రస్ పట్టుకునివచ్చాడో కూడా చెప్పాడు. "నువ్వు చెప్పేదంతా నిజమా!" అడిగాడు బిప్లవ్.

"అవును మదర్ ప్రామిస్" అన్నాడు దత్తు.

"ఏం జరుగుతుంది?" అడిగాడు బిప్లవ్ అసహనంగా!

"ఏమో బిప్లవ్‌దా. ఏది ఏమైనా మనం నిదానంగా వెళ్ళడం మంచిది.హరీబరీగా చేస్తే తర్వాత మన కంట్రోల్‌లో ఏమీ ఉండదు. ఈ విషయం పూర్తిగా తెలిసేవరకు మన ప్లాన్‌ని కొద్దిగా పోస్ట్‌పోన్ చేద్దామనిపిస్తోంది" అన్నాడు దత్తు.

పరదేశీ ప్రేమకథ

సీరియల్

గొర్తి శ్రీనివాసరావు

"సరే" అన్నాడు బిప్లవ్ భారంగా నిట్టూరుస్తూ.

హమ్మయ్య అనుకున్నాడు దత్తు.

ఈ ప్రఫుల్‌రావు గాడు ఎవడు? ఎక్కడనుంచి వచ్చాడు అసలు వాడి బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? అని తీవ్రంగా ఆలోచించసాగాడు.

ఇవేమీ తెలియని ప్రఫుల్ తిన్నగా అవనీష్ ఛటోపాధ్యాయ ఇంటికి వెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాడు. కొంచెం సేపు వెయిట్ చేశాక ఒక యాభై ఏళ్ళ మనిషి వచ్చి తలుపు తీసి 'కే ఆన్నే' అన్నాడు.

అతను బెంగాలీలో మాట్లాడుతున్నాడని అర్థం అయింది ప్రఫుల్‌కి. నమస్కారం చేసి హిందీలో సంభాషణ మొదలుపెట్టాడు.

"నా పేరు ప్రఫుల్. నాకు బెంగాలీ రాదు. నేను" అంటూ తను ఎవరో ఎందుకు అక్కడకు వచ్చాడో చెప్పాడు. "ఇక్కడ పిజి అకామిడేషన్ ఉందని ఎవరు చెప్పారు నీకు" అడిగాడు అతను కాస్త అనుమానంగా చూస్తూ. "బెనర్జీ గారి స్టూడెంట్‌ని నేను" అని కొద్దిగా ఆగాడు ప్రఫుల్.

"అది సరే..." అంటూ అతను ఏదో మాట్లాడబోతే మధ్యలో అడ్డుకుంటూ, "కొద్దిగా మంచినీళ్ళు కావాలి" అన్నాడు ప్రఫుల్.

"అరె బయట నుంచోబెట్టి మాట్లాడుతున్నాను. లోపలికి రండి" అంటూ సాదరంగా లోపలికి ఆహ్వానించాడు అవనీష్ ఛటోపాధ్యాయ్.

ప్రఫుల్ షూస్ విప్పబోతుంటే అతను వారించాడు ఫరవాలేదు అలాగే రావచ్చు అంటూ. కానీ ప్రఫుల్ షూస్‌ని బయట వదిలి లోపలికి వెళ్ళాడు. "కూర్చోండి" అంటూ సోఫా చూపించి, "మంచినీళ్ళు తెచ్చి ఇవ్వండి" అంటూ కేకపెట్టాడు.

పనిపిల్ల గ్లాస్‌లో నీళ్ళు తెచ్చి ఇస్తే అవి టీపాయ్‌పైన పెట్టించి, "కాబో" అన్నాడు అవనీష్.

బెంగాలీలు పానీయాలను కూడా తింటారని (కాబో) అప్పటికి కొద్దిరోజులుగా గమనిస్తున్న ప్రఫుల్ గ్లాసు తీసుకుని మెల్లమెల్లగా నీళ్ళు సిప్ చేశాడు.

"అయితే మీరు బెనర్జీ స్టూడెంట్ అన్నమాట.ఓకె, మా పెంట్‌హౌస్ ఖాళీగా ఉంది.చూస్తానంటే చూపిస్తా" అన్నాడు అవనీష్.

"చూస్తాను" అన్నాడు ప్రఫుల్ ఆనందంగా!

"నీకు ఫుడ్ మాత్రం పైకి పంపబడదు.

ఉదయం టీ మాత్రమే పైకి వస్తుంది. తక్కిన ఐటెమ్స్ అన్నీ కిందకు వచ్చి నువ్వే కలక్ట్ చేసుకోవాలి. నీ గిన్నెలు అవీ నువ్వే కడుక్కోవాలి.

మా పనిపిల్లకు జీతం ఇస్తానని ఆశపెట్టి పనులు చేయించుకోకూడదు.

ముందే చెప్తున్నా, నీకు ఇష్టం లేకపోతే అనవసరంగా రెండంతస్తుల పైకి మెట్లు దిగడం వేస్ట్" అన్నాడు అవనీష్ నిర్మొహమాటంగా.

"నాకేమీ అబ్జెక్షన్ లేదు. మీకు ఎలా కావాలంటే అలా చేయడానికి నేను రెడీ. అయినా ముందు రూమ్ చూస్తాను" అన్నాడు ప్రఫుల్.

"శర్మిష్ఠా!" అని పిలిచాడు అవనీష్ ఛటోపాధ్యాయ్.




మహిళలకు సమాన భాగస్వామ్యం లేకుండా ఏ దేశం ప్రగతిపథంలో నడవలేదు.

-నరేంద్రమోడీ, ప్రధాని

దళితులకు రక్షణ కరువైన భారతదేశాన్ని మేము కోరుకోవటం లేదు. -రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు





జరిగిన కథ

8

రీతూ ద్వారా ప్రఫుల్ ఫోటోను సంపాదిస్తాడు బిప్లవ్. సౌబిక్, ప్రసేన్‌జిత్, దత్తు అంతా కలసి ప్రఫుల్‌ను దెబ్బతీయాలని బిప్లవ్‌తో రహస్యంగా సమాలోచన చేస్తారు.

శర్మిష్ఠ, ప్రఫుల్ ఇద్దరూ తమ సెల్‌ఫోనుల్లో ప్రేమ మెసేజ్‌లు పంపుకుంటారు. శంతను సహకారంతో రీతూ పంపిన ప్రఫుల్ ఫోటో, తమకు కావలసిన ప్రఫుల్ ఒక్కరేనా! అన్న వేటలో పడతాడు దత్తు.

బిప్లవ్ తండ్రి కోల్‌కతాలో పెద్ద లెదర్ ఇండస్ట్రియలిస్ట్. బిప్లవ్ ఇచ్చిన డబ్బుతో వెళ్ళి అలోక్‌ని కలిసి ప్రఫుల్‌ని కొట్టించే పని అప్పగిస్తాడు.మేరీని జాగ్రత్తగా వుండమని, నీ మీద కొందరి దృష్టి వుందని హెచ్చరిస్తుంది సాత్రి. సోహిణితో మాట్లాడుతున్న ప్రఫుల్‌ని చూసి కొద్దిగా అసూయపడిన శర్మిష్ఠను ప్రసన్నం చేసుకోవలసివస్తుంది ప్రఫుల్‌కి.

అక్కడి క్యాంపస్‌లోని కొన్ని ముఖ్యమైన ప్రదేశాలకు తీసుకువెళ్ళి వాటి గురించి ప్రఫుల్‌కి చెబుతుంది శర్మిష్ఠ. అవినాష్ ఛటోపాధ్యాయ్ ఇంటికి బయల్దేరిన ప్రఫుల్‌కి తారసపడతాడు దత్తు. ఇక జరగబోయేది చదవండి.

తన చెవులను తాను నమ్మలేకపోయాడు ప్రఫుల్. "ఎవరి పేరు విన్నా ఆమె పేరులా వినిపిస్తుందేమో తనకి" అనుకున్నాడు.

"వస్తున్నా" అంటూ వచ్చి ప్రశ్నార్థకంగా కళ్ళు పెద్దవిచేసి తండ్రిని చూసింది శర్మిష్ఠ.

తన కళ్ళను తాను నమ్మలేకపోయాడు ప్రఫుల్. ఆ ఇంట్లో శర్మిష్ఠను చూసి.

"పైకి వెళ్ళి పెంట్‌హౌస్ చూపించు ఈ అబ్బాయికి" అన్నాడు అవనీష్.

"నేనే వద్దునుగానీ నాకు మోకాళ్ళు నొప్పులు. పైకీ కిందకు ఎక్కి దిగడం నా వల్లకాదు" అంటూ సంజాయిషీ ఇచ్చాడు ప్రఫుల్‌కి.

"ఫరవాలేదు. ఫరవాలేదు" అన్నాడు ప్రఫుల్ తడబడుతూ.

గోడకి ఉన్న కీస్ బోర్డ్ నుంచి ఒక కీ తీసుకుని "పదండి" అంటూ శర్మిష్ఠ ముందు దారి తీసింది. ఆమె వెనుకే నడుచుకుంటూ వెళ్ళాడు ప్రఫుల్. పైఅంతస్తులో వేరే ఎవరో ఉన్నారు.

మెట్లెక్కి వస్తున్న శర్మిష్ఠను చూసి వాళ్ళు ఏదో అన్నారు. ఆమె ఏదో సమాధానం చెప్పింది. తన గురించే అడిగి ఉంటారు అనుకున్నాడు ప్రఫుల్.

పూర్తిగా పైకి ఎక్కి పెంట్‌హౌస్ దగ్గరకు వెళ్ళి ఆమె తాళం తీస్తుంటే ఆమెనే చూస్తూ నుంచున్నాడు. తలుపు తెరిచి లోపలికి రమ్మని సైగచేసింది.

లోపలికి వెళ్ళాడు ప్రఫుల్. లోపలికి వెళ్తూనే శర్మిష్ఠ చేయి పట్టుకున్నాడు.

"వదులు, వదులు" అంది విడిపించుకోవడానికి ఏమీ ప్రయత్నం చేయకుండానే.

ఆమె కళ్ళల్లోకి చూస్తూ "ఏంటిది?" అన్నాడు.

"మొన్నటివరకు మా అన్నయ్య ఉండేవాడు.వాడికి ఢిల్లీలో జాబ్ వచ్చి వెళ్ళిపోయాడు.

ఎవరికైనా పిజి అకామిడేషన్‌కి ఇద్దామని అమ్మ నాన్నతో అంది. నీకైతే బాగుంటుంది అనిపించింది" అంది శర్మిష్ఠ చిన్నగా మాట్లాడుతూ.

ఆమె చేయి పట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు.

అధాటుగా లాగేసరికి ఆమె అతనిమీద పడబోయి నిలదొక్కుకుంది. ఆమె ఉచ్ఛ్వాసనిశ్వాసాలు బరువుగా అతని గుండెలకు తగులుతున్నాయి.

కళ్ళెత్తి అతని వైపు చూసింది. అతనికి కూడా నుదుటిమీద చిరుచెమటలుపడుతున్నాయి ఆమె అంత దగ్గరగా వచ్చేసరికి.

అతని కళ్ళు ఆమెనే చూస్తూ ఉన్నాయి. ఒక చేతిని ఆమె నడుము చుట్టూ వేశాడు.

ఆ స్పర్శకు ఆమె మనసు ఏవో మనోహరమైన లోకాలకు ఆమెను తీసుకువెళ్ళిపోయింది. ఇంకా ఏవో కావాలి అనిపించింది ఇద్దరికీ!

ఆమె లేలేత అధరాలు గులాబీరెమ్మల్లా మృదువుగా ఉన్నాయి. స్వల్పంగా కంపిస్తున్నాయి అవి.

ఆమె పెదవులను అందుకోవాలని ముందుకు వంగాడు అతను. సడన్‌గా ఆమె అతని గుండెలపై

రెండు చేతులు పెట్టి వెనక్కి నెట్టింది.

అతను అక్కడే ఉన్న సోఫాలో పడ్డాడు. ఆమె ఒక్క ఉదుటున బయటకు వెళ్ళి ట్యాప్ దగ్గర ఉన్న బకెట్‌లోకి నీళ్ళుతిప్పి మొక్కలు ఉన్న పాట్స్‌లో కొద్దికొద్దిగా నీళ్ళు పోయసాగింది.

కర్చీఫ్ తీసి నుదుటికి పట్టిన చెమట తుడుచుకుని మెల్లగా బయటకు వచ్చాడు ప్రఫుల్.

"రూమ్స్ చూడు నీకు సరిపోతుందా" అంది శర్మిష్ఠ.

"చూడక్కర్లేదు. నువ్వింకా హాస్టల్‌లో ఉంటావు అనుకున్నా. నువ్వు ఇక్కడే ఉంటే నాకు ఆ రూమ్ ఎంత చిన్నదైనా పరవాలేదు" అన్నాడు.

కిలకిలా నవ్వింది శర్మిష్ఠ.

కొద్ది నిముషాల క్రితం ప్రకృతి వాళ్ళ ఇద్దరి యవ్వనంతో ఆడుకోబోయింది. కానీ విజ్ఞత మేలుకోవడంతో ఆ వ్యామోహాన్ని జయించారు ఇద్దరూ.

"నచ్చింది. రెంట్ అవీ చెప్తే.." అన్నాడు ప్రఫుల్.

అవనీష్ లెక్కలు కట్టి రెంట్ ఎంతో చెప్పాడు. రెండు నెలల అడ్వాన్స్ ఇవ్వాల్సివుంటుందనిచెప్పాడు. అన్ని కండిషన్స్‌కీ ఒప్పుకున్నాడు ప్రఫుల్.

అప్పటికప్పుడే అడ్వాన్స్ కూడా ఇచ్చేశాడు. మరుసటిరోజు వచ్చి చేరతాను అని చెప్పాడు.

ప్రఫుల్ రూమ్ చూడడానికి వెళ్ళినప్పుడు అవనీష్ బెనర్జీతో మాట్లాడాడు. ప్రఫుల్ గురించి మంచి మాటలు వినడంతో అతనికి అద్దెకు ఇవ్వడానికి ఏం అభ్యంతరం లేకపోయింది అతనికి.

అడ్వాన్స్ తీసుకుని "నువ్వు వెజిటేరియన్ ఫుడ్ తీసుకుంటావా లేక నాన్‌వెజ్‌ఫుడ్ తీసుకుంటావా?" అడిగాడు అవినాష్.

"నాకు ఏదైనా ఓకె. మరీ అంత పట్టింపు ఉండదు నాకు ఫుడ్ విషయంలో" అన్నాడు ప్రఫుల్.

"సరే, వెళ్ళిరా. రేపు నువ్వు వచ్చిన తర్వాత ఆ

"మీకు ఎలా సౌకర్యంగా ఉందో అలా చేయండి. అబ్బాయి మంచివాడిలానే ఉన్నాడు. ఇంట్లో తిరిగితే మనకు ఇబ్బందిగా ఉండదు అనుకుంటే మనలో కలుపుకుని మనతోపాటే తినొచ్చు. లేదంటే అతని తిండి అదీ సెపరేట్" అన్నాడు అవనీష్.

"అంతేలే" అంది ప్రమద్వర.

శర్మిష్ఠ మౌనంగా ఉండిపోయింది. ఆమె మనసు ఆనందడోలికలలో ఊగుతోంది. ఆమెకు ప్రఫుల్ మొదటిచూపులోనే చాలా ఆత్మీయంగా అనిపించాడు. అతనివైపుకి తను అంతగా ఆకర్షితురాలవడం ఎందుచేతనో ఆమెకు అర్థం కాలేదు.

అతను అలా చేయిపట్టి లాగగానే తన తనువేకాక మనసు కూడా అతనివైపుకి ఉరుకులెత్తింది. గుండె దడదడలాడింది. ఇంకా ఏమేమి చేస్తాడో అని ఎదురు చూపు. కానీ ఎవరోతట్టి లేపినట్లు ఆ పరవశత్వంలో నుంచి బయటకు వచ్చేసింది.




న్యాయం, మానవవిలువలు వేరువేరు కావు... మన వ్యవస్థలు న్యాయం, నైతికత అనే రెండు స్తంభాలపై ఆధారపడున్నాయి.

-జస్టిస్ ఎన్.వి.రమణ, సుప్రీమ్‌కోర్టు జడ్జి

రాజ్యసభ సమావేశాలు భగ్నం కాకుండా వుండేందుకు ఎప్పటికప్పుడు సమావేశాలు జరిపాను.

-వెంకయ్యనాయుడు, ఉపరాష్ట్రపతి



దండెంపైన వేసి ఉన్న టవల్‌తో చేతులు తుడుచుకుని మళ్ళీ లోపలికి తీసుకెళ్ళి గదులు అవీ చూపించింది. చిన్న రూమ్స్ రెండు ఉన్నాయి ఒక చిన్నహాల్, ఒక బెడ్‌రూమ్, ఒక కిచెన్ అండ్ టాయిలెట్‌తో కంఫర్ట్‌గా ఉంది. చాలా నీట్‌గా ఉంది. బెడ్, సోఫా, కిచెన్ సామాను, గ్యాస్ అన్నీ అమర్చి ఉన్నాయి.

"బాగుందా" అడిగింది మళ్ళీ.

"చాలా బాగుంది. ఎప్పుడు షిఫ్ట్ అవమంటావు?" అన్నాడు ప్రఫుల్.

"నీ ఇష్టం. రేపే వచ్చేయవచ్చు. డాడీతో మాట్లాడు" అంది శర్మిష్ఠ.

"మీ డాడీ ఎక్కడ పనిచేస్తారు" అన్నాడు.

"యూనివర్సిటీలోనే. ఆయన లైబ్రేరియన్" అంది శర్మిష్ఠ.

"ఓకె" అన్నాడు.

కిందకు వెళ్ళాక తాళంచెవి మళ్ళీ బోర్డులో పెట్టేసి లోపలికి తన గదిలోకి వెళ్ళిపోయింది శర్మిష్ఠ. వెళ్తూ వెళ్తూ చేతితో సైగచేసింది కాల్ చెయ్యమని.

తర్వాత ఒక మధురమైన నవ్వు అతనివైపుకి విసిరి వెళ్ళిపోయింది.

"చూశావా బాబూ. నీకు నచ్చిందా!" అడిగాడు అవనీష్.

టైమ్‌కి ఏముంటే అది తిందువుగాని" అన్నాడు అవనీష్. అవనీష్ భార్య ప్రమద్వర కూడా వచ్చి ప్రఫుల్‌ని చూసింది. అందరూ సంతృప్తిచెందాక టీ ఇచ్చి అతన్ని పంపించారు.

ప్రఫుల్ వెళ్ళిన తర్వాత కుటుంబసభ్యులంతా హాల్‌లో కూర్చుని అతని గురించి మాట్లాడుకున్నారు. షూస్ బయట వదిలి లోపలికి వచ్చాడు అన్న విషయం వాళ్ళకు బాగా నచ్చింది.

"అవును అలాగే ఉండాలి. బయట తిరిగిన షూస్‌తో అలాగే ఇంట్లోకి వస్తే ఎంత చెత్తగా ఉంటుందో. ఆ విషయంలో మనవాళ్ళకంటే సౌత్‌వాళ్ళు నయం" అంది ప్రమద్వర.

"నేనూ అదే అంటున్నా. ఆ అబ్బాయి సౌత్ ఇండియన్‌లా ఉన్నాడు. వాళ్ళకి మంచీ మర్యాద ఎక్కువ" అన్నాడు అవనీష్.

"రెండవ అంతస్తుకి ఎక్కి దిగేసరికి నీకులాగానే అతనికి కూడా మోకాళ్ళ నొప్పులు వస్తాయేమో బాబా" అంది శర్మిష్ఠ.

గట్టిగా నవ్వాడు అవనీష్. "అదీ నిజమే" అన్నాడు నవ్వాపుకుంటూ.

"ఇక్కడే తింటాడులెండి. మాటిమాటికీ పైకి, కిందకు తిరగడం ఎందుకు?" అంది ప్రమద్వర.

అబ్బాయిలకు అలా శారీరక సాన్నిహిత్యం ఉంటే చాలట. కానీ తర్వాత ఆ అమ్మాయిని పట్టించుకోరట. ఒకసారి మనసిచ్చాక ఆ మనసు మరల్చుకోలేక వేదనపడాల్సింది అమ్మాయేనట.

తన ఫ్రెండ్స్ చెప్తుంటే వింది. ఎంతోమంది అలా వేదనను అనుభవించినవాళ్ళని గురించి కథలు కథలుగా చెప్పుకునేవారు.

ఒకరిద్దరిని తనుకూడా చూసింది. ప్రఫుల్ కూడా అలాగే చేస్తాడా. తనని సొంతం అనుకున్నాక పక్కన పడేసి మళ్ళీ కొత్తభామల వెంట తిరుగుతాడా!

ఏమో? ఎలా తెలుసుకోవడం. ఈ ఆలోచనలతో ఆమె సతమతమవుతూ తన గదిలోకి వెళ్ళిపోయింది. ఆ ఇంటినుంచి బయటకు వచ్చాక హోటల్ వైపుగా కొంతదూరం సైకిల్ తొక్కాడు ప్రఫుల్.

కానీ శర్మిష్ఠతో మాట్లాడాలి అనిపించి సైకిల్ ఒక పక్కగా ఆపి రెండు మూడుసార్లు ఆమె మొబైల్‌కి రింగ్ చేశాడు.

ఆమె ఎంతకీ ఫోన్ తీయకపోయేసరికి రకరకాల అనుమానాలు చుట్టుముట్టాయి అతన్ని.

తను ఆమె చెయ్యి పట్టుకున్న విషయం ఎవరైనా చూసి వాళ్ళ నాన్నకు చెప్పేశారా? లేక తను అలా చొరవ చూపడం శర్మిష్ఠకే నచ్చలేదా? లేక ఒంటరి

అబ్బాయికి అద్దెకు ఇవ్వడానికి వాళ్ళ అమ్మ గారు ఒప్పుకోలేదా? ఏమైంది, ఏమైంది అంటూ మదన పడ్డాడు. నాలుగోసారి ఫోన్ చేశాడు.

అక్కడ టేబుల్‌పైన ఫోన్ వైబ్రేట్ అవుతూ ఉంటే చూసింది. ప్రఫుల్ పేరు కనిపించింది. వెంటనే తీసి ఆన్సర్ చేసింది. "హలో" అంది.

ఆమె ఆన్సర్ చేసేసరికి ఎక్కడలేని సంతోషమూ కలిగింది. తన గురించి ఏమీ నెగెటివ్‌గా లేదు అన్న ఆనందం అతన్ని ఉల్లాసపరిచింది, ఆమె గొంతు వినగానే.

"ఏయ్ ఏంటి బిజీనా" అన్నాడు ప్రఫుల్.

"హా... అమ్మావాళ్ళు నీ గురించి డిస్కస్ చేస్తున్నారు" అంది శర్మిష్ఠ.

అప్పటివరకు అతడిని వేధించిన అనుమానాలు సూర్యరశ్మికి కరిగిన మంచులా విడిపోయాయి.

"నేను నచ్చానా. నన్ను ఇంట్లోకి రానిస్తారా లేదా" ఆదుర్దాగా అడిగాడు ప్రఫుల్.

"అది నీ ప్రవర్తన మీద ఆధారపడివుంటుంది. రాముడు మంచి బాలుడు అన్నట్లు ఉంటావా...

కృష్ణుడు అల్లరి బాలుడు అన్నట్లు ఉంటావా..." అడిగింది శర్మిష్ఠ.

"నువ్వెలా ఉండమంటే అలా ఉంటాను. జస్ట్ నాతో జీవితాంతం తోడుగా నువ్వుంటానంటే చాలు" అన్నాడు ప్రఫుల్.

ఒక్కసారిగా కోటివీణలు మోగినట్లు అనిపించింది ఆమెకు. వసంతవేళలో కోకిలలు కచేరీ చేసినట్లు అనిపించింది ఆమెకు.

అంతలోనే తనని తాను కంట్రోల్ చేసుకుంటూ "ఓ ఓ చాలు చాలు. మరీ ఓవర్ అయిపోతున్నావే! ముందు నన్ను ఇంప్రెస్ చెయ్ అప్పుడు చూద్దాం" అంది శర్మిష్ఠ.

అంతలో ప్రమద్వర "శర్మిష్ఠా..." అని పిలవడం వినిపించి, "అమ్మ పిలుస్తోంది మళ్ళీ కాల్ చేస్తాలే" అని కాల్ కట్ చేసింది శర్మిష్ఠ.

తర్వాత కాల్ చేస్తానంది కదా అని ఉత్సాహంగా మళ్ళీ సైకిల్ తొక్కడం మొదలుపెట్టాడు. కానీ అంతలోనే ఎవరో "హలో దాదా" అంటూ పిలవడంతో వెనక్కి తిరిగి చూశాడు ప్రఫుల్.

తనకి అడ్రస్ చెప్పిన యువకుడు కనిపించాడు. అతన్ని చూసి స్నేహపూర్వకంగా నవ్వాడు ప్రఫుల్.

"అడ్రస్ కరెక్ట్‌గానే ఉందా?" అన్నాడు దత్తు.

"హా... థ్యాంక్స్ అగైన్" అన్నాడు ప్రఫుల్.

"ఇక్కడ ఎప్పుడూ చూడలేదే..." అన్నాడు దత్తు ఆర్ద్రోక్తిలో.

"నేను ఈ మధ్యనే విశ్వభారతి యూనివర్శిటీలో చేరాను. నా పేరు ప్రఫుల్ రావ్" అన్నాడు.

"ఓ అలాగా. అవనీష్ ఛటర్జీ మీరు ఏమైనా రిలేషన్ అవుతారా?" అడిగాడు దత్తు కుతూహలంగా.

"నో, నో. నేను పిజి అకామిడేషన్ కోసం వెతుకుతున్నాను" అన్నాడు ప్రఫుల్.

"వాళ్ళింట్లో ఏమీ ఖాళీ లేదే?!" అనుమానంగా ఆసక్తిగా అడిగాడు దత్తు.

"వాళ్ళబ్బాయి ఢిల్లీ వెళ్ళిన తర్వాత పెంట్‌హౌస్ ఖాళీగా ఉందని తెలిసింది" అన్నాడు ప్రఫుల్.

"అలాగా. ఎవరు చెప్పారు మీకు. ఇంతకీ అది మీకు ఇచ్చారా" అడిగాడు దత్తు.

"ఎవరో అంటుంటే విన్నాను. నేను అడ్వాన్స్ ఇచ్చేశాను" అన్నాడు ప్రఫుల్.

దత్తు ప్రశ్నలమీద ప్రశ్నలు గుప్పిస్తూ ఉంటే ప్రఫుల్‌కి అనుమానం వచ్చింది.

వీడెవడో నాకు కాంపిటీషన్ క్రియేట్ చేస్తున్నాడే అనుకుంటూ. అయినా ఈ కాకి ముఖంగాడికి

నటన, నిర్మాణం

కన్నడపిల్ల పారుల్ యాదవ్ తన పరిధిని విస్తృతం చేసుకునే పనిలో పడింది. హిందీ క్వీన్ కన్నడ వర్షన్‌లో నటించడంతోనే సరిపుచ్చుకోకుండా నాలుగు దక్షిణాది భాషల్లో తీస్తున్న ఈ సినిమాకు సహనిర్మాతగా ఉంది.

"'క్వీన్'లో పాత్ర బహుళపనులతో ముడిపడి ఉన్నది. అదే మాదిరి నేను కూడా బహుళబాధ్యతల్ని ఇష్టపడతాను. అందుకే నేను పాత్రతో కనెక్టయి, భాగం కావడానికి ఇదే సరైన ప్రాజెక్టుగా భావిస్తున్నాను. నటన, నిర్మాణబాధ్యతలన్నీ ప్లానింగ్‌నుబట్టి వుంటాయి. నేను రెండింటినీ బ్యాలెన్స్ చేసుకుంటున్నాను" అని తెలిపింది పారుల్.





జోష్... జోష్...

'కృష్ణగాడి వీర ప్రేమగాథ' సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టిన పంజాబీ పోరి మెహరీన్ ప్రస్తుతం వెరీబిజీ. వరుస అవకాశాలు అందుకుంటూ ఖుషీఖుషీగా ఉంది.

'నోటా'లో విజయ్‌దేవరకొండ సరసన, 'ఫన్ అండ్ ఫ్రస్టేషన్'లో వరుణ్‌తో నటిస్తున్న మెహరీన్ తాజాగా మరో రెండు చిత్రాలు అందిపుచ్చుకున్నది. ఆదిలో ఊపందుకుని, మధ్యలో కాస్తంత బ్రేక్ వచ్చినా, ఇప్పుడైతే ఈ అందాల బొమ్మ ఫుల్ జోష్‌తో ఉంది.

దొండపండులాంటి శర్మిష్ఠకావాలా అనికూడా అనుకున్నాడు. మొదట్లో ఉన్న స్నేహభావం అర్జెంటుగా ఆవిరి అయిపోయింది.

అంతేలే అందమైన అమ్మాయి ఉన్నఇంట్లో ఏం జరుగుతూ ఉందో ఆ వీధి అనేమిటీ పేట మొత్తానికీ కావలసిందే. ముఖ్యంగా పనీ పాటా లేకుండా తిరిగే కుర్రాళ్ళకి అదే పెద్దపని అని తిట్టుకున్నాడు.

"సరే నేను వస్తాను, కాస్త అర్జెంట్ పని ఉంది" అని సైకిల్ ఎక్కుతూ,

"మీ పేరు అడగడం మరిచిపోయాను" అన్నాడు ప్రఫుల్.

అతనిమాట వినబడనట్లు "సరే, సరే బై అలాగైతే" అంటూ వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు దత్తు.

ఫోన్ ఎత్తి అతని ఫోటో వెనకనుంచే తీసుకున్నాడు ప్రఫుల్. 'ఏంటీ వీడు వింతగా ప్రవర్తిస్తున్నాడు. వీడితో జాగ్రత్తగా ఉండాలి' అనుకున్నాడు ప్రఫుల్.

సైకిల్ తొక్కడం మొదలుపెట్టి దగ్గరలో కనబడిన ఒక షాప్‌కి వెళ్ళి ఒక పెద్ద చాక్లెట్ తీసుకున్నాడు. తర్వాత బెనర్జీకి ఫోన్ చేశాడు.

అతను ఇంట్లో ఉన్న విషయం కనుక్కుని "గుడ్ న్యూస్, నాకు పిజి అకామిడేషన్ దొరికింది" అన్నాడు ప్రఫుల్ ఆనందంగా.

"నాకు తెలుసు. ఇప్పుడే అవనీష్ చెప్పాడు నువ్వు అడ్వాన్స్ ఇచ్చావని. అవనీష్ చాలా మంచివాడు. వాళ్ళది మంచి ఫ్యామిలీ" అన్నాడు బెనర్జీ.

"నేను ఒకసారి మీ ఇంటికి రావచ్చా ఇప్పుడు" అన్నాడు ప్రఫుల్.

"ప్రఫుల్‌బాబూ యు ఆర్ ఆల్వేస్ వెల్‌కమ్. తప్పక రావచ్చు" అన్నాడు బెనర్జీ సాదరంగా ఆహ్వానిస్తూ.

అమిత్‌కి చాక్లెట్ ఇవ్వాలి అనుకుంటూ బెనర్జీ ఇంటివైపు సైకిల్ పోనిచ్చాడు ప్రఫుల్.

ప్రఫుల్‌తో మాట్లాడిన తర్వాత దత్తు తిన్నగా బిప్లవ్ దగ్గరకు వెళ్ళాడు.

తనకు తెలిసినదంతా చెప్పాడు. అతను చెప్పినది విని బిప్లవ్ చాలాసేపు మాట్లాడలేదు.

అతనిలో ఆవేశం మెల్లమెల్లగా పెరిగింది. "దత్తు, ఆగి ప్రయోజనం లేదు. వాడు రేపు ఆ ఇంట్లో కాలు పెట్టడానికి వీలులేదు. కాలో, చెయ్యో కాదు, ఏకంగా లేపేయడమే!

ఎంత ఖర్చయినా ఫరవాలేదు. చెప్పు నీ మనుషులకు. కావాలంటే బీర్ భూమ్ నుంచి మనుషులను తెప్పించు. సుపారీ ఇచ్చెయ్" డిక్లేర్ చేశాడు బిప్లవ్.

అతని మాటలు ఎవరైనా విన్నారాఅన్న భయంతో అటూ ఇటూ చూశాడు దత్తు. "ఒకె బిప్లవ్ దా, నువ్వు కొంచెం మెల్లగా మాట్లాడు. ఇలాంటివి బయటకు తెలిస్తే మనం లోపలికి పోతాం" అన్నాడు గొంతు బాగా తగ్గించి.

"సరే, ఇప్పుడు చెప్పు ఏం చేస్తావో" అడిగాడు బిప్లవ్ గొంతు తగ్గించి.

"నువ్వు ఆవేశంలో అన్నావా, నిజంగానే అన్నావా?" అడిగాడు దత్తు.

"ఆవేశంలోనే అన్నా, కాని నిజంగానే అన్నా. వాడు ఆమెకి చాలా దగ్గర అవుతున్నాడు. వదిలేస్తే ఇక ఎప్పటికీ నాకు శర్మిష్ఠ దక్కదు. అది నేను తట్టుకోలేను" అన్నాడు బిప్లవ్.

తలపట్టుకుని కూర్చున్నాడు దత్తు.

తీవ్రమైన ఆలోచనల్లోకి వెళ్ళిపోయాడు. ఎవరి ద్వారా తన ఫ్రెండ్‌కి కావలసిన పని చేయించగలడు అనేది ఆలోచిస్తున్నాడు అని అర్థం అయింది బిప్లవ్‌కి. మెల్లగా లేచి గదిలో ఉన్న చిన్న ఫ్రిజ్ దగ్గరకివెళ్ళి అందులోనుంచి మందుబాటిల్ తీశాడు. రెండు గ్లాసులు పెట్టాడు.

మళ్ళీ వెళ్ళి ఐస్ క్యూబ్స్, సోడా తెచ్చాడు.

గ్లాసుల్లో మద్యం పోసి ఒకటి దత్తుకి దగ్గరగా పెట్టి రెండోది తను తీసుకుని కొద్దికొద్దిగా తాగడం మొదలుపెట్టాడు.

తన మస్తిష్కాన్ని స్లో చేసేది, దత్తు మస్తిష్కాన్ని మరింత సునిశితంగా మార్చేది ఒకటే 'మందు' అనే ఆలోచన వింతగా అనిపించింది అతనికి. కాని దాన్ని పక్కకు నెట్టి దత్తు నోట వెలువడబోయే ప్రణాళిక కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు.

"తినడానికి ఏముంది" అన్నాడు దత్తు.

మళ్ళీ లేచి వెళ్ళి కారంగా ఉన్న వేయించిన పల్లీలు ఉన్న ప్లాస్టిక్ కవర్ తెచ్చాడు. దాన్ని ఓపెన్ చేసి ఆ రోజు న్యూస్ పేపర్‌లో వేశాడు.

"లారీ గుద్ది యువకుని దుర్మరణం" అని ఒక న్యూస్ హెడ్డింగ్ కనిపించింది దత్తుకి.

గ్లాసు అందుకుని మందు తాగుతూ పల్లీలు కొద్దిగా నోట్లో వేసుకున్నాడు. తర్వాత పల్లీలు పక్కకి జరిపి న్యూస్ మొత్తం చదివాడు.

అతని మనసులో ఒక రాక్షస ప్రణాళిక రూపుదిద్దుకుంది. "వాడు ఎక్కడ ఉంటాడో తెలిసిందా" అడిగాడు బిప్లవ్.

"బిట్టుకి చెప్పాను వాడిని ఫాలో చెయ్యమని. వాడు ఎక్కడ తింటాడు. ఎక్కడ ఉంటాడు అన్న వివరాలు కనుక్కుంటాడు. నీడలా వాడి వెంటే ఉంటాడు.రేపు వాడు చచ్చేవరకు వాడిని ఫాలో చేస్తాడు బిట్టూ" అన్నాడు దత్తు.

"శభాష్! దత్తూ! నువ్వు అసలైన మిత్రుడివి" అన్నాడు బిప్లవ్ గ్లాస్ పైకెత్తి "డ్రింక్ ఫర్ హిజ్ డెత్. చీర్స్" అంటూ.

ఆ రోజు అమిత్ అతనికి మంచి ఫ్రెండ్ అయిపోయాడు. చాలా బెంగాలీ పాటలుపాడి వినిపించాడు. ముద్దుముద్దు మాటలతో ఆ బుడతడు పాడే పాటలకు చప్పట్లు కొడుతూ ఎంతో ఆనందించాడు ప్రఫుల్.

ఒకపేపర్‌పైనపెన్సిల్‌తోవాడిబొమ్మగీసి ఇచ్చాడు. అది చూసుకుని మురిసిపోయాడు అమిత్.

వాళ్ళ అమ్మది, నాన్నది కూడా బొమ్మలు గీయమని ఒకటే మారాం చేశాడు.

కానీ బెనర్జీ వారించాడు.

ఇలా చేస్తే అంకుల్ మళ్ళీ రారు నీతో ఆడుకోవడానికి అని బెదిరించాడు.

ఇంకా ఉంది

ఫర U

True rapport within an organization cannot be developed without a commitment to truth

శక్తినిచ్చే కిస్మిస్

ఈ సీజన్‌లో శ్వాసనాళికల్లో కఫం పేరుకోవడం జరుగుతుంటుంది. ఈ కఫాన్ని తొలగించడంలో ఎండుద్రాక్ష బాగా సాయపడతాయి.

కిస్మిస్‌పండ్లు ప్రతిరోజూ తింటుంటే శరీరంలో పులుపు స్వీకరించే శక్తిగల ఆమ్లాలు సమతుల్యం అవుతాయి. జ్వరం రాదు. ఓ గ్లాసు పాలతో, కొన్ని కిస్మిస్‌లు జతచేసి తీసుకుంటే ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులనుంచి ఉపశమనం కలుగుతుంది.

పది కిస్మిస్ పండ్లు నీటిలో వేసి, గుజ్జుగా చేసుకుని తింటుంటే నరాలకు శక్తి చేకూరుతుంది.వీటిలో ఐరన్ అధికంగా వుంటుంది కాబట్టి, రక్తహీనతకు మంచి మందుగా పనిచేస్తుంది. ◆

చాలినంత నిద్ర

డయాబెటిస్‌గలవారు తగినంత నిద్రపోవడం అవసరం అంటున్నారు నిపుణులు. చాలినంత నిద్ర పోకపోతే వాళ్ళలో ఆలోచనాశక్తి తగ్గుతుందని మతిమరపు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఊరికే మంచంమీద పడుకోవడం కాకుండా మంచి నిద్ర పోవడం ముఖ్యం.

ఆరుగంటలసేపు గాఢంగా నిద్రించినవాళ్ళలో మెదడు చురుగ్గా వుంటుందని, సరిగ్గా నిద్రపట్టక అటూ ఇటూ దొర్లేవారిలో మెదడు పనితీరు తగ్గుతుందని, ఫలితంగా నెమ్మదిగా జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని వివరించారు. ◆

పొన్నగంటికూర

ఆకుకూరలలో తక్కువగా వాడే పొన్నగంటిఆకులో అనేక పోషకాలు ఉంటాయి. ఇది కంటికి అపారమైన మేలుచేస్తుంది. సామాన్యుని బంగారు భస్మంగా దీన్ని ప్రాచీనకాలంనుంచి పరిగణిస్తున్నారు.

క్యాలరీలు, కార్బోహైడ్రేట్లు, క్యాల్షియం, పొటాషియం, ఎ, సి విటమిన్లు ఇందులో బాగా లభిస్తాయి.



Courtesy : VANITHA

జీవక్రియ లోపాలను సరిచేసే గుణం కలిగివుంటుంది. డయాబెటిస్ గలవారిలో కణజాలం దెబ్బతినకుండా పరిరక్షిస్తుంది. కంటిచూపును పరిరక్షిస్తుంది. తరచూ తింటుంటే ఫలితాలు త్వరితంగా కనిపిస్తాయి.

బ్యాక్టీరియా, వైరల్ జ్వరాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది. క్రమం తప్పకుండా తింటుంటే అనేక వ్యాధుల నుంచి పరిరక్షించుకోవచ్చు. ◆

ఆరోగ్యప్రదం

క్యారెట్, గుమ్మడి,దోస, టమోటో, చెర్రీ, అరటిపండ్లు, మామిడి, ఆప్రికోట్స్, ఆకుకూరల్లో లభించే కెరొటిన్ వల్ల ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా వుంటుంది.

దీనిలోని యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యాన్ని చక్కగా పరిరక్షిస్తాయి.

కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. కెరొటిన్ క్యాన్సర్లనుంచి పరిరక్షిస్తుంది. ఫ్రీర్యాడికల్స్ చర్యల్ని అడ్డుకోగలదు. అల్జీమర్స్‌ను, వార్ధక్య లక్షణాలను నియంత్రిస్తుంది. రోగనిరోధకశక్తిని ఇనుమడింపజేస్తుంది.

ఎముకల్ని దృఢంగా వుంచడంలో, బ్యాక్టీరియాను అడ్డుకోవడంలో, ఊపిరితిత్తులు, ప్రేవుల్ని రక్షించడంలో కెరొటిన్ ప్రయోజనకరంగా వుంటుంది.

కాబట్టి కెరొటిన్ సమృద్ధిగా వుండే కూరగాయలు, పండ్లు తినడం అన్ని విధాలా శ్రేయస్కరం. ◆

దగ్గుతున్నారా?

ఉదయాన్నే లేచి బయటికి వెళ్ళినప్పుడు చలి కొరికేస్తుంటుంది. సీసాల కొద్దీ దగ్గు సిరప్ వాడుతున్నా మగతగా వుంటుంది కాని, ఫలితం నెమ్మదిగానే సాగుతుంది.ఇంట్లో తయారుచేసుకునే దగ్గు మందువల్ల ఉపశమనం దక్కుతుంది. ఇతర సమస్యలూ తలెత్తవు.

ఓ కప్పు నీటిలో అల్లంముక్కలు, నిమ్మకాయపై తొక్కలువేసి మరిగించి, వడకట్టి, చల్లారాక ఈ ద్రవంలో తేనె కలుపుకుని తాగుతుంటే దగ్గునుంచి ఉపశమనం కలుగుతుంది.

మూడు తప్పులు



మంచంమీదకు చేరగానే నిద్రపట్టిందంటే వాళ్ళు అదృష్టవంతులకిందే లెక్క. అలాకాకుండా పడకచేరినా నిద్రాదేవి కరుణించకపోయినా, మధ్యలో అనేకసార్లు మెలకువవస్తున్నా నిద్రచాలదు. ఈ లక్షణాలన్నీ నిద్రకోసం ప్రయత్నిస్తున్నప్పుడు ఏదో తప్పుచేస్తున్నారనడానికి సూచనలు.

నిద్రాభంగాన్ని కలిగించే తప్పిదాలు ఏమిటో గుర్తిస్తే సరిచేసుకుని సుఖనిద్రపోవడం సులువు అవుతుంది. సాధారణంగా చాలామంది చేసేటువంటి తప్పులు మూడువుంటాయి. వీటిని సక్రమంగా సరిచేసుకుంటే చాలు.





కాఫీ ప్లానింగ్

కాఫీ తాగడాన్ని ప్లాన్ చేసుకోవడం నిద్ర విషయంలో ఏ విధంగా తప్పిదం అవుతుందో అనుకోవచ్చు. కాని, ఒక్క సిప్ కెఫైన్ తీసుకున్నా, అది నిద్ర సైకిల్‌కు భంగం కలిగిస్తుందని అర్థం చేసుకోవాలి.

చాలామంది కాఫీ తాగడాన్ని అవసరంగాకంటే, ఓ అలవాటుగా మార్చుకుంటారు. ఈ అలవాటువల్ల రాత్రివేళ నిద్ర బాగా ప్రభావితం అవుతుంది. నిద్ర సరిగ్గా పట్టకపోతే పగటివేళ కాఫీ అవసరం మరింత ఎక్కువ అవుతుంది. రాత్రి నిద్రకు మళ్ళీ బ్రేక్. ఇదో వలయం మాదిరి సాగుతుందన్న మాట.

ఏం చేయాలి?: మధ్యాహ్నం రెండు గంటలతర్వాత ఎటువంటి కెఫైన్‌గల పానీయాన్నీ తాగకూడదు.

ఉదయంవేళ కాఫీ ఒకటి, రెండు కప్పులు తాగేయాలి. మధ్యాహ్నానికి చేరువలో అవసరం అయితే ఇంకోసారి తాగి మానేయాలి.

ఇలా చేయడంవల్ల పగటివేళ పని చురుగ్గా సాగుతుంది, రాత్రివేళ నిద్ర బాగా పడుతుంది.

మనస్సు, శరీరం లగ్నం కావాలి

ఇంటికి చేరాక పనులు పూర్తిచేసుకుని, డిన్నర్ ముగించి పడక చేరాక శరీరాన్ని, మనస్సును కూడా నిద్రపోవాలన్న విషయంపైనే లగ్నం చేయాలి. కాని, చాలామంది పడకపైకి వెళ్ళాకకూడా తమ మనస్సును నిద్రపైన లగ్నం చేయరు.

టెలివిజన్ చూడడం, సామాజిక మాధ్యమాలు బ్రౌజ్ చేయడం వంటివి చేస్తుంటారు. ఈ పనులు నిద్రకు ఆటంకాన్ని కలిగిస్తుంటాయి. పడక చేరాక ఇటువంటి ఏ కార్యకలాపాలజోలికీ వెళ్ళకూడదు.

నాణ్యమైన నిద్రకోసం విశ్రాంతిపూరిత, సౌకర్యవంతమైన వాతావరణాన్ని సృష్టించుకోవాలి. గోరువెచ్చని నీటి స్నానం చేయాలి. కొందరికి పుస్తకాలు చదువుతుంటే నిద్ర వస్తుంది. ఇంకొందరికి మంచి సంగీతం వింటే బాగుంటుంది.

ఎక్కువ కాంతిని అస్సలు ఇష్టపడనివారుంటారు. తేలికపాటి యోగాసనాలు, స్ట్రెచింగ్ చక్కగా నిద్రపోవడానికి ఉపకరిస్తాయి. ఏది సూటవుతుందనుకుంటే వాటిని చేస్తుండాలి. ఏ పని చేస్తే రిలాక్సింగ్‌గా వుంటుందనుకుంటే, ఆ పనిని ప్రతిరోజూ రాత్రి పడుకోవడానికి ముందు అనుసరించాలి. క్రమం తప్పని అలవాటుగా అలవరుచుకుంటే, చక్కని నిద్రకు మార్గం సుగమం అవుతుంది.

టెలివిజన్

చాలామంది నిద్రకు ఉపక్రమిస్తూ టెలివిజన్‌ని అలాగే ఉంచేస్తారు. నిద్రపోతుంటే ఆ సౌండ్లు సౌకర్యంగా ఉంటాయని భావిస్తారు.

వాటి నడుమ నిద్రఅయితే పట్టవచ్చు. కానీ టెలివిజన్ స్క్రీన్ నుంచి వెలువడే నీలికాంతులు నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. నిద్ర ప్రమాణాలను తగ్గిస్తాయి. తరచూ మెలుకువ వచ్చేస్తుంటుంది.

ఏం చేయాలి?: చుట్టూ ఏ శబ్దాలూ లేకపోతే నిద్ర పట్టదు అనుకుంటే నెమ్మదిగా, రిలాక్సింగ్‌గా వినపడే సంగీతం కోసం రేడియో లేదా టేప్‌రికార్డర్ వంటివి పెట్టుకోవాలి. వైట్‌నాయిస్ మిషన్లు కూడా ఇవి రిలాక్సింగ్‌గా, సహజమైన శబ్దాలను ఇస్తుంటాయి.

ఈ తప్పులను సరిచేసుకుంటే హాయిగా, ప్రశాంతంగా నిద్రపోవచ్చు. నిద్రాభంగాలు, ఆటంకాలు ఉండవు. మంచి నిద్రపోతారు.

కాబట్టి, పగలంతా హుషారుగా, చురుగ్గా, ఉత్సాహంగా పనులు చేసుకోగలుగుతారు. వీటి తాలూకు సంతృప్తి మరింత మంచినిద్రని ఇస్తుంది.

Courtesy : B+VE

అంతా రాజకీయమే

కౌగిలింత కష్టాలు

పాకిస్తాన్ ప్రధానిగా ఇమ్రాన్‌ఖాన్ ప్రమాణ స్వీకారంచేస్తున్న వేళ అక్కడి ఆహ్వానం అందుకుని పాకిస్తాన్‌కి వెళ్ళినవాడు నవజోత్‌సింగ్. అతను గతంలో క్రికెటర్, ఆ తర్వాత బి.జె.పి. ఎమ్.పి., ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ., పంజాబ్ రాష్ట్రమంత్రివర్గంలో మంత్రి కూడా.

అటువంటి నవజోత్‌సింగ్ పాకిస్తాన్‌లో అడుగు పెట్టినప్పటినుండి అతి ఉత్సాహం ప్రదర్శించాడు. వేదికమీద ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కరచాలనం బాగానే వుంది కాని పాకిస్తాన్ సైనికదళాల ప్రధానాధికారిని కౌగిలించుకోవటంవల్ల ఇబ్బందుల్లో పడ్డాడు. ఒకవైపు పాక్ సైనికులు అప్రకటిత యుద్ధంతో భారత సైనికులను చంపేస్తుంటే ఆ సైనికుల చీఫ్‌ని కౌగిలించుకోవటం ఏమిటి!

ఈ ప్రశ్న ప్రజలు వేసేసరికి కాంగ్రెస్ కూడా ఇబ్బందిలోపడతామని భావించి నవజోత్‌సింగ్ చేసింది సమర్థించలేం అని ప్రకటించాల్సివచ్చింది. ఇదే సమయం అని,సిద్దును 'మంత్రిపదవి నుండి తొలగించండి' అంటూ బి.జె.పి. ఒత్తిడి పెంచింది. ఇక ఇప్పుడు నవజోత్ సిద్దూకి, కౌగిలి కష్టాలు వెంటనే వదిలేలా లేవు. ◆

దిగక తప్పటంలేదు

ఒక సర్వే తర్వాత మరో సర్వే నరేంద్రమోడీ ప్రభ తగ్గుతోంది అని స్పష్టంచేస్తున్నప్పుడు 2019 ఎన్నికలకు ఆత్మవిశ్వాసం తగ్గి, ఎన్నికలకు ఎత్తుగడలను మార్చుకోక తప్పదు.

ఇదివరలో ఆహా... ఓహో...అని పొగిడిన బి.జె.పి. నాయకులు ఈసారి ఎన్నికల్లో గెలిపించలేకపోతే వారి స్థానాలకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. అటువంటి అవకాశంకోసం బి.జె.పిలోని కొందరు నాయకులు కాచుకుని కూర్చున్నారు.

కాబట్టి అమిత్ షా ఆలోచనలు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ పట్టు ఒకటి, రెండు మెట్లు దిగిరాక తప్పటంలేదు.

2014లోని మిత్రపక్షాల్లో తెలుగుదేశం పోగా మిగిలినవారిని బుజ్జగించాల్సిన అవసరం పెరిగింది. స్నేహితుడిలా నిలబడమని బతిమలాడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది ఇప్పుడు.

కొత్తగా ఎవరూ మిత్రులుగా చేరటంలేదు. ప్రస్తుతానికి భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం మెట్లు దిగివచ్చి బుజ్జగింపుల పర్వం ప్రారంభించాల్సిందే. ◆

అల్లుడి యాత్రలు

ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ వారు తమది సుతిమెత్తని హిందూత్వం అని నిరూపించే యత్నం మరోసారి చేస్తున్నారు.

గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలలో దేవాలయాలు, మఠాల చుట్టూ రాహుల్‌గాంధీ వరుసపెట్టి తిరిగినా అనుకున్నరీతిలో ఫలితాలు రాలేదు.

ఈసారి రాజస్థాన్‌లో తిరిగి దేవాలయాలతోనే ఎన్నికల ప్రచారం మొదలుపెట్టాడు.అయితే తన ఒక్కడి భక్తి సరిపోవటంలేదనుకున్నాడేమో తన బావనుకూడా దేవాలయాల చుట్టూ తిప్పుతున్నాడు. అత్తగారు కూడా సలహా ఇచ్చారో ఏమోగాని ప్రియాంక భర్త, రాబర్ట్ వాద్రా తిరుమల తిరుపతిలోని దేవాలయానికి వచ్చాడు.

చాలా భక్తిగా దర్శనం చేసుకుని ఫోటో కూడా తీయించుకున్నాడు. అంతేకాదు తాను చాలా దేవాలయాలు దర్శించబోతున్నట్టు చెప్పాడు.

గతంలో ఒంటరిగా ఎప్పుడూ రాబర్ట్ ఇలా దేవాలయాలకు వచ్చిన దాఖలాలు లేవు. కాబట్టి అల్లుడి తీర్థయాత్రల వెనక ఏముందో? ◆

లెక్కల్లోనే గొప్ప

చంద్రబాబునాయుడిలో ఒక ప్రత్యేకతవుంది. తనని భూతద్దంలో చూపించుకుంటాడు.సహకరించే మీడియావున్నందున అదిమరీ పెద్ద భూతద్దంలో చూపించినట్టవుతుంది.ఆయన అందమైన కంప్యూటర్ తెరలమీద ఎలాగైనా చూపించవచ్చు. ఎన్ని రంగులైనా అద్దవచ్చు.

ఎందుకంటే అది గ్రాఫిక్స్ కాబట్టి. సాఫ్ట్‌వేర్ నిపుణుల నేర్పు కాబట్టి. కాని వాస్తవంలో చూస్తే ఆయన చూపించేది 'హైప్' అని ఇట్టే అర్థమవుతుంది. అందుకు ఉదాహరణ అమరావతి.

ఐకానిక్ వంతెనలు అనేకం... ఆకాశహర్మ్యాలు అనేకం, విశాల వీధులు, దానిమీద అందమైన కార్లు,బస్సులు-ఇది కంప్యూటర్ తెరమీద చూపించిన అమరావతి. వాస్తవ అమరావతి అప్పులకు లబ్ధి చేకూర్చేందుకు కట్టినది. మొన్నటి వర్షాలకు సచివాలయంలోని డొల్లతనం బయటపడింది.

ఎటు చూసినా లీకవుతున్న గదులు, చిత్తడి నేలను తలపించే పరిసరాలు, కురిసిన నీరు ఎటుపోతుందో తెలియని పరిస్థితి. ప్రజలను ఊహల్లో విహరింపచేసే పథకాలు వారానికి ఒకటి అమలు. ఇటువంటి లెక్కలలో మాత్రం చంద్రబాబు నాయుడును మించటం కష్టం. ◆

విషాదంలో వివాదం

కేరళలో ప్రకృతి విలయతాండవం ప్రదర్శించింది. జిల్లాలకు జిల్లాలు మునిగిపోయాయి.

లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఈ సమయంలో కూడా తాము మనుషులం కామని నిరూపించుకున్నారు కొందరు.

ప్రకృతి విలయతాండవానికి, మతాలకు, దేవుళ్ళకు, కోర్టు తీర్పులకు ముడిపెడుతూ సామాజిక మాధ్యమాన్ని దుర్వినియోగం చేశారు, చేస్తున్నారు కూడా.

అయ్యప్ప గుడిలోకి మహిళల ప్రవేశాన్ని అనుమతిస్తూ సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన తీర్పుకి 'భగవంతుని ఆగ్రహం ఇది' అని కొందరు కామెంట్ చేశారు. కేరళను దైవ ప్రదేశం అనటం ఆపి అల్లా రాజ్యంగా ప్రకటించండి.

అన్ని రకాల విపత్తులు ఆగిపోతాయని మరొకరు ప్రకటించారు. గట్టి కట్టడాలైన చర్చిలలోకి ప్రజలు ప్రవేశించి తల దాచుకుంటారు.

కేరళలో చర్చిలు అధికం కాబట్టి అలా వస్తారు. అలా వచ్చినవారిలో కూడా మత పెద్దలు మతపరంగా వివక్షత ప్రదర్శించటం దమనీయం. ◆

అంతా మాకే

'మా ఇంటికొస్తూ ఏం తెస్తారు... మీ ఇంటికి వస్తే ఏం ఇస్తారు' అనే సామెతలా వుంది... తెలంగాణ ప్రభుత్వం పద్ధతి.తమకు అదనంగా వచ్చిన వాటి గురించి అస్సలు మాట్లాడరు.

ఎందుకంటే వారికి అవి గుర్తుండవు. కాని తమ అవసరాలను తీర్చలేదని మాత్రం నిత్యం నానా యాగీ చేస్తుంటారు.

రెవిన్యూ దండిగా ఇచ్చే హైదరాబాద్ నగరం అందింది, 1956కి ముందు తెలంగాణలో లేని భద్రాచలం డివిజన్ అందుకున్నారు. అప్పులు జనాభా ప్రాతిపదికన, అరవై ఏళ్ళు సమిష్టిగా నిర్మించుకున్న ఆస్తులు ఎక్కడివి అక్కడివిగా పంచినా టి.ఆర్.ఎస్‌కి తృప్తి లేదు.


పోలవరం ముంపు మండలాలు మళ్ళీ మాకు రావాలని ఒక ఎమ్.పి. అంటాడు. జాతీయ విధానంగా నదుల అనుసంధానం అంటే ముందుగా మా తెలంగాణ అవసరాలు అంటాడో మంత్రి.

అన్నీ మాకే దక్కాలి అనే ఆలోచన, వాదన అంత సబబేనా అనేది ఆ ప్రభుత్వంలో వున్న వారికి కలగకపోవటమే ఆశ్చర్యం.

బొమ్మ బొరుసు

డా. వేదగిరి రాంబాబు





కథ కంటివెంట కన్నీరు

స్నేహశీలి, మృదుస్వభావి, సాహితీమూర్తి ఎందరికో స్ఫూర్తి అయిన డాక్టర్ వేదగిరి రాంబాబు, తెలుగు కథను సాహితీగిరులపై వుంచి అర్చించిన 'కథోద్ధారకుడు'. తను ఎక్కడ వుంటే అక్కడ సాహితీ సౌరభాలు పరిమళిస్తుంటాయి.

గుంటూరు జిల్లా చుండూరులో 1952 అక్టోబరు 14వ తేదీన జన్మించిన ఈయన రేడియో, దూరదర్శన్ ధారావాహికలు, బాలల సినిమాతో నంది అవార్డును అందుకున్నారు.

ఇప్పటివరకు 50 పుస్తకాలకు సృజన సాహిత్యం, 50 పుస్తకాలకుపైగా సంపాదకత్వం వహించడమేకాక, కథా సంకనాలకు కూడా సంపాదకత్వం వహించారు. 'తెలుగు పత్రికలు-ధోరణులు' అంశంపై పరిశోధనచేసి డాక్టరేట్ పొందారు.

అరసం-గుంటూరుజిల్లా శాఖ నిర్వహిస్తున్న అమరజీవి కొండేపూడి శ్రీనివాసరావు సాహితీపురస్కారాన్ని 2011లో అందుకున్నారు. వేదగిరి కమ్యూనికేషన్స్ క్రింద వందమంది రచయిత(త్రు)ల కథలసంకలనం అందించారు. అలాగే విజయనగరంలోని గురజాడ ఇంటిని పునరుద్ధరించారు.

అ.జో.వి.భో & కందాళం ఫౌండేషన్ (యు.ఎస్.ఎ.) వారినుండి 2018లో విశిష్ట సాహితీమూర్తి జీవితకాల సాధనా పురస్కారాన్ని (2018) అందుకున్నారు.

స్వాతి, నాన్‌ఫిక్షన్ ఇంటర్వ్యూలను మొదటిగా ప్రారంభించినప్పుడు అందులో చాలా ఇంటర్వ్యూలను స్వాతి తరపున రాంబాబు చేశారు.

వాటిలో ఖైదీల జీవితాల మానసిక స్థితిపై ప్రత్యేక పరిశోధన చేసి సీరియల్ కథనాలు అందించడమే కాక, జైళ్ళ అధికారులను గురించి చేసిన ఇంటర్వ్యూలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. వాటిని ఓ సంకలనంగా కూడా తీసుకువచ్చారు.

ఇస్కాన్, బ్రహ్మకుమారీస్, గాయత్రీ పరివార్‌పై వేదగిరి రాసిన 'ఆధ్యాత్మిక అడుగుజాడలు' డాక్యుమెంటరీగా, దూరదర్శన్ సీరియల్‌గానూ ఆదరణ పొందింది. దిద్దుబాటు, 'కలుపు మొక్కలు', 'దాసరి పాట' వంటి ప్రసిద్ధ కథలను 'కథావీధి' పేరుతో దూరదర్శన్‌లో ప్రసారం చేయించారు.

బాల సాహిత్యంలో తొలి చిల్డ్రన్ వీడియో మేగజైన్ 'ఇంద్రధనస్సు'ను ఏడు సంపుటాలుగా తీసుకువచ్చారు. దీనిని ముందుగా దూరదర్శన్‌లో ప్రసారం చేయించారు. దాదాపుగా 400 పైగా కథలను రాసిన రాంబాబు కథలు కొన్ని స్వాతిలో వచ్చాయి. ఇటీవల వేదగిరి రాంబాబు స్వాతికి పంపిన తన అముద్రిత రచనను ఈ సంచికలో అందిస్తున్నాం.

ఇలా సాహిత్యంలో పలు అంశాలపట్ల ఎంతో అవిరళ కృషి సల్పిన వేదగిరి రాంబాబు ఇక లేరు. ఆ సాహితీమూర్తికి నివాళులర్పిస్తోంది స్వాతి. ◆

హాస్పిటల్‌నుంచి రాగానే ఫ్రై పై బట్టలు మార్చుకున్న తర్వాత హాల్లోకి వచ్చి కూర్చోవడం సీతారామారావుకి అలవాటు. కానీ ఆ రోజు లోపలికి వస్తూనే సోఫాలో కూలబడ్డాడు.

మొహమంతా చెమటలు పట్టాయి. కళ్ళు మూసుకుని వెనక్కి వాలాడు. మంచినీళ్ళ గ్లాసుతో హాల్లోకి వచ్చిన అతని భార్య రుక్మిణికి ఆశ్చర్యం వేసింది.

"ఏంటండీ అలా ఉన్నారు?" భర్తపక్కనే కూర్చుని మంచినీళ్ళ గ్లాసు అందిస్తూ అంది రుక్మిణి.

ఒక్క గుక్కలో గ్లాసుడు నీళ్ళు తాగేసి గ్లాసుని భార్యకి అందించాడు. "ఏంటలా ఉన్నారు?" మళ్ళీ అదే ప్రశ్న వేసింది రుక్మిణి.

"ఇవాళ ఓ తప్పు చేశాను రుక్మిణీ. ఆమె భర్త ఆపరేషన్‌కి ముందు చెప్పిన మాటని పట్టించుకోలేదు" అన్నాడు. "ఏమడిగిందామె?"

"మేం ఏం చెప్పినా పేషెంట్‌కి ఆశ కలిగేట్టే చెప్తాం. ఆమెకీ అలాగే చెప్పాను, తప్పకుండా ఆపరేషన్ సక్సెస్ అవుతుందని". ఏ భార్యా భర్త ఆపరేషన్‌కి ముందు ఇలా అడగదు. నా ఖర్మ. 'నాకు ఇద్దరేకొడుకులు.వాలి, సుగ్రీవులు. ఆయన ఉంటే ఆయన సమర్థించుకోగలరు! నేను ఒట్టి అసమర్థురాలిని. వాళ్ళు కొట్టుకుంటుంటే ఏమీచేయలేను.అందుకే లాయర్నిపిలిపించి పక్కావిల్లు రాయిస్తాను" అంటూ ప్రాధేయపడింది.

అది చాలా క్రిటికల్ కేస్. పేషెంట్ పరిస్థితి చెప్పడం కష్టం. ఆ మాటంటే 'మరి ఆపరేషన్ ఎందుకు చేస్తున్నావని నిలదీస్తారు. పైగా రిస్క్ ఆపరేషన్స్ చేసి పేషెంట్‌ని బ్రతికించానని అందరూ అనుకోవడం అదో సరదా! అదే నాకు ఇవాళ నా మనశ్శాంతిని కరువుచేసింది. "ఏమైంది" అడిగింది రుక్మిణి.

"అతను టేబుల్ మీదే చనిపోయాడు. రాప్ చేయించి శవాన్ని బంధువులకు అప్పజెప్పమని, ఆమెకి కనిపించకుండా వచ్చేశాను. ఎందుకో చాలా గిల్టీగా అనిపిస్తోంది"

"భలేవారండి మీరు బ్రహ్మకాదుగా. మీ దగ్గర కొచ్చిన అందర్నీ బ్రతికించడానికి?"


"నేను ఆపరేట్ చేసి కొందర్నే బ్రతికించగలుగుతున్నాను. నా సర్జరీ పరిపూర్ణమైతే నేను అందర్నీ బ్రతికించగలగాలిగా?"

"అప్పుడు మీరు డాక్టర్ కాదు. గాడే అవుతారు. అనవసరమైన ఆలోచనలు కట్టి పెట్టి వాష్‌రూమ్‌లోకి వెళ్ళిరండి.వేడివేడిటిఫిన్ మీకోసం ఎదురు చూస్తోంది"

ఈ సంఘటనప్రభావం డాక్టర్ సీతారామారావు మీద బాగా పడింది.

తన దగ్గరకు వచ్చిన పేషెంట్లందరినీ పరీక్షించగానే అతను లేక ఆమె బంధువులకు పరిస్థితి ఉన్నదున్నట్లు చెప్పే శస్త్రచికిత్సల్ని చేస్తున్నాడు.

ప్రాక్టీస్ బాగా తగ్గిపోయింది. అయినా అతను పట్టించుకోలేదు. మనశ్శాంతి ముఖ్యమనుకున్నాడు. ఉన్నట్లుండి ఆ రోజు బాల్యమిత్రుడు రాజారావు నుంచి ఫోన్ వచ్చింది. "నిన్ననే మీ హాస్పిటల్‌లో మా ఫ్యామిలీ ఫ్రెండ్ వెంకట్రావ్‌ని చేర్చారు. ట్రీటింగ్ డాక్టర్ నీవేనని తెలిసింది. అందుకే ఈ ఫోన్.



నువ్వొకసారి అతడిని క్షుణ్ణంగా పరీక్షించు. అతని భార్య నిన్ను కలుసుకోవడానికి వస్తుంది. ఆవిడకు పరిస్థితి ఉన్నదున్నట్లు చెప్పావంటే ఆ తర్వాత ఏం చేయాలో వాళ్ళే నిర్ణయించుకుంటారు. కాస్త ఈ సాయం చేసిపెట్టు"

"తప్పకుండా" అని అతను హామీ ఇవ్వడంతో అతను ఫోన్ పెట్టేశాడు. డా॥ సీతారామారావు గబగబా వార్డులోకి వెళ్ళి పేషెంట్‌ని క్షుణ్ణంగా పరిశీలించాడు. రిపోర్టులన్నింటినీ నిశితంగా చూశాడు.

"రాజారావు మీకు ఫ్యామిలీ ఫ్రెండట కదా? వాడు ఇందాక ఫోన్ చేసి చెప్పాడు మీ గురించి. మీరు బాగా విశ్రాంతి తీసుకోవాలి. అమ్మా మీరు ఒక్కసారి నా క్యాబిన్‌కి రండి. మరికొన్ని మందులిస్తాను" గబ గబా తన క్యాబిన్‌కి బయలుదేరాడు.

ఇలాంటి విషయాలు పేషెంట్‌కి సరాసరి చెప్ప కూడదు. షాక్ తిని ఇంకా ముందే చనిపోతారు. అందుకే ఆమెను తన క్యాబిన్‌కి రమ్మన్నాడు.

మంచి వార్తయితే ఎలాగైనా చెప్పవచ్చు. ఇలాంటి వార్తలు చెప్పాల్సివచ్చినప్పుడే కష్టం! ఆమెకి ఎలా చెప్పాలా అని ఆలోచిస్తూ క్యాబిన్‌కి చేరాడు.

లోపలికి రాగానే ఎలా చెప్పాలా అనుకుంటూనే చెప్పేశాడు. తను మూడు నెలలకన్నా ఎక్కువ బతకడని! ఆ మాట వినడం ఆలస్యం రివ్వున వెళ్ళిపోయిందావిడ. తనంత డైరెక్ట్‌గా చెప్పకుండా ఉండాల్సిందేమో అనిపించింది డాక్టర్ సీతారామారావుకి.

మర్నాడు హాస్పిటల్‌కి వస్తూనే తన క్యాబిన్ దగ్గర ఎదురుచూస్తున్న పేషెంట్ రాజారావు భార్యని చూడగానే ఆశ్చర్యం వేసింది. అంతకన్నా విస్తుపోయాడు. కాస్త వెంటనే మా ఆయనను డిశ్చార్జ్ చేయండి అన్న మాటవిని. అటెండర్ రిస్క్ తీసుకుని తీసుకువెళ్తామని రాసిచ్చినప్పుడేమీ చేయగలడు?

డిశ్చార్జ్ చేశాడు.

ఆ తర్వాత బాయ్‌ద్వారా విన్న మాటలకు మరింత ఆశ్చర్యపోయాడు. నిన్న సాయంత్రం ఆమె అన్న వచ్చాడని. ఇద్దరూ క్యాంటిన్‌లో రెండుమూడు నెలల్లో చనిపోయేవాడిని హాస్పిటల్లో ఉంచి ఏ మూడునాల్గు లక్షలో ఖర్చుపెట్టడమెందుకు?

ఇంటికి తీసుకెళ్దామని అనుకున్నారని! డాక్టర్‌గారు నేను మీకు చెప్పేంతటి వాడిని కాదుగాని,

చనిపోతాడని తెలిసిన తరువాత ఎవరు చికిత్స చేయిస్తారు చెప్పండి.

వాడు తనకన్నా ముందునుంచి హాస్పిటల్‌లో పనిచేస్తున్నాడు. వాడి అనుభవాన్ని కొట్టిపడేయటానికి వీలులేదు. వెంటనే అతనికి గతంలో జరిగిన సంఘటన గుర్తువచ్చింది.

ఏది సమంజసం... ఏది కాదు.

బుర్ర తిరిగిపోతోంది డాక్టర్ సీతారామారావుకి. నాణేనికే కాదు, ప్రతివృత్తిలోనూ బొమ్మ-బొరుసు లాంటి పరిస్థితులు ఉంటాయని అర్థమైంది. డాక్టర్‌కి శస్త్రచికిత్సానైపుణ్యమే కాదు, విచక్షణాజ్ఞానమూ ఉండాలి! తనలో తనే గొణుక్కున్నాడు.

ఆ ప్రశంసలు మరువలేను



తెలుగువారిని 'చెలియా' అంటూ పలకరించిన అదితీరావ్ హైదరి అచ్చ తెలుగు అమ్మాయి. కాకపోతే కాస్త ఆలస్యంగానైనా టాలీవుడ్‌కు వచ్చి ప్రేక్షకులను 'సమ్మోహన'పరిచింది.

ఆమెతో ఇంటర్వ్యూ :

మీరు సినిమాల్లోకి రావాలని తొలినుంచీ అనుకునేవారా?

నేను చిన్నప్పటినుంచి డ్యాన్స్ నేర్చుకున్నాను. డ్యాన్స్ గ్రూప్‌తో కలిసి దేశవిదేశాల్లో భరతనాట్యం ప్రదర్శనలు ఇచ్చేదాన్ని.

ఒక ప్రదర్శనలో తమిళ డైరెక్టర్ శారదానాథన్ నన్ను చూశారు.సినిమాల్లో నటిస్తావా? అని అడిగారు. అలా నటినికావాలన్న నా కోరిక ఆమె ఆఫర్‌తో తీరింది. తను తీయబోయే 'శృంగారం' అనే సినిమాకు స్క్రీన్ టెస్ట్ సైతం చెయ్యకుండా నన్ను ఎంచుకున్నారు.

తెలుగులో ఆలస్యంగా సినిమాలు చేయడానికి కారణం ఏంటి?

నేను హైదరాబాద్‌కు చెందిన అమ్మాయిని అయినప్పటికీ ఢిల్లీలో ఎక్కువకాలం ఉన్నాను. సినీ అవకాశాలకోసం ముంబయి వెళ్ళాను.

ముందుగా బాలీవుడ్‌లో తర్వాత మణిరత్నం సినిమా 'చెలియా'లో నటించాను. బాలీవుడ్‌లో అంగీకరించిన ప్రాజెక్టులు ఉన్నందువల్ల తెలుగులో చెయ్యలేకపోయాను. ఇప్పుడు తెలుగులో వరుస అవకాశాలున్నాయి. ఏడాదికి ఒక్క తెలుగు సినిమా అయినా చేయాలన్నది నా ప్లాన్.

మీ కుటుంబ నేపథ్యాన్ని వివరిస్తారా?

నేను తెలుగు అమ్మాయినేనని చాలామందికి తెలియదు. అమ్మమ్మ, నానమ్మ కుటుంబాల పేర్లను నా పేరు పక్కన చేర్చుకోవడంతో పేరు అలా వుంటుంది. మా తాతగారు వనపర్తి జమీందారు రామేశ్వరరావుగారు.

హైదరాబాద్‌లో విద్యారణ్య స్కూలు స్థాపించింది మా అమ్మమ్మ శాంతా రామేశ్వర్‌రావు. వాళ్ళు నేను పుట్టకముందే వనపర్తి నుంచి హైదరాబాద్ వచ్చేశారు. నాన్న ఇషాన్ హైదరి.

అమ్మానాన్నలది ప్రేమవివాహం. నానమ్మ మహిళలకోసం హైదరీ క్లబ్ ప్రారంభించింది. రెండూ రాజరికకుటుంబాలే. అమీర్‌ఖాన్ భార్య కిరణ్‌రావ్ మా మేనమామ కూతురు.

తెలుగు ఎప్పుడు నేర్చుకున్నారు?

నేను ఢిల్లీలో పెరగడంవల్ల తెలుగు అంత బాగా

మీరు మరువలేని ప్రశంసలున్నాయా?

అమితాబ్ బచ్చన్‌గారి ప్రశంసను ఎప్పటికీ మర్చిపోలేను. 'నిన్ను తెరపై చూస్తుంటే చూపు తిప్పుకోలేం' అన్నారు.

అంత గొప్పవ్యక్తి నన్ను మెచ్చుకున్నప్పుడు గాల్లో తేలిపోతున్నట్లు అనిపించింది. 'పద్మావత్' విడుదలయ్యాక రేఖగారు పొగుడుతూ రాసిన ఉత్తరాన్ని ఎన్నటికీ మరువలేను.

రాదు. 'సమ్మోహనం' సినిమాలో నటిస్తున్నప్పుడు తెలుగు నేర్చుకున్నాను. డబ్బింగ్ చెప్పాలని నేను నిర్ణయించుకున్నాను.

మరి సినిమాల్లోకి వస్తానంటే మీ ఇంట్లోవాళ్ళు అభ్యంతరం చెప్పలేదా?

చెప్పలేదు. మా ఇంట్లోవాళ్ళు నా అభిప్రాయాలకు ఎనలేని విలువ ఇస్తారు. నేను నటిస్తానని చెప్పినప్పుడు వారు కాదనలేదు.

పరిశ్రమలోకి వచ్చాక బాధపడిన సందర్భాలు ఏవైనా ఉన్నాయా?

నటనకు సంబంధించినంతవరకు ఏనాడూ బాధపడలేదు. అయితే కొన్నిరాతలు మాత్రం నొప్పించాయి. సినిమాల్లోకి వచ్చినకొత్తల్లో ఫోటో మార్ఫింగ్ చేసి చెత్తగా రాశారు. అది చూసి మూడురోజులు అన్నం, నిద్ర లేకుండా బాధపడ్డాను.

అమ్మావాళ్ళు ధైర్యం చెప్పారు. బాధనుంచి కోలుకోవడానికి దాదాపు మూడేళ్ళు పట్టింది. ఇప్పుడైతే అటువంటివి పట్టించుకోవడంలేదనుకోండి.



మీ దృష్టిలో అందం అంటే ఏంటి?

బాహ్యసౌందర్యం మాత్రమే అందమని నేను అనుకోను. అంతః సౌందర్యం చాలా అవసరం. మన జీన్స్‌వల్ల మనం అందంగా ఉంటాం. అంటే అమ్మ అందంగా ఉంది కాబట్టి నేనూ అందంగా వుంటాను. అది గొప్ప కాదు. మనం చేసే పనులు అందంగా ఉండాలి. అవి మనలను అందంగా ఉంచుతాయి.

తెలుగులో మీకు నచ్చిన హీరోలు ఎవరు?

ప్రభాస్, మహేష్‌బాబు. ప్రభాస్ చాలా గొప్ప నటుడు. 'బాహుబలి' రెండు పార్టులూ చూశాను. తర్వాత అతనికి వీరాభిమానిని అయ్యాను. ఇక, మహేష్‌బాబు ఆకర్షణనుంచి తప్పించుకోవడం ఏ ఆడపిల్లకూ సాధ్యంపడదేమో. (నవ్వేస్తూ).

మీ దృష్టిలో డేటింగ్ అంటే ఏంటి?

ఏమో. నాకు ఆ పదం తలుచుకోగానే బాగా టెన్షన్‌గా వుంటుంది. బహుశా నన్ను ఉరితీస్తారన్న మాట వింటే కూడా అంత టెన్షన్‌పడనేమో. నాకు ఇప్పటిదాకా అటువంటి ఆలోచనే రాలేదు.

బయోపిక్స్‌లో నటించాలన్న కోరిక ఉందా?

ఎవరైనా అవకాశం రావాలే కాని, అటువంటివి వదులుకోరు. నేనూ అంతే.

ఖాళీసమయాల్లో ఏం చేస్తుంటారు?

బయటి ప్రపంచాన్ని చూడడానికి ఇష్టపడతాను. ఈ విషయంలో మా అమ్మమ్మ నాకు స్ఫూర్తి.


సెట్‌లో ఖాళీ దొరికితే బాయ్ దగ్గరనుంచి, నిర్మాతవరకు ప్రతి ఒక్కరినీ పలకరిస్తుంటా. వారి వివరాలు అడుగుతుంటా.

ఎటువంటి జీవితభాగస్వామి రావాలని మీరు కోరుకుంటున్నారు?

తన పనులతో, మాటలతో నన్ను ఎప్పుడూ ఆనందపరుస్తుండాలి. సినీరంగానికి దూరంగా వుండే వ్యక్తి అయితే బెటర్.

ఉద్యోగి అయినా, వ్యాపారస్తుడైనా పర్వాలేదు కాని, సినీరంగానికి దూరంగా వుండాలి అంటూ ముగించింది అదితీరావ్ హైదరి.

అయినపూరి సుజాత



సీరియల్

"నాని సైకలాజికల్ కండిషన్ అంచనావేసే విషయంలో లెక్కలు తప్పుతున్నాయ్. ఏదో స్ట్రాటజీతో. మీరు స్పోర్ట్సా, గేమూ అన్నారు. అదీ రివర్సయింది. బుక్ చూపిస్తే విసిరికొడుతున్నాడు. ఇప్పుడేం చెయ్యాలీ" అంతా మీవల్లే అన్నట్లు అంది మంజుల. అదే తీరున చూస్తోంది రవళి.

ఇప్పుడీ సిట్యుయేషన్‌ని ఎలా హ్యాండిల్ చేస్తావో చెయ్యి అన్న ధోరణి ఆమె కళ్ళల్లో కనిపిస్తోంది. ఆలోచిస్తోంది నిత్య. "ఓకే... మీరయితే ఇప్పుడు ఎలాంటి స్టెప్ తీసుకుంటారు?" అని ఇద్దరి మొహాల్లోనికి చూస్తూ అడిగింది.

"నాకేం తెలీదు. మీరే చెప్పండి. ఎలా గైడెన్స్ ఇస్తే అలా ప్రొసీడైపోతాం" సర్కాస్టిక్‌గా అంది రవళి.

"డోంట్‌వర్రీ... నానిలో కనపడుతున్న ఎమోషనల్ బిహేవియర్‌నిబట్టి డైనమిక్‌గా మనం అప్రోచ్‌లో మార్పులు చేసుకుంటూ పోవాలి" తన ఆలోచనను బయటకి ఎక్స్‌ప్రెస్ చేస్తూ అంది నిత్య.

"థియరీలు ఏం నడుస్తాయ్?" మనసులో గొణుక్కుంటున్నట్లు అంటూ లేచి బయటకు నడిచింది రవళి. ఆమెని ఫాలో అయ్యింది మంజుల. ఆ వెనక నడిచాడు చంద్రరావు.

ఆయాలిద్దరికీ డైట్ విషయంలో మళ్ళా క్లారిఫికేషన్లు ఇస్తూ అక్కడే ఉండిపోయింది నిత్య.

"ఆహార పదార్థాల్లో ఉండే గ్లూటెన్, కెసిన్ అనేవి లేకుండా ఉండే డైట్‌ని ఈ రుగ్మత గల పిల్లలకు వాడేవారు. బహుశా ఈ డైట్ సిస్టమ్ నానికి గతంలో డాక్టర్లు రిఫర్‌చేసే ఉండివుంటారు.

తర్వాత మానేసివుండొచ్చు.బట్ ఇప్పుడు మనం అన్నీ సిస్టమేటిగ్గా స్టార్ట్ చెయ్యాలి"

నిత్య ల్యాప్‌టాప్ స్క్రీన్‌మీద ఉన్న వెబ్‌పేజీలో మరో లింక్‌ని క్లిక్‌చేసింది. గ్యాప్ సిండ్రోమ్‌కి సంబంధించిన వెబ్ పేజీ ఓపెన్ అయ్యింది.

"గట్ అండ్ సైకాలజీ సిండ్రోమ్... గ్యాప్స్... ఆటిజమ్‌కి ఇది ఒక కారణంగా తెల్సుకుని దీని నివారణకు ప్రత్యేక డైట్ అండ్ న్యూట్రిషనల్ ప్రోటోకాల్ ప్రపోజ్ చేశారు" డాక్టర్ ఎన్. క్యాంప్ బెల్ మెక్ బ్రైడ్ రాసిన పుస్తకాన్ని గురించి వివరించింది నిత్య.

"సో.. రుగ్మతకి కారణమయ్యే అన్ని పరిస్థితులనూ మార్చాలి. ఈ రోజునుంచీ గ్యాప్స్ డైట్ మొదలెట్టాలి" మూడుపూటలా నానికివ్వాల్సిన మెనూ వివరాలు రాసిన డైరీని జానకీకి అందించింది నిత్య.

ఈ పిల్లా చాలా తెలివైనదే అని అందరికీ అనిపిస్తుందిగానీ ఓపక్క అభిజాత్యం అడ్డొస్తుంది. మరో పక్క అభద్రతాభావం ముంచుకొస్తుంది. ఈమె తెలివైనదనుకున్నప్పుడు తాము తెలివితక్కువవాళ్ళమా! అనే ప్రశ్న ఉత్పన్నమై చికాకుపరుస్తుంది. ఏదేమైనా ఈమె రాక వాళ్ళకి మనశ్శాంతిని కరువుచేసింది.

"మంజులా... ఇప్పుడు చెప్పండి. ఏంటి సమస్య?" ఇటుతిరిగి అడిగింది నిత్య.

నిన్నటినుంచీ మారిన పరిస్థితుల గురించి ఆడవాళ్ళు గుమిగూడి మాట్లాడుకోవడం కొనసాగుతూనే ఉంది.సాఫీగా సాగిపోతున్న పరిస్థితుల్లోనికి ఈ కొత్త వాళ్ళు రావడమేమిటో, కొత్త కొత్త మార్పులు ఏంటో అని తిట్టుకుంటున్నారు. జమీందారుగారి అబ్బాయిని తెచ్చి ఇక్కడపెట్టడం వాళ్ళకి చిరాగ్గా ఉంది.

చీటికీమాటికీ పెద్దవాళ్ళు ఇక్కడికి వచ్చే కారణంగా తాము ఫ్రీగా ఉండలేమని వాళ్ళ బాధ. అసలీ సమస్యకి మొత్తం కారణం నిత్య అని నమ్ముతూ ఆమెమీద చాలా గుర్రుగా ఉన్నారు.

"వాకిట్లో మన పిల్లలు చక్కగా ఆడుకునేవారు. ఇప్పుడు జమీందారుగారి అబ్బాయి రావడంతో ఈళ్ళకి ఆడుకునే ప్లేసు లేకుండాపోయింది.

ఎక్కడ ఆడుకోవాలని గొడవ... ఇంట్లోనే ఉండి పిల్లకాయలు నానా రచ్చ చేస్తున్నారనుకో" ఒకావిడ గోడు వెళ్ళబోసుకుంది.

"నిజమే... మావాడు మరీ పిచ్చెక్కిస్తున్నాడు"

"అయినా బంగళాలో ఏసీ రూముల్లో హాయిగా ఉండే జమీందారు బాబుని తెచ్చి ఇలా రోడ్డుమీద

నానితో నిత్య

సాయిరాం ఆకుండి



జరిగిన కథ

7

నానికూడా మనతోనే వుంటాడని సోమయ్యతో చెపుతుంది నిత్య. రవళి, మంజుల నానిచేత ఇంగ్లీషు పదాలను బలవంతంగా వల్లెవేయించడం చూస్తుంది నిత్య.

వాళ్ళిద్దరి దగ్గరికీ వెళ్ళి తనని పరిచయం చేసుకుంటుంది. నిత్య రాక నానిలో సంతోషాన్నిస్తుంది.

నానీ బాగోగులు చూసే మేన్ సర్వెంట్ చంద్రరావుకి నిత్య అంటే కినుక వస్తుంది. నానీకి చదువుమీద కంటే ఆటలమీదే ఇంట్రెస్ట్ చూపడం గమనిస్తుంది నిత్య. నానిచేత ఫుట్‌బాల్ ఆట ప్రాక్టీస్ చేయిస్తుంది నిత్య. అదంతా ఆ పంచవటిలో పనిచేసేవాళ్ళకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నిత్య విసిరే బంతుల్ని ఆపలేకపోతాడు వీల్‌ఛైర్‌లో కూర్చున్న నాని. మరుసటి రోజు ఉదయం నిత్య నిద్రలేచేసరికి ఆశ్చర్యపోతుంది. అప్పటికే చేతులూపుతూ ఆటను ప్రాక్టీస్ చేస్తుంటాడు నాని.

ఇతన్ని సానపడితే వజ్రం అవుతాడన్న కాన్ఫిడెన్స్ కలుగుతుంది నిత్యలో. అతన్ని ఎలా మార్చాలో మందులు, ఆహారం ఎలా ఇవ్వాలో జానకి, భాగ్యలక్ష్మిలతో డిస్కస్ చేస్తుంది నిత్య. ఇక చదవండి.

పడేసినట్లు చేసేసింది. ఏం సాధిద్దామనీ పిల్లాడ్ని హింసపెట్టడంతప్ప" అందరూ తలో ఒక మాటా అంటూ నూకరత్నం ఏమంటుందాని చూస్తున్నారు.

"అమ్మగారికి ఏంచెప్పి నమ్మించిందో గానీ ఏ రకంగానూ బాగుపడే పరిస్థితి లేదు. ఇరవైఏళ్ళనుంచీ పెద్ద పెద్ద డాక్టర్లు చెయ్యలేనిది ఈ కుర్రపిల్ల ఏం చేస్తుందీ...? చిన్నప్పుడే నయమయ్యి వుంటే బాగుండిపోయేది.

పాతికేళ్ళొచ్చాక నరాలూ, కండరాలూ ఇక స్వాధీనంలోనికి ఏంవస్తాయ్?" ఎప్పటిలాగే నూకరత్నం చెప్పింది వందశాతం కరక్ట్ అనిపించింది అందరికీ.

"ఇంతోటిదానికి పిల్లాడికి టాస్క్‌లూ, టార్గెట్లూ ఇచ్చేసి హడావుడి చెయ్యడం అవసరమా?" నూకరత్నం ఇంకా ఏదో చెప్తుండగానే ఓ పిల్లాడొచ్చి వాళ్ళమ్మకి చెప్పాడు "అమ్మా... మళ్ళీ జమీందారు బాబు ఫుట్‌బాల్ ఆడుతున్నాడమ్మా"

"ఊఁ... మళ్ళీ మొదలెట్టిందా? పెద్ద ఆటగాడ్ని చేసేసి పోటీలకు పంపించేసి పతకాలు గెలిపించేస్తుందా? ఈ పిల్లకేమన్నా పిచ్చా?" నూకరత్నానికి బీపీ పెరిగితే బూతులొచ్చేస్తాయి. ఆసక్తితో ఆడవాళ్ళూ, పిల్లలూ అందరూ వరండాల్లో స్తంభాల చాటున చేరి నడిం వాకిలిమీద దృష్టి నిలిపారు.

నిన్నటిలా ఫుట్‌బాల్ ఆట ఆడాల్సిందే అని పంతం పట్టినట్లు మొండికేసి తిండికీ, నిద్రకీ సహకరించలేదు నాని. ఎలాగయినా తన పేరున ఉన్న సున్నాని చెరిపెయ్యాలన్నది అతని పట్టుదలని అర్థమవుతుంది.

సరే... అలాగే ఆడదామంది నిత్య.

బరిలో దిగారిద్దరూ. నిన్నటిలాగే డీ-వాటరింగ్ పిట్‌కి అభిముఖంగా గోల్ కీపర్లా వీల్‌ఛెయిర్‌మీద నానీ... ఎదురుగా అల్లంత దూరంలో పాదాలతో బంతిని మూవ్‌చేస్తూ నిత్య.

నాని చేతులు వీల్‌ఛెయిర్‌హ్యాండిల్స్ మీద గట్టిగా బిగుసుకునివున్నాయ్. అతని చూపంతా బంతిమీదే కేంద్రీకృతమై ఉంది. ఏ క్షణమయినా బంతి దూసుకురావచ్చు. మెరుపు వేగంతో

చేతులతో బంతిని అడ్డుకోవాలనే స్థిర నిశ్చయంతో సిద్ధంగా ఉన్నాడు నాని.

అతని బాడీలాంగ్వేజిలోని మార్పులని నిశితంగా గమనిస్తోంది నిత్య. వరండాలోని జనాలందరూ ఊపిరి బిగబట్టి చూస్తున్నారు.

వాళ్ళల్లో ఉత్కంఠ పెరిగిపోతోంది. తెల్లవారకముందునుంచే సీరియస్‌గా ప్రాక్టీస్ చేసిన నాని గెలవాలని కోరుకుంటున్నారు వాళ్ళంతా. అతనెలాగైనా బంతిని నిలవరించి పాయింట్లు సాధించాలని వాళ్ళంతా ఆశపడుతున్నారు.

ఇంకొద్ది క్షణాలసేపు అలాగే పుష్‌పుల్ చేసిన నిత్య ఒక్కసారిగా చిన్నగా వెనకడుగు వేసింది. "కమాన్ నానీ... క్యాచ్ ఇట్..." గట్టిగా అరిచి బంతిని కనీసం ఒక్కసారి బంతిని నాని ఆపగలిగేలా లూజ్‌గా వెయ్యొచ్చుగా? ఇంత కఠినంగా ప్రవర్తిస్తోందేమిటీ ఈమె అని అందరూ అనుకుంటున్నారు. నిత్యమాత్రం ఏమాత్రం సానుభూతి చూపకుండా బంతిని ఆడుతూ నాని ప్రవర్తనను నిశితంగా పరిశీలిస్తోంది. అలా పదిగోల్స్ పడ్డాక నిత్య బంతిని హోల్డ్ చేసింది.

"నానీ... నీకు ఆటలో ట్రిక్స్ తెలియడంలేదు..." నాని వీల్‌ఛెయిర్ని తోసుకుంటూ ముందుకు నడిపించి ర్యాంపుమీదుగా వరండాపైకి ఎక్కించి అక్కడుంచి బ్రేక్ వేసింది.

"ఆటలో మెలకువలు తెలియాలంటే..." అలా అని ఆగి అటూ ఇటూ

"ఈ కిక్‌ని అడ్డుకోగలవా...? గోల్ పడకుండా ఆపడానికి ట్రై చెయ్" నిత్య గట్టిగా అరుస్తూ బంతిని తన్నింది.

మెరుపువేగంతో వచ్చిన బంతిని ఆపేందుకు అదే వేగముతో రెండు చేతులూ కదిపాడు. చేతి వేలికొసలను తాకుతూ పైకి లేచివెళ్ళిన బంతి పిట్‌లో పడింది. మళ్ళీ అందరిలోనూ నిరాశ ఆవహించింది.

ఈసారి పదిహేనేళ్ళ కుర్రాడొకడు నిత్య కంటపడ్డాడు. అతను రానురానంటున్నా జనాలు ముందుకు తోశారు. ఎలాగయినా నిత్యకు ఓటమి ఎదురవ్వాలన్నది వాళ్ళ కోరిక. పదిహేనేళ్ళ కుర్రాడికీ అదే అనుభవం ఎదురైంది. చేతుల్లోకొచ్చిన బంతి స్లిప్పయింది.

పరిచింది. వీళ్ళిద్దరి మాటలకూ వంత పాడుతున్నట్లు తలలూపుతున్నారు జానకీ, భాగ్యలక్ష్మీ.

నిత్య దృష్టి ఒక ఇరవై ఏళ్ళ కుర్రాడిపై నిలిచింది. ఇది గమనించిన ఆ కుర్రాడు వెనకడుగేసి ముందువరస జనాల వెనక్కి తప్పుకున్నాడు.

"ఏయ్ బాబూ... నిన్నే..." వదిలిపెట్టకుండా ముందుకొచ్చి అతన్ని పిల్చింది. జనాలచూపు ఆ కుర్రాడివైపు మళ్ళింది. వీడుమాత్రం ఏం చేస్తాడులే అన్న నిరాశతో ఉన్నారు జనాలందరూ.

"ఇలారా..."

"నాకీ ఆటరాదు"

"పర్లేదు ఆడగలవ్"

నమ్మకం లేకపోయినా ఒక్కసారైనా



పాకిస్తాన్ సైనికదళాల చీఫ్‌ని ఆలింగనం చేసుకుని మా కాంగ్రెస్ పార్టీ నేత నవజోత్‌సింగ్ సిద్దూ తప్పు చేశాడు.

-కెప్టెన్ అమరీందర్‌సింగ్
సి.ఎమ్. పంజాబ్

సంయుక్త మధ్యప్రదేశ్‌లో 56 సంవత్సరాలలో సాధించలేని ప్రగతిని చత్తీస్‌ఘడ్‌గా ఏర్పడిన తర్వాత 15 ఏళ్ళలో సాధించింది. -రామన్‌సింగ్
సి.ఎమ్. చత్తీస్‌ఘడ్



తన్నింది నిత్య. జనాలందరి కళ్ళూ నానిమీదకు మళ్ళాయి.

అతనికి సపోర్టు చేసేలా అసంకల్పితంగా కొంతమంది జనాలు కేకలు పెట్టారు. గాలిని చీల్చుకుంటూ బంతి వస్తోంది. గింగిరాలు తిరుగుతున్న ఆ బంతి దిశని అంచనా వేయడం, ఆ వైపుగా చేతిని లేపడం, నాని వేగంగా రియాక్టయ్యాడు... కానీ రెప్పపాటు ఆలస్యం అయ్యింది.

బంతి అతని చేతిని తాకకుండానే దూసుకెళ్ళిపోయి పిట్‌లో పడిపోయింది. ఉసూరన్నారు జనాలు. వాళ్ళందర్నీ నిరుత్సాహం ఆవరించింది.

అలా మొదలైన పరంపరలో నాని రెండు చేతులతో ప్రయత్నించడం, బంతిని తాకలేకపోవడం, అన్ని గోల్స్‌గా మారడం జరిగాయి. మార్కర్ బోర్డు మీద నిత్య పాయింట్లు పెరుగుతున్నాయి. నానికి మాత్రం సున్నాయే మిగిలింది. చుట్టూరా ఉన్న జనాలకి కోపం కట్టలు తెంచుకుంటోంది.

చూసింది. "నానీ... నీకు అర్థమయ్యేలా చూపిస్తా" అంది నిత్య.

నడింవాకిట్లో మళ్ళా బంతి దగ్గరకి నడిచి కాళ్ళతో బంతిని పుష్‌పుల్‌చేస్తూ వరండాలో చుట్టూరా ఉన్న జనాలని పరిశీలనగా చూసింది. పనివాళ్ళకు చెందిన పదేళ్ళ కుర్రాడిని గమనించి అతనికేసి వేలు చూపించింది. "బాబూ, నువ్వొకసారి ఇలారా?"

ఆ అబ్బాయి తడబడి అటూ ఇటూ చూసి తననే అని నిర్ధారించుకుని నడింవాకిట్లోనికొచ్చాడు. అతన్ని పిట్‌దగ్గర నిలబెట్టింది నిత్య, "ఇప్పుడు నువ్వు గోల్‌కీపర్‌వి... బంతిని ఆపాలి"

ఆ కుర్రాడికి అర్థంకాలేదు. తాను ఏ కారణంగా ఈ ఆటలోనికి పిలవబడ్డానన్నది అవగతం కాలేదు. అటూ ఇటూ చూశాడు.

"ఏం పర్లేదు... ఆడు"

కొద్దిసేపు తటపటాయించినతరువాత ఆ అబ్బాయి పొజిషన్ సరిచూసుకుని నిలబడ్డాడు.

ఎప్పటిలాగే పిట్‌లో పడింది.బంతిని కాళ్ళమధ్య ఉంచి చుట్టూ చూస్తోంది నిత్య. తనని గెలవగల ఆటగాడికోసం జనాల్లో వెతుకుతోంది. చుట్టూరా ఉన్న జనాల్లోమాత్రం ఆశ అడుగంటింది.

ఈమెని ఓడించగలిగేవాళ్ళెవరూ ఇక్కడ లేరన్నది అర్థమయింది. నానీని ఓడించిన ఈమెని ఒక్కసారైనా మట్టికరిపించేవాడు కనీసం ఒక్కడు వున్నా బావుణ్ణని అందరికీ అన్పిస్తోంది. ఇది చాలా అవమానకరమయిన పరిస్థితిగా భావిస్తున్నారందరూ.

"ఇదేం సమ ఉజ్జీలు ఉన్న చోటు కాదు. ఆమెకి ఆట తెలుసు. ఇక్కడ ఉన్నవాళ్ళెవరూ ఒక్కసారికూడా ఆడని ఆట ఇది. ఎలా గెలవగలరు? ఎలా ఆమెని ఓడించగలరు?" రవళి కాస్త గట్టిగానే అందీ మాట.

"నిజమే. అయినా ఆటరానివాళ్ళని బలవంతముగా ఆడించి వాళ్ళమీద సాధించే మెడల్ ఏంటటా?" మంజుల మనసులోని మాటనూ బయటికి వ్యక్త

నిత్య ఓడాలన్న కసితోనే ఆ కుర్రాడ్ని ముందుకు తోశారు ఆ వరసలో ఉన్న జనాలు. తప్పనిసరి పరిస్థితిలో బరిలో దిగాడా కుర్రాడు. అతని సంసిద్ధత, వాటం, చేతులూ కాళ్ళ కదలికలూ, చూపులో కనుపాపల మూవ్‌మెంట్స్ అన్నిటినీ అబ్జర్వ్ చేస్తోంది నిత్య.

"నీ పేరు?"

"శంకర్"

"రైట్ శంకర్... మూడు ఛాన్సులు. మూడు పాయింట్ల మ్యాచ్... ఎవరికైతే రెండు పాయింట్లు వస్తాయో వాళ్ళు గెలిచినట్లు"

ఫీల్డులోనికి దిగినతర్వాత పూర్తి శక్తి సామర్థ్యాల్ని వినియోగించకతప్పదని మానసికంగా సిద్ధపడిన శంకర్ తనే శారీరక కదలికలను అందుకు అనువుగా మలిచాడు. కొద్దిక్షణాల ఉత్కంఠకు తెర దించుతూ సింహనాదం చేసినట్లు అరిచింది నిత్య.

గాలిలోనికి లేపిన షూ ఒక్క సెకన్ కూడా గడవకముందే బలంగా వచ్చి

బంతిని తాకింది. విచిత్రమైన మలుపులు తిరుగుతూ వస్తున్న బంతి దిశని గమనించి ఆ వైపుగా దూకాడు శంకర్. కానీ దిక్కుల్ని శరవేగంగా మార్చుకున్న బంతి చేతులకి అందకుండా కాళ్ళ మధ్యలోంచి దూసుకుపోయింది.

శంకర్ లాఘవంగా చేతులు కదిపినదాన్నిబట్టి ఆఖరి క్షణంలో అతను బంతిని పట్టేసుకుంటాడనిపించింది కానీ నిత్య ఒడుపు ముందర అతని సామర్థ్యం సరిపోలేదు.

ఇక చివరి ఆశని అందరూ వదిలేసుకున్నారు. మూడు పాయింట్లూ నిత్య ఎగరేసుకుపోతుందని నిశ్చయించుకున్నారు. రెండో కిక్‌కోసం నిశితంగా పరిశీలిస్తూ నిలబడింది నిత్య-

"శంకర్... కమాన్.. ఈసారి నువ్వు సక్సెస్ అవుతావు. ట్రై చెయ్..." ప్రత్యర్థిని ప్రోత్సహిస్తూ సడెన్‌గా బంతిని తన్నింది నిత్య. రాకెట్‌లాగ దూసుకు వచ్చింది బంతి. ఆ క్షణంలో దాని దిశని అంచనా వెయ్యడంలో పలు విధాల ఆలోచించాడు. అంతే వేగంగా ఒక నిర్ణయాన్ని అమలుపరిచాడు.

అతను బంతి గమనాన్ని సరిగ్గా అంచనా వేశాడు. కుడివైపు కాస్త పక్కకి చాచిన అతని చేతుల్ని తాకిన బంతి దిక్కుని మార్చుకుని వరండావైపు మళ్ళింది. అనూహ్యమైన ఈ ప్రదర్శనకి అందరూ ఆశ్చర్యపోయి ఆనందంతో చప్పట్లు చరిచారు.

ఎవరికీ సాధ్యంకానిది శంకర్ సాధించాడు. అందరూ సంతోషంతో హర్షధ్వానాలు చేస్తుంటే వెర్రికేకలు పెట్టాడు నాని. శంకర్ పాయింట్ సాధించడం తన గెలుపులా ఫీలై అరుస్తున్నాడు.

అందర్లోనూ వస్తున్న రియాక్షన్స్ గమనిస్తోంది నిత్య."గుడ్‌జాబ్ శంకర్... ఇప్పుడు మన ఇద్దరి పాయింట్స్ సమానమయ్యాయి. ఈ పాయింట్ ఎవరికి వస్తే వాళ్ళదే మ్యాచ్"

శంకర్‌లో అన్నిరకాల భావోద్వేగాలూ కలుగుతున్నాయి. పాయింట్ సాధించడంతో వచ్చిన ఆత్మవిశ్వాసానికి జనాల ప్రోత్సాహం తోడై మనోధైర్యాన్ని తెచ్చిపెడుతోంది. ఒకసారి వచ్చిన గెలుపు మళ్ళీ మళ్ళీ వస్తుందో రాదో అన్న సందేహం తెస్తున్న కలవరం జరజరా పాకుతోంది.

కష్టపడి పాయింట్ గెలుచుకున్న జనాలందరికీ శంకర్ మ్యాచ్ గెలుచుకోగలడన్న ఆశ కలిగింది. ఎలాగయినా గెలవాలన్న కోరికతో అరుస్తున్నారు. కేకలతో శంకర్‌కి సపోర్ట్ తెలియజేస్తున్నారు. నానిలో ఉత్కంఠ మరింతగా పెరిగిపోతోంది.

"రెడీనా శంకర్... ఈసారి నా కిక్ పవర్ చూడ్డానికి సిద్ధంగా ఉన్నావా?" మాటలతో అతని సంసిద్ధతపై ప్రభావం చూపడానికి ప్రయత్నిస్తోంది నిత్య.

ఒత్తిడిని అధిగమించి ఈసారి బంతి ఆపగలిగితే తనకి దక్కే గ్రేట్‌నెస్ గురించి అప్పటికే అర్థంచేసుకోగలిగిన శంకర్ తన దృష్టిని పూర్తిగా బంతిమీద నిలిపాడు.

బంతి కదులుతూనే గాలిని చీల్చుతున్న వేగం అందుకుంది. గత రెండు దఫాలకంటే విభిన్నంగా పరిభ్రమిస్తూ దూసుకొస్తోంది. క్షణంలో క్యాలిక్యులేట్ చేసుకుని శంకర్ ఎడమవైపు చేతుల్ని చాచాడు.

కానీ లిప్తపాటులో అతని లెక్క తప్పయ్యిందని అతని మైండ్‌కి తోచింది.

అలా గాల్లో చేతులు ఉండగానే కాళ్ళని ఎత్తాడు. ఎడమ కాలితో శక్తిని కూడదీసుకుని కాళ్ళవైపు దూసుకువచ్చిన ఆ బంతిని కసిదీరా తన్నాడు.

అంతే... బంతి దిశ అభిముఖంగా మారిపోయి నిత్య ఉన్నవైపు దూసుకుపోయింది. నరాలు తెగే ఉత్కంఠకి ముగింపులా అనూహ్యంగా జరిగిన ఈ ఫీట్‌కి జనాలంతా గోలచేస్తూ ఊగిపోయారు.

అన్ని వయస్సుల పిల్లలూ వరండా నుంచీ నడింవాకిట్లోనికి దిగిపోయి శంకర్‌ని చుట్టుకుపోయారు-

"శంకరన్నా... నువ్వు గెలిచావు... అదరగొట్టావ్..."

శంకర్ గెలుపుకంటే ఎక్కువగా నిత్య ఓటమిని ఎంజాయ్‌చేస్తున్నారు అక్కడి జనాలు. ముఖ్యంగా రవళి అండ్ బ్యాచ్ ఓరకంట నిత్య హావభావాలని గమనిస్తున్నారు. గుంభనంగా నిల్చుని, చిరునవ్వుతో చూస్తూ ఈ కోలాహలాన్ని వీక్షిస్తోంది నిత్య. ఎమోషన్‌ని కంట్రోల్ చేసుకోలేక వీల్ ఛెయిర్ హ్యాండిల్స్‌ని పట్టుకుని ఊపేస్తున్నాడు నాని.

ఈ హంగామా క్రమంగా సద్దుమణిగేవరకూ ఎదురుచూసిన నిత్య నాని దగ్గరకొచ్చింది. వీల్ ఛెయిర్‌ని ర్యాంప్‌మీద నుంచి తోసుకుంటూ నడింవాకిట్లోకి తీసుకొచ్చింది.

వాకిట్లో నడిమధ్యన వీల్‌ఛెయిర్‌ని నిలిపి, శంకర్‌ని దగ్గరగా రమ్మని పిలిచింది నిత్య. నాని ఎదురుగా నిలబడి ఉన్నాడు శంకర్. "నానీ"నిత్య పిలుపు విని ఆమె కళ్ళల్లోనికి చూశాడు.

"నువ్వు ఒక్కసారి కూడా బంతి నాపలేకపోయావ్... శంకర్ మాత్రం ఆపగల్గాడు. ఎందుచేత?"

ఈ ప్రశ్న నానిని ఉద్దేశించినది అయినప్పటికీ అక్కడున్నవారందరికీ మెదళ్ళనూ తొలిచేసింది. నానికి ఉన్న రుగ్మత కారణంగా అతను శంకర్‌తో సమానంగా ఆడలేడని అక్కడ వున్న వారందరూ సర్దిచెప్పుకున్న సమాధానం. అంచేత ఈ ప్రశ్న పూర్తిగా అసంబద్ధమని తోచింది అందరికీ.

నానిలో ఉన్న లోపాన్ని ఎత్తిచూపేలా ఉన్న ప్రశ్న వేయడమెందుకూ, ఈమెకి ఇదేం తిక్కా అని తిట్టుకున్నారు.

"రెండు కారణాలు..." ఆమె చెప్పబోయేది అందరూ కుతూహలంగా వింటున్నారు. "ఒకటి... అతను బాగా చదువుకుంటున్నాడు..." శంకర్‌వైపు తిరిగి అతన్నడిగింది. "శంకర్... నువ్వు డిగ్రీ చదువుతున్నావ్ కదా?"

"యస్ మేడమ్... ఫైనలియర్"

"వెరీగుడ్" మళ్ళా నానివైపు తిరిగి మాట్లాడ్డం కొనసాగించింది నిత్య.

"బాగా చదువుకున్నవాళ్ళకి బ్రెయిన్ ఎంత షార్ప్‌గా పని చేస్తుందంటే...

వెయిట్ చెయ్యలేదు

'మజ్ను'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రియా సుమన్ తదుపరి చిత్రం 'పేపర్‌బాయ్'కి రెడీగా ఉంది.

సినిమాల్లోకొచ్చినప్పుడు తన పేరు ప్రియశ్రీ. "మొదట్లో ప్రియశ్రీగా పేరు వుండేది. ఐతే అదే పేరుతో కొందరు తారలున్నారు. అదీ కాకుండా నన్నందరూ రియా సుమన్ అని పిలుస్తుండడంతో నా అసలు పేరు కొట్టుకుపోయి, వెళ్ళిపోయా.

నేను 'మజ్ను' సినిమా అంగీకరించినప్పుడు కాలేజీలో చదువుకుంటున్నాను. గ్రాడ్యుయేషన్ అయిపోతూనే వెయిట్ చేయకుండానే 'పేపర్‌బాయ్' అవకాశం వచ్చింది" అని చెప్పింది.





వ్యత్యాసాలు తక్కువ

'ఆటగాళ్ళు'లో అంజలి పాత్రలో సిన్సియర్ ప్రేమికురాలిగా తెలుగులో తొలివలపులు విరజిమ్ముతున్నది దర్శన బానిక్. ఈ బెంగాలీ బేబీ ఇంతకుముందే మాతృభాషలో ఓ అరడజను సినిమాల్లో నటించింది.

"తెలుగు, బెంగాలీ పరిశ్రమల నడుమ పెద్దగా వ్యత్యాసం ఏమీలేదు. ఎక్కడైనా కష్టపడాల్సిందే. ఫ్యాషన్ సొకడలు చిందించాల్సిందే.

ప్రస్తుతం తెలుగు బాగా అర్థం చేసుకోగల్గుతున్నాను. ఈసారి సినిమాకు ఖచ్చితంగా తెలుగు నేర్చుకుంటాను" అని తెల్పింది దర్శన.

సాహస కథల పోటీ ఫలితాలు

సాహసం చేయడం అంత ఈజీ కాదు. అందుకు ఎంతో తెగింపు కావాలి. ఒక్కోసారి జీవితానికి ముగింపు కూడా పలకవలసివుంటుంది. అందుకే లేనిపోని సాహసాలు చేయకండీ అంటారు. కానీ కొందరు సాహసం చేయడానికే పుడతారు. వారి సాహసంవల్ల సమాజానికి, కుటుంబానికి ఎంతో మేలు జరుగుతుంది. అది ఎందరికో మార్గదర్శకమవుతుంది.

ఆ విషయమే ఉదహరిస్తూ ఈ సాహస కథల పోటీని ప్రకటిస్తే ఎందరో లబ్ధప్రతిష్ఠులైన రచయిత(త్రు)లతోపాటు కొత్తవారు కూడా పాల్గొని ఈ పోటీని విజయవంతం చేశారు. ఆణిముత్యాల్లాంటి **10** కథలను ఎంచి ప్రకటించిన ప్రకారం **₹ 10,000** చొప్పున మొత్తం **లక్షరూపాయల నగదు బహుమతిని అందజేశాం.**

సాధారణ ప్రచురణకు తీసుకున్న కథల గురించి ఆ యా రచయిత(త్రు)లకు వ్యక్తిగతంగా తెలియజేస్తూ ఎన్నికైన ప్రతి కథకు ₹ **2,000**ల చొప్పున పారితోషికం పంపడం జరిగింది.

₹ 10,000 చొప్పున బహుమతి పొందిన విజేతలు

- నిజమైన సాహసం → మొండెపు ప్రసాద్
- చిరుత → సింహప్రసాద్
- ఉద్ధృతి → ముసునూరి సుబ్బయ్య చౌదరి
- స్త్రీ సాహసం → అనామకుడు
- మా డాడీ హీరో → సాయిరాం ఆకుండి
- అడవిని కాచిన వెన్నెల → బి.ఉదయ శంకర్
- సాహసయాత్ర → శాంతారాం సూరపు
- పవర్ స్టేషన్ → గొర్లి శ్రీనివాసరావు
- స్ఫూర్తి → వల్లూరు శివప్రసాద్
- కడుపుకోత → ద్విభాష్యం రాజేశ్వరరావు

బహుమతి పొందిన విజేతలకు అభినందనలు. పోటీలో పాల్గొన్న రచయిత(త్రు)లందరికీ కృతజ్ఞతలు. త్వరలో బహుమతి కథల ప్రచురణ ప్రారంభిస్తాం. -ఎడిటర్

క్షణంలో వెయ్యోవంతు వ్యవధిలో కూడా డెసిషన్ తీసుకునేలా, మార్చుకునేలా" ఎలా చెబితే నానికి అర్థమవుతుందో బాగా ఆకళింపు చేసుకున్న నిత్య ఆ తీరున సంభాషణ కొనసాగిస్తోంది.

"నువ్వు చదువుకోలేదు... పద్ధతి ప్రకారం ఒకటి నుంచి తరగతులు చదవలేదు. పదో తరగతి పరీక్షలు రాయలేదు. ఇంటర్మీడియట్‌వరకూ వెళ్ళలేదు. ఇక డిగ్రీకి నువ్వు చాలా దూరంలో ఉన్నావ్..."

ఈ ఆటని నెపంగా పెట్టి ఆమె నానిని కౌన్సిలింగ్ చేస్తోందని కొంతమంది గ్రహించారు.

"ఇదేం బ్రహ్మవిద్య కాదు నానీ... నీకున్న తెలివితేటలకి ఫస్ట్ స్టాండర్డ్ నుంచి ఇంటర్మీడియట్‌వరకూ ఉన్న చదువుని నువ్వు తలుచుకుంటే ఐదు నెలల్లో ఫినిష్ చేసేయగలవ్"

నిత్య ఇస్తున్న మోటివేషన్ నాని మెదడులోనికి చొచ్చుకుపోయి ఒక గోల్‌లా స్థిరపడిపోతోంది. శంకర్‌తో తనని కంపేర్ చేసుకుంటున్నాడు.

"ఇక రెండోది.." నిత్య కొద్దిక్షణాలు ఆగి అటూ ఇటూ అడుగులేసింది.

"బంతిని ఆపడం నీకిచ్చిన టాస్క్. ఆపడానికి ఉన్న అన్ని మార్గాల్లో నువ్వు ప్రయత్నించాలి. చేతులతో వీలుకానప్పుడు శంకర్ కాలినుపయోగించాడు. చాలాసార్లు బంతి చేతులకు అందకుండా పక్కనుంచి పోయినా కాలితో అడ్డగించాలన్న ప్రయత్నం నీ నుంచి లేదు" నిత్య విశ్లేషణ చాలామందిలో ఆ దృక్కోణంలో ఆలోచనకి తావిస్తోంది.

"కారణం.. నువ్వు వీల్‌ఛెయిర్‌కి పరిమితమైపోతున్నావ్‌గానీ కాళ్ళని వినియోగించాలనే కోరిక పుట్టడం లేదు. నానీ... ఒక్క విషయం... గెలుపు మన దగ్గరికి రాదు... దాన్ని వెంబడించాలి మనం... దొరకపుచ్చుకోవాలి"

నిత్య చెబుతున్న మోటివేషనల్ మాటలు నానిమీద ప్రభావాన్ని చూపుతున్నాయి. "సో... చివరిగా చెప్పేదేంటంటే నానీ... శంకర్‌లా నువ్వు కూడా గెలిచి అందరి కాంప్లిమెంట్స్ పొందడం కష్టమేం కాదు... మనసుతో కమిట్ అయితే అది చాలా ఈజీ..."

ఒక స్తంభం ఆసరాగా ఉంచిన వైట్ బోర్డ్ దగ్గరికి నడిచింది నిత్య. డస్టర్‌తో దానిమీదున్న రాతలని తుడిచింది.

ఈసారి పర్మినెంట్ మార్కర్ పెన్ అందుకుని కొన్ని పదాలు రాసింది.

"నానీ... ఇదీ నీ గోల్..." వైట్ బోర్డుని వరండాలో ఒకవైపు గోడకి ఉన్న మేకులకు తగిలించింది.

"చదువు + పరుగు = గెలుపు, టార్గెట్: ఫైవ్ మంత్స్" ఇలా రాస్తున్న పదాలు అందరికీ కనపడుతున్నాయ్. నానికిమాత్రం మైండ్‌లో ప్రింట్‌లాగ ముద్రపడిపోయాయి.

జనాలు గుసగుసలుగా మాట్లాడుకుంటూంటే నిత్య సెల్‌ఫోన్ తీసి సోమయ్యకి ఫోన్ చేసింది- "నిన్న మాట్లాడుకున్నాం కదా... మధ్యాహ్నానికి ఆ మెటీరియల్స్ ఏర్పాటుచేయండి"

ఫోన్ డిస్కనెక్ట్ చేశాక నానితో మాట్లాడింది "ఈ రోజు మధ్యాహ్నం నుంచి నీకు స్కూల్ మొదలవుతుంది..." ఇలా అనేసి చకచకా తన రూమ్‌వైపు నడిచింది. ఆమె వెళ్ళిపోయాక జనాలందరూ క్రమంగా అక్కడ్నుంచి తమ పనుల మీద వెళ్ళిపోయారు. పిల్లలు కూడా అక్కడ్నుంచి సర్దుకున్నారు.

నాని అక్కడే ఉన్నాడు. నిత్య మాటలు మదిలో గింగిరాలు తిరుగుతున్నాయి. చంద్రావొచ్చి వీల్‌ఛెయిర్ తోసుకెళుతూంటే వైట్ బోర్డుమీదనుంచి నాని దృష్టిచెదిరినా మనోఫలకంమీదమాత్రం లక్ష్యాలు ముద్రపడిపోయాయి. అప్పట్నుంచి అక్కడ శరవేగంగా చాలా మార్పులు చోటుచేసుకున్నాయి.

సోమయ్య తీసుకొచ్చిన మనుషులు నడింవాకిలి రూపురేఖల్లో మార్పులు తీసుకొచ్చారు. మధ్యగా ఉన్న స్థలంలో అరడజను బెంచీలూ, ఒక టేబుల్, కుర్చీ, స్టాండుమీద నిలబెట్టిన బ్లాక్ బోర్డూ... కాసేపటిక్రితంవరకూ ఆట స్థలంలా ఉపయోగించిన ప్లేస్ ఇప్పుడు బడిలా మారిపోయింది.

పనుల్లో కొనసాగుతూ యథాలాపంగా ఇటు చూపు తిప్పినవారందరికీ ఈ మార్పులు కనిపిస్తున్నాయ్. మళ్ళా గుసగుసలకి ఆస్కారమిస్తున్నాయ్.

లంచ్ తర్వాత చంద్రావుని హడావుడి పెట్టాడు నాని. నట్టింట్లో బడిదగ్గరకు వీల్‌ఛెయిర్ తీసుకువచ్చేవరకూ సతాయించాడు. టేబుల్ ఎదురుగా ఉన్న బెంచీల పక్కనే వీల్‌ఛెయిర్ని నిలిపివుంచాడు.

నిత్య వచ్చేలోపు తాము డ్యూటీ మొదలెట్టడం బెటర్ అని తలచిన రవళి, మంజులా చేతులనిండా పుస్తకాలు పట్టుకుని బడి దగ్గరకి పరుగుతీశారు.

ఇంకా ఉంది

వర్షాకాలం వచ్చిందంటే



Courtesy : Abhiyaanmagazine

వర్షాకాలం వచ్చిందంటే కవుల వర్ణనలు ఎంచక్కా స్ఫురించి గిలిగింతలుపెడతాయి. చినుకులవేళవెచ్చని టీ తాగుతూ పుస్తకాలు చదువుకోవడమూ మంచి అనుభూతే.

వీటన్నింటినీ పక్కన పెడితే, ఈ సీజన్ రుగ్మతలను మోసుకువస్తుంది. ముఖ్యంగా ఉదర సంబంధిత సమస్యలు ఎక్కువ. ఎవరికీ కూడా అనారోగ్యం కొని తెచ్చుకోవాలని ఉండదు.

కానీ ఉదరంలో తలెత్తే చిన్న సమస్యలే అయినా చాలా చికాకుపెడుతుంటాయి. కడుపుబ్బరం, నొప్పి, డయేరియావంటివి తలెత్తుతుంటాయి. దీన్నే 'స్టమక్ ఫ్లూ'గా పేర్కొంటారు. తొలిదశల్లో చలిగా, జ్వరంగా, వికారంగా వుంటుంది. తదుపరి వాంతులు, విరేచనాలు, తీవ్రమైన నొప్పి తలెత్తుతాయి. వీటన్నింటి నుంచీ కాపాడే కీలకపానీయం ఉంది.అల్లం తురుము, నిమ్మరసం, వేయించిన జీలకర్ర పొడి, కళ్ళు ఉప్పు కలుపుకుని, గోరువెచ్చని నీరు తాగితే ఉదర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది.

» ముందు జాగ్రత్తలు

ఇబ్బందులు వచ్చాక వాటిని నివారించుకునే ఉపాయాలు వెతుక్కునేకంటే అసలు రాకుండా జాగ్రత్తపడడం అన్నివిధాలా శ్రేయస్కరం.

అన్నింటికంటే ముఖ్యమైనది వ్యక్తిగత పరిశుభ్రత. ప్రతిభోజనానికీ ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. తినే ప్రతిపదార్థమూ తాజాగా ఉండేలా ప్రయత్నించాలి. వేడిగా, ఇంట్లో వండిన పదార్థాలనే వీలైనంతవరకు తింటుండాలి.

వైరల్ గ్యాస్ట్రో ఎంటరైటీస్‌ను సాధారణంగా 'స్టమక్ ఫ్లూ' అంటారు. ఇది నిజానికి పేగుల రుగ్మత. వీధుల్లో అమ్మే పానీపూరీలవంటివి ఇందుకు కారణం అవుతాయి. 'నోరో వైరస్', 'రోటవైరస్' అనేవి ఈ వ్యాధి రావడానికి ప్రధాన కారకాలు.

వీధుల్లో అమ్మే పదార్థాలకు దూరంగా వుండాలన్నది ప్రధానసూత్రం. చల్లని పదార్థాలూ తగ్గించాలి. కాచి చల్లార్చినవీటినే తాగాలి. ఐతే కొన్నిసార్లు జాగ్రత్తలు తీసుకున్నంతమాత్రాన సరిపోదు. ఈ వైరస్ కలుషిత ఆహారంనీరువల్ల వ్యాప్తిచెందుతుంది. ఇన్‌ఫెక్షన్‌గలవారు వీటిని తాగినప్పుడు విస్తరిస్తుంది.

» ఏం చేయాలి?

స్టమక్ బగ్స్ అనేవి వాటి పని అవి చేసుకుంటూపోతుంటాయి. కొన్ని గృహచికిత్సలవల్ల క్లిష్టమైన సమస్యల నుంచి సైతం ఉపశమనం కలుగుతుంది. ముందుగా విశ్రాంతి కావాలి. బాగా నీరు తాగాలి.

అల్లం పానీయం తాగడంవల్ల కడుపుబ్బరం, ఎసిడిటీ, నొప్పి తగ్గుతాయి.

కొంతసమయం ఏమీ తినవద్దు. ఉదరానికి కొంత జీర్ణశక్తి అవసరం. కొంత విరామం తర్వాత ఘనపదార్థాలు తినడాన్ని ఆరంభించవచ్చు. ముందుగా అరటి పండుతో ఆరంభిస్తే మంచిది.

దీనివల్ల గుండెలో మంటరాదు. సహజ ఖనిజాలు, చక్కెరలు అందుతాయి. దానిపై కొద్దిగా నీళ్ళు, ఉప్పు జిమ్ముకుంటే మంచిది.

కొన్నిసార్లు ఉదర సమస్యలకు ఆహారం కారణం కాకపోవచ్చు. కలుషిత నీటివల్ల సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి, నీటిని కాచి చల్లార్చి తాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉదర ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడు పచ్చిగా ఉండే పదార్థాలు అస్సలు తినకూడదు. ఈ పదార్థాలు సమస్యను మరింతగా పెంచుతాయి. ఉడికించిన కూరగాయలు, ముఖ్యంగా నీటి ఆధారిత కూరలు జీర్ణవ్యవస్థను సక్రమంగా ఉంచుతాయి. ఉదరంపైన ఒత్తిడి పడనీయవు.

ఈ సీజన్‌లో విరివిగా లభించే సొరకాయ, బూడిదగుమ్మడికాయ వంటివి ఎక్కువగా తింటుండాలి. టొమేటోలు,ఉల్లిపాయలు, క్యాబేజీ, బ్రొకోలి, క్యాలిఫ్లవర్, క్యారెట్లు,ఆకుకూరలు ఉదరం బాగాలేనప్పుడు తినకూడదు. ఇవి ఉదరంపై ఇతర త్రాఇరిటేషన్‌కు కారణమౌతాయి. అన్నంతో కలిపి తేలిగ్గా జీర్ణంఅయ్యే కూరలు తింటుండాలి.

సాల్టీక్రాకర్ల ప్రభావం బాగుంటుంది కాబట్టి, వాటిని ఎంపిక చేసుకోవచ్చు. ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడు ప్రొటీన్ పదార్థాలను పూర్తిగా మానేయాలి, ఎందుకంటే ఇవి జీర్ణం కావడం కష్టం. గుడ్లు, పప్పులు, మొలకలు, చికెన్, రెడ్‌మీట్, టోఫు, నట్స్, గింజలు తినవద్దు.

ఉదరం పరిస్థితి పూర్తిగా సాధారణస్థాయికి వచ్చాక, పల్చని కందిపప్పుతో ఆరంభించవచ్చు. ఉదరం బాగా లేనప్పుడుపిల్లలకు ఏ మాదిరి ఆహారంపెడతామో, ఆ విధంగా తీసుకోవాలి. మసాలా పదార్థాలు అస్సలు తినవద్దు. కారం, ఇంగువ, పసుపు, ధనియాలు, ఆవాలు, దాల్చిన చెక్క, లవంగాలు వద్దు.

జీలకర్రతో తేలిగ్గా తాలింపు వేసుకున్న కూరలో కొద్దిగా ఉప్పు కలిపి వండుకోవాలి.

» పానీయాలు

టీ, కాఫీ, కోకా, ఆల్కహాల్ వంటి పానీయాలు, టమోటో ఆధారిత పానీయాలు లేదా సూప్ కొద్దిరోజులు మర్చిపోవాలి. ఇవి ఎసిడిటీకి కారణమౌతాయి. డెయిరీ ఉత్పత్తులు కూడా కొన్నాళ్ళు తినవద్దు.

స్టమక్ ఫ్లూ ఎన్నాళ్ళుఉంటుందన్న విషయం అందరికీ ఒకేవిధంగా వర్తించదు. ఇది ఎవరి రోగనిరోధక శక్తిని అనుసరించి వారికి వుంటుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తులు, సమతులాహారం తీసుకునేవారు త్వరితంగా కోలుకుంటారు. కాబట్టి, ఇబ్బంది ఉన్నప్పుడు ఏం తింటామనేది ముఖ్యం. అలాఅని సీజన్ అంటే భయపడిపోయి అన్నింటికీ దూరంగావుండాల్సిన పనిలేదు. తగుజాగ్రత్తలు తీసుకుంటుంటే సరిపోతుంది.

అల్లం, నిమ్మనీళ్ళు

కావాల్సిన పదార్థాలు : అల్లం తురుము, రాళ్ళ ఉప్పు, ఒక తాజా నిమ్మకాయ, నీరు.

తయారుచేసే విధానం : నీళ్ళు మరిగించాలి. అందులో అల్లంతురుము కలపాలి.స్టవ్ కట్టేసి, సాధారణ ఉష్ణోగ్రత వచ్చేదాకా ఉంచాలి. చల్లారాక కళ్ళు ఉప్పుకలిపి, నిమ్మకాయ పిండుకుని తాగాలి.


కదిలే బొమ్మల కబుర్లు

గుర్రంస్వారీ

పీరియడ్ డ్రామా 'పానిపట్'లో నటిస్తున్న కృతీ సనన్ పాత్రకోసం ఫీట్లు సాగిస్తున్నది. మరాఠీ వీరనారి పాత్రలోకి పరకాయప్రవేశం చేయడానికి గుర్రపుస్వారీ ప్రాక్టీస్ చేస్తున్నది.

నిజానికి కృతి ఇంతకుముందే గుర్రంస్వారీలో రెండేళ్ళపాటు శిక్షణ తీసుకుని ఉంది.

"మరోమారు ప్రాక్టీస్ చేస్తున్నా. ఈ సినిమాలో స్వారీ సన్నివేశాలు చాలా ఉన్నాయి. బాగా ఎంజాయ్ చేస్తున్నాను. అందమైన అశ్వాలపట్ల నా ప్రేమ ఇప్పుడు మరింత పెరిగింది" అని చెప్పింది. ◆



నీవెవరో

LOVE IS BLIND NOT THE LOVER

Review

నీవెవరో... చూసేదెవరో?

థ్రిల్లర్ సినిమాలకు కావాల్సింది మంచి సస్పెన్స్ పాయింట్ మాత్రమే కాదు. సినిమా మొత్తం బిగి సడలకుండా, ప్రేక్షకుల ఉత్సాహం జారకుండా చేసే స్క్రీన్‌ప్లే కూడా. మామూలు కథల సినిమాల్లో ఎక్కడైనా కాస్త నీరసం వున్నా ఓకే కానీ, ఈ తరహా సినిమాల్లో ఎక్కడా లాగ్ అన్నది కానీ,నీరసం అన్నదికానీ ఉండకూడదు.

ప్రేక్షకుడు ఆద్యంతం కుర్చీ సీటు అంచుమీద కూర్చుని చూసేలా వుండాలి. అప్పుడే థ్రిల్లర్లు సూపర్ అనిపించుకుంటాయి. ఇలా అనిపించుకోలేకపోయిన థ్రిల్లర్ ఒకటి ఈ వారం వచ్చింది. అదే 'నీవెవరో?'

ఈ సినిమాకు దర్శకుడు హరి. కానీ కర్త కర్మ క్రియ కోన వెంకట్. రచయిత కోన వెంకట్ చాలా తెలివైనవాడు.

పరభాషల్లో వచ్చిన చిన్న సినిమాల్లో పాయింట్‌ను పట్టుకుని, వాటిని తెలివిగా తెలుగులో రీమేక్ చేసే ప్రయత్నం చేస్తాడు.గతంలో 'శంకరాభరణం' సినిమా ఇలాగే చేశాడు. ఇప్పుడు 'నీవెవరో' సినిమా కూడా అలాంటిదే. తమిళంలో చిన్న సినిమాగా వచ్చిన 'అంథే కంగల్' అనే సినిమాను పట్టుకుని, తెలుగులో 'నీవెవరో?' అంటూ లాగించేశారు.

'అంథే కంగల్' అంటే 'అవే కళ్ళు' అని అర్థం వస్తుంది. నిజానికి సినిమాకు అది సరైన టైటిల్.

తెలుగులో 'అవే కళ్ళు' అని పెట్టివుంటే క్రేజ్ వచ్చేదేమో? కానీ 'నీవెవరో?' అంటూ వైవిధ్యమయిన టైటిల్ పెట్టే ప్రయత్నం చేశారు.

సరే టైటిల్ సంగతి అలా వుంచి, ఇంతకీ సినిమా ఎలా వుందో చూద్దాం.

'నీవెవరో?' కథేంటి? అంటే... చిన్నతనంలోనే కళ్ళు పోగొట్టుకున్నా, మాంచి స్టార్ వంటవాడిగా ఎదిగిన వ్యక్తి కళ్యాణ్ (ఆది పినిశెట్టి). అతగాడికి పరిచయం అవుతుంది వెన్నెల (తాప్సీ).

కష్టాల్లో వున్న ఆమెను ఆదుకోవడానికి కళ్యాణ్ ప్రయత్నించిన సమయంలో ఆమె మాయమవుతుంది. దీనికి వెనుక చిన్న కారణం వుంటుంది.

సరిగ్గా ఆమెకు సాయం చేయాలనుకున్న టైమ్



ఆశ... ఆశ...

బుల్లితెరపై విజయం సాధించినా వెండి తెర విజయంకోసం మాత్రం పోరాటం సాగిస్తూనేవుంది రష్మీగౌతమ్.

చేసిన సినిమాలన్నీ దాదాపుగా బాక్సాఫీస్‌వద్ద బోల్తాపడ్డాయి.

రెండేళ్ళనాడు 'గుంటూరు టాకీస్' పేరుబాగా వినపడినా రష్మీగౌతమ్‌కి అంత గుర్తింపు తెచ్చిపెట్టలేదనే చెప్పుకోవాలి. ఇప్పుడు 'అంతకుమించి'సినిమాతో మరోమారు గ్లామర్‌షో చేసే ప్రయత్నాల్లో ఉంది. ఈ సినిమా తనకు బ్రేక్ ఇచ్చి తీరుతుందనేది ఆమె నమ్మకం. ప్రేక్షకుల ముందే ఉంది కదా. ◆

లోనే కళ్యాణ్‌కు ప్రమాదం జరిగి, రెండు వారాలు ఆసుపత్రిలో వుంటాడు. ఇంతలో ఆ అమ్మాయి తండ్రి కనిపించినట్లే కనిపించి, హత్యకు గురవు తాడు. కానీ అంతలోనే అదే వ్యక్తి విశాఖలో ప్రమాదంలో మరణించినట్లు తెలుస్తుంది.

అక్కడినుంచి వెన్నెలకోసం పరిశోధించడం ప్రారంభిస్తాడు కళ్యాణ్. అప్పుడేం జరిగిందన్నది మిగిలిన సినిమా. దర్శకుడు హరి, రచయిత కోన వెంకట్... ఈ ఇద్దరు కలిసి తయారుచేసిన స్క్రీన్‌ప్లేలో అస్సలు బిగి అన్నది లేదు.

ఓ థ్రిల్లర్ సినిమాకు కావాల్సిన కనీస లక్షణం లేకపోవడంతో సినిమా ఆకట్టుకోదు. అబ్బాయి ప్రేమ బలమైనది అన్న పాయింట్ బలంగా చెబితేనే, అమ్మాయికోసం అన్వేషణ బలంగా సాగుతుంది. ప్రేక్షకులకు ఉత్కంఠ వుంటుంది.

పైగా సినిమాలో వున్న అన్వేషణ పాయింట్‌పై సినిమాను నడపగలిగింది కేవలం ఇరవైనుంచి ముప్పై నిమిషాలు. మరి మిగిలిన గంటన్నర ఏం చేయాలి? ముఖ్యంగా తొలిసగం అంతా ఏం చేయాలి.

అందుకే ఓ మామూలు సగటు ప్రేమకథ సినిమాలా మొదలుపెట్టి, నడిపి, విశ్రాంతివరకు తీసుకువచ్చారు. కానీ అదంతా పునాదిలేని భవంతిలా పైపైన నడిచే వ్యవహారంలా కనిపించిందితప్ప ఎక్కడా ఆకట్టుకోదు.

నిజానికి తొలి సగంలో కాస్త ఫన్‌ను జోడించే ఆలోచన దర్శకుడికి వుండేవుంటుంది అనిపిస్తుంది కొన్ని సీన్లు చూస్తుంటే, హీరో తల్లి (తులసి)కి రకరకాల లిక్కర్ బ్రాండ్‌ల మీద పరిజ్ఞానం, రెస్టారెంట్‌లో హీరో మిత్ర బృందం ఏర్పాటు ఇవన్నీ ఈ విషయాన్ని చెప్పకనే చెబుతాయి.


కానీ వాటిని ప్రోపర్‌గా ఉపయోగించుకోలేకపోయారు. పైగా ఈ సినిమా థ్రిల్లర్ అన్న సంగతి తెలిసే ప్రేక్షకులు సినిమాకు వస్తారు. అలా వచ్చిన ప్రేక్షకులు ఈ అక్కరలేని ఫ్యామిలీ వ్యవహారాలు, సెంటిమెంట్లు, విషాద గీతాలు, సహనాన్ని పరీక్షిస్తాయి. హీరోహీరోయిన్‌లమధ్య డబ్బు, కాల్‌మనీ వ్యవహారం వచ్చినప్పుడే ప్రేక్షకుడికి ఇక్కడ ఏదో స్కామ్ వుందని అర్థం అయిపోతూవుంటుంది.

అలాంటిది గుడ్డివాడయినా తెలివైనవాడైన హీరోకిమాత్రం అర్థంకాదు.

అలాగే కథానాయిక తండ్రి పాత్రధారి వ్యవహారం కూడా అనుమానంగానే వుంటుంది.

ఎప్పుడయితే రెండు కీలకమయిన పాయింట్లు అనుమానంగా వుంటాయో, జనాలకు పెద్దగా సస్పెన్స్‌అనిపించదు.

కానీ ఇలాంటి నేపథ్యంలో పరిశోధన ప్రారంభమై, వెన్నెల కిషోర్ సీన్‌లోకి ఎంటర్ అయినతర్వాత కాస్త సరదా, సందడి వస్తుంది.



అక్కడినుంచి సినిమా చివరివరకు బాగానే వుంటుంది వ్యవహారం. కానీ ఇదంతా జస్ట్ మహా అయితే ఓ అరగంటమాత్రమే.

కేవలం ఈ అరగంటకోసం మొత్తం సినిమాను భరించాల్సిరావడం అన్నదిమాత్రం కష్టం.

సినిమాకు సినిమాటోగ్రఫీ ప్లస్ అయింది. నేపథ్య సంగీతం బాగుంది. అయితే పాటలు మాత్రం మైనస్. అస్సలు ఆకట్టుకోవు.

ఆది పెద్ద గొప్పగా చేసింది లేదు. రొటీన్‌గానే ఉంది అతగాడి వ్యవహారం.

తాప్సీ బాగానే చేసింది. ముఖ్యంగా టామ్ బాయ్‌గా ఫైటింగ్‌లో కూడా.

వెన్నెల కిషోర్ మరోసారి తన పంచ్ డైలాగ్‌లతో, ఇన్నోసెంట్ నటనతో ఆకట్టుకున్నాడు.

సినిమాలో నటీనటుల నటనతో సమస్య లేదు. నిర్మాణ విలువలతో సమస్య లేదు. సమస్య అల్లా స్క్రీన్‌ప్లేతోనే.

ఈ సినిమాకు ఇలా కాకుండా వేరేవిధంగా జమిలిగా స్క్రీన్‌ప్లే రాసుకునివుంటే వేరుగా ఉండేదేమో ఫలితం. కానీ ఇప్పుడయితే ఇటు ఫ్యామిలీ జనాలను, అటు థ్రిల్లర్ సినిమాలు చూసే జనాలను, ఇద్దరినీ ఆకట్టుకోదు.

ప్లస్‌పాయింట్స్...
వెన్నెల కిషోర్

మైనస్‌పాయింట్స్...
కథనం

పంచ్‌లైన్
నీరసానికి కేరాఫ్ ◆



విని వదిలేయాలి

నటన విషయంలో వచ్చే విమర్శలను సమంత ఊరికే విని వదిలేయకుండా చాలా సీరియస్‌గా తీసుకుంటుందట.

ఇటువంటి పాత్ర చెయ్యలేదేమో అన్న మాట చెవిన పడిందంటే, దాన్ని మరింత పట్టుదలగా స్వీకరించి చేస్తానంటున్నది.

"విమర్శలన్నింటినీ జాగ్రత్తగా విని, వాటిని మనస్సులో పదిలపరుచుకుని, అనుగుణంగా మార్చుకుంటాను. ఇదంతా ఓ నటిగా నాకు చాలా సంతృప్తి ఇస్తున్నది.

ఎన్ని అనుభవాలు, ఎన్ని విషయాలు పోగుచేసుకున్నప్పటికీ, తుదకు దర్శకుడు చెప్పిన సూచనలు పాటిస్తేనే పాత్రకు పరిపూర్ణత లభిస్తుంది" అని చెప్పింది సమంత. ◆

పాత్ర నచ్చితేనే...

తొలిసారే ప్రేక్షకులను ఫిదాచేసిన సాయిపల్లవి సినిమాల ఎంపికలో ఆచితూచి అడుగులువేస్తున్నది. 'ఎమ్.సి.ఎ' కూడా విజయం సాధించడంలో సాయి పల్లవి లక్కీ లెగ్‌గా ప్రత్యేక ఆకర్షణ అయింది.

తమిళంలో ధనుష్‌తో 'మారి-2', 'సూర్యతో ఎన్‌జీకే' సినిమాల్లో, శర్వానంద్‌తో తెలుగులో 'పడిపడి లేచే మనసు' సినిమాలో నటిస్తున్నది.

పాత్ర అన్నివిధాలా నచ్చితేనే నటిస్తానంటూ క్లియర్‌గా చెప్తున్నది. ఈ మధ్య ఓ యువ హీరో సినిమాను రిజెక్ట్ చేసిందన్నది వినికిడి.

సాయిపల్లవి సరేనంటే ఆఫర్లు క్యూకడతాయి కాని, ఆమె అత్యంత జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నదన్న టాక్ ఉంది. ◆





పేరుతెస్తాయివే

అసలుసిసలు తెలుగు అమ్మాయి యామినీ భాస్కర్ పేరైనా విన్నట్లు గుర్తుందోలేదో తెలీదుకాని, ఈ అమ్మాయి ఇంతకుముందు 'కీచక'సినిమాచేసింది.

ఈ సినిమా అస్సలు గుర్తింపు, పేరు ఇవ్వలేకపోయింది. మరోరెండు అవకాశాల్ని అందిపుచ్చుకోగల్గింది.విడుదలకు సిద్ధంగా వున్న 'నర్తనశాల', 'భలే మంచి చౌకబేరం' సినిమాలు ప్రేక్షకులను అలరించి, తనకు పేరు తెచ్చిపెడతాయని యామినీభాస్కర్ ఆశపడుతున్నది. ◆

ఎలా ఆడుతున్నాయి?

- 'గీత గోవిందం' సినిమా టాలీవుడ్ చరిత్రలో కొత్త రికార్డులు సృష్టిస్తోంది. తొలి వారంలో 75 కోట్లవరకు గ్రాస్ వసూళ్ళు సాగించింది. సినిమా నిర్మాణానికి 14 కోట్లు ఖర్చైతే షేర్ వసూళ్ళు దాదాపు యాభైకోట్లను దాటేశాయి.
- పేరుపేరునా ప్రస్తావించడం అనవసరం కానీ సినిమాలు విడుదలవుతున్నాయి. థియేటర్లకు కాస్త ఫీడింగ్ ఇస్తున్నాయి. వెళ్ళిపోతున్నాయి. అంతేతప్ప, నిలుచున్నవి, హీరోలకు, నిర్మాతలకు, దర్శకులకు ఉపయోగపడుతున్నవి చాలా అంటే చాలా తక్కువ. ◆



మై ఫేవరెట్

జయాపజయాలు, భాషతో నిమిత్తం లేకుండా కెరీర్ కొనసాగిస్తున్న యామీగౌతమ్‌కు ప్రయాణాలంటే అమిత ఇష్టం అట. కొత్త ప్రదేశాలకు వెళ్ళడం, వాటిని ఆస్వాదించడం నచ్చే పనులంటున్నది.

"కొంచెం విరామం తీసుకుని సేదతీరాలనుకున్నప్పుడు థాయ్‌లాండ్‌లోని క్రబికి వెళుతుంటా. ఓ సినిమా షూటింగ్‌కోసం మొదటిసారి అక్కడికెళ్ళాను. అక్కడి అందాలకు ఫిదా అయిపోయా.

థాయ్ పదార్థాలు నా ఫేవరెట్. అన్ని రెస్టారెంట్‌లలోని వెరైటీలు తప్పకుండా ట్రై చేస్తుంటా.

థాయ్‌లాండ్‌లో నైట్‌లైఫ్ సూపర్. టాటూలు, మసాజ్‌లకు పెట్టిందిపేరు" అంటూ చాంతాడంత జాబితా విప్పింది యామీగౌతమ్.

కష్టపెట్టే క్యారెక్టర్

అభినయంలో కష్టపడే పాత్రలు కావాలన్నది అదాశర్మ కల అట. ఓ నటిగా తనకు నిద్రపట్టకుండా చేసే పాత్రలంటే ఇష్టం అంటున్నది.

తమిళంలో, హిందీలో ఓ మూడు సినిమాలు చేస్తోంది. మరో షార్ట్‌ఫిల్మ్‌లోనూ నటిస్తున్నది.

"నేను ఇంతకుముందు చెయ్యని పాత్రల అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను.

నటిగా నన్ను కష్టపెట్టగల క్యారెక్టర్‌కోసం ఎదురు చూస్తున్నాను. ఆ పాత్ర నాపైన ఒత్తిడి పెంచేదిగా వుండాలి. మరునాడు షూటింగ్‌అంటే ఆ రాత్రి నిద్ర పట్టకూడదన్నమాట" అని నవ్వేసింది. ◆

చివరి రోజుల్లో...

ప్రపంచంలోని అంధులందరికీ ఒక ప్రత్యేకమైన పద్ధతిలో, ఏ భాషవారైనా మాట్లాడుకునేందుకు వీలుగా ఒక గొప్ప భాషను కనుక్కున్న వ్యక్తి లూయిస్ బ్రెయిలీ.

19వ శతాబ్దంలో అతడు కనుక్కున్న భాషకు మరో ప్రత్యామ్నాయ భాష కాని, మెరుగైన భాష కాని 21వ శతాబ్దంలో కూడా లేదు అంటే బ్రెయిలీ భాష ఎంత గొప్పదో ఎంత ముందుచూపుతో రూపొందించినదో ఊహించవచ్చు.

ఒక రకంగా అంధులకు పరోక్ష వెలుగు పంచిన వాడు బ్రెయిలీ. అలాంటి వెలుగులు పంచిన ఆ బ్రెయిలీ కూడా అంధుడే. కాని దురదృష్టం ఏమిటంటే అతను కష్టపడి కనుక్కున్న ఆ లిపిని ఆయన ఎంతగా తపించినా, ఆయన బతికున్న సమయంలో ప్రపంచం అంగీకరించకపోవటం.

లూయిస్ బ్రెయిలీ ప్యారిస్‌కి తూర్పుగా ఇరవై మైళ్ళ దూరంలో వున్న చిన్నపట్టణంలో జన్మించాడు. నలుగురు పిల్లలలో చిన్నవాడు. తండ్రికి ద్రాక్ష తోటలున్నాయి. మరోవైపు గుర్రాలకు కట్టే తోలు వస్తువులు తయారుచేయటం చేస్తుండేవాడు.

ఆ తోట వస్తువులు తయారుచేసేచోటుకు పిల్లల్ని రానిచ్చేవాడు కాదు. కాని చిన్నపిల్లాడైన లూయిస్‌కి మాత్రం మినహాయింపు ఇచ్చాడు. లూయిస్ ఆట ప్రదేశం ఆ వర్క్‌షాప్. బుజ్జిబుజ్జి అడుగులు వేసుకుంటూ తిరుగుతుండేవాడు.

మూడేళ్ళ వయసులో ఒకసారి తోలుకుట్టేందుకు అక్కడ పెట్టి వుంచిన వస్తువులతో ఆడుకుంటున్న లూయి కంటికి బలంగా తగిలింది.తోలు తగిలిందో, మరో వస్తువు తగిలిందో కాని కన్ను కందిపోయింది. పిల్లాడిని ప్యారిస్‌కి తీసుకువెళ్ళాడు.

అయినా ఆ కంటిచూపును కాపాడలేకపోయారు. కంటికి ఇన్ఫెక్షన్ సోకింది. ఆ ఇన్ఫెక్షన్ రెండవ కంటికి పాకింది. రెండు కళ్ళలో చూపు లేదు. కళ్ళు కనిపించకపోవటం అంటే ఏమిటో తెలియని వయసు. నాకెందుకు ఎప్పుడూ చీకటే కనిపిస్తోంది అంటూ అమాయకంగా అడిగే లూయిస్ బ్రెయిలీకి ఏం చెప్పాలో తల్లిదండ్రులకు తెలియలేదు.

తల్లిదండ్రులు జాగ్రత్తగా అతనిలో ధైర్యం నింపారు. వారి పట్టణంలో వీధులు ఎలా వుంటాయి, ఎక్కడ నడవాలి, ఎలా నడవాలి నేర్పారు. వాటి ప్రకారం అతడు ధైర్యంగా నడిచేవాడు.

ఆ తర్వాత అంధుల పాఠశాలలో చేర్చారు. ప్రపంచంలోని తొలి అంధుల పాఠశాల అదే. 1819లో ఆ స్కూల్‌లో చేరాడు. అక్కడి వాతావరణం అంత గొప్పగా వుండేది కాదు. సౌకర్యాలు తక్కువ. పరిశుభ్రత తక్కువ. అటువంటిచోట బ్రెయిలీ ఆరోగ్యం పాడైంది. తరచుగా అనారోగ్యం వస్తుండేది.



లూయిస్ బ్రెయిలీ
(1809-1852)

> "ఎందుకు ఈ వివక్షత. అంధుడు అంధులకోసం స్క్రిప్ట్ తయారుచేయటం తప్పా! నేను అందుకు అర్హుడిని కానా!" అనే ప్రశ్నలు తనకు తానే వేసుకునేవాడు. ఆ దిగులు బ్రెయిలీని బాగా కుంగదీసింది. లూయిస్ బ్రెయిలీ మరణించిన రెండేళ్ళకుగాని ఆయన స్క్రిప్ట్‌ని అధికారికంగా గుర్తించలేదు.

శ్వాసకోశ ఇబ్బందులు. ఎప్పుడూ దగ్గు. అయినా అదే వాతావరణంలో చదువుకునేందుకు వెళ్ళాడు. ఇంటికి తిరిగివెళతానని అనలేదు.

ఆ స్కూల్‌లో నాడు అంధులకోసం అనుసరించే విధానం వాలెంటైన్ హ్యూ రూపొందించినది. ఆ పాఠశాలలో 'లైన్ టైప్' అనే పద్ధతిలో నేర్పిన చదువును చదువుకుని పదిహేడవ ఏటకల్లా ఆ పాఠశాలలోనే ప్రొఫెసర్ అయ్యాడు. తాను నేర్చుకున్న పద్ధతి సరి కాదని, అంతకన్నా మెరుగైనపద్ధతిలో పిల్లలకునేర్పాలని లూయిస్ బ్రెయిలీ భావించాడు.

పగలు పిల్లలకు పాఠాలు.రాత్రుళ్ళు తనప్రయోగం. అప్పటికి వున్న పన్నెండు చుక్కల విధానాన్ని తగ్గించి ఆరుచుక్కలతో, అవసరమైనరీతిలో పేర్చుతూ అక్షరాలు, అంకెలు, సంగీత చిహ్నాలను రూపొందించాడు లూయిస్ బ్రెయిలీ.నిరంతరం శ్రమపడిన లూయిస్ బ్రెయిలీకి ఆరోగ్యం బాగా పాడైంది. అది క్షయ అని కనుక్కునే కాలం కూడా కాదు.

చివరి పదహారు సంవత్సరాలు అనారోగ్యంతోనే బాధపడ్డాడు.1836లో అతనికున్న వ్యాధి గుర్తించారు. క్షయ అంటువ్యాధి అనే భయం వుంది. లూయిస్ బ్రెయిలీ దగ్గరకు రావటానికి కొందరు భయపడేవారు. కాని ఆయన విద్యార్థులకు మాత్రం లూయిస్ బ్రెయిలీ అంటే విశేష అభిమానం. అందరూ ఆయన వెంటే చేరేవారు. బ్రెయిలీ స్వయంగా తయారుచేసిన స్క్రిప్ట్‌ని అందరూ బాగుందన్నారు.

పిల్లలకు సౌకర్యంగా వుంది. అది రాసేందుకు అవసరమైన ఒక ఘంటం, స్కేలు వంటివి కూడా సిద్ధంచేశాడు లూయిస్ బ్రెయిలీ. ఇక వాటిని లాంఛనంగా ప్రపంచానికి ప్రకటించటమే అనుకున్నాడు లూయిస్ బ్రెయిలీ. కాని అతను ఒకటి అనుకుంటే స్కూల్ పెద్దలు మరొకలా అనుకున్నారు.

నేటివరకు తమ పేరున వున్న ఆ స్క్రిప్ట్ ఘనత లూయిస్ బ్రెయిలీకి బదిలీ చెయ్యటం వారికి నచ్చలేదు. అందుకే 'నీకు అనారోగ్యం.... నువ్వు సరిగ్గా పనిచేయ లేకపోతున్నావు కాబట్టి ఉద్యోగం వదిలేసి వెళ్ళిపో' అనటం మొదలుపెట్టారు.

కాని అంధులకోసం తాను చేస్తున్న కృషి ఆగిపోతుందన్నది లూయిస్ బ్రెయిలీ భయం.

అయినా స్కూల్ పెద్దలు పట్టుబట్టి బ్రెయిలీని ఉద్యోగంలోనుండి బయటకు పంపారు.

అది జీవితంలో ఊహించని దెబ్బ. తప్పనిసరి పరిస్థితుల్లో 1849లో అతని 40వ ఏట అంధుల పాఠశాలనుండి బయటకు వచ్చాడు.

'నన్ను తీసేస్తే తీసేయండి కాని నా ఆరుచుక్కల లిపిని మాత్రం పిల్లలకు దూరం చెయ్యకండి' అంటూ బతిమలాడుకున్నాడు. ఆ ఆరుచుక్కలు ఎలా ఇంగ్లీషు అక్షరాలన్నీ పలకవచ్చో వివరించాడు.

బయటకు వచ్చినా అదే గోల. అందరికీ చూపించేవాడు. చూసినవారంతా భలే బాగుందనేవారే కాని దాన్ని అనుసరించేలా చెయ్యలేదు.

అది లూయిస్ బ్రెయిలీని బాగా బాధించిన విషయం. ఎందుకు ఈ వివక్షత.

అంధుడు అంధుల కోసం స్క్రిప్ట్ తయారు చేయటం తప్పా! నేను అందుకు అర్హుడిని కానా! అనే ప్రశ్నలు తనకు తానే వేసుకునేవాడు.

ఆ దిగులు బ్రెయిలీని బాగా కుంగదీసింది. ఒకపక్కన క్షయ వేధింపు. క్షయకు మందు లేదు. క్షయ భయంతో దగ్గరకు వచ్చేవారు కరువు.

అలా చివరి మూడు సంవత్సరాలు బాగా మానసిక క్షోభ అనుభవించాడు. కళ్ళు వుండి చూడలేకపోతున్న ఈ లోకాన్ని తలచుకుంటూ లూయిస్ బ్రెయిలీ కేవలం తన నలభై మూడు సంవత్సరాల వయసులోనే కన్ను మూశాడు.

లూయిస్ బ్రెయిలీ మరణించిన రెండేళ్ళకుగాని ఆయన స్క్రిప్ట్‌ని అధికారికంగా గుర్తించలేదు. 1852లో అనామకుడిగా ఖననంచేసిన లూయిస్ బ్రెయిలీ సమాధిని 1952లో ఆయన శతవర్ధంతినాడు తవ్వితీసి విశిష్ట ఫ్రాన్స్ దేశపు వ్యక్తిగా గౌరవించి మరో గౌరవప్రదమైనచోట ఖననం చేశారు.

ఏమయితేనేం బతికివుండగా గుర్తింపు పొందకపోయినా దురదృష్టవంతుడుగా మిగిలిపోయాడు లూయిస్ బ్రెయిలీ.

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్న - సమాధానం

▸ బి.మాన్‌సింగ్ నాయక్, కారంపూడి
రూ'పాయలు'?
కుటుంబ సంబంధాలను 'పాయలు'గా చేసేవి.

▸ ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్
ఫోన్ కాల్ రిసీవ్ చేసుకున్నోడికి ఒళ్ళు మండే దెప్పుడు?
ల్యాండ్‌లైన్‌కి ఫోన్‌చేసి 'ఎక్కడున్నావ్' అని అడిగినప్పుడు.

▸ ఆర్.ప్రశాంతి, విజయనగరం
తూతూ మంత్రంగా జరిగేది?
రిజిస్టర్ మ్యారేజి.

▸ పి.యోబు, ముదునూరు
మనకోసం రోజురోజుకూ చిక్కిపోయేది?
సబ్బు.

▸ జి.శ్రీనివాసరావు, ఖమ్మం
ప్రేమ 'గుడ్డిది'అని అంటారెందుకు?
పెద్దలెవరూ కనపడరు కాబట్టి.

ఉత్తమ ప్రశ్నకు ₹500
ప్రతి ప్రశ్నకు ₹300 బహుమతి

▸ కె.నరేష్ బాబు, వి.వి.పాలెం
ఇంటికి దీపం ఇల్లాలు అంటారెందుకు?
గౌరవిస్తే వెలుగిస్తుంది లేకుంటే దహించివేస్తుంది కాబట్టి.

▸ కె.వి.ఎస్.ఎస్.ఎల్.ఎన్.నగేష్, విశాఖపట్నం
'నడక'వల్ల మనిషి ఎప్పుడు చెడిపోతాడు?
తప్పు దారిన 'నడిస్తే'.

▸ బి.వెంకటేశ్వరరావు, హైదరాబాద్
నేటి యువత?
'ఫుడ్' తినటానికి 'జంకే'వారు... 'జంక్ ఫుడ్' అంటే ఇష్టపడేవారు.

▸ వై.శ్రీలక్ష్మీ సరోజ, రాయకుదురు
దేవుడు గుర్తుకురానిది?
పాడు పనులుచేస్తున్నప్పుడు.


▸ జె.బాబూరావు, విశాఖపట్నం
లేడి నైజం?
డిలే చేయడం.

▸ టి.వి.రామకృష్ణ, కొత్తపేట
భార్య 'నిలదీసే'దెవరిని?
తాగి 'పడిపోతున్న' భర్తని.

"ఆల్కహాల్ మీద మీ అభిప్రాయం ఏమిటి!" అని ఛార్లీఛాప్లిన్‌ని ఒక అభిమాని అడిగాడు. "ఆల్కహాల్ ఒక అద్భుతమైన ద్రవపదార్థం. అది అన్నింటినీ లోపల దాచుకోగలదు... ఒక్క రహస్యాలను, నిజాలను తప్ప..." అన్నది ఛాప్లిన్ సమాధానం.

"టీ.వీ. ఛానల్స్‌ని అందరూ తిడతారు కాని నాకు మాత్రం అవి చాలా గొప్పవి అనిపిస్తుందిరా"

ఈ కార్టూన్ మీదే



అన్నాడు కాంతారావు క్లబ్‌లో పేకాడుతూ. మిగిలిన వాళ్ళంతా ఆ మాట విని ఆశ్చర్యపోయారు.

"ఆ సీరియల్స్ చూస్తుండబట్టే కదా మన గురించి పట్టించుకోవటంలేదు... ఆలస్యం అయిందని అడగటంలేదు..." అనేసరికి కాంతారావు లాజిక్ క్లబ్ మేట్స్‌కి అర్థమైంది.

గ్రైండర్లు అమ్మే సేల్స్‌మేన్ ఇంటికి వచ్చాడు. కాంతం లోపలికి స్వాగతించి పప్పుఅందించింది.

"అదేంటమ్మా మొన్న ఒక పప్పు రుబ్బించారు... గ్రైండర్ కొనలేదు... ఇవాళ్ళ మరో పప్పు అందిస్తున్నారు..." అన్నాడు దీనంగా.

"మరి నీ గ్రైండర్ క్వాలిటీమీద నాకు నమ్మకం కలగాలి కదా!

మొన్న పెసరపప్పు బాగానే రుబ్బింది... ఇవ్వాళ మినప్పప్పు రుబ్బుతుందో లేదో చూద్దాం"

B క్వోప్

"ఏమిటో ఈ మధ్య నామీద మీకు బాగా ప్రేమ ఎక్కువైంది... నాకిష్టమైనవన్నీ ఆఫీసునుండి వస్తూ తెస్తున్నారు..." పొంగిపోయింది రమ్య.

అవి తింటూ నాకు ఇరుగుపొరుగల కబుర్లు చెప్పకుండా వుంటావనే పిచ్చిమొహమా అనుకున్నాడు సుందర్ మనసులో.

మీలాంటి విప్లవ కవి "నా హృదయంలో నిదురించే చెలీ, కలలలోన కన్పించే సఖీ" అనే రొమాంటిక్ పాట రాయటం ఏమిటండీ అని శ్రీశ్రీని అడిగితే "అందులో మీకు ప్రేయసి కనిపించిందా! కాని నేను చెప్పింది నా హృదయంలో నిదురించే కమ్యూనిజం... నా కలల్లో కనిపించే సోషలిజంగురించి" అని తెలివిగా తప్పించుకున్నాడు.

"అనూహ్యా ఇటు రామ్మా ఒకసారి..." అని తల్లి పిలిస్తే పలకలేదు కూతురు. "అనూ ఇటు రావే" మళ్ళీ పిలిచింది. ఐనా కూతురు స్పందించలేదు.

"ఒసేవ్... దున్నపోతూ నిన్నేనే..." "ఆ వస్తున్నానమ్మా..." అంటూ వెళ్ళింది అను.

"చిన్నతనంలోనేను ఎందుకూ పనికిరానివాడినవుతానని తిట్టేవాడివి కదా నాన్నా... ఇప్పుడు మన కాలనీలో అందరికీ పనికి వచ్చే పేరైంది నేనే తెలుసా" అన్నాడు రాజా గర్వంగా.

'అదెలారా' అని తండ్రి అడిగితే "సరిగ్గా చదువుకోకపోతే ఆ రాజులా సైకిల్ కొట్టు పెట్టుకుంటావు" అని పిల్లలకు నన్ను చూపిస్తున్నారు తెలుసా"

దృఢమైన సంకల్పం, స్థిరమైన కృషి వుంటే విజయం తప్పక లభిస్తుంది.